www.Padasalai.Net www.Trb Tnpsc.com

తమిళనాడు ప్రభుత్వం

# పదవ తరగతి

**STANDARD X**

# తెలుగు వాచకం

**TELUGU READER**

www.Padasalai.Net

తమిళనాడు ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తక పంపిణీ పథకం ద్వారా పంపిణీ చేయబడినది

పాఠశాల విద్యాశాఖ

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

**Government of Tamil Nadu**

First Edition - 2019

(Published under New Syllabus)

www.Padasalai.Net

**Content Creation**

State Council of Educational Research and Training

© SCERT 2019

**Printing & Publishing**

Tamil NaduTextbook and Educational Services Corporation

www.textbooksonline.tn.nic.in

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

# జాతీయ గీతం

జన గణ మన అధినాయక జయహే !
భారత భాగ్య విధాతా!
పంజాబ సింధు గుజరాత మరాఠా
ద్రావిడ ఉత్కళ వంగ!
వింధ్య హిమాచల యమునా గంగా
ఉచ్ఛల జలధి తరంగ!
తవ శుభ నామే జాగే
తవ శుభ ఆశిష మాగే!
గాహే తవ జయ గాథా !
జనగణ మంగళ దాయక జయహే!
భారత భాగ్య విధాతా!
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !

**– రవీంద్రనాథ్ టాగూర్.**

---


## జాతీయ గీతం – భావం

ప్రజల హృదయాలను పరిపాలించే భారతదేశ భాగ్యవిధాత అయిన నీకు జయం కలుగుతుంది. నీ శుభనామం పంజాబు, సింధు, గుజరాత్, మహారాష్ట్ర, ద్రావిడ, ఉత్కళ, బంగాళ మొదలైన దేశప్రజల మనస్సులను ఉప్పొంగ చేస్తుంది.

వింధ్య, హిమాలయ పర్వతాలలో ప్రతిధ్వనిస్తోంది. యమునా, గంగా నదుల ప్రవాహంలో లీనమైంది.

నీ ఆశీర్వాదం కోసం నిన్ను కీర్తిస్తూ గానం చేస్తున్నారు. భారతదేశ భాగ్య విధాత అయిన నీకు జయం కలుగుతుంది.

నీకు జయం కలుగుగాక! జయం కలుగుగాక! జయం కలుగుగాక!



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

# మా తెలుగు తల్లి

మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్న తల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి ॥ మా తెలుగు తల్లికి ॥

గలగల గోదారి కదలిపోతుంటేను
బిరబిర కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి ॥ మా తెలుగు తల్లికి ॥

అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై, నిఖిలమై నిలిచి ఉండేదాక ॥ మా తెలుగు తల్లికి ॥

రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయుని కీర్తి
మా  చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం – నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ!

– శంకరంబాడి సుందరాచారి

www.Padasalai.Net

# జాతీయ సమైఖ్యత

నా జాతి స్వాతంత్ర్యాన్ని, ఏకత్వాన్ని సంరక్షించడానికి, దృఢతరం చేయడానికి నన్ను నేను సమర్పించుకొంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. హింసా మార్గాన్ని ఎప్పుడూ నేను అవలంభించను.

మత, భాష, ప్రాంత సంబంధమైన ఇతర రాజకీయార్థిక అన్యాయాలకు సంబంధించిన అన్ని విభేదాలను, వివాదాలను శాంతియుతంగా, చట్ట సమ్మతమయిన పద్ధతుల ద్వారానే పరిష్కరించుకొంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

www.Padasalai.Net

# ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందుటకై సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, పెద్దలందరిని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను. నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతిని కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

వారి శ్రేయోభివృద్ధిలే నా ఆనందానికి మూలం.

**అంటరానితనం అమానుషం. మహా నేరం.**

# ముందుమాట

విద్య జ్ఞాన సముపార్జన మార్గం మాత్రమే కాదు, భవిష్యత్ జీవితానికి పునాదిని ఏర్పరచే కలల సౌధం కూడా. అలాగే పాఠ్యపుస్తకం అనేది విద్యార్థుల చేతులలో ఉండే దారి చూపే కరదీపిక మాత్రమే కాదు, తరువాతి తరాల విద్యార్థుల ఆలోచనా విధానాన్ని రూపొందించే సామర్థ్యం కలిగినది. తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల, విద్యార్థుల రంగుల కలలను రంగరించి ఒక చిత్రలేఖనంగా చిత్రించి ఉన్నాం. దాంతో పాటు కింద ఇవ్వబడిన ఉద్దేశ్యాలను సాధించడానికి ఎంతో ప్రయత్నం చేశాం.

- అభ్యసనాన్ని కంఠస్థ దిశ నుండి మరల్చి ఉత్పాదన బాటలో పయనింపజేయడం.
- తెలుగువారి సంస్కృతీసంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, చారిత్రక పునాదులు, సాహిత్యం, కళలు మొదలైన అంశాల మీద విద్యార్థులకు అవగాహన కల్పించి, అభివృద్ధిని పెంపొందించటం.
- ఆత్మవిశ్వాసంతో సాంకేతిక నైపుణ్యాల సాయంతో విద్యార్థులు నవీన ప్రపంచంలో విజయవంతంగా అభ్యసించడాన్ని నిర్ధారణచేయడం.
- జ్ఞాన సముపార్జన కేవలం పుస్తక జ్ఞానంగా మాత్రమే కాక, నిజమైన జ్ఞానాన్ని పొందే సాధనంగా పుస్తకాలు ఉపయోగపడాలి.
- ఓటమి భయాన్ని, మానసిక ఒత్తిడిని కలిగించే పరీక్షలను రూపుమాపి, అభ్యసన తియ్యదనాన్ని విద్యార్థులకు అందించడం.

పాఠ్యపుస్తకపు నూతన రూపురేఖలు, అందమైన భావాలు మరియు పిల్లల మనస్తత్వానికి అనుగుణంగా సరికొత్త పలు నూతన పద్ధతులను అవలంభించిన ఈ నూతన పాఠ్యపుస్తకం మీ చేతులలో కదులాడుతున్నప్పుడు, గర్వం ఉప్పొంగి ఒక నవీన ప్రపంచంలో మీరు ప్రవేశిస్తారని నమ్ముతున్నాం.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

# విషయ సూచిక


| విభాగం | పాఠ్యాంశం | ఇతివృత్తం | కవి/రచయిత | పుట |
|---|---|---|---|---|
| 1 | భాషా వైశిష్ట్యం | | | |
| 1.1 | మేలుకొలుపు | గేయం | ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి | 1 |
| 1.2 | స్వభాష | గద్యభాగం | పానుగంటి లక్ష్మీనరసింహారావు | 7 |
| 1.3 | టంగుటూరి ప్రకాశం పంతులు | ఉపవాచకం | | 13 |
| 1.4 | వర్ణమాల | వ్యాకరణం | | 18 |
| 2 | ప్రకృతి – పర్యావరణం | | | |
| 2.1 | జలగీతిక | పద్యభాగం | డాక్టర్. ఎన్. గోపి. | 20 |
| 2.2 | అర్రు కడిగిన ఎద్దు | గద్యభాగం | త్రిపురనేని గోపీచంద్ | 27 |
| 2.3 | పరిశ్రమిస్తేనే పరిపూర్ణ వికాసం | ఉపవాచకం | | 33 |
| 2.4 | పద విభాగం | వ్యాకరణం | | 36 |
| 3 | మానవత్వం – వ్యక్తిత్వం | | | |
| 3.1 | బసవేశ్వర పరిణయం | పద్యభాగం | పాల్కురికి సోమనాథుడు | 37 |
| 3.2 | తిరుపతి గంగ జాతర | గద్యభాగం | ఆచార్య పేట శ్రీనివాసులరెడ్డి | 43 |
| 3.3 | చెలిమి | ఉపవాచకం | | 49 |
| 3.4 | భాషాభాగాలు | వ్యాకరణం | | 53 |
| 4 | శాస్త్రం – సాంకేతికం | | | |
| 4.1 | నగర గీతం | పద్యభాగం | అలిశెట్టి ప్రభాకర్ | 56 |
| 4.2 | లలితాంబిక | గద్యభాగం | రచయితల బృందం | 61 |
| 4.3 | వనదేవత – వంగారి మాథాయ్ | ఉపవాచకం | | 66 |
| 4.4 | కాలాలు | వ్యాకరణం | | 70 |
| 5 | విద్య | | | |
| 5.1 | చదువు | పద్యభాగం | కొరవి గోపరాజు | 72 |
| 5.2 | సొంత పుస్తకం | గద్యభాగం | నార్ల వెంకటేశ్వరరావు | 78 |
| 5.3 | అతిలోభినెత్తిన చక్రం | ఉపవాచకం | | 84 |
| 5.4 | సంధులు | వ్యాకరణం | | 87 |


kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

| | | | | |
|---|---|---|---|---|
| 6 | నాగరికత – వృత్తులు – వ్యాపారం | | | |
| 6.1 | తిన్నని ముగ్ధ భక్తి | పద్యభాగం | ధూర్జటి | 90 |
| 6.2 | వ్యాపార దిగ్గజం – సత్య నాదెళ్ళ | గద్యభాగం | రచయితల బృందం | 99 |
| 6.3 | కలంకారీ చిత్రాలు–మన సంస్కృతీ విశేషాలు | ఉపవాచకం | | 104 |
| 6.4 | సమాసాలు | వ్యాకరణం | | 108 |
| 7 | వివిధ కళలు | | | |
| 7.1 | అజంతా శిల్పి | పద్యభాగం | ఉందేల మాలకొండా రెడ్డి | 112 |
| 7.2 | తెలుగు జానపద గేయాలు | గద్యభాగం | | 118 |
| 7.3 | తేనీరు | ఉపవాచకం | మునిమాణిక్యం నరసింహారావు | 125 |
| 7.4 | ఛందస్సు | వ్యాకరణం | | 130 |
| 8 | దేశం – సమూహం – ప్రభుత్వం – నిర్వహణ | | | |
| 8.1 | ముసలివాడు | పద్యభాగం | దేవరకొండ బాలగంగాధర తిలక్ | 135 |
| 8.2 | క్రీడాకారిణులు | గద్యభాగం | రచయితల బృందం | 141 |
| 8.3 | కనువిప్పు | ఉపవాచకం | శ్రీచిలకమర్తి లక్ష్మీనరసింహం | 147 |
| 8.4 | అలంకారాలు | వ్యాకరణం | | 152 |
| 9 | ధార్మికత – తాత్వికత – చింతన | | | |
| 9.1 | గరుడ జంబుకోపాఖ్యానం | పద్యభాగం | తిక్కన | 154 |
| 9.2 | ధర్మదీక్ష | గద్యభాగం | పిలకా గణపతిశాస్త్రి | 163 |
| 9.3 | తరిగొండ వెంకమాంబ | ఉపవాచకం | | 172 |
| 9.4 | పారిభాషిక పదాలు | వ్యాకరణం | | 177 |
| 10 | మానవత్వం – వ్యక్తిత్వం | | | |
| 10.1 | రంతి దేవుని చరిత్రము | పద్యభాగం | బమ్మెర పోతన | 179 |
| 10.2 | నేనైతే | గద్యభాగం | | 185 |
| 10.3 | అబ్రహం లింకన్ – లేఖ | ఉపవాచకం | | 190 |
| 10.4 | పారిభాషిక పదాలు | వ్యాకరణం | | 192 |
| | వ్యాసాలు | | | 193 |
| | లేఖలు | | | 200 |
| | ఆంగ్ల సూక్తులు – అనువాదాలు | | | 205 |


( * ) గుర్తించిన పద్యాలను కంఠస్థం చేయాలి.

www.Padasalai.Net

www.Padasalai.Net www.Trb Tnpsc.com

గేయం

విభాగం 1

# 1.1. మేలుకొలుపు

– ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి



www.Padasalai.Net

## అభ్యసన లక్ష్యాలు

- సమాజ శ్రేయస్సు పట్ల కవికి ఉన్న బాధ్యతను తెలుసుకోవడం.
- సమాజ చైతన్యంలో కవుల పాత్ర ప్రధానమైనదని గుర్తించడం.

## కవి పరిచయం



ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి 1911లో విశాఖ జిల్లా, మాడుగుల గ్రామంలో జన్మించారు. వీరు ఉభయ భాషా ప్రవీణ పట్టం పొందారు. కొంతకాలం తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేశారు. 1964 నుండి కావలి జవహర్ భారతిలో తెలుగు అధ్యాపకులుగా ఉద్యోగం చేసి 1974లో పదవీ విరమణ పొందారు. ఖండకావ్య సంపుటి, హనుమచ్ఛాస్త్రి కథలు, విజయదశమి కథాసంపుటాలు మొదలగునవి వీరి ఇతర రచనలు. వీరు అనేక అంతేగాక సంస్కృత నాటకాలను తెలుగులోకి అనువదించారు. వీరి "కాళిదాస కళామందిరం" గ్రంథానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ బహుమతి లభించింది.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

★

కలమా! లెమ్మిక నిద్రc జిమ్ముకొని వీకన్ లోక కల్యాణపు
ష్కల మాంద్యమ్ములు నిండిపోయినవి రక్షః కృత్య పాండిత్యముల్
కల మా నాగరిక ప్రభావములు సంఘం బేలెడిన్ దీయగా
కలమాన్నంబులు విత్తనాధులకుcజిక్కన్ బక్కకూలారెడిన్

చాళుక్య సర్వ రాజ్యమ్ము గిఱ్ఱున ద్రిప్పు
నన్నయ్య మౌని గంటమ్ము చురుకు
మన్మసిద్ధి క్షమామండల భాగ్యమ్ము
నడపు తిక్కన్న గంటమ్ము చేవ

గర్వి సర్వజ్ఞసింగమ రాజు గుండెలో
నాటు పోతన్న గంటమ్ము పోటు
త్రోవ తప్పిన కృష్ణదేవ రాయలవారి
కనువిప్పు తిమ్మన్న కరము చలువ

తరతరమ్ముల 'వారసత్వము'గ వచ్చి
తెనుcగు కవుల పటిష్ఠ లేఖినుల నిలిచి
నేcటికే గాదు మఱియు నే నాcటి కైన
ఎల్ల జాతికి పునరుద్ధరించు గాక!

దక్షిణరాజు ముత్యాల శాలల పైడి
జలకమ్ము లాడు నుత్సవదినంబు
మదకరీంద్రము డిగ్గి యెదురేcగు నృపమౌళి
కరమందుకొను నాcటి గర్వరేఖ
ఘటికాశత గ్రంథకరణ పాండితి దండ
చరచి నిల్చిన యట్టి చతురగాథ
తాంబూల జాంబూనదాంబరంబులు వెట్టి
కృతి వేడు నృపతి మన్నించు ఠీవి

కాంచ నేమగు రంగు బంగారు కలల
నేcటికిని భావహర్మ్యాల నిదుర లోన?
పగిలిపోయిన ఆ స్వర్ణయుగము మఱచి
కనుc దెఱచి నగ్న సత్యలోకమ్ము చూడు!

**ఆలోచించండి - చెప్పండి**

- తాజ్ మహల్ నిర్మాణానికై రాళ్ళెత్తిన కూలీలకు గుర్తింపున్నదా?
- పంటను పండించడంలో రైతు పాత్ర ఎట్టిది?

మా పూర్వకవుల నిర్మల మానసములలో
వేంచేయు ముసలి రాయంచలార!
మీరు మీ ప్రేమ బంగారమ్ముగాను! మా
కంటికి రాని చక్రమ్ములార!
పూర్వ కావ్యమ్ము మొగ్గ విచ్చిన యంత
ఝుమ్మని మూఁగు భృంగమ్ము లార !
వెనుకటి మా రాజ వీధి శృంగారమ్ము
పండించి పూలమ్ము పడుచులార!



తడవులం బట్టి మా ప్రబంధముల నిలిచి
ఏలితిరి, మేము కూడ ఊరేగినాము,
నేడు తత్కల్పనా యవనిక చెదరె
క్రొత్త కలమిది, ఇకమీర లొత్తి గిలుడు!

ఇతఁడు మా రైతు తానెండ వానల మ్రగ్గి
ఎవరికోసరమొ పండించి పోయు
ఇతఁడు మా కూలి తానెవరికో సౌధమ్ము
నిలుప బండల నెత్తి నలిగిపోవు
ఇతఁడు మా కార్మికుండెవరి నిమిత్తమో
కైలాయసమ్ము పెకల్చి యూర్చు
ఇతడు మా జాతీయ హితుఁడేరి కొఱకునో
చెఱసాల లోనె కాపురము వెట్టె

కంటతడితోడ గర్వరేఖల వెలార్చి
ఆ పరార్థ జీవనుల మహత్వగాథ
కింత నీ యమృత స్పర్శమిచ్చి నేఁడు
కావ్యమల్లుము లేఖినీ! కదలి నీవు

**మీకు తెలుసా?**

- కందుకూరి వీరేశలింగం పంతులు,
- గిడుగురామమూర్తి పంతులు,
- గురజాడ అప్పారావు వీరందరూ తెలుగుదేశంలోని సంఘ సంస్కర్తలు.

www.Padasalai.Net

### భావాలు

1. ఓ కలమా! నిద్రలెమ్ము! లోక కళ్యాణార్థం చేసే అభివృద్ధి పనుల్లో మందకొండితనం విజృంభించడంతో సమాజం అచేతనమైంది. పంచభక్ష్య పరమాన్నాలతో విలాసవంతమైన జీవితాన్ని ఒకవైపు అనుభవిస్తూ, మరోవైపు తాము సమాజాన్ని రక్షిస్తున్నామని, ఉద్ధరిస్తున్నామని వారు చేసే కార్యాలు ప్రగల్భాలుగానే మిగిలిపోతున్నాయి. నాగరిక సమాజంలోని పేదలు వారి పటాటోపాలనే నిజమని నమ్ముతూ తమ జీవితాలను అగాథంలోకి నెట్టుకుంటున్నారు. దీనితో బక్కచిక్కి ఉన్న బడుగు జీవితాలు కుప్పకూలిపోతున్నాయి. (కాబట్టి

ఓ కలమా! నిద్రలెమ్ము.) చైతన్యవంతమైన నీ రచనల ద్వారా పేదల జీవితాలలోని అంధకారాన్ని తొలగించి వెలుగును నింపు.

2. నన్నయ్య కలం పదును చాళుక్య రాజ్య వైభవాన్ని ప్రజలకు చాటి చెప్పడానికి 'ఆంధ్ర మహాభారత' రచనకు శ్రీకారం చుట్టింది. మనుమసిద్ధి రాజ్యాన్ని కోల్పోయినప్పుడు అమాత్యుడు, ఆస్థాన కవియైన తిక్కన తన కవితా పాండిత్యంతో కాకతి గణపతి దేవుని మెప్పించి అతని మన్ననలతో తిరిగి రాజ్యాన్ని మనుమసిద్ధికి అప్పగించాడు. మనుమసిద్ధి పరిపాలనా వైభవాన్ని తన గంటం సహాయంతో దశదిశలా వ్యాపింపజేసిన అపర చాణక్యుడు తిక్కన.

3. పోతన భాగవతాన్ని తనకు అంకితమివ్వమని సర్వజ్ఞ సింగభూపాలుడు వేడినా అంగీకరించక, శ్రీరామునికి అంకితమిచ్చెను. సింగమ రాజు గుండెలోని గర్వాన్ని, ఒక్క పోటుతో అణచింది పోతన కలం. తోవ తప్పిన కృష్ణదేవరాయలకు కనువిప్పు కలిగించింది తిమ్మన కలం నుండి జాలువారిన పారిజాతాపహరణం. తరతరాల నుండి వారసత్వంగా ఎన్నో కావ్యాలు రచించింది మన తెలుగు కవుల లేఖిని. ఇప్పుడే కాదు ఎప్పటికీ ప్రపంచాన్ని ( లోకాన్ని) పునరుద్ధరించేంత శక్తివంతమైంది తెలుగు కలం.

4. శ్రీకృష్ణదేవరాయల కాలంలో జరిగే వసంతోత్సవాల్లో బంగారు పాత్రల నిండా ముత్యాలు నింపి వాటితో స్నానమాచరించే వాళ్ళు. మదపుటేనుగు దిగి అల్లసాని పెద్దనకు ఎదురు వెళ్ళి గండపెండేరం తొడిగిన సాహితీ సమరాంగణ సార్వభౌముడు శ్రీ కృష్ణదేవరాయలు. బంగారు తాంబూలమిచ్చి రామలింగ కవి కావ్యాన్ని తనకు అంకితమివ్వమని కోరాడు. రాయల కోరికను మన్నించి మంగళ వాయిద్యాల మధ్య 'శ్రీ ఘటికాచల మాహాత్మ్యాన్ని' కవి చక్రవర్తికి అంకితమిచ్చిన ఘనుడా వికటకవి.

5. భావకవిత్వమనే నిద్రలో అనాటి రంగురంగుల బంగారు కలలను నేటికీ చూడగలవా? ఒక్కసారి నేటి ఆధునిక యుగంలోకి తొంగి చూస్తే నాటి స్వర్ణయుగపు వైభవాలన్నీ చెదరిపోతున్నాయని తెలుస్తుంది.

6. పూర్వ కవుల మన్నలను, ప్రశంసలను పొందిన లేఖినులారా! వారిపట్ల నీ గౌరవాభిమానాలకు జోహార్లు. మొగ్గలు వికసించేంతలోనే తుమ్మెదలు వాటిపై మూగుతున్నట్లు ప్రాచీన కావ్యాలంటే మీకు మక్కువ ఎక్కువ. ఆనాటి రాజుల అంతఃపురాల్లో జరిగే అనేక సంఘటనలను రమ్యంగా రచించి లబ్ధి పొందావు కదా! (లేఖిని).

7. ప్రబంధ కావ్యాలను రచించి సాహితీ సామ్రాజ్యాన్ని చాలా కాలం ఏలితివి. మేము కూడా వాటిని చదివి ఆనందించాం. నేడు ఆ కల్పనా తెర తొలగిపోయింది. మీరిక విశ్రాంతి తీసుకోండి. ఇప్పుడు ఈ కొత్త కలం నూతన శకానికి నాంది పలికింది.

8. ఎండనక, వాననక రోజంతా కష్టపడి అందరి కోసం పంటలు పండించే వాడు మా రైతు. ఎవరి భవనానికో, బండల నెత్తిన ఇతడే మా కూలీ, ఎవరి కోసమో రక్తం కార్చి శ్రమించిన శ్రమజీవి మా కార్మికుడు. దేశహితం కోసం జైలుకు వెళ్ళిన మా జాతీయ నాయకులు వీరు. ఓ కలమా! కంటతడి పెట్టించే, గర్వించదగిన మా కష్ట జీవుల యదార్థ కథను నీ అమృతమైన స్పర్శతో అందమైన కావ్యంగా రాయడానికి మేలుకొను.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| మేలుకొలుపు | = | మేలుకొన చేయు; | వీకన్ | = | ఉత్సాహం; |
| మాంద్యం | = | జాడ్యం; | కృత్యం | = | పని; |
| విత్తం | = | ధనం; | క్షమా | = | నేల; |
| చేవ | = | సారం; | కరం | = | చేయి; |
| లేఖిని | = | కలం; | పైడి | = | బంగారం; |
| జలకమ్ము | = | స్నానమాడు; | మదకరి | = | మదించిన ఏనుగు; |
| నృపుడు | = | రాజు; | జాంబూనదం | = | బంగారం; |
| అంబరం | = | ఆకాశం; | కృతి | = | కావ్యం; |
| లోవి | = | గంభీరత; | హర్మ్యం | = | భవనం; |
| అంచ | = | హంస; | భృంగం | = | తుమ్మెద; |
| తడవు | = | అన్వేషణ; | అవనిక | = | భూమి. |
| సౌధం | = | భవనం; | | | |

### పర్యాయపదాలు

1. ఉత్సవం = పండుగ, పబ్బం, ఆమెత
2. కూలి = వేతనం, భరణం, మూల్యం
3. రాజు = ఇంద్రుడు, చక్రవర్తి, భూపాలుడు
4. అంచ = హంస, మరాళం, శంఖువు

### నానార్థాలు

1. కరం – హస్తం, మేఘం, కప్పం.
2. కల – స్వప్నం, విద్య, వడ్డీ.
3. కావ్యం – కృతి, సుఖం.

### ప్రకృతి – వికృతి

1. కావ్యం – కబ్బం
2. భృంగారం – బంగరు
3. కవి – కయి
4. పండితులు – పంతుల

### సంధులు

1. లెమ్మిక = లెమ్ము + ఇక – ఉకారసంధి
2. పునరుద్ధరించి = పునః + ఉద్ధరించు – విసర్గ సంధి

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

3. మదకరీంద్రం = మదకరి + ఇంద్రం - సవర్ణదీర్ఘ సంధి
4. జాంబునదాంబరం = జాంబూనద + అంబరం - సవర్ణదీర్ఘ సంధి
5. కావ్య మల్లుము = కావ్యము + అల్లుము - ఉకార సంధి

## సమాసాలు

1. సర్వజ్ఞ సింగమరాజు - సర్వజ్ఞ సింగమడు అనే పేరు గల రాజు - సంభావనా పూర్వపద కర్మధారయ సమాసం.
2. నిర్మల మానసం - నిర్మలమైన మానసం - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం.
3. కొత్త కలం - కొత్తదైన కలం - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం.

## ప్రశ్నలు

1. నన్నయ్య కలం గొప్పతనమేమిటి?
2. తిక్కన కలం నుండి వెలువడిన కావ్యమేది?
3. పోతన గొప్పతనాన్ని వివరించండి.
4. శ్రీకృష్ణదేవరాయలకు కనువిప్పు కలిగించినది ఎవరు?
5. ఎవరి యదార్థకథను కవి రాయమన్నారు?
6. 'మేలుకొలుపు' పాఠ్యభాగ సారాంశాన్ని వివరించండి.

## విద్యార్థులకు సూచన:

1. ప్రాచీన కవిత్వం ఆధునిక కవిత్వంలో గల ఇతివృత్త భేదాలను తెలుసుకోండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. ఆధునిక కవిత్వంలో ఉన్న అనేక కవితా ప్రక్రియలను విద్యార్థులకు వివరించండి.

## ప్రణాళిక పని

1. అగ్గిపుల్ల, సబ్బు బిళ్ళ, కుక్క పిల్ల కాదేదీ కవితకనర్హం అన్నారు శ్రీ శ్రీ. శ్రామికుడు, రైతు, త్యాగమూర్తులపై చిన్న చిన్న గేయాలు రాయడానికి ప్రయత్నించండి.
2. నీవే కలమైతే సమాజాన్ని ఎలా మేలుకొలుపుతావు.

పరిశ్రమలందు శ్రమించు వాడు...
పంటను పండించే వాడు...
నేతను (వస్త్రాలను) నేయువాడు..
కుండలను చేయువాడు...
బంగారు ఆభరణాలు తయారు చేయువాడు...

(ఉపయుక్త గ్రంథం - కావ్యమాల - మేలుకొలుపు - పుట - 197)

**సూక్తి** "కలం" నీ మనస్సుకు ప్రతిరూపం - సావెద్రా (స్పానిష్)
"మార్పును కోరుకుంటే కలానికి పదునుపెట్టు" - మార్టిన్‌లూథర్ (అమెరికన్)

గద్యభాగం

విభాగం 1

# 1.2. స్వభాష

– పానుగంటి లక్ష్మీనరసింహారావు

## అభ్యసన లక్ష్యాలు

- మాతృభాష ఆవశ్యకతను తెలుసుకోవడం.
- తెలుగు భాష గొప్పతనాన్ని తెలుసుకోవడం.

## రచయిత పరిచయం

పానుగంటి లక్ష్మీనరసింహారావుగారు 1865 నవంబర్ 2న రాజమండ్రిలోని సీతానగరంలో జన్మించారు. వీరి తల్లిదండ్రులు రత్నమాంబ, వేంకటరమణయ్య. ఉన్నతవిద్య వరకు రాజమండ్రిలోనే విద్యాభ్యాసం చేశారు. బళ్ళారి జిల్లాలోని ఆనెగొంది సంస్థానంలో దివానుగా కొంతకాలం చేసి, తరువాత పిఠాపురం సంస్థానంలో ఆస్థాన కవిగా స్థిరపడ్డారు.

సారంగధర, ప్రచండ చాణక్యం, విప్రనారాయణ, కంఠాభరణం, పూర్ణిమ, సరస్వతి, సరోజిని, సాక్షి మొదలగునవి వీరి ప్రసిద్ధ రచనలు. వీరి శైలి అద్భుతమైన గ్రాంథిక భాషా ప్రవాహంతో సున్నితమైన వ్యంగ్యంతో, చురుక్కుమనే హాస్యంతో అలరారుతుంది.

సమకాలీన సమస్యలపై తీవ్రంగా స్పందించి, సంఘ సంస్కరణకు నడుంకట్టి, తన రచనల ద్వారా ప్రజల్లో ఆలోచనలు రేకెత్తించిన పానుగంటివారు చిరస్మరణీయులు. వారి రచనలు ఈనాటి పరిస్థితులకు కూడా అద్దం పడుతున్నాయి. వీరు 1940 జనవరి 1న పరమపదించారు.

## పాఠ్యభాగ సందర్భం

ఒక పాఠశాల విద్యార్థులు తెలుగువాడైన ఒక పెద్దమనిషి వద్దకు వెళ్ళి, వార్షికోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించవలసిందిగా కోరారు. ఆయన న్యాయవాది వృత్తి చేస్తూ పేరు గడించినవారు. 'నేను వస్తానుగాని, తెలుగులో మాట్లాడలేను. ఇంగ్లీషులో మాట్లాడతా'నన్నాడు. పిల్లలు సరే అనక తప్పలేదు. సమావేశానికి వచ్చిన ఆ పెద్దమనిషి ఆంగ్లంలో 'దేహసాధన' గురించి పావుగంట మాట్లాడి 'విల్ ఎని జెంటిల్మెన్ కమ్ ఫార్వర్డు టు స్పీక్' అని ముగించాడు. అప్పుడా సభలోనున్న జంఘాలశాస్త్రి లేచి ఈ విధంగా ఉపన్యసించాడు.




హరహరా! మహాదేవశంభూ! మహాదేవశంభూ! ఎంత మాట వినబడెను. ఎంత మాట వినబడెను నాయనలారా! మీరు కూడ వింటిరి కాదా! నేనొక్కడనే వింటినా? ఏదో విని మఱియేదో యని భ్రమపడితినా? నాయనలారా! అట్లే యగునెడల నదృష్టవంతుడను గదా! నే నొకడను మాత్రమే యదృష్టవంతుడనా?ఆంధ్రు లందఱదృష్టవంతులే కదా! ఆంధ్రదేశమంతయు నదృష్టవంతమైనదేకదా? ఆంధ్రదేశమున బుట్టి, యాంధ్ర మాతాపితల కుద్భవించి, యాంధ్ర సంప్రదాయములభ్యసించి, యాంధ్ర జాతీయ తత్త్వసంపత్తిచే నభివృద్ధి నొంది, యాంధ్ర భాషలో బండితులై యాంధ్ర గ్రంథముల రచించి యాంధ్రభాషాదేవి కమూల్యాలంకారములుగా నర్పించి, యాంధ్ర దేశసేవ నాచరించి తమ యంగములు నసువులు నాత్మలు పవిత్రములుగ జేసికొని, ప్రాణములను బాసి పరమపదమును జేరిన ప్రాచీనాంధ్రులందఱు కూడ నదృష్టవంతులు కదా!

అయ్యయ్యో! అంత యదృష్టము పట్టునా? పట్టదు. వింటిని–నిజముగా వింటిని–నాది భ్రమము కాదు. తాత్కాలికోన్మాదము కాదు. మీరు గూడా నాతో పాటు వింటిరి. వినకయేమి చెవులు చిల్లులు పడినవా? మతి మందగించినదా! వినకపోవుట కూడనా! గుండెలు పగిలిపోవ వింటిమి–మనస్సు మండిపోవ వింటిమి–సిగ్గు చిమిడిపోవ వింటిమి– ప్రాణములు పైకెగిరిపోవ వింటిమి – నాయనలారా! "బ్రతికి యుండిన సుఖములు పడయవచ్చు" నని కవి చెప్పినాడే – ఇంకను జీవించి యున్నందుల కిదియా ఫలము? – ఇదియా సుఖము?

"ఆహాహా! ఇంతవరకు జీవింపకుండ నిదివరకే దేహములు చాలించుకొనిపోయిన దేశీయులు దివ్యభాగ్యాన్వితులు కారా? వారిట్టి మాటలను విని యుండక పోవుట వలన వారి భాగ్యము మింతింత యనవచ్చునా? మాట యన్న మాటయా? మాణిక్యముల మూట. మౌక్తికముల వేట. పరబ్రహ్మము నుండి ప్రణవము బయలుదేరినట్లు బయలుదేరినదే. ఆహాహా! ఏమని? ఏమని? మన యధ్యక్ష భగవానుని యాలాపకలాప మేది? వారు సాయించిన శ్రీ సూక్తి యేది? వారి యాస్యగహ్వరము నుండి యవతరించిన యాగమసూత్రమేది? చెప్పనా? ఆంధ్రుడు వచింపదగినది కాదే? చెప్పనా? చెప్పక తప్పునా? మన యగ్రాసనాధిపతి దేవుని కాంధ్ర భాష రాదట. ఆయన యాంధ్రమున మాటలాడనేలేరట. అయ్యయ్యో! ఆంధ్రమున మాటలాడలేకపోవుటయేమి? మూగవారు కారే! నంగి నంగి మాటలవారు కారే –మెమ్మె పెప్పె యనువారు కారే – ఆంగ్లేయ భాషాపండితాగ్రగణ్యులే – బర్కు సిసిరో డెమాస్థనీసు గ్లాడ్స్ నిత్యాది మహావక్తృవావదూకతా వైభవమును గబళించి, నమలి, చప్పళించి, మ్రింగి, జీర్ణించుకొని రక్తమాంసముల గలుపుకొనినవారే. ఇది గాక బి.ఎల్.పరీక్షలో గడతేరి, కాలాంబర కవచధారియై న్యాయమూర్తుల యెదుట గాకిని గ్రద్దను, గ్రద్దను గాకిని జేయజాలిన కర్కశతర్క వాగ్వాహినీ మోహినీకరణ దక్షులే. అట్టి వాగ్ధోరణీధీరులగు వీరులాంధ్రమున మాటలాడ లేకపోవుటయేమి? లేకపోవుట యనగా నాకేమో బోధపడలేదు. మ్యావుమని కూయలేని పిల్లి యెచ్చటనైన నుండునా? కిచకిచలాడలేని కోతిని మీరెచ్చటనైన జూచితిరా? ఈతరాని కప్ప యేదేశమందైనా నుండునా? పుట్టగానే క్యారుమనలేని బిడ్డ చచ్చిన దనుటకేమైన సందేహమా?



ఆంధ్రదేశమున బుట్టిన పక్షులైన ననవరత శ్రవణమున నాంధ్రమున మాటలాడుచుండగా – అయ్యయ్యో! మనుజుడే అంత మనుజుడే – ఆంధ్రమాతాపితలకు బుట్టినవాడే – ఆంధ్రదేశీయ వాయు నీరాహార పారణ మొనర్చినవాడే – అధమాధమ మారు సంవత్సరముల యీడు వఱకైన నాంధ్రమున మాటలాడిన వాడే – అట్టివాడాంగ్లేయ భాష నభ్యసించినంత మాత్రమున నిప్పుడాంధ్రమున మాటలాడలేకుండునా? ఆశ్చర్యము అవిశ్వసనీయము. అసత్యము.

పరభాషా పదములకర్థము తెలిసినంత మాత్రమున బరభాషా పాండిత్యము లభించినదని భ్రమపడకుడు. భాషలోని కళను బ్రాణమును తత్త్వము నాత్మను గనిపట్టవలయును. అది మీకసాధ్యము. తుదకిన్ని యీనాముల నమ్మి యమ్మమెడలోని పుస్తె పూసలమ్మి – వంట యింటి పాత్రల నమ్మి – దైన్యపడి – వారములు చేసికొని – ముష్టి యెత్తి సంపాదించిన – యాంగ్లేయభాషలోని పాండిత్యపుంబస యీరంగులోనికి దిగినది. ఈ విధముగా బ్రద్దలైనది.

స్వభాష యిదివఱకు మీ చేతఁజావనే చచ్చినది. మీగతి యెంత యుభయభ్రష్టమైనదో చూచుకొంటిరా? మీరు వెచ్చించిన ధనములో బడిన శ్రమములో వినియోగపఱచిన కాలములోఁ, బొందిన దైన్యములో, నేడ్చిన యేడ్పులలో, బదునాలవవంతైన నక్కఱలేకుండ మీరు దేశభాషాపండితులై యుందురు. స్వభాషను మీరు నేర్చుకొనుట కేమంత శ్రమమున్నది? అక్షరాభ్యాస దినము నుండియే మీరు స్వభాష నభ్యసించుచున్నారని యనుకొనవలదు. మీ తల్లి కడుపులో నున్నప్పుడే నేర్చుకొనుట మొదలుపెట్టినారు.

**ఆలోచించండి – చెప్పండి**

- నిజమైన భావప్రేరణ, ప్రగతి దేని మూలంగా లభిస్తాయి?
- ఎన్నో వేల సంవత్సరాల చరిత్ర కలిగిన తెలుగు భాష వన్నె తగ్గడానికి గల కారణాలేమిటి?

ఉపాధ్యాయుడైన నక్కఱలేకుండ గ్రంథములూరక చదువుకొనుచుఁబోయిన యెడల భాషాజ్ఞాన సంపాదన మీకెంతసేపు? నాకాంధ్ర భాష రాదని మన యధ్యక్షుఁడు కంఠోక్తిగాఁ బలికినాఁడు. మా భాష మాకు రాదను ననర్థవాక్యమాంధ్రుని నోట నుండి వెడలఁదగదు. ఏ జాతివారి నోట నుండియు నంతే – ఆంధ్రదేశమున పుట్టి యెంత కాలమైనదో, ఆంధ్రజాతి పుట్టి యెంత కాలమయినదో, ఇట్టి యనుచితవాక్యము నేఁడు బయలువెడలినది. అనుచితమనుమాట నిస్సందేహము. పోనిండు దీనికేమి? అనుచితతకు – నసందర్భతకు – నవకతవకకు – ననేక సంవత్సరముల నుండి యలవాటు పడియేయున్నాము. భాష మీకు రాదేమి? అబ్బా! మీరే ప్రయత్నము చేసినారని రాదనుచున్నారు? భాష తనంతతాను మీకు వచ్చుననియే యనుకొనుచున్నారా?

అందఱు తెలుఁగు మాటలాడవలసిన యిందఱిలో నీవొక్కఁడ వింగ్లీషులో మాటలాడితివి! కావు కావు మని యనవలసిన కాకులన్నిటిలో నొక్క కాకి కొక్కొరొకో యని యఱచిన యెడల మిగిలిన కాకులు దానిని ముక్కుతో

బొడిచివేయక మానునా? మేము నీవంటి యనేక ప్రకృతుల కలవాటు పడినవారము కావున సరిపోయినది. కాని లేకున్న నేమి కాఁదగినది? ఆంగ్లేయ భాష యేల చదువుకొంటివని నేనధిక్షేపింపను. ఇంతకన్న నధికజ్ఞానమును గూడ నీవాభాషలో సంపాదింపుము. నాకు మరింత యిష్టము. కాని నీయాంగ్లేయ భాషాజ్ఞానమెందులకో నీవెఱుఁగుదువా? ఆంగ్లేయ భాషయే కాదు, ఇంక ననేక భాషలు కూడ నేర్చుకొనుము. నీవు సంపాదించిన పరభాషా జ్ఞానమంతయు నీభాష నభివృద్ధి పఱచుటకే. నీ భాషను భాగ్యవత్తరమును జేయుటకే – నీ భాషను బరభాషా గ్రంథ ప్రశస్తాభిప్రాయములతో వన్నెపెట్టుటకే – అంత కంటే వేఱు కాదే. ఆంధ్రభాషలో "అ, ఆ"ల కంటే నవతలి యక్కఱము లెఱుఁగని వాఁడవుకదా? ఆంధ్రుఁడవై యుండియు నాంధ్ర భాషలో 'ఆ'యని నోరు మెదపలేనివాడవు కదా? నీ యాంగ్లేయ భాషాజ్ఞానమును దేశమున కెట్లుపచరింపఁదలఁచితివో చెప్పుము. నాయనా! నిన్ను గ్రంథములు వ్రాయుమని కోరుచున్నా ననుకొంటివేమో? నీవు వ్రాయనదేమి? పార్టీలనెత్తిని పేఁడ –ఏ గ్రంథమును నీవు వ్రాయవలదు – ఏ గ్రంథము జదువవలదు. ఏడుపులో

> **మీకు తెలుసా?**
>
> 'వ్యవహారిక భాషా పితామహుడు' గిడుగు వెంకటరామమూర్తి పంతులుగారు విద్యాలయాలలో, పత్రికలలో వ్యవహారిక భాషనే వాడాలని ఉద్యమించారు.

గూడ మనకస్వతంత్రత యేమి కర్మము? అందుకు సర్వస్వతంత్రులము సంపూర్ణాధికారులమే కదా? ముష్టి బ్రాహ్మణుడు నీ యింటికి వచ్చి యాయావరపు బ్రాహ్మణుడి నయ్యాయని యఱవక "బాయ్! రూములో నున్న పాట్‌లో రైస్ యేమైన నున్నదేమో, కైన్‌డ్లీ గెటిట్ హియర్". థాంకుయూ ఇన్ ఆంటిసిపేషన్" అని నీతో సంభాషింపఁగ నీవాతనికి ముష్టి వేయుదువా? మూఁతిమీఁద నీడ్చి యొక్కటి వేయుదువా? అలాగే మన ముష్టిలోని యీ యింగ్లీషు మాటలు కూడ నంత గౌరవప్రదములే యని నిశ్చయముగా నమ్ముఁడు – నమ్ముఁడు.

నాయనలారా! మీ సభా కార్యక్రమము నంతయుఁ జెడఁగొట్టితిని. నన్ను మీరు క్షమింపవలయును. మఱి యెప్పుడైన నీ సభ తిరుగఁజేసికొనుడు. ('అప్పుడు మీరధ్యక్షులుగా రావలయును' కేకలు) నాయనలారా! అటులే – మీరంత యాంధ్రభాషాభిమానముతోఁ బ్రవర్తించుచున్నప్పుడు నా చేతనైన సేవను నేను జేయనా? ఇఁక నాల్గు మాటలు మాత్రము చెప్పుదును. ఆంధ్ర భాష బొత్తిగ రానివానితోడనే కాని మీరాంగ్లేయమున నెన్నఁడు మాటాడవలదు. మీరు మీ మిత్రులకుత్తరము వ్రాయునప్పుడు 'డియర్‌ఫ్రెండ్'తో నారంభించి 'యువర్సుట్రూలీ'తో బూర్తి చేయక 'బ్రహ్మశ్రీ' తోడనో? 'మహారాజశ్రీ' తోడనోయారంభించి, 'చిత్తగించవలయును'తో బూర్తి చేయవలయును. ఆంధ్ర భాష వచ్చిన వాని కాంగ్లేయభాషలో నుత్తరమెన్నఁడును వ్రాయకుడు వ్రాయకుఁడు. ఈ నియమములను మీరు చేసికోఁగలరా?(అభ్యంతరమేమి యనుకేకలు) నూతనముగా నచ్చుపడుచున్న యాంధ్ర గ్రంథము లెల్లను విమర్శనబుద్ధితోఁజదువుఁడు. తొందరపడి యధిక్షేపింపకుఁడు. శనివారాది వారములందు రాత్రి తప్పకుండ రెండు గంటలు పురాణ పఠనమునఁ గాలక్షేపము చేయుఁడు. స్వభాషా పత్రికలను జూడకుండ నావలఁ బాఱవేయకుఁడు. ఆంగ్లేయ భాషాగ్రంథములు మీరు చదువుచున్నప్పుడు వానిలో 'మన భాషకక్కఱకువచ్చు నంశము లేమియా" యని తదేక దృష్టితోఁ జూచుచు వానిని మెదటిలోఁ బదిలపఱపుఁడు.

మీరీ నియమము లొనర్చుకొని పట్టుదలతోఁ బాటించి పుట్టుక చేతనే కాక, బుద్ధి చేత, స్వభావముచేత, యోగ్యత చేత, నాంధ్రులని యనిపించుకొనుడు.

**ఓమ్ శాంతి శ్శాంతి శ్శాంతిః**



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| మాతాపితలు | = | తల్లిదండ్రులు | అసువులు | = | ప్రాణాలు |
| అవిశ్వసనీయం | = | నమ్మలేనిది | అధిక్షేపం | = | ఎత్తిపొడుపు |
| కర్కశం | = | కఠినం | ప్రణవం | = | ఓంకారం |
| ఉపసంహారం | = | ముగింపు | ఉద్భవించుట | = | పుట్టుట |
| ఉన్మాదం | = | పిచ్చి | దీక్ష | = | పట్టుదల |

### పర్యాయపదాలు

1. పండితుడు – కోవిదుడు, దీర్ఘదర్శి, ప్రజ్ఞావంతుడు
2. కాకి – చిరంజీవి, వాయసం, అరిష్టం
3. బుద్ధి – మతి, మేధ, ప్రజ్ఞ

### నానార్థాలు

1. కళ – రాగం, అందం, విద్య
2. అభిమానం – గర్వం, జ్ఞానం, సంరక్షణ

### ప్రకృతి – వికృతి

1. భాష – బాస
2. పక్షి – పక్కి
3. గౌరవం – గారవం
4. విద్య – విద్దె
5. ఆశ్చర్యం – అచ్చెరువు

### సంధులు

1. వివిధాంశాలు = వివిధ + అంశాలు – సవర్ణదీర్ఘసంధి
2. అగ్రాసనాధిపతి = అగ్రాసన + అధిపతి – సవర్ణదీర్ఘసంధి
3. ప్రాచీనాంధ్రులు = ప్రాచీన + ఆంధ్రులు – సవర్ణదీర్ఘసంధి
4. అక్షరాభ్యాసం = అక్షర + అభ్యాసం – సవర్ణదీర్ఘసంధి
5. కంఠోక్తి = కంఠ + ఉక్తి – గుణసంధి

### సమాసాలు

1. అసత్యం – సత్యం కానిది – నఞ్ తత్పురుష సమాసం.
2. భాషాజ్ఞానం – భాష యందు జ్ఞానం – సప్తమీ తత్పురుష సమాసం.

www.Padasalai.Net

3. మాతాపితలు - మాతయును పితయును - ద్వంద్వ సమాసం.

4. భాషాపాండిత్యం - భాషయందు పాండిత్యం - సప్తమీ తత్పురుష సమాసం.

## ప్రశ్నలు

1. పానుగంటి లక్ష్మీనరసింహారావుగారి గురించి పేర్కొనండి.
2. ప్రాచీనాంధ్రులు అదృష్టవంతులని జంఘాలశాస్త్రిగారు ఎందుకు చెప్పారు?
3. జంఘాలశాస్త్రిగారు దేనిని అసాధ్యమన్నారు?
4. పరభాషా జ్ఞానం దేని అభివృద్ధికి ఉపయోగించాలని శాస్త్రిగారు పేర్కొన్నారు.
5. పానుగంటి వారు సూచించిన స్వభాషా నియమాలు ఏవి??

## విద్యార్థులకు సూచన

1. జంఘాలశాస్త్రి పాత్రను ఏకపాత్రాభినయం చేయండి.
2. ఆంగ్లపదాలు వాడకుండా తెలుగులో మాట్లాడడానికి ప్రయత్నం చేయండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. పానుగంటి వారి 'సాక్షి' వ్యాసాలు విద్యార్థులకు పరిచయం చేయండి.
2. గ్రాంథిక భాషకు, వ్యావహారిక భాషకు మధ్య గల భేదాలను తెలపండి.

## ప్రణాళికా పని

1. ఈ పాఠంలోని ఏవైనా రెండు పేరాలను వ్యావహారిక భాషలోకి మార్చి రాయండి.
2. ఈ పాఠంలో ఆంగ్ల భాష గురించి ప్రస్తావించిన అంశాలను గుర్తించండి.

**సూక్తి**

భాష నీది ఏమి వేషమురా
ఈ భాష ఈ వేషమెవరి కోసమురా
ఆంగ్లమందున మాటలనగానే
ఇంత కుల్కెదవెందుకురా!
తెలుగువాడివై తెలుగు రాదనుచు
సిగ్గులేక ఇంక చెప్పుటెందుకురా!
అన్య భాషలు నేర్చి ఆంధ్రమ్ము రాదంచు
సకిలించు ఆంధ్రుడు

— ప్రజాకవి కాళోజీ

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

ఉపవాచకం

విభాగం 1

# 1.3. టంగుటూరి ప్రకాశం పంతులు



టంగుటూరి ప్రకాశం పంతులు (ఆగష్టు 23, 1872 - మే 20, 1957) సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమరయోధుడు మరియు ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి. నిరుపేద కుటుంబంలో పుట్టి, వారాలు చేసుకుంటూ చదువుకుని, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన ధీరోదాత్తుడు, టంగుటూరి ప్రకాశం పంతులు. 1940-50లలో ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం ఒకరు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించారు. మద్రాసులో "సైమన్ కమిషన్" వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా గుండెనుంచి "ఆంధ్రకేసరి" అని పేరు పొందినవారు.

### బాల్యం

ప్రకాశం 1872 ఆగస్టు 23న ప్రకాశం జిల్లా కనపర్తి గ్రామంలో మేనమామ ఇంట జన్మించారు. ఒక సంవత్సరం తర్వాత వల్లూరు చేరుకున్నారు. వల్లూరులో ప్రకాశం తండ్రి టంగుటూరి గోపాలకృష్ణయ్య కరణం ఉద్యోగం చేసేవారు. ప్రకాశం బాల్యం వల్లూరులోనే గడిచింది. మూడవ తరగతి వరకు ప్రకాశం వల్లూరులోనే చదివారు. ఆయన పదకొండోయేట తండ్రి మరణించడంతో, పిల్లలను తీసుకుని తల్లి ఒంగోలు చేరింది. ఒంగోలులో ఆమె భోజనశాల నడపవలసి వచ్చింది. ఆ రోజుల్లో ఇలాంటి వృత్తి చేసే వారిని సమాజంలో చాలా తేలికగా చూసేవారు. పూటకూళ్ళ వ్యాపారం చేసే తల్లి సంపాదన చాలక, ప్రకాశం ధనికుల ఇళ్ళల్లో వారాలకు కుదిరారు. పిన్న వయసులోనే ప్రకాశం నాటకాలు వేసేవారు. తెల్లగా అందంగా ఉండడంతో ఆడ, మగ రెండు వేషాలు కూడా వేసేవారు. ఆటల్లో కూడా చాలా చురుగ్గా ఉండేవారు. క్రికెట్ చాలా చక్కగా ఆడేవారు. ఆ వయసులో అల్లరిగా తిరిగేవారు.

### చదువు

వల్లూరులో ప్రకాశం ప్రాథమిక విద్య సాగింది. అల్లరి చిల్లరి సావాసాల వల్ల, నాటకాల వ్యాపకం వల్ల, ప్రకాశానికి మెట్రిక్ పాస్ అవడం కష్టమయ్యింది. మిషను పాఠశాల ఉపాధ్యాయుడైన ఇమ్మానేని హనుమంతరావు నాయుడు చలవతో ప్రకాశం ఫీజు లేకుండా ప్రీ మెట్రిక్‌లో చదివారు. నాయుడు రాజమండ్రికి నివాసం మారుస్తూ, ప్రకాశాన్ని తనతో తీసుకువెళ్ళి, అక్కడ ఎఫ్.ఏ.లో చేర్పించారు. తరువాత మద్రాసుకు పంపించి, న్యాయశాస్త్రం చదివించారు. ప్రకాశం 1890లో తన అక్క కూతురైన హనుమాయమ్మను పెళ్ళి చేసుకున్నారు. ఆ తరువాత

కొద్దికాలంపాటు ఒంగోలులో న్యాయవాద వృత్తి చేసి, 1894లో మళ్ళీ రాజమండ్రి చేరారు. వృత్తిలో బాగా పేరూ, పుష్కలంగా ధనం సంపాదించారు. తన 35వ ఏట రాజమండ్రి పురపాలక సంఘానికి అధ్యక్షుడయ్యారు.

## ఇంగ్లాండులో విద్యాభ్యాసం

అప్పట్లో ప్రకాశం సెకండ్ గ్రేడ్ ప్లీడరు. కనుక పై స్థాయి కోర్టులలో వాదించడానికి అర్హత లేదు. బారిస్టరులకు మాత్రమే ఆ అర్హత ఉండేది. ఒకసారి ప్రకాశం ప్రతిభ గమనించిన ఒక బారిస్టరు ప్రకాశాన్ని కూడా బారిస్టరు అవమని ప్రోత్సహించారు. ఆ సలహా నచ్చి, ప్రకాశం 1904లో ఇంగ్లాండు వెళ్ళారు. వెళ్ళే ముందు మహాత్మాగాంధీలాగానే మద్యం, మాంసం, పొగాకు ముట్టనని తల్లికి మాట ఇచ్చి ఒప్పించారు. దీక్షగా చదివి బారిస్టరు అయ్యారు. అక్కడ భారతీయ సొసైటీలో చేరి 'దాదాభాయి నౌరోజీ' బ్రిటీషు పార్లమెంటుకు ఎన్నిక కావడానికి ప్రచారంలో పాలుపంచుకొన్నారు. ఈ సమయంలో ప్రకాశానికి జాతీయ భావాలు, సాంఘిక కార్యక్రమాలపై ఆసక్తి పెరిగాయి.

## బారిష్టరుగా

1907లో, లండనులో ప్రశంసాపత్రంతో బారిష్టరు కోర్సు పూర్తిచేసుకొని భారతదేశం తిరిగివచ్చాక,ప్రకాశం మద్రాసు హైకోర్టులో ప్రాక్టీసు ప్రారంభించారు. అప్పట్లో మద్రాసులో ప్రసిద్ధి చెందిన బారిష్టరులందరూ ఆంగ్లేయులు లేదా తమిళులు. పేరుపొందిన తెలుగు బారిష్టరులలో ఈయనే ప్రప్రథముడు. ప్రకాశం పౌర మరియు నేర వ్యాజ్యాలనన్నింటినీ చేపట్టేవారు. ఈయన చేపట్టిన క్రిమినల్ కేసుల్లో 'ఆష్' హత్యకేసు ఒక ప్రసిద్ధిచెందిన కేసు. తిరునెల్వేలిలో కలెక్టరుగా పనిచేస్తున్న ఆష్, 1907లో కాల్చిచంపబడ్డారు. ఈ సంఘటన బెంగాలుకి చెందిన జాతీయవాద నేత 'బిపిన్ చంద్రపాల్' ఆ ప్రాంతాన్ని పర్యటిస్తూ దేశభక్తిపై ఉత్తేజపూరితమైన ప్రసంగాలు చేస్తున్న సమయంలో జరిగింది. ప్రకాశం ఈ హత్య కేసులో, ఒక ముద్దాయి తరఫున వాదించి ఆయనకు స్వల్పశిక్ష పడేటట్టు చేశారు. ప్రకాశం, లా టైమ్స్ అనే న్యాయవాద పత్రికకు కూడా సంపాదకత్వం వహించేవారు. అదే సంవత్సరం బ్రిటిషు ప్రభుత్వం పాల్ ప్రసంగాలు రాజద్రోహాన్ని ఉసిగొల్పేవిగా, ఉద్రేకపూరితంగా ఉన్నవని భావించటం వలన, ఇతరులు ముందుకు రావటానికి భయపడే సమయంలో, ఈయన బిపిన్ చంద్రపాల్ ఇచ్చిన ప్రసంగాలకు హాజరయ్యేవారు. లక్నో ఒడంబడిక తర్వాత ప్రకాశం కాంగ్రెసు పార్టీ మీటింగులకు తరచుగా హాజరు కావటం ప్రారంభించి, 1921 అక్టోబరులో సత్యాగ్రహ ప్రతినపై సంతకం చేశారు. 1921లో స్వాతంత్ర్య సమరంలో అడుగుపెట్టి వృత్తిని వదలిపెట్టేనాటికి, లక్షల్లో సంపాదించారు. ఆ యావదాస్తినీ, దేశసేవకే ఖర్చు చేసారు.

## ప్రజాసేవలో

లాభదాయకమైన న్యాయవాద వృత్తిని వదిలి ఇంగ్లీషు, తెలుగు మరియు తమిళ భాషలలో ఏకకాలంలో విడుదలవుతున్న 'స్వరాజ్య పత్రిక'కు సంపాదకత్వం చేపట్టారు. ఈయన ఒక జాతీయ పాఠశాలతో పాటు ఒక ఖాదీ ఉత్పత్తి కేంద్రాన్ని కూడా నడిపారు. 1921 డిసెంబర్‌లో జరిగిన అహమ్మదాబాదు సదస్సులో కాంగ్రెసు పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు. ఏదైనా అలజడి కానీ, కల్లోలం కానీ జరిగినప్పుడు ప్రజలను ఓదార్చేందుకు అక్కడ పర్యటించేవారు. ఈయన అకాలీ సత్యాగ్రహమప్పుడు పంజాబ్ ప్రాంతంలో, హిందూ-ముస్లిం ఘర్షణలు తలెత్తినపుడు ముల్తాన్ లోనూ పర్యటించారు. కేరళలో మోప్లా తిరుగుబాటు సమయంలో బయటిప్రాంతాల వారిపై నిషేధం విధించినా లెక్కచేయకుండా ఆ ప్రాంతాన్ని పర్యటించి, పర్యవసానంగా ఊటీలోని తన ఆస్తిని ప్రభుత్వానికి కోల్పోయారు. 1922లో సహాయనిరాకరణోద్యమం సందర్భంగా గుంటూరులో 30,000 మంది

స్వచ్ఛందకులతో ఒక ప్రదర్శనను నిర్వహించారు. 1926లో కేంద్ర శాసనసభకు కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా ఎన్నికైనారు. అక్కడ విఠల్‌భాయి పటేల్, మదన్ మోహన్ మాలవ్యా, జిన్నా మరియు జి.డి.బిర్లా వంటి జాతీయ నాయకులు ప్రకాశం సహచరులు.

## రాజకీయ జీవితం

1921లో ఆంధ్ర ప్రాంతీయ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1921 అక్టోబర్ 29న 'స్వరాజ్య' అనే దినపత్రికను ప్రారంభించారు. కొద్ది కాలంలోనే, ఈ పత్రిక మంచి ఆదరణ చూరగొన్నది. దీని తెలుగు, తమిళ సంచికలకు ప్రజలు ఎగబడ్డారు. 1928లో మద్రాసులో సైమన్ కమిషను బహిష్కరణ ఉద్యమంలో పాల్గొని, తుపాకికి ఎదురు నిలిచి, కాల్చమని సవాలు చేసారు. ఆయన ధైర్యసాహసాలకు మెచ్చి ఆంధ్ర ప్రజలు ఆయనకు 'ఆంధ్ర కేసరి' అనే బిరుదునిచ్చి గౌరవించారు. 1937లో కాంగ్రెసు అధికారంలోకి వచ్చినపుడు, రాజాజీ మంత్రివర్గంలో ఆయన రెవిన్యూమంత్రి అయ్యారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 1946లో మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికై, 13 నెలలపాటు ఆ పదవిలో కొనసాగారు. ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు. స్వంతపార్టీలోని అంతర్గత రాజకీయాలకు ఆయన ప్రభుత్వం బలయ్యాక, పార్టీ నుండి బయటకు వచ్చి, స్వంతంగా ప్రజాపార్టీని స్థాపించారు.

## ఆంధ్రకేసరి

సైమన్ కమీషను, వెళ్లిన చోటల్లా నల్లజెండాలతో నిరసన ప్రదర్శనలు స్వాగతం పలికాయి. 1928, మార్చి 2న కమీషన్ బొంబాయిలో అడుగుపెట్టినపుడు పోలీసులు మద్రాసు వంటి సున్నిత ప్రదేశాలలో నిరసన ప్రదర్శనలను అనుమతించలేదు. అయితే, ప్యారీస్ కార్నర్ వద్ద మద్రాసు హైకోర్టు సమీపంలో మూక విపరీతంగా పెరిగిపోయింది. వాళ్లను చెల్లాచెదురు చేయటానికి పోలీసులు కాల్పులు జరిపారు. పార్థసారథి అనే యువకుడు కాల్పులకు గురై అక్కడికక్కడే మరణించాడు. ఆ యువకుని మృతదేహాన్ని సమీపించిన వారెవరినైనా కాల్చుతామని పోలీసులు హెచ్చరించారు. దీనిపై కోపోద్రిక్తుడైన ప్రకాశం, తన చొక్కా చించి ధైర్యంగా గుండె చూపించారు.

1937లో కాంగ్రెసు పార్టీ ప్రాంతీయ ఎన్నికలలో పోటీ చేసి ఇతర ప్రాంతాలతో పాటు మద్రాసు ప్రెసిడెన్సీలో కూడా ఆధిక్యత తెచ్చుకున్నది. ముఖ్యమంత్రి పదవికి అభ్యర్థిగా ప్రకాశం ముందున్నప్పటికీ, క్రియాశీల రాజకీయాలకు తిరిగివచ్చిన రాజాజీ ముఖ్యమంత్రి అయ్యేందుకు అనువుగా, కాంగ్రెసు అధిష్టానవర్గం కోరిక మేరకు తప్పుకున్నారు. రాజాజీ మంత్రివర్గంలో ప్రకాశం రెవిన్యూ శాఖామంత్రిగా పనిచేశారు. మంత్రిగా ఈయన చేసిన పనులలో ముఖ్యమైనది, బ్రిటీషు ప్రభుత్వం పాటించే జమిందారీ వ్యవస్థ వలన వ్యవసాయరంగంలో జరుగుతున్న అవకతవకలను పరిశీలించటానికి ఒక విచారణా సంఘాన్ని ఏర్పాటు చేసి, దానికి అధ్యక్షత వహించటం. రెండవ ప్రపంచ యుద్ధం రావడంతో కాంగ్రెసు మంత్రివర్గాలు, యుద్ధంలో భారతదేశం పాల్గొనటం గురించి తమను సంప్రదించలేదని రాజీనామా చేయటం. 1941లో యుద్ధ ప్రయత్నాలకు వ్యతిరేకంగా వ్యక్తిగత సత్యాగ్రహం చేసిన ప్రముఖ దక్షిణ భారతదేశ నాయకులలో ప్రకాశం ప్రథముడు.

1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు ప్రకాశాన్ని అరెస్టు చేసి మూడు సంవత్సరాలు జైల్లో పెట్టారు. 1945లో జైలునుండి విడుదలైన తర్వాత, ప్రజలకు చేరువకావటానికి దక్షిణ భారతదేశమంతా పర్యటించారు. 1946లో కాంగ్రెసు పార్టీ తిరిగి మద్రాసు ప్రెసిడెన్సీలో పోటీచేసి గెలిచింది. ఈ తరుణంలో 1946 ఏప్రిల్ 30న ప్రకాశం మద్రాసు ముఖ్యమంత్రిగా ఎన్నికైనారు. ఈయనతో పాటు తమిళ నాయకుడైన


kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

కె.కామరాజ్, జాతీయ నాయకులైన గాంధీ మరియు నెహ్రూల అభ్యర్థి అయిన రాజాజీ ముఖ్యమంత్రి అవటాన్ని వ్యతిరేకించారు. అయితే, పార్టీలోని వివిధ వర్గాల విభిన్న అభిమతాలకు అనుగుణంగా పనిచేయలేక ప్రకాశం ప్రభుత్వం కేవలం 11 నెలలే మనగలిగింది.




## స్వాతంత్ర్యానంతరం

సామాన్య ప్రజల సంక్షేమార్థమై ప్రకాశం, తన వ్యక్తిగత భద్రతను, జవహర్‌లాల్‌నెహ్రూ చేసిన హెచ్చరికలనూ, లెక్కచేయకుండా 1948లో నిజాం పాలనలో ఉన్న హైదరాబాదు రాష్ట్రాన్ని సందర్శించారు. నిజాం యొక్క సహాయసహకారాలతో సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న రజాకార్ల నాయకుడు ఖాసిం రిజ్వీని కలిసి, రిజ్వీ తన అదృష్టాన్ని చాలా దూరం లాగుతున్నాడని హెచ్చరిక చేశారు. ఈ సందర్భంలో ప్రకాశం ధైర్యానికి మెచ్చుకోలుగా రజాకార్లు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు.

1952లో ప్రజాపార్టీని స్థాపించి అధికారంలో ఉన్న కాంగ్రెసు పార్టీ మంత్రులందరూ ఎన్నికలలో ఓడిపోయేట్టు చేశారు. అయితే ప్రజాపార్టీకి సొంతగా అధికారానికి వచ్చే మద్దతు చేకూరకపోవడంతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి వచ్చింది. అయితే బలనిరూపణకు ముందే ఈ సంకీర్ణం కూలిపోయింది.

అంతలో 1952 డిసెంబర్‌లో పొట్టిశ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకై ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ మరణించటంతో ఉద్యమం తీవ్రతరమైంది. ఉద్యమ ఫలితంగా 1953 అక్టోబర్ 1న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు దానికి తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం నియమితులయ్యారు. ఆయన పాలనా కాలంలో ప్రముఖ సంఘటనలెన్నో జరిగాయి. రాష్ట్రావతరణ మొదటి వార్షికోత్సవాన 2000 మంది ఖైదీలకు క్షమాభిక్ష, తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం స్థాపన, సేద్యపు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, విజయవాడ వద్ద కృష్ణా నదిపై బారేజి నిర్మాణం వీటిలో ప్రముఖమైనవి. కమ్యూనిష్టులు ఈయన పాలనను వ్యతిరేకించటం, సోషలిస్టులు మద్దతు ఉపసంహరించటం వలన ముఖ్యమంత్రి అయిన 14 నెలలకే అవిశ్వాస తీర్మానంతో ఆయన ప్రభుత్వం కూలిపోయింది.

1955లో మధ్యంతర ఎన్నికలు నిర్వహించే సమయానికి ప్రకాశం క్రియాశీల రాజకీయాలనుండి విరమించుకున్నారు. 1956, నవంబర్ 1న అప్పటి హైదరాబాదు రాష్ట్రంలోని తెలంగాణా ప్రాంతం, ఆంధ్ర రాష్ట్రంలో కలిసిపోయి 'ఆంధ్ర ప్రదేశ్' అవతరించింది. ప్రకాశం అనుయాయి అయిన 'నీలం సంజీవరెడ్డి' సమైక్య రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయినారు. రాజకీయాలనుండి వైదొలిగినా, ప్రకాశం చురుకుగా రాష్ట్రమంతటా పర్యటించారు. అలాంటి ఒక ఒంగోలు పర్యటనలో వడదెబ్బకు గురై, నీరసించి హైదరాబాదులో ఆసుపత్రిలో చేర్పించబడ్డారు. అక్కడే ప్రకాశం 1957, మే 20న పరమపదించారు.

### ఆత్మకథ

ఆయన ఆత్మకథ "నా జీవిత యాత్ర" పేరిట నాలుగు భాగాల పుస్తకంగా విడుదల అయింది. ఇందులో మూడు భాగాలను ఆయన రాయగా, నాలుగో భాగం మాత్రం 'తెన్నేటి విశ్వనాథం' రాశారు. దీనిలో స్వాతంత్ర్యోద్యమ నాయకుల మనస్తత్వాలు, అప్పటి ప్రజల స్థితిగతులు వివరించబడినవి. తెలుగు సమితి హైదరాబాదు ఆగష్టు 2006లో ప్రచురించింది. ఈ పుస్తకం హిందీలోకి కూడా అనువదింపబడింది.

### ప్రకాశం జిల్లా ఏర్పాటు

స్వాతంత్ర్య సమరయోధునిగా ప్రకాశం యొక్క ఉత్తరదాయిత్వం నేటికీ ఆంధ్రదేశంలో వెలుగొందుతూ ఉంటుంది. టంగుటూరి ప్రకాశం పంతులు జాతికి చేసిన సేవలకు గుర్తుగా 1972 డిసెంబర్ 5న ఒంగోలు జిల్లా పేరును 'ప్రకాశం జిల్లా'గా మార్చారు. గుంటూరు జిల్లాలో మూడు తాలూకాలు (అద్దంకి, చీరాల, ఒంగోలు), నెల్లూరు జిల్లాలో నాలుగు తాలూకాలు (కందుకూరు, కనిగిరి, పొదిలి, దర్శి), కర్నూలు జిల్లాలో రెండు తాలూకాలు (మార్కాపురం, గిద్దలూరు) కలిపి ప్రకాశం జిల్లాను ఏర్పాటు చేశారు.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. ప్రకాశం పంతులుగారి బాల్యాన్ని వివరించండి.
2. ప్రకాశంగారి ప్రజాసేవను పేర్కొనండి.
3. ప్రకాశంగారికి "ఆంధ్రకేసరి" అనే పేరు ఎలా వచ్చింది?
4. ప్రకాశంగారు నిర్వహించిన పదవులను పేర్కొనండి.
5. ముఖ్యమంత్రిగా ప్రకాశంగారు ఆంధ్రరాష్ట్రానికి చేసిన సేవలను పేర్కొనండి.
6. ప్రకాశం జిల్లా ఎలా ఏర్పడింది?

సూక్తి

పరులకొఱకె, నదులు ప్రవహించు, గోవులు
పాలుపిండు, చెట్లు పూలు పూచు
పరహితమ్ము కంటె పరమార్థమున్నదా
లలిత సుగుణ జాల! తెలుగుబాల!

– కరుణశ్రీ

**భావం :** నదులు ప్రవహించి జీవుల దప్పిక తీరుస్తాయి. ఆవులు మన కొరకే పాలు ఇస్తున్నాయి. చెట్లు పూసే పూలు మనకే! ఇలా నదులు, ఆవులు, చెట్లు సైతం ఇతరుల కొరకే ఉన్నాయి. ఇతరులకు మేలు చేయడమే ఉత్తమ ధర్మం.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

విభాగం 1

# 1.4. వర్ణమాల

"వర్ణం" అంటే అక్షరం అని అర్థం. స్థాన, కరణ ప్రయత్నాల వల్ల వర్ణాలు ఉత్పన్నమవుతాయి. వర్ణాల్ని ఉచ్చరించేటప్పుడు స్థాన కరణాల మధ్య ఏర్పడే రాపిడి వలన హల్లులు పుడతాయి. రాపిడి లేకపోతే అచ్చులు పుడతాయి. వర్ణాలు ప్రధానంగా మూడు రకాలు.

తెలుగుభాషకు అక్షరాలు 56 అవి:

i. అచ్చులు ii. హల్లులు iii. ఉభయాక్షరాలు

## I. అచ్చులు (16)

అచ్చులనే "స్వరాలు" అని కూడా అంటారు. అంటే అచ్చులు ఇతర వర్ణాల సహాయం లేకుండా ఉచ్చరించబడతాయి. అంటే స్వయంగా ప్రకాశించేవి కాబట్టి వీటికి స్వరాలని, ప్రాణులని పేర్లు వచ్చాయి.

ఉదా: **అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ, ఌ, ౡ, ఎ, ఏ, ఐ, ఒ, ఓ, ఔ**

## II. హల్లులు (37)

హల్లులను ప్రాణులని, వ్యంజనాలని అంటారు. ఇవి స్వయంగా ఉచ్చరించబడక అచ్చుల సహాయంతో పలుకబడతాయి. అంటే ప్రాణులనే అచ్చుల సహాయంతో జీవం పొందుతాయి, కనుక వీటిని ప్రాణులు అని అంటారు.

ఉదా: క, ఖ, గ, ఘ, ఙ,
చ, ౘ, ఛ, జ, ౙ, ఝ, ఞ
ట, ఠ, డ, ఢ, ణ
త, థ, ద, ధ, న
ప, ఫ, బ, భ, మ
య, ర, ఱ, ల, ళ, వ,
శ, ష, స, హ

## III. ఉభయాక్షరాలు (3)

ఉభయమనగాన రెండు. ఉభయాక్షరాలను విడిగా పలుకలేం. ఇవి అచ్చుతోగాని, హల్లుతోగాని చేరి పలుకబడతాయి. కనుక వీటిని ఉభయాక్షరాలని అంటారు.

ఉదా: ం, ఁ, ః



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

గమనిక

**ఌ, ౡ,** చే, జే, ౘ, ప్రస్తుతం వాడుకలో లేవు.

**'ఋ'** కు బదులు **'రు'** హల్లును ఉపయోగిస్తున్నారు.

ఉదా: ఋషి – రుషి

**'ఱ'** (శఖటరేఫం) కు బదులుగా 'ర' ను ఉపయోగిస్తున్నారు.

ఉదా: గుఱ్ఱం – గుర్రం

**'క్ష'** – ప్రత్యేకమైన వర్ణం కాదు.

క్ + ష్ + అ = "క్ష".

## వర్ణోత్పత్తి

1. **కంఠ్యాలు:** కంఠం నుండి పలికే వాటిని కంఠ్యాలని అంటారు.

   ఉదా: అ, ఆ, క, ఖ, గ, ఘ, ఙ, హ

2. **తాలవ్యాలు:** తాలువు (దవడ) ల సహాయంతో ఉచ్చరించబడే వాటిని తాలవ్యాలు అంటారు.

   ఉదా: ఇ, ఈ, చ, ఛ, జ, ఝ

3. **మూర్ధన్యాలు:** మూర్ధము పై భాగం నుండి ఉత్పన్నమయ్యే వాటిని మూర్ధన్యాలంటారు.

   ఉదా: ట, ఠ, డ, ఢ, ణ

4. **దంత్యాలు:** దంతాల సహాయంతో ఉచ్చరించబడే అక్షరాల్ని దంత్యాలని అంటారు.

   ఉదా: త, థ, ద, ధ, న

5. **ఓష్ఠ్యాలు:** పెదవుల సహాయంతో పలుకబడే అక్షరాల్ని ఓష్ఠ్యాలంటారు.

   ఉదా: ప,ఫ,బ,భ,మ

6. **కంఠ్యోష్ఠ్యాలు:** పెదవుల సహాయంతో కంఠం నుండి పలికే అక్షరాలను కంఠ్యోష్ఠ్యాలంటారు.

   ఉదా: ఒ,ఓ,ఔ

7. **అనునాసికాలు:** నాసికమనగా ముక్కు. ముక్కు సహాయంతో ఉచ్చరించే అక్షరాల్ని అనునాసికాలంటారు.

   ఉదా: ఞ,ఙ,ణ, న, మ

8. **దంత్యోష్ఠ్యాలు:** ఓష్ఠ్యాల సాయంతో దంతం దగ్గర పుట్టే ధ్వనులను దంత్యోష్ఠ్యాలు అని అంటారు.

   ఉదా: వ

9. **ఊష్మాలు:** ఊది పలికే అక్షరాలను ఊష్మాలని అంటారు.

   ఉదా: శ, ష, స, హ

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

పద్యభాగం

విభాగం 2

# 2.1. జలగీతిక

– డాక్టర్. ఎన్. గోపి.


## అభ్యసన లక్ష్యాలు

- మానవులకు ప్రాణాధారమైన నీటి వనరులను ఏ విధంగా రక్షించుకోవాలో తెలుసుకోవడం.
- వచన కవిత్వంలో ఉన్న సౌందర్యాన్ని ఆస్వాదించడం.

## కవి పరిచయం



ఆధునిక తెలుగు సాహిత్యంలో అగ్రశ్రేణి కవి డా॥ ఎన్.గోపి. ఐదు దశాబ్దాలుగా నిరంతర చైతన్యంతో కవిత్వం రాస్తున్న ఎన్. గోపి 1948 జూన్ 25న నల్గొండ జిల్లా భువనగిరిలో జన్మించారు. లక్ష్మమ్మ, చెన్నయ్యలు ఇతని తల్లిదండ్రులు. గోపి కలం నుండి 'తంగేడు పూలు, మైలురాయి, చిత్ర దీపాలు, వంతెన, చుట్టకుదురు, వాన కడిగిన చీకటి, మళ్ళీ విత్తనంలోకి పురివిప్పిన ఊపిరి' మొదలైన 20 కవితా సంపుటాలను వెలువరించారు. 2000లో 'కాలాన్ని నిద్రపోనివ్వను' కవితాసంపుటికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది. తెలుగు విశ్వవిద్యాలయం అవార్డుతో పాటు మరో 35 పురస్కారాలను అందుకున్నారు. 1997లో గోపి సృష్టించిన కవితా ప్రక్రియ 'నానీ' లు తెలుగు సాహిత్యంలో సరికొత్త ఒరవడిని సృష్టించింది. ఈయన పి.హెచ్.డి. పరిశోధనా గ్రంథం 'ప్రజాకవి వేమన' ప్రామాణికమైంది. వ్యాసనవమి, గవాక్షం, సాలోచన, పీఠికలు నిలువెత్తు తెలుగు సంతకం సినారె వ్యక్తిత్వం మొదలైన రచనలు చేశారు. వీరు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యక్షులుగా, తెలుగు విశ్వవిద్యాలయం ఉప సంచాలకునిగా ఇంకా పలు పదవులను, బాధ్యతలను నిర్వహించారు. ఏ వస్తువునైనా కవిత్వీకరించగల శక్తితో, స్పష్టమైన ప్రతీకలతో, అందమైన భావచిత్రాలతో, సాంద్రత గల కవితాభివ్యక్తితో, ప్రగతిశీల మానవీయ దృక్పథంతో ఎన్. గోపి రచనలు పాఠకాదరణ పొందుతున్నాయి.




ప్రజలకు ప్రాణాధారమైన, రైతులకు జీవాధారమైన చెరువులు ఎక్కడా కనిపించకుండా కనుమరుగైపోతున్నాయి. ప్రపంచం తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కొంటుంది. రేపటి యుద్ధాలన్నీ నీటి కోసమేనని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఎండిపోయిన చెరువుల స్థానంలో ఆకాశ హర్మ్యాలు వెలిశాయి. మానవాళి నిర్లక్ష్యంపట్ల కవి ఆవేదన చెందుతూ కవితాగ్రహాన్ని ప్రకటించారు. ఆ పర్యావరణ హెచ్చరికలకు అక్షర రూపమే ఈ పాఠ్యాంశం.



www.Padasalai.Net

ప్రస్తుత పాఠ్యభాగం "జలగీతం" దీర్ఘ కావ్యంలోని 25వ అధ్యాయం నుండి గ్రహించబడింది.

1. చెరువులు బాల్యస్మృతిగా మారటం
ఎంత విషాదం!
చెరువులు కళేబరాలై పడి వుండటం
ఎంత విడ్డూరం!!
చెరువుల్ని ఎవరెత్తుక పొయ్యారు
వర్ష ధారలతో నేసిన
లక్ష తానుల దుప్పటి కదా చెరువు
వాగుల కల నేతలతో రూపొందిన
అలల పోగుల అల్లిక కదా చెరువు.

2. కుండలూ బిందెలూ
చిట్టి పడవల్లా తేలియాడే దృశ్యాలు
చీరల్ని గాలిలో ఆరబెట్టుకునే
సౌందర్య కేతనాల రెపరెపలు
చిన్నప్పటి చెరువు కట్ట మీది ప్రతిబింబాలు
ఏ అడుగు పొరల్లో ఇంకి పొయ్యాయో
తూము ఎక్కడుందో వెతుక్కోవాలి
చెరువులో తేలిన రాతి చూపులు
ఏం చెప్తున్నాయో వినాలి.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com



3. పంచనామా జరగని
ఈ వినాశనానికి కారణాలు తెలియాలి
మెట్ట ప్రాంతాల
మట్టెల దరువులు కదా చెరువులు
గడ్డి మోపుల పచ్చి చప్పుళ్ళ
అనుశ్రుతులు కదా చెరువులు
జానపద గీతాల లోతుల్లోకి
తుంపరల్ని చల్లిన చెరువులు
వెళ్ళిపోతున్న సంధ్యానాయకుడిని
కట్ట దాకా సాగనంపిన చెరువులు
అయ్యో!
ఈ శూన్యావరణాల్ని చూస్తే
గుండె చెరువై పోతున్నది.

4. వర్షధారలతో పేనిన పిల్లకాలువలు
నిజంగా పిల్లకాలువలే,
వాగుల వేళ్ళు పట్టుకొని
వాటి వొడిలో లీనమయ్యేదాకా
అవి పిల్లకాలువలే,
వాగుల రాకతో
చెరువు మనసు నిండిపోతుంది.

5. చెరువు మరింత నిండాలనుకోదు
సంతృప్తి దాని సంస్కృతి,
కట్టకు మించిన నీటిని
మత్తడిగా వదిలేస్తుంది.
మత్తడి మడిని తడపటమే కాదు,
మరో వాగును ప్రేమిస్తుంది.
మత్తడి పుత్తడిని మోసుకెళ్ళి
వాగు మరో చెరువును బంగారం చేస్తుంది.
మిగులు సమృద్ధిని
మరో చెరువుకు దానం చేసే
సౌజన్య శీలి చెరువు
వాగుల కొంగులతో ముడి వేసుకున్న
సకల కళ్యాణ భావన చెరువు
కాకతీయుల జల విధానంలో
నీటి పంపకమే ప్రధానం
విజయనగర రాయల్ చెరువులు
శ్రేయోగీతాల ఆదరువులు

www.Padasalai.Net

6. మరి
మెట్ట ప్రాంతాల చెరువుల్ని
ఎవరెత్తుకపొయ్యారు?
ఒక మహా జలవ్యవస్థను
ఎవరు ధ్వంసం చేశారు?
చెరువుల పొంటినిండా కురుపుల్లా
భవనాలు ఎవరు కట్టారు?
అన్నింటికీ
ఆకాశాన్ని నిందించటం,
అలవాటయ్యింది మనకు
వర్షాధార ప్రాంతాలకు
దయ చేయడానికి
ఏ సైంధవం అడ్డొస్తున్నదీ నదులకు?
ఎక్కడికక్కడ నీళ్ళు ఆగిపోతే
నదుల కడుపులు నిండేవా?
చెరువులకూ నదులకూ స్పర్థ
జలంలో పుట్టింది కాదు
నీరులేని నిర్భాగ్యులు
వలసల పాలౌతున్నారు
నది పుట్టినచోటే కులుకుతుందా
ఎన్ని కాలువలు
అసంఖ్యాకమైన ఎన్ని వాగులు
కడుపు నింపితే ఈ పరుగులు నేర్చింది.

7. నది పరుగులు
వలస పరుగులు కాదా
ప్రస్థానమనే దర్పంతో
తరలివెళ్ళినప్పుడు
తరింపజెయ్యాలి కాని
ఎవరినోళ్లకూ అందకుండా
సముద్రంలో
జన్మ వ్యర్థమవడంలో అర్థం వుందా?
నీటి కొలత సిద్ధాంతంలో
సకలనీతిసారం ఉండాలి కదా!
అందుకే ఈ పిలుపు
నదుల గుండెల్ని కలుపుదాం రండి
చెరువుల శాలువాలు కప్పుకొని.

**ఆలోచించండి - చెప్పండి**

- ప్రపంచ జల సంరక్షణాదినమెప్పుడు?
- ప్రపంచంలో పెద్ద నది ఏది?
- నీటి సేకరణ పద్ధతులను తెలపండి.



**మీకు తెలుసా?**

1. చోళులు ఎక్కువ చెరువులు తవ్వించారు.
2. భగీరథుడు తపస్సు చేసి గంగను భూలోకానికి తెప్పించాడు.
3. సంవత్సరం మొత్తం ప్రవహించే నది జీవనది.

**భావాలు**

1. ప్రస్తుతకాలంలో చెరువులు కనుమరుగవుతున్నాయి. చెరువులు కేవలం చిన్ననాటి జ్ఞాపకాలుగానే మిగిలి పోవడం చాలా బాధాకరం. చెరువులు ఎండిపోయి నిర్జీవంగా ఉన్నాయి. అవి ప్రాణం లేని జీవాల్లాగా కనిపించడం విడ్డూరంగా ఉంది. చెరువుల్ని ఎవరు ఎత్తుకెళ్ళి పోయారు. వర్షపు చినుకులనే లక్షదారపు పోగులతో నేసిన దుప్పటి లాంటిది చెరువు. చిన్న చిన్న వాగులనే ( కాలువలనే) రంగుల దారాల కలయికతో అలల పోగులతో అల్లినదే కదా చెరువు.

2. ఒకప్పుడు చెరువుల నిండా నీరు ఉండేది. చిన్న పడవల్లా బిందెలతో, కుండలతో చెరువంతా నిండిపోయేది. మరో వైపు చెరువు గట్టున చీరలు ఉతికి ఆరబెట్టుకొనేవారు. గాలిలోకి ఎగురుతున్న ఆ చీరలు, అందమైన

www.Padasalai.Net

రంగు రంగుల జెండాలు లాగా రెపరెపలాడుతూ చాలా అందంగా ఉండేది. చెరువులోని నీరు భూమి అడుగు పొరల్లోకి ఇంకి పోయినట్లు, చిన్నప్పటి చెరువు గట్టు జ్ఞాపకాలన్నీ మనసు పొరల్లో మరుగునపడ్డాయి. చెరువులోకి నీరు వచ్చే తూముల్ని (దారుల్ని) వెతుక్కోవాలి. ఎండిపోయిన చెరువులో మనకు కనిపిస్తున్న రాతి కూసాలు ఏం చెబుతున్నాయో వినాలి.

3. ఇంతటి నిర్లక్ష్యానికి గురై అంతరిస్తున్న చెరువుల దీన పరిస్థితిని ఎవరు పట్టించుకుంటున్నారు. పంచనామా జరగని (అంతరించినందుకు కారణాలు తెలుసుకోకుండా) ఈ వినాశనానికి కారణాలు తెలుసుకోవాలి. వర్షాకాలంలో మిట్ట ప్రాంతాల నీళ్ళు, అందెల సవ్వడి లాగా గలగలా శబ్దం చేస్తూ చెరువులోకి ప్రవహించేది. రైతులు గడ్డి మోపులు మోసుకెళ్ళే శబ్దం, ప్రవాహ శబ్దంతో కలసి లయబద్ధంగా ఉండేది. సాయంకాలం అస్తమిస్తున్న సూర్యుని చూస్తే, చెరువులు కట్ట దాకా సాగనంపినట్టుంటుంది. అయ్యో! నీళ్ళు లేక ఎండి పోయిన ఈ చెరువుని చూస్తుంటే నా మనసంతా బాధతో నిండిపోతుంది.

4. వాన చినుకులన్నీ కలసి పిల్ల కాలువ (చిన్న కాలవ)లవుతాయి. నిజంగా అవి పిల్లకాలువలే; వాగుల (ఏరు) వేళ్ళు పట్టుకొని చెరువు తల్లి ఒడిలో లీనమయ్యే వరకు అవి పిల్లకాలువలే; వాగుల రాకతో చెరువు మనసు నిండిపోతుంది.

5. చెరువుకు అత్యాశ లేదు. అది మరింత నిండాలనుకోదు, ఉన్నదానితో సంతృప్తి చెందడం దాని సంస్కృతి. చెరువులోకి ఎక్కువ నీరు చేరితే మిగిలిన నీటిని వదిలేస్తుంది. పంట చేనులు తడపడమే కాకుండా, మరో వాగుతో కలసి దిగువనున్న మరో చెరువును నింపుతుంది. తనకున్న దానితో సంతృప్తి చెంది మిగిలిన నీటిని మరో చెరువుకు దానం చేసే మంచి మనసు కలది చెరువు. వాగులన్నీ ఒకదానితో ఒకటి కలసి చెరువును నింపడం ద్వారా అది ప్రజల అవసరాలను తీరుస్తుంది. కాకతీయులు అనుసరించిన జల విధానం ప్రజల ప్రశంసను పొందింది. విజయనగర రాజులు తమ పాలనలో విరివిగా చెరువులను తవ్వించారు. నేటికి రాయల చెరువలనెన్నింటినో చూస్తున్నాం.

6. మరి మిట్ట ప్రాంతాల సమీపంలో ఉన్న చెరువుల్ని ఎవరు ఎత్తుకెళ్ళి పోయారు? పెద్ద పెద్ద చెరువులను ఎవరు నాశనం చేశారు? చెరువులను ఆక్రమించుకొని అందులో భవనాలను ఎవరు నిర్మించారు? వర్షం పడకపోతే ఆకాశాన్ని నిందించటం మనకు అలవాటయిపోయింది. వర్షం మీద ఆధారపడే ప్రాంతాలకు నదులు ప్రవహించడానికి వీలు లేకుండా ఏ గుర్రం అడ్డొస్తోంది? ఎక్కడికక్కడ నిర్మాణాలు కట్టి ప్రవాహాన్ని ఆపితే నదులలోకి నీరెలా వస్తుంది? అసలు ప్రవహించడానికి నీరే లేకపోతే నదులేమవుతాయి? చెరువులకు నదులకు స్పర్థ జలంతో పుట్టింది కాదు. తాగడానికి గుక్కెడు నీరు లేని నిర్భాగ్యులు గ్రామాలు ఖాళీ చేసి వలసపోతున్నారు. నది పుట్టిన చోటే ఉద్ధృతంగా ప్రవహించదు, ఎన్నో కాలువలు, లెక్కలేని వాగులు తనలో కలిస్తేనే ఆ నది ప్రవాహంతో పరుగులు పెడుతుంది.

7. నదీ ప్రవాహం కూడా వలస ప్రవాహమే. నది, ప్రవాహమనే దర్పంతో ప్రయాణించేటప్పుడు అందరి దాహార్తిని తీర్చాలి. పంట చేనులను తడపాలి. అందరిని ఉద్ధరించాలి, కానీ ఎవరికీ ఉపయోగపడకుండా నది సముద్రంలో కలిసిపోతే ఆ నీరు నిష్ప్రయోజనమవుతుంది. నీరు అందరికి సమానంగా అందాలి. అందరూ నదీ ప్రయోజనాలను పొందాలి. అందరూ నది నీళ్ళను పొందాలంటే వృథాగా నది నీరు సముద్రంలో కలవకుండా నదులన్నింటినీ అనుసంధానం చెయ్యాలి. అప్పుడే చెరువులన్నీ నిండి పైరు పంటలతో అందరం ఆనందంగా జీవించగలగుతాం.

## అభ్యాస వేదిక

### అర్థాలు

1. స్మృతి = జ్ఞాపకం;
2. మెట్ట = నీరు ఆధారం లేని పంట చేను (వర్షం పడినప్పుడు మాత్రం పండిస్తారు);
3. పుత్తడి = బంగారం;
4. ప్రస్థానం = ప్రయాణం;
5. స్పర్థ = పోటీ;
6. కేతనం = జెండా;
7. కళేబరం = మృతదేహం;
8. తూము = చెరువు నీళ్ళను వదిలే దారి;
9. పంచనామా = మరణానికి గల కారణం తెలుసుకొను ప్రక్రియ (పోస్టుమార్టం);
10. రాతి చూపులు = రాతి కూసాలు
11. మట్టెలు = అందెలు;
12. సంధ్యా నాయకుడు = సూర్యుడు
13. పిల్ల కాలువ = చిన్న కాలువ;
14. సైంధవం = గుర్రం;
15. వలసలు = బతుకుతెరువు కోసం ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్ళడం.

### పర్యాయపదాలు

1. చెరువు - ఆళి, గోల, సమస్య
2. గడ్డి - అర్జునం, ఘాసం, తృణం
3. బంగారం - స్వర్ణం, పుత్తడి, కనకం
4. కేతనం - జెండా, ధ్వజం, పతాకం

### నానార్థాలు

1. జలం - నీళ్ళు, కురువేరు, ఎర్ర తామర
2. దానం - వితరణం, ఏనుగు, దక్షిణం

### ప్రకృతి - వికృతి

1. ప్రాంతం - పొంత
2. సంధ్య - సంజ
3. స్పర్థ - పంతం

### సంధులు

1. శూన్యావరణాలు = శూన్య + ఆవరణాలు - సవర్ణదీర్ఘసంధి
2. లీనమయ్యే = లీనము + అయ్యే - ఉకార సంధి
3. వర్షాధార = వర్ష + ఆధార - సవర్ణ దీర్ఘ సంధి
4. ఎవరెత్తుకుపోయారు = ఎవరు + ఎత్తుకుపోయారు - ఉకార సంధి

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com



www.Padasalai.Net

## సమాసాలు

1. శూన్యావరణాలు – శూన్యమైన ఆవరణాలు – విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
2. సంధ్యా నాయకుడు – సంధ్య యొక్క నాయకుడు – షష్ఠీ తత్పురుష సమాసం
3. మట్టెల దరువులు – మట్టెల యొక్క దరువులు – షష్ఠీ తత్పురుష సమాసం
4. జలవ్యవస్థ – జలము యొక్క వ్యవస్థ – షష్ఠీ తత్పురుష సమాసం
5. సౌందర్య కేతనాలు – అందమైన జెండాలు – విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
6. చిట్టి పడవలు – చిట్టివైన పడవలు – విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

## ప్రశ్నలు

1. చెరువులను కవి దేనితో పోల్చారు?
2. చెరువుగట్టు జ్ఞాపకాలు ఏవి?
3. పంచనామా జరగని వినాశనమేది?
4. చెరువుల గుణాన్ని కవి ఎలా వర్ణించారు?
5. కాకతీయుల జల విధానాన్ని వివరించండి.
6. నీరు లేని నిర్భాగ్యుల జీవితాలెలా ఉంటాయి?
7. నదుల అనుసంధానం ఎందుకు చెయ్యాలి?

## ఉపాధ్యాయులకు సూచన

1. వర్షపు నీటి సేకరణ, నీటి గుంటల ఆవశ్యకతను గూర్చి విద్యార్థులకు తెలియజేయండి.
2. దేశంలో ఉన్న నదుల వివరాలు వాటి అనుసంధానం గురించి పిల్లలకు వివరంగా చెప్పండి.

## విద్యార్థులకు సూచన

1. ఇటీవల కాలంలో అధికంగా వర్షాలు కురిసినప్పుడు పట్టణాలు ముంపునకు గురవుతున్నాయి. దీనికి గల కారణాలను తెలుపుతూ ఒక వ్యాసాన్ని రాయండి.
2. మీ చుట్టుపక్కల ఉన్న చెరువుల పట్టికను తయారు చేసి వాటి పరిస్థితిని వివరించండి.

## ప్రణాళికా పని

1. మీ ఇంట్లో నీటి పొదుపు కోసం తీసుకునే చర్యలేవి?
2. నదుల అనుసంధానం ఎలా చెయ్యాలి? ఆలోచించి చెప్పండి.
3. 'నదుల అనుసంధానం వలన ప్రయోజనాలు' – ఒక వ్యాసం రాయండి.

సూక్తి
మన ఊరి చెరువులు _____ మన ఇంటి సిరులు
నీటిని రక్షించు _____ ప్రకృతిని ప్రేమించు.
ఆవిరవుతోంది జలం _____ ఉద్యమించాలి మనం.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

విభాగం 2

# 2.2. అశ్రు కడిగిన ఎద్దు

– త్రిపురనేని గోపీచంద్

## అభ్యసన లక్ష్యాలు

- జంతువుల పట్ల దయతో మెలగాలని తెలుసుకోవడం.
- విద్యార్థులు వారి స్వగతాన్ని కథగా రాసే నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవడం.

## రచయిత పరిచయం

శ్రీ త్రిపురనేని గోపీచంద్ 1910 సెప్టెంబర్ 9 న కృష్ణాజిల్లా గుడివాడ సమీపంలోని చౌవుటపల్లి గ్రామంలో జన్మించారు. అంగళూరు, రామాపురం గ్రామాల్లో ఆయన బాల్యం గడిచింది. కవిరాజుగా ప్రసిద్ధి పొంది హేతువాద ఉద్యమాన్ని నడిపిన త్రిపురనేని రామస్వామి చౌదరి, పున్నమాంబ ఆయన తల్లిదండ్రులు.

పరివర్తన, అసమర్థుని జీవయాత్ర, మెరుపులమరకలు, పండిత పరమేశ్వర శాస్త్రి వీలునామా, పిల్ల తెమ్మెర, గడియ పడని తలుపులు వీరి ప్రసిద్ధ నవలలు. కీర్తిశేషులు, స్పర్థ, మమకారం, తండ్రులు – కొడుకులు, తుమ్మ చెట్టు మొదలైనవి వీరి ప్రసిద్ధ కథలు. పండిత పరమేశ్వర శాస్త్రి వీలునామా నవలకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. వీరు రచించిన "మాకూ ఉన్నాయి స్వగతాలు" కథా సంకలనం నుంచి ప్రస్తుత పాఠ్యభాగం "అశ్రు కడిగిన ఎద్దు" గ్రహించబడింది.

## పాఠ్యభాగ సందర్భం

తన యజమాని కొరకు కొన్ని సంవత్సరాలు కష్టపడి వయసు మీరడంతో పశువుల కొట్టంలో నిరాదరణకు గురియైన ఒక ముసలి ఎద్దు స్వగతం ఈ కథ.

నేను ఇప్పుడీ కొట్టంలో వొక మూల పడివున్నాను. నేను ఇక్కడ ఈసురోమని పడివున్నాననే సంగతి యెవ్వరూ గమనించరు. నా చుట్టూ వున్న ఈ రొచ్చూ, నా శరీరం మీద వున్న ఈ గోమార్లూ చూశారా? అంతే – చుట్టూ కొంచెం బాగు చెయ్యాలని గానీ, చచ్చేదాకా నా వొళ్ళు వీలున్నప్పుడల్లా శుభ్రపరిచి నా చావు సుఖవంతం చెయ్యాలని గానీ ఎవ్వరికీ పట్టదు. పైగా చావకుండా ఇంకా ఇక్కడే వున్నానని నా యజమాని మొదలు ఇంటిల్లపాదీ విసుక్కుంటూ ఉంటారు. నాకు త్వరగా చచ్చిపోవాలనే ఉంది. ఏం చెయ్యను? నాకు చావు రాకుండా ఉంది. నన్ను గురించి ఈ మాటే అంటూ ఉంటాడు బక్క చిక్కి వొక కుక్కి మంచంలో కూర్చుని వుండే నా యజమాని తండ్రి కూడా! ఆ సంగతి తరువాత చెపుతాను.

మెడలోని గంటలను గణ గణ మోగించుకుంటూ ఠీవిగా మేతమేస్తున్న ఆ ఎద్దులను చూశారా? మా యజమానికి ఆ ఎద్దులంటే అమిత ప్రేమ. వాటికి జనప కట్టలూ, పచ్చగడ్డి, ఉలవలూ అన్నీ పెడతాడు. పడుకున్నప్పుడు వాటి వంటికి ఎక్కడ గలీజు అంటుకుంటుందోనని ముప్పూటలా శుభ్రం చేస్తాడు. తన సొంత చేతులతో వాటి వొంటిని రోజూ మాలిస్ చేసి నిగనిగలాడేటట్లు ఉంచుతాడు. ఊళ్ళో అందరికీ వాటిని చూపి గర్వపడతాడు.

కాని ఈ మూలపడి వున్న నా సంగతి మాత్రం ఆలోచించడు. నా ముందు గడ్డి వున్నదీ లేనిదీ చూడరు. ఆ ఎద్దులు తినలేక మిగిల్చి తొక్కివేసిన చెత్త, తీసి పెంట పోగులో వేసేటప్పుడు నా ముందు నాలుగు పరకలు రాలుస్తాడు. వయసు మళ్ళి కాటికి కాలు చాచుకొని ఉన్న నేను లేవలేక పడుకొని ఉంటే, ఆ పరకలు తినగలందులకు లేవమని వొక తన్ను తన్ని వెళ్తూ వుంటాడు. నా అంత నన్ను లేవనిస్తే ఆయనకు పోయిందేమిటో!

అయితే నా యజమాని నన్నెప్పుడూ యిలాగే చూసేవాడా అంటే కాదు. ఆ ఎద్దులను చూచినట్టు నన్నూ ఆప్యాయంగా చూసిన రోజులు ఉన్నాయి. అప్పుడు నేను వయసులో ఉన్న రోజులు. నా యజమాని కోసం రాత్రింబవళ్ళు కష్టపడి పని చేయగలిగిన స్థితిలో ఉన్న రోజులు. ఆ రోజుల్లో తన బిడ్డల కంటే మమ్ములను ఎంతో జాగ్రత్తగా చూసుకొనేవాడు మా యజమాని. నన్నూ నా జత ఎద్దును కొన్నప్పుడు ఆయన పది ఎకరాల రైతు. మా అశ్రులు కడిగే నాటికి ఆయన ఇరవై ఎకరాల రైతు. ఈ పది ఎకరాలూ ఆయన మా వల్లే కొనగలిగాడని నేను చెప్పుకుంటే మాత్రం యీనాడు నా మాట నమ్మేది ఎవ్వరు?

నేనూ నా జత ఎద్దూ నా యజమాని దొడ్లో పుట్టిన వాళ్ళం కాదు. మా మీద మోజుపడి ఎక్కువ డబ్బు పెట్టి ఇంకొక గ్రామం నుంచి కొనుక్కొని వచ్చాడు. ఆ రోజు నాకింకా కండ్లకు కట్టినట్లు జ్ఞాపకం వుంది. మమ్ములను చూచుకొని ఆయన ఎంత గర్వపడ్డాడనుకున్నారు! (ఏదో శాస్త్రం చెబుతారే, ముడ్డి మీద గుడ్డ నిలవలేదని.. అట్లా వున్నాడు).

మా ముఖాలకు పసుపు రాసి, కుంకుమ పెట్టి, మా కొమ్ములు అలంకరించి వూరంతా వూరేగించాడు. ఊళ్ళో వాళ్ళందరికీ భోజనాలు పెట్టాడు. ఊరందరికీ ఆ రోజు పండుగే ఇంటికి వెళ్ళగానే మా యజమాని భార్య మాకు దిష్టి తీసి దొడ్లోకి తీసుకు వెళ్ళింది. మాకు జరిగిన వైభవం మేమే నమ్మలేనంత విపరీతంగా జరిగింది.

ఆ సాయంకాలం ఊళ్ళో వాళ్ళంతా నా యజమాని దగ్గరకు వచ్చి, మా బలాన్ని పరీక్షించడానికి గాను, వొక పుట్టెడు వడ్ల బస్తాలను బండి మీద వేసి, ఆ బండిని చెరువులో ఇటు నుంచి అటు లాగించాలన్నారు. మా యజమాని, మాకు మల్లేనే అప్పుడు వయసులో వున్నాడు. మా శక్తిసామర్థ్యాలలో ఆయనకు మంచి నమ్మకం ఉంది. ఆయన తండ్రి ఎందుకు వాటిని కష్టపెట్టడం, పుట్టెడు వడ్లు ఆ ఊబిలో ఎంత మంచి గొడ్లయితే మాత్రం ఎట్లా లాగుతై? అని వొక పక్కన చెపుతున్నా వినకుండా అంగీకరించాడు.

ఆ సాయంకాలం ఊళ్ళో జనం అంతా చెరువుగట్ల మీదకు చేరుకున్నారు. స్త్రీలూ, పురుషులూ, పిల్లలూ ఊరు వూరంతా అక్కడే వున్నారు. వారిని చూస్తే మాకు అమితోత్సాహం కలిగింది. ఆ ఉత్సాహంతో జయజయధ్వానాల మధ్య తేలిగ్గా బస్తాల బండిని ఇటు నుంచి అటు లాగివేశాం.



నా జత ఎద్దు అంతకుముందు

రెండు సంవత్సరాల కిందట కాడిని కలిపిన గిత్త, దానికి బలం, పౌరుషం వున్నాయి. కాని ఇప్పుడు అదే అదృష్టవంతురాలు అనుకుంటున్నాను. తరువాత నా జతకు నా యజమాని మరొక ఎద్దును తెచ్చాడు. కొన్నాళ్ళు దానితో కూడా కలిసి పని చేశాను నేను.

నేనిప్పుడు ముసలిదాన్నయ్యాను. కాలుతీసి కాలు వెయ్యలేను. లేచి నిలబడటమే కష్టంగా వుంది. ఆకలి అనేది వుంటుంది. అది శరీరం వున్నంత కాలం వుంటుంది కాబోలు. కాని పండ్లు కదలిపోవడం వల్ల ఆకలి తీర్చుకోవడానికి కావలసిన ఆహారం తినలేకుండా వున్నాను. ఎండుగడ్డి నమల లేను. దండుగ అని పచ్చగడ్డి నా యజమాని నాకు వెయ్యడు. అప్పుడప్పుడు మిగిలిన ఎద్దులు తినక విడిచిపెట్టిన జనుపమోళ్ళు కొరకటం నా వశమా? నా వశంగాక పైపైన చప్పరించి విడిచిపెట్టానని ఆయనకేం తెలుసు పాపం? మోళ్ళు గనక తినలేదని చేతిలో వున్న ముల్లు కర్రతో నీకింత కావరమా? అని ఎడాపెడా కొడతాడు. విన్నారా? కాటికి కాళ్ళు చాచుకొని కూర్చున్న నాకు కావరమట! అంటే అన్నాడు, ఆయన అనటానికీ మేము పడటానికీ పుట్టాం. కాని ఈ వయసులో దెబ్బలు భరించటం కొంచెం కష్టంగా వుంటుంది. నా జత ఎద్దుతోనే పోక ముసలితనం వచ్చిందాకా బతికినందుకు నన్ను నేను తిట్టుకోవటం కంటే చేసేది యేముంది?



నేను ముసలిదాన్నయ్యాను, నిజమే. నేను పని చెయ్యలేను, నిజమే. నాకు ఎంత తక్కువ మేతవేసినా అది నా యజమానికి నష్టమే, నిజమే. కాని ఇంతకు ముందు నే చేసిన పనికి, నా యజమానికి సంపాదించి పెట్టిన లాభానికి నాకు సహజ మరణం వచ్చే వరకూ బతికే అర్హత లేదా? నేను చేసిన సేవకు నా పట్ల కాస్త ఆదరం చూపగూడదా? ఇవ్వాళో రేపో నేను ఎట్లాగూ కన్ను మూస్తాను. ఈ నాలుగు రోజులూ, రోజుకు నాలుగు పరకలు వేసి రెండు మంచి మాటలు మాట్లాడి పోగూడదా? అందుకు నేను నోచుకోలేదు. అది ఆశించటం కూడా తప్పే. ఎందుకంటే నాదేముంది? నా యజమాని తండ్రి కూడా నా స్థితిలోనే వున్నాడంటే ఇక చెప్పవలసిందేముంది?

నా యజమాని తండ్రి చాలా మంచివాడు. అంటె పాత కాలం మనిషి నేను యింటికి వచ్చే ముందు, ఆయన తాళపు చెవులు కొడుకుకి అప్పగించాడు. అప్పటి నుంచీ ఏ విషయంలోనూ జోక్యం కలిగించుకునే వారు కాదు. నా అఱకడిగి నన్నీ మూలకు జేర్చింతరువాత, ఆయన అప్పుడప్పుడూ వచ్చి నా దగ్గర కాసేపు కూర్చొని వెళ్లేవాడు. నా మనస్సులో వున్న కష్టం ఆయనకు తెలిసినట్లుగా ఎవ్వరికీ తెలియదు. ఎందుకంటే ప్రస్తుతం ఆయన అనుభవం కూడా ఇంచుమించు నా అనుభవానికి మల్లేనే వుంది. మేము ఎందుకు బతుకుతున్నామో ఇతరులకు తెలియదు, మాకూ తెలియదు.

ఆయనకు భార్య గతించి చాలా రోజులైంది. ఆయనకు వున్నది ఒక్క కొడుకూ కోడలూ, వాళ్లకు నలుగురు

www.Padasalai.Net www.Trb Tnpsc.com

ఆడపిల్లలూ, ఒక మొగపిల్లవాడూ, కొడుకు ఆయన సంగతి పట్టించుకోడు. కోడలుకి ఆయనంటే పడదు. ఆమెకు ఆయన ఒక తగలాటంగా కనపడుతూంటాడు. వేళకు అన్నం పెట్టదు. అందరికీ పెట్టి తాను తిని అప్పుడాయన్ను పిలుస్తుంది. ఏది మిగిలితే అది వేసి పెడుతుంది. ఏది వేస్తే అది తిని ఆయన చెయ్యి కడుక్కుంటాడు. కుక్కి మంచంలో ముసుగుదీసుకొని కూర్చుంటాడు. ఆయన సంగతే అట్లావుంటే ఇక నాదేముంది?

ఆయనకూ నాకూ అమిత స్నేహం. ఎవ్వరూ లేకుండా చూచి నా దగ్గరకు వచ్చి కూర్చునేవాడు. ఆయనా నేనూ కలిసి వుంటే నా యజమానికి తగని కోపం వచ్చేది. తన కోసం కష్టించి, యెముకలను అరిగించుకొని పని చేసిన మా యిద్దరినీ తాను చూడవలసిన విధంగా చూడటం లేదని జ్ఞాపకం వచ్చేదో ఏమో! "నీకిక్కడ ఏం పని?" అని తండ్రిని గదమాయించేవాడు. ఆయన నెమ్మదిగా లేచి కర్రపోటు వేసుకుంటూ యింట్లోకి వెళ్ళేవాడు. నేను కండ్లప్పగించి చూస్తూ వుండేదాన్ని.

**ఇది కూడా తెలుసుకోండి**

**అర్రుకడగడం**

వ్యవసాయ కుటుంబంలో ఉండే మంచి పదప్రయోగం ఇది. ఎడ్లకు వార్ధక్యం రాగానే వాటిని వ్యవసాయపు పనుల నుంచి తప్పిస్తారు. ఎద్దుల అర్రుకు (మెడ పైభాగం) నూనె రాసి బాగా కడిగేస్తారు. పరిశుభ్రం చేసి మరలా నూనె రాస్తారు. ఆ తరువాత వాటిని వ్యవసాయ పనులకు తీసుకెళ్ళరు. దీనినే "అర్రు కడిగిన ఎద్దు" అని అంటారు.

ఎవ్వరూ లేనప్పుడు ఆయన్ని చూచి నేనూ, నన్ను చూచి ఆయనా కన్నీరు పెట్టుకుంటూ వుండేవాళ్ళం. అంతకంటె మాట్లాడుకోవలసింది ఏముంటుంది మాకు. నేను మెడ చాచి ఆయన భుజం మీద పెట్టేదాన్ని. ఆయన కాసేపు నిమిరేవాడు. మేమిద్దరం చావటం చేతగాక బతుకుతున్న వాళ్ళం. మా మాట ఎవ్వరు పట్టించుకుంటారు? మేము అందరికీ భారమే. మమ్మల్ని ఎందుకు తీసుకుపోడో భగవంతుడు! తీసుకుపోతాడు. కాని యెంత త్వరగా తీసుకుపోతే అంత మంచిది. ముసలాయన వారం రోజుల నుంచి నాకు కనబడడం లేదు. మంచం పట్టాడని ఎవ్వరో అనగా విన్నాను. ఆయన కూడా కనపడడు కాబోలు!

ఇది యిలా వుండగా ముసలి పశువుల్నీ , పనికి ఉపయోగించని పశువుల్నీ కొనటానికి ఊళ్ళోకి యెవరో వచ్చారని విన్నాను. వారు పశువులను అయినకాడికి కొని, మాంసం కోసం కసాయి కొట్టుకు తోలుతారట. రైతులకు ఈ విషయం తెలిసివుండే తెలియనట్టు నటించి అమ్మివేస్తారట. ఎంత అన్యాయం!



**మీకు తెలుసా?**

1. ఎద్దులలో ఒంగోలుగిత్త మేలైన రకం.
2. సంక్రాంతి పండుగలో పశువులను పూజించడం మన సంప్రదాయం.

ఆ పరిస్థితే వస్తే నా పీడ యేదో వొక విధంగా వొదిలించుకోవటానికి నా యజమాని వెనుదియ్యడనే నా అనుమానం. మా జాతి పట్ల రైతులు యిదివరకు యింత నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించే వారు కాదు. అహోరాత్రుళ్లూ తమ కోసం పని చేసి వృద్ధాప్యంలో అడుగు పెట్టిన మా జాతిని యెంతో గౌరవంగా చూసేవారు. మా గతం తెలియని పిల్లలు మమ్ములను ఆట పట్టించడానికి ప్రయత్నిస్తే, 'దాని సంగతి మీకేం తెలుసోయ్? దాని రోజుల్లో...' అని మేము చేసిన ఘనకార్యాలన్నీ చెప్పి, మమ్ములను పొగిడి మా పట్ల వారికి సానుభూతి కలిగేటట్లు చేసేవారు. 'అది మన యింట్లో అడుగు పెట్టిం తరవాతే మనకు కలిసి వొచ్చిందమ్మా! దాన్నేమీ అనకండి. అంటే దేవుడు మెచ్చడు' అనేది ఇల్లాలు.

ఆ రోజులు గతించినై. ఉపయోగపడినన్నాళ్ళూ ఉపయోగించుకొని, తరువాత కాటికి కాలు పట్టుకొని యీడ్చే రోజులు ఇవి. కొడుకు కన్న తండ్రిని తల్లినే యీ పని చేస్తున్నాడు ఇక మాదేముంది – నోరులేని జీవాలం!

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

నా కిప్పుడే కోరికా లేదు. ఒక్కసారి ముసలాయన భుజం మీద తల ఆన్చి కన్నీరు పెట్టుకునే అవకాశం వుంటే చాలు. ఆయన ఒక్కసారి తన చల్లని వేళ్ళతో నా మెడ నిమిరితే చాలు. ఆయనకంటె ముందు నేను దాటిపోతే చాలు.

అదిగో ఆ కాకిని చూశారా, యెట్లా కుప్పిగంతులు వేసుకుంటూ వస్తూందో! నా వెన్ను మీద వున్న పుండును తడవతడవకూ వచ్చి పొడుస్తూ వుంటుంది. దానిని నేను యెట్లా ఆపగలను? తోక కూడా లేపలేనే! ఆ పుండుకు ఏదన్నా మందు రాయించకపోతే పోయాడు నా యజమాని, చినిగిన యేపాత గోనె గుడ్డతోనే కాస్త కప్పించకూడదా! కప్పించడు. ఆ గోనె గుడ్డని పాడు చెయ్యటం మాత్రం ఎందుకు? అనుకుంటాడు కాబోలు. అదిగో వస్తూ వుంది కాకి.

అబ్బా! .........

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆప్తారమతంగా | = | ఆప్యాయంగా | ఊబి | = | బురద గుంట |
| కొట్టం | = | పశువుల పాక | పుట్టెడు | = | 20 మూటలు |
| గతించిన | = | మరణించిన | నిర్దాక్షిణ్యంగా | = | దయ లేకుండా |
| వృద్ధాప్యం | = | ముసలితనం | తగలాటంగా | = | ఇబ్బందిగా |

కాటికి కాళ్లు చాచుకొను = చావడానికి సిద్ధంగా ఉన్న ముసలి వారు

అఱ్రుకడిగిన ఎద్దు = వ్యవసాయానికి పనికిరాని ఎద్దు

### పర్యాయపదాలు

1. రైతు – కర్షకుడు, కాపు, కృషీవలుడు
2. గడ్డి – గరిక, కసవు, పచ్చిక
3. వ్యవసాయం – సేద్యం, కృషి, క్లేషం

### నానార్థాలు

1. వ్యవసాయం – ప్రటత్నం, కృషి
2. ఎద్దు – వృషభం, ఒక రాశి
3. కాకి – కాకం, అల్పం, ఓషధీ విశేషం

### ప్రకృతి – వికృతి

1. శక్తి – సత్తు
2. రాత్రి – రాతిరి
3. గౌరవం – గారవం

### సంధులు

1. వీలున్నప్పుడు = వీలు + ఉన్నప్పుడు – ఉకారసంధి
2. అమితోత్సాహం = అమిత + ఉత్సాహం – గుణసంధి

www.Padasalai.Net

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 3. నాకిప్పుడు | = | నాకు | + | ఇప్పుడు | - | ఉకారసంధి |
| 4. నన్నెప్పుడు | = | నన్ను | + | ఎప్పుడు | - | ఉకారసంధి |
| 5. ఊరంతా | = | ఊరు | + | అంతా | - | ఉకారసంధి |

### సమాసాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. రాత్రింబవళ్లు | - | రాత్రియును పగలును | - | ద్వంద్వ సమాసం |
| 2. చెరువుగట్లు | - | చెరువు యొక్క గట్లు | - | షష్ఠీ తత్పురుష సమాసం. |
| 3. కొడుకు కోడలూ | - | కొడుకును కోడలును | - | ద్వంద్వ సమాసం |
| 4. శక్తి సామర్థ్యాలు | - | శక్తియును సామర్థ్యమును | - | ద్వంద్వ సమాసం |
| 5. ఘనకార్యం | - | ఘనమైన కార్యం | - | విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |

### ప్రశ్నలు

1. ఎద్దుకు, యజమాని తండ్రికి గల సంబంధం ఎటువంటిది?
2. ఒకప్పుడు వయసు మీరిన పశుజాతిని రైతులు ఎలా చూసేవారు?
3. ఎద్దును కొన్న కొత్తలో యజమాని ఎలా చూసేవాడు?
4. వృద్ధుడైన యజమాని తండ్రిని గూర్చి రాయండి?
5. యజమాని తనను నిర్లక్ష్యం చేస్తున్న విధానాన్ని, తన పూర్వ వైభవాన్ని ఎద్దు ఏ విధంగా వివరించింది?

### విద్యార్థులకు సూచన

1. మీ అవ్వా, తాత దగ్గర కథలు వింటూ వారిని ప్రేమతో చూసుకోవాలి.
2. మూగ జీవాలను ఆదరించండి. వేసవికాలంలో మీ ఇంటి డాబా మీద పక్షులకు నీళ్లు పెట్టడం, గింజలు వేయడం చేయండి.

### ఉపాధ్యాయులకు సూచన

1. విద్యార్థుల చేత కథలను చదివించాలి.
2. వ్యవసాయానికి సంబంధించిన 'ముల్లు కర్ర' మొదలైన వస్తువులను వివరించండి.

### ప్రణాళికా పని

1. శ్రీకృష్ణుడు గోవర్ధన గిరినెత్తి పశువులను ఎలా కాపాడాడు?
2. ఉత్తర గోగ్రహణం కథని సేకరించి చదవండి.

**గమనిక:** గోపీచంద్ "అశ్రుకడిగినఎద్దు" యథామూలం

సూక్తి: జంతువుల గొప్పతనాన్ని వేల సంవత్సరాలనాడు భారతదేశం గ్రహించింది. వాటికి పూజాగృహంలో స్థానం కల్పించింది.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

ఉపవాచకం

విభాగం 2

# 2.3. పరిశ్రమిస్తేనే పరిపూర్ణ వికాసం



రాజ్యంలోని ప్రజలందరినీ కన్నబిడ్డల్లా చూసుకొనే ఉదార స్వభావుడు ఆ మహారాజు. అతని పరిపాలనలో రాజ్యం చాలా సుభిక్షంగా ఉండేది. అలా సుపరిపాలన చేస్తున్న మహారాజుకు ఒక రోజు ఓ కోరిక కలిగింది. గొంగళిపురుగు సీతాకోకచిలుకగా ఎలా మారుతుందో చూడాలి అనుకున్నాడు. తన ఉద్యానవనంలో కొన్ని చెట్లకున్న గొంగళిపురుగులను రోజూ వచ్చి చూస్తూ ఉండేవాడు. గూడుకట్టుకొని ఉన్న గొంగళిపురుగులు మరుసటిరోజు వచ్చి చూసేసరికి సీతాకోకచిలుకలై ఎగిరిపోతూ ఉండేవి. ఇలా చాలా రోజులు గడిచాయి. కానీ ఎప్పుడూ సీతాకోకచిలుక పుట్టుకను మాత్రం చూడలేక పోయాడు.

ఒకనాడు మంత్రిగారిని పిలిచి తన మనస్సులోని కోరికను వెల్లడించాడు. మంత్రి వెంటనే ఆ గొంగళిపురుగులు ఉన్న చెట్ల దగ్గర భటులను నియమించి "సీతాకోకచిలుక పుట్టే సమయాన్ని మాకు తెలియజేయండి" అని ఆదేశించాడు. భటులు "అలాగే" అని గొంగళిపురుగులు ఉన్న చెట్ల దగ్గర కాపలా కాచి

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

సీతాకోకచిలుక పుట్టే సమయాన్ని మంత్రిగారికి తెలియజేయగా, హుటాహుటిన రాజుగారిని వెంటబెట్టుకొని ఉద్యానవనానికి వెళ్ళాడు. సరిగ్గా అదే సమయానికి గూడులో నుండి సీతాకోకచిలుక బయటకు రావడం మొదలైంది.

రాజుగారు ఎంతో ఆసక్తిగా చూడడం మొదలుపెట్టాడు. గూడులో నుండి సీతాకోకచిలుక మెల్లమెల్లగా బయటకు రావడాన్ని మహారాజు చూసి, అయ్యో! ఎంత కష్టపడుతుందో! పాపం అనుకొని దగ్గరికి వెళ్ళి ఆ గూడుని తన దగ్గర ఉన్న చాకుతో చిన్నగా, దానికి ఏమీ కాకుండా కోశాడు. అది బయటకు వచ్చి కిందపడిపోయి గిలగిలా కొట్టుకుంటుంది. అది చూసి అయ్యో! ఇది ఎగరలేకపోతుంది అని తన చేతుల్లోకి తీసుకొని పైకి ఎగరేశాడు. అయినా అది ఎగరలేక కిందపడిపోయింది. సరిగ్గా రెక్కలు విచ్చుకోకపోవడంతో ఎగరడానికి ప్రయత్నిస్తూ చనిపోయింది. అది చూసిన మహారాజు దుఃఖించాడు.

మంత్రివర్యా! ఏమిటి ఇలా జరిగింది. ఎందుకలా చనిపోయింది? అని అడిగాడు. అప్పుడు మంత్రిగారు "మహారాజా! సృష్టిలో ప్రతీదీ తనకుతానుగా ఎదగడానికి ప్రయత్నించాలి. అప్పుడే తన సామర్థ్యం ఏమిటో తనకు తెలుస్తుంది. ఒక విద్యార్థి విద్య నేర్చుకొనేటప్పుడు గురువు శిక్షిస్తాడు. అలాగని గురువుకి శిష్యునిపై కోపం ఉందని అనుకోకూడదు. శిష్యుడిని మంచి మార్గంలో నడిపించడానికి గురువు చేసే ప్రయత్నంలో భాగమనుకోవాలి. శిక్షించకపోతేనే ప్రమాదం. విచ్చలవిడితనం పెరుగుతుంది. సర్వనాశనం అవుతాడు. అలాగే ప్రకృతికి లోబడి జీవులు బతకాలి. అది కష్టపడుతుంది అనుకొని మీరు సాయం చేయబోయారు. చివరికి అది చనిపోయింది. ఇదిగో దీన్ని చూడండి అని మరొక సీతాకోకచిలుక బయటకు రావడాన్ని చూపించాడు. "ఇప్పుడు ఏం జరుగుతుందో చూడండి" అని అన్నాడు.

సీతాకోకచిలుక తన చుట్టూ ఉన్న వలయాన్ని చీల్చుకు వచ్చి రివ్వున ఆకాశానికి ఎగిరింది. అప్పుడు మహారాజా! చూశారా! ఇది ప్రకృతి సహజంగా తనకు తానుగా పోరాడి బయటకు రావడం వలన దాని ఇంద్రియాలలో బలం పెరిగింది. అందువలన దాని రెక్కలు దృఢమై ఎగరడానికి సహాయపడ్డాయి. ఇంతకు ముందు మీరు అది ఎక్కడ కష్టపడుతుందో అని, కష్టపడకుండా సుఖపెట్టాలని వలయాన్ని చీల్చేశారు. కానీ సీతాకోకచిలుక స్వయంగా ఆ వలయాన్ని చీల్చుకొని బయటకు వచ్చి ఉంటే దాని రెక్కలు బలం పుంజుకునేవి. కానీ మీరు దానికి శ్రమించే అవకాశం ఇవ్వలేదు.

"మహారాజా! ప్రతి జీవికి పరమాత్మ స్వయంశక్తి నిచ్చాడు. దానిని ఎవరికివారే తెలుసుకోనివ్వాలి. అలా కాకుండా ఎక్కడ కష్టపడతారో అని ఆ జీవి కష్టం కూడా మనమే పడితే ఇదిగో ఇలా అనవసరంగా నాశనం చేసినవారం అవుతాము" అని మంత్రి వివరించాడు.

తల్లిదండ్రులు తమ పిల్లలు ఎక్కడ కష్టపడిపోతారో అని వారిపై అతి ప్రేమను, అతి గారాబాన్ని చూపిస్తే వారు సుకుమారులుగా, బలహీనులుగా తయారవుతారు. ఆ తరువాత వారు జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనే శక్తిని కోల్పోతారు. కాబట్టి పిల్లల పరిపూర్ణ వికాసానికి తమ ప్రేమ అవరోధంగా మారకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. రాజు మనస్సులో కలిగిన కోరిక ఏమిటి?
2. మహారాజు దుఃఖానికి గల కారణమేమి?
3. సీతాకోకచిలుక ఎందుకు చనిపోయింది?
4. పిల్లల పరిపూర్ణ వికాసానికి తల్లిదండ్రులు ఎలాంటి జాగ్రత్తలు చేపట్టాలి?

**సూక్తి**

ప్రాకి ప్రాకి చీమ బహుయోజనము లేగు
ఎగురకున్న గ్రద్ద యెచటికేగు?
సాధనమున కార్యసాఫల్యమొనగూడు
లలిత సుగుణ జాల! తెలుగు బాల!

**భావం :** చీమ చిన్నదే! అది కొద్ది దూరం మాత్రమే పోగలదు. అయినప్పటికీ చీమ క్రమక్రమంగా పాకి, పాకి వెళ్ళి తన ఆహారం సంపాదించుకుంటుంది. ఆకాశంలో వేగంగా వెళ్లే గద్ద కూడా తనకు తానై ఎగరనిదే ఎక్కడికీ వెళ్ళలేదు. చీమ నుండి గద్ద దాకా ఏ ప్రాణి అయినా ప్రయత్నం చేయనిదే ఏదీ సాధించలేవు. సాధించడానికి ప్రయత్నం ముఖ్యం. మనం ఏదైనా సాధించాలంటే, అందుకు తగిన ప్రయత్నం చేయటం మన విధి

www.Padasalai.Net

విభాగం 2

# 2.4. పద విభాగం

తెలుగు భాషలోని పదాల్ని ప్రధానంగా ఐదు రకాలుగా విభజించవచ్చు.

1. తత్సమం
2. తద్భవం
3. దేశ్యం
4. అన్యదేశ్యం
5. గ్రామ్యం

**1. తత్సమం:** సంస్కృత ప్రాకృత తుల్యమైన పదాలు తత్సమాలు. అనగా సంస్కృత ప్రాకృతాలకు సమానమైన పదాలని అర్థం.

| సంస్కృతం | | తత్సమం |
|---|---|---|
| రామః | – | రాముడు |
| సీతా | – | సీత |
| భార్యా | – | భార్య |

**2. తద్భవం :** సంస్కృత ప్రాకృత శబ్దాల నుండి పుట్టిన వాటిని తద్భవాలంటారు. వీటిని వికృతులని కూడా అంటారు. సంస్కృత, ప్రాకృత శబ్దాలు వర్ణాగమ, వర్ణలోప, వర్ణాదేశ, వర్ణవ్యత్యయాలు పొంది తద్భావాలేర్పడతాయి.

| ప్రకృతి | | వికృతి |
|---|---|---|
| పౌర్ణమి | – | పున్నమి |
| కన్య | – | కన్నె |
| ఆకాశం | – | ఆకసం |

**3. దేశ్యం:** తెలుగు దేశంలో వ్యవహరించబడే అచ్చ తెలుగు పదాలను దేశ్యాలని అంటారు.

ఉదా: అమ్మ, అన్న, చెట్టు, ఊరు

**4. అన్యదేశ్యం:** తెలుగు భాషలో ప్రవేశించిన ఇతర భాషా పదాలను అన్యదేశ్యాలని అంటారు.

ఉదా: రైలు, సలాం, పెన్ను, రోడ్డు

**5. గ్రామ్యం:** వ్యాకరణ సూత్రాలకు విరుద్ధాలైన పదాలను గ్రామ్యాలని అంటారు.

ఉదా: వస్తాడు, వత్తాడు, తెస్తాడు, తెత్తాడు

www.Padasalai.Net

పద్యభాగం

విభాగం 3

# 3.1. బసవేశ్వర పరిణయం

– పాల్కురికి సోమనాథుడు

## అభ్యసన లక్ష్యాలు

- తెలుగువారి వివాహ సంప్రదాయాలను తెలుసుకోవడం.
- వివాహాల్లో సంగీత నృత్యాలకున్న ప్రాధాన్యాన్ని గుర్తించడం.
- ద్విపద ప్రక్రియ దేశీయ ప్రక్రియ అని తెలుసుకోవడం.

## కవి పరిచయం




శివకవులలో మహోన్నతుడు పాల్కురికి సోమన. వీరశైవ సంప్రదాయాన్ని స్వీకరించారు. తాను ఈశ్వర కులజుడననీ, పార్వతీ పరమేశ్వరులే తన తల్లిదండ్రులనీ చెప్పుకున్న పరమ శివభక్తుడతడు. సోమన ఎంతటి శివభక్తుడో అంతటి ప్రజాకవి కూడా. "తెలుగు తోటలో తెలుగువాళ్ళ కోసం, తెలుగు ఛందస్సు ద్విపదలో పాటలు పాడిన కోకిల పాల్కురికి సోమన" అని సమగ్రాంధ్ర సాహిత్యంలో ఆరుద్ర అన్నారు.

బసవేశ్వరుని మీద అచంచల భక్తి విశ్వాసాలను పెంచుకొని ఆ మహాత్ముని జీవితం బోధనల ఆధారంగా అనేక రచనలు చేశారు. సోమన సంస్కృతం, తెలుగు, కన్నడ భాషలు మూడింటిలో గ్రంథాలు రచించారు. బసవపురాణం, పండితారాధ్య చరిత్ర, సోమనాథస్తవం, అనుభవసారం, చెన్నమల్లు సీసాలు, వృషాధిప శతకం, బసవోదాహరణం మొదలయినవి ఈయన ప్రసిద్ధ కావ్యాలు.

ఓరుగల్లు సమీపాన గల పాలకుర్తి (పాల్కురికి/పాలకురికి) గ్రామం సోమనాథుని జన్మస్థలం. ఆయన తండ్రి పేరు విష్ణురామి దేవుడు. తల్లి పేరు శ్రియాదేవమ్మ. సోమనాథుని కవితా గురువు కరస్థలం విశ్వనాథయ్య. గురులింగార్యుడు శివదీక్షా గురువు. సంస్కృత సమాస భూయిష్ఠమైన కావ్యరచన సాగుతున్న రోజుల్లో దేశీయ ఛందస్సులో సర్వ సామాన్యమైన తేట తెనుగులో వీరశైవ పురాణాన్ని రచించిన మహాకవి పాల్కురికి సోమనాథుడు.

ప్రస్తుత పాఠ్యభాగం 'బసవపురాణం' ప్రథమాశ్వాసం నుండి గ్రహించబడింది.




పరమశివున్ని ఆరాధించేవాళ్ళు అంతా ఒకటే మతమని, కుల, జాతి, వర్గ, భేదాలకతీతమైన సమ సమాజ స్థాపనకు కృషిచేసిన మహాత్ముడు బసవేశ్వరుడు. ఇతడు కర్ణాటకలోని హింగుళేశ్వర భాగవాటి అనే అగ్రహారంలో మాదాంబ, మాదిరాజు దంపతులకు 1160లో జన్మించారు. మాదాంబ సోదరుడు బలదేవుడు కళ్యాణ కటక రాజైన బిజ్జలుడి దగ్గర కోశాధికారి. బలదేవుడు తన కూతురు గంగాంబను బసవేశ్వరుడికిచ్చి వివాహం జరిపించాడు. ఆనాటి వివాహ సంస్కృతిని తెలియజేయడం ఈ పాఠం ఉద్దేశం.

www.Padasalai.Net



మకర తోరణములు మణి తోరణములు
ముకుర తోరణములు మునుగట్టఁ బనిచి
"కలయంగ వీథులఁగస్తూరి యలుకుఁ
డెలమి ముక్తాఫలంబుల ముగ్గు లిడుఁడు
రండు భక్తులఁబిలువుండు మీరెదరు
వొండు! వేగమ తోడి తెండు తెండనుచు
నిటవచ్చునయ్యల కెదురు వచ్చుచును
నటవచ్చునయ్యల కర్థి మ్రొక్కుచును
యవిరళ నవ్య పుష్పాంజలు లిచ్చి
ప్రవిమల ధూప దీపంబులొనర్చి
యమ్మహాత్ములకు సాష్టాంగుడై యక్ష
ణమ్మ విభూతి వీడ్యమ్ము లర్పించిఁ
కోలాటమును బాత్ర గొండ్లి పేరిణియుఁ
గేళిక జోకయు లీల నటింపఁ

www.Padasalai.Net www.Trb Tnpsc.com

బాయక "చాంగు! భళా యను శబ్ద
మా యతి నాకసంబంది ఘూర్ణిల్ల
నలిరేగి వేణు వీణా వాద్య వితతు
లులియుచు లీలతో నొక్కట మ్రోయ
నానంద గీతంబు లగ్గించువారు;
పూని శంకరగీతములు పాడు వారు;
జతి గీతముల మీఁదఁ జప్పట లిడుచు
నతిశయ శివభక్తి నాడెడువారు;
నాది పురాతనాపాదిత స్తుతులు
వేదార్థములు గాఁగ వివరించువారు;
నెఱి శివమరులున గుఱిలేని వేడ్క
నఱిముఱి మిన్నంది యాడెడువారు
మ్రొక్కి శివానందమునఁ దమ్మమఱచి
నిక్కపు సుఖమున నిద్రించు వారు.
నిఖిల మాహేశ్వర నికరంబునిట్లు
సుఖలీలఁ గొలువున్నచో బసవయ్య
యప్పాదజలముల నభిషిక్తుఁ డగుచు
నొప్పి దివ్యాంబర యుగ్మంబు సాతి
భసితంపు నెఱపూత పలుచగాఁ బూసి
నొసలఁ ద్రిపుండ్ర మొప్పెసఁగ ధరించి
మౌళిఁ బ్రసాద సుమంబులు దుఱిమి
పోలఁగ రుద్రాక్ష భూషలు దాల్చి
సారమై లింగపసాయితంబనెడు
పేరను గల్గు కఠారంబు గట్టి
యానంద బాష్పంబు లలుగులు వాఱ
మేను రోమాంచ సమ్మిళితమై తనర
భక్తి శృంగారమేర్పడఁ జాఱగొన్న
భక్తి కళార్ణవు బసవయ్యఁజూచి
"యిట్టి ధన్యుఁడ నౌదునే యిప్పు" డనుచు
దట్టుఁడు బలదేవ దండనాయకుడు
తన కూఁతుఁగామినీజనతిలకంబు
ననుపమ శృంగారవనధి గంగాంబఁ
దోడ్తెచ్చియట్ల భక్తులకు మ్రొక్కించి
యేడ్తేర శుభచేష్ట లెదురుకొనంగ
శివభక్త వనితలు సేసలు సల్ల
శివ బలంబగ్గలించిన ముహూర్తమున
వేదోక్త శివధర్మ విధి బసవనికి
గాదిలి సుతఁ బెండ్లి గావించె నంత.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

**ఇది కూడా తెలుసుకోండి**

## ద్విపద లక్షణం

- ద్విపద జాతి పద్యం.
- ద్విపద పద్యంలో రెండు పాదాలుంటాయి.
- ప్రతి పాదంలో వరుసగా మూడు ఇంద్రగణాలు, ఒక సూర్యగణం ఉంటుంది.
- మూడవ గణం మొదటి అక్షరం యతి. యతి లేని చోట ప్రాసయతి చెల్లుతుంది.
- ప్రాసనియమం ఉంటుంది.
- ద్విపద ప్రక్రియలో రచన చేసినవారు: పాల్కురికి సోమనాథుడు, గోనాబుద్ధా రెడ్డి, గౌరన, శ్రీనాథుడు, తాళ్ళపాక తిమ్మక్క, తాళ్ళపాక చిన్నన్న, తరిగొండ వెంకమాంబ మొదలైనవారు.



**మీకు తెలుసా?**

1. 12 వ శతాబ్దంలో వీరశైవం బాగా అభివృద్ధి చెందింది.
2. బసవేశ్వరుని దేవునిగా కొలిచారు.

**ఆలోచించండి - చెప్పండి**

- బసవపురాణంలో ఎంతమంది శివభక్తుల కథలు ఉన్నాయి.
- బసవేశ్వరుడు ఏ ప్రాంతంవాడో తెలపండి.

### భావాలు

బసవేశ్వరుడు పెళ్ళికి అంగీకరించగానే బలదేవ దండనాయకుడు పట్టణమంతా మకర తోరణాలు,మణి తోరణాలు, మల్లెపూల తోరణాలు కట్టేందుకు ఆజ్ఞాపించాడు. "వీధులంతా కస్తూరితో అలికి ముగ్గులు పెట్టండి. భక్తులందరినీ పిలవండి. బసవేశ్వరుని తీసుకొని రండి" అని చెప్తూ, జంగమదేవరలందరినీ పుష్పాలతో, ధూపదీపాలతో ఆహ్వానించి, సాష్టాంగ నమస్కారాలు చేసి, విభూతితో పాటు తాంబూలాలను సమర్పించాడు.

ఆ సందర్భంగా కోలాటం, బహురూపులు, గొండ్లి, పేరిణి, కేళిక మొదలైన నృత్యాలు చేస్తూ, ఛాంగు భళా అనే శబ్దాలు ఆకాశాన్నంటే విధంగా మార్మోగుతుండగా, వేణువు, వీణావాద్య తంత్రులన్నీ మోగుతుండగా కొందరు ఆనంద గీతాలు పాడారు, శంకరుని స్తుతించారు. మరికొందరు ఆ జతులకు, గీతాలకు అనుగుణంగా చప్పట్లు కొడ్తూ అతిశయించిన శివభక్తితో ఇంకొందరు నర్తించారు, ప్రాచీన కాలం నుండి పరమేశ్వరున్ని స్తుతించే వేదాలను వాటి అర్థాలను కొందరు వివరించారు. అపారమైన శివభక్తి పారవశ్యంతో మరికొందరు ఉత్సాహంతో గంతులేశారు. ఇంకా కొంతమంది శివానందంలో లీనమై సుఖనిద్రలో మునిగి పోయారు.

ఆ విధంగా జంగమయ్యలంతా సంతృప్తులై ఉండగా వారి పాదజలంతో స్నానంచేసి బసవేశ్వరుడు దివ్యమైన వస్త్రాలను ధరించి, భస్మాన్ని నిండుగా అలముకొని, నుదుట విభూతిరేఖలు ధరించి, వారి పూజాపుష్పాలను సిగలో తురుముకొని, రుద్రాక్షమాలలు ధరించుకుని, లింగపసాయితమనే ఖడ్గాన్ని నడుముకు కట్టుకొని, ఆనందబాష్పాలురాలగా రోమాంచితమైన శరీరంతో భక్తి సౌందర్యం ఉట్టిపడుతుండగా వచ్చాడు.

అలా వచ్చిన బసవేశ్వరుని చూసి బలదేవుడు తన జీవితం ధన్యమైందని అనుకున్నాడు. సౌందర్యవతి, శ్రేష్ఠురాలైన తన కూతురు గంగాంబను పిలిపించాడు. భక్తులందరికీ మొక్కించి, శివభక్తురాంద్రంతా అక్షతలు చల్లుతూండగా శివబలం అతిశయించిన ముహూర్తాన వేదోక్తంగా శివ ధర్మాన్ని అనుసరించి ప్రియమైన తన కూతురును బసవేశ్వరునికిచ్చి పెళ్ళి చేశాడు.

www.Padasalai.Net

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| వీడ్యం | = | తాంబూలం |
| పేరిణి | = | వీరభక్తి ప్రకటించే నాట్యం ( వీర నాట్యం) |
| నిక్కం | = | నిజం |
| నుతి | = | పొగడ్త |
| సేసలు | = | తలంబ్రాలు, అక్షతలు |
| నెఱి | = | పూర్తి |
| గొండ్లి | = | కుండలాకార నృత్యం |
| ఘూర్ణిల్లు | = | మోగు |
| అర్థి | = | కోరేవాడు |
| అర్థం | = | ధనం |

### నానార్థాలు

1. అర్థి = ధనవంతుడు, ఆసక్తి, సేవకుడు
2. యతి = పద్య విరామం, నియమం, సన్యాసి
3. అభిషేకం = తడుపుట, స్నానం, స్నానజలం

### పర్యాయ పదాలు

1. కులం = వంశం, జాతి, అభిజనం
2. పెండ్లి = వివాహం, పరిణయం, పాణిగ్రహణం
3. వేదం = ఆమ్నాయం, ఋషి, ఛందస్సు

### ప్రకృతి - వికృతి

1. సుఖం - సుకం
2. శృంగారం - సింగారం
3. పుష్పం - పూవు
4. ఆర్య - అయ్య

### సంధులు

1. అమ్మహాత్ములు = ఆ + మహాత్ములు - త్రికసంధి
2. పురాతనాపాదిత = పురాతన + ఆపాదిత - సవర్ణదీర్ఘసంధి

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com



www.Padasalai.Net

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 3. వేదోక్తం | = | వేద | + | ఉక్తం | – | గుణసంధి |
| 4. పెండ్లిగావించె | = | పెండ్లిన్ | + | కావించె | – | సరళాదేశసంధి |
| 5. పలుచగాఁబూసి | = | పలుచగాన్ | + | పూసి | – | సరళాదేశసంధి |
| 6. దివ్యాంబరం | = | దివ్య | + | అంబరం | – | సవర్ణదీర్ఘసంధి |

## సమాసాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. దివ్యవస్త్రాలు | – | దివ్యమైన వస్త్రాలు | – | విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |
| 2. ఆనందబాష్పాలు | – | ఆనందమైన బాష్పాలు | – | విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |
| 3. చతుర్వేదసారం | – | నాలుగు అను సంఖ్యగల వేదాలసారం | – | ద్విగు సమాసం |
| 4. నిక్కపుసుఖం | – | నిజమైన సుఖం | – | విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |
| 5. సంగీతనృత్యాలు | – | సంగీతమును నృత్యమును | – | ద్వంద్వ సమాసం |

## ప్రశ్నలు

1. బసవేశ్వరుడు పెళ్ళికి అంగీకరించగానే బలదేవుడు చేసిన ఏర్పాట్లు ఏవి?
2. బసవ్వేరుని పెండ్లి సంధ్భంగా కవి పేర్కొన్న ఆటపాటలు ఏవి?
3. బసవేశ్వరుడు పెళ్ళికి ఎలా సిద్ధమై వచ్చాడు?
4. బలదేవుడు తన కూతురి పరిణయాన్ని ఎలా చేశాడు?

## విద్యార్థులకు సూచన

1. ద్విపద అంటే ఏమిటి, వాటి లక్షణాలను తెలుసుకోండి.
2. పాల్కురికి సోమనాథుని ఇతర గ్రంథాలను తెలుసుకోండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. ద్విపద కావ్యాలు రాసిన ఇతర కవులను పరిచయం చేయండి.
2. ద్విపద పద్యపాద లక్షణాలను వివరించండి.

## ప్రణాళిక పని

మన పురాణాల్లో, ఇతిహాసాలలో ప్రసిద్ధ ఘట్టాలైన రుక్మిణీ కళ్యాణం, సీతారాముల కళ్యాణం, వేంకటేశ్వర కళ్యాణం మొదలగు కథలను చదివి అందులో ప్రతిఫలిస్తున్న తెలుగువారి ఆచార వ్యవహారాలను తరగతి గదిలో చెప్పండి. నాటక రూపంలో రాయండి.

**సూక్తి**
సన్మార్గం ఎంచుకో, సంస్కారం పెంచుకో.
నీ ఊరిని, దేశాన్ని ప్రగతి వైపు నడుపుకో.
అదేనోయి సంస్కృతి – అదేనోయి సత్కృతి.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com



విభాగం 3

# 3.2. తిరుపతి గంగ జాతర

- ఆచార్య పేట శ్రీనివాసులరెడ్డి



## అభ్యసన లక్ష్యాలు

- జాతర జరిగే విధానాన్ని తెలుసుకోవడం.
- ప్రాచీన కాలపు ఆచారాలను గుర్తించడం.

### రచయిత పరిచయం



ఆచార్య పేట శ్రీనివాసులరెడ్డి 1959, జనవరి 10న తిరుపతిలో జన్మించారు. వీరి తల్లిదండ్రులు శ్రీమతి చెంగమ్మ, నారాయణరెడ్డి. వీరి విద్యాభ్యాసం అంతా తిరుపతిలోనే జరిగింది. జానపద సాహిత్యంలో వీరు చెప్పుకోదగిన రచనలు చేశారు. వీరు రాసిన "తిరుపతి గంగ జాతర" గ్రంథం "ఆంధ్రప్రదేశ్ జానపద సాహిత్య పరిషత్" వారి "రామరాజు జానపద విజ్ఞాన అవార్డు" ను పొందింది. గ్రామదేవతలు, కొండ కథలు, తిరు వీధులు, తెలుగు ఐతిహ్యాలు, తిరుపతి కథలు, తిరుమల కథలు, జానపద శృంగార గేయాలు వంటి చాలా రచనలు చేశారు. జానపద సాహిత్యంలో వీరు చేసిన కృషికి గాను "జానపద సాహితీరత్న" అవార్డును పొందారు. తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారంతోను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయుడు పురస్కారంతోను వీరిని సత్కరించింది. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయనశాఖలో ఆచార్యులుగా, శాఖాధ్యక్షులుగా, పీఠాధిపతిగా, పాఠ్య ప్రణాళికా అధ్యక్షులుగా పలు పదవులు నిర్వహించారు. వీరు "పేటశ్రీ" అను కలం పేరుతో రచనలు చేస్తున్నారు.

www.Padasalai.Net

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

### తిరుపతి గంగజాతర

తిరుపతి ప్రపంచంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం. భారతదేశం నలుమూలల నుండి ఎందరో యాత్రికులు తిరుపతికి వచ్చి శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించి, తరించి పోతుంటారు. తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర స్వామితో పాటు అనాది నుండి గ్రామ దేవతలు కూడా నెలకొని ఉండడం గమనించదగిన విషయం. తిరుపతి పరిసర ప్రాంతాలవారు, స్థానికులు శ్రీ వేంకటేశ్వర స్వామిని ఎంతగా ఆరాధిస్తారో, తిరుపతి గ్రామదేవతైన గంగమ్మను కూడా అంతే భయభక్తులతో పూజిస్తారు. వెంకన్నకు ప్రతి సంవత్సరం జరిగే బ్రహ్మోత్సవం ఎంత ప్రసిద్ధమో, తిరుపతిలో ఏటా జరిగే గంగ జాతర కూడా స్థానికంగా అంతే ప్రసిద్ధం.

రాయలసీమలో అందులోను ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో ప్రధాన గ్రామదేవత గంగమ్మ. చిత్తూరు జిల్లా అంతటా వ్యాపించి ఉన్న గంగమ్మకు ప్రతి సంవత్సరం జాతరలు జరిపిస్తుండడం పేర్కొనదగింది.

### చిత్తూరు జిల్లాలో గంగమ్మకున్న పేర్లు

కుప్పం తాలూకాలోని కెంచబలియ గ్రామంలో తిరుపతి గంగమ్మ, కుప్పంలో శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ, ఒంటి పల్లిలో శ్రీ రాళ్ళ గంగమాంబ, కమతమూరులో దండు గంగమ్మ, అవిలాలలో అవిలాల గంగమ్మ, తిరుపతిలో తాతయ్యగుంట గంగమ్మ, తాళ్ళపాక గంగమ్మ, శ్రీకాళహస్తిలో ఏడుగురు గంగమ్మలు వంటి ఎన్నో పేర్లతో గంగమ్మ వ్యవహరింపబడుతూ ఆరాధించబడుతోంది.

### తిరుపతి గంగమ్మ చారిత్రక విశేషాలు

గంగమ్మ ఆంధ్రదేశంలో ప్రత్యేకించి రాయలసీమలో ఎంతో ప్రసిద్ధి చెందినా, ఆమెకు తిరుపతిలో ఉన్నంత ప్రాధాన్యం, ప్రాశస్త్యం, వైవిధ్యం మరెక్కడా లేదు. గంగ జాతర తిరుపతిలో జరిగినంత వైభవంగా మరెక్కడా జరగదు. తిరుపతిలో ప్రధాన గ్రామదేవతగా పూజలందుకుంటున్న ఈ గంగమ్మ ఎంతో చరిత్రను కలిగి ఉంది. తిరుపతిలో గంగమ్మ రెండు పేర్లతో వ్యవహరింపబడుతూ, పూజలందుకుంటూ ఉంది. ఒకరిని తాళ్ళపాక గంగమ్మ, మరొకరిని తాతయ్యగుంట గంగమ్మ అని అంటారు. తాళ్ళపాక గంగమ్మను పెద్ద గంగమ్మ అని, తాతయ్యగుంట గంగమ్మను చిన్న గంగమ్మ అని కూడా అంటారు. తాళ్ళపాక గంగమ్మ గుడి తాళ్ళపాక చెరువు గట్టు మీద ఉంది. ప్రస్తుతం తాళ్ళపాక చెరువులోనే ఆర్.టి.సి. బస్టాండు నిర్మించబడింది.

చారిత్రక ఆధారాలను పరిశీలిస్తే పదకవితా పితామహుడైన అన్నమాచార్యుడు క్రీ.శ. 15 వ శతాబ్దంలో తాళ్ళపాక గ్రామం నుండి తిరుపతికి వచ్చి శ్రీ వేంకటేశ్వరున్ని తన సంకీర్తనలతో కీర్తిస్తూ పరమ భక్తుడయ్యాడు. ఆనాడు అన్నమయ్యను మెచ్చుకొని పాలకులో, భక్తులో, దేవాలయ అధికారులో ఒక పెద్ద చెరువును, దాని కింద ఉన్న భూములను, తోటలను భగవంతుని కైంకర్యం కోసం అన్నమాచార్యునికి ఇనాంగా ఇచ్చారు. అప్పటి నుండి ఆ చెరువుకు తాళ్ళపాక చెరువనే పేరు వచ్చింది. అప్పటికే ఆ గట్టు మీద ఉన్న గంగమ్మ తాళ్ళపాక గంగమ్మ అని వ్యవహరింపబడుతూ వచ్చింది. తాతాచారికి కైంకర్యంగా లభించిన చెరువుకు తాతయ్య గుంట అనే పేరు ఏర్పడింది. తాతయ్య గుంటకు ఆనుకొని ఉన్న చిన్న గంగమ్మకు తాతయ్యగుంట గంగమ్మ అనే పేరు వచ్చింది. కాని తాళ్ళపాక గంగమ్మే తిరుపతికి మొదటి గంగమ్మ అని తెలుస్తోంది.

### శ్రీ వేంకటేశ్వరుని చెల్లెలు

తిరుపతి గంగమ్మ శ్రీ వేంకటేశ్వరస్వామి చెల్లెలుగా అనాది నుండి భావింపబడుతోంది. నేటికీ ప్రతి సంవత్సరం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం నుండి గంగమ్మ గుడికి గంప, చేట, పట్టు వస్త్రం, పసుపు కుంకుమలు ఆచారంగా వస్తున్నాయి.

## తిరుపతి గంగజాతర

తిరుపతిలో గ్రామ దేవతైన గంగమ్మకు అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా జాతర జరుగుతుంది. ఇంత వైవిధ్యం గల జాతరను భారతదేశంలో ఎక్కడా చూడలేం.

జాతర అనే పదం 'యాత్ర' అనే శబ్దం నుండి ఉద్భవించింది. అంటే చుట్టుపక్కల ఉండే వారంతా ఒక ప్రాంతానికి యాత్రలాగా వెళ్ళి ఉత్సవాన్ని జరుపుకోవడమే జాతర అని చెప్పుకోవచ్చు. జాతరనే కొన్ని ప్రదేశాలలో తిరునాళ్ళు, పరస అని కూడా అంటారు.

తిరుపతిలో ప్రతి సంవత్సరం వైశాఖ మాసమైన (తమిళ మాసమైన చిత్తిరై) నాల్గో వారంలో చివరి మంగళవారం గంగ జాతర జరుపుతారు.

## జాతర చాటింపు విధానం

జాతర జరుగుతుందని వారం ముందే నిశ్చయిస్తారు. ఆ విషయాన్ని ఊరందరికి తెలియజేయడానికి దండోరా వేయిస్తారు. ఈ దండోరానే "చాటు", "చాటింపు" అని కూడా అంటారు. అప్పటి నుండి ఆ ఊరి వాళ్ళు జాతర అయ్యే వరకు వారం రోజుల పాటు బయట ఊర్లకు వెళ్లరు.

## వేషాలు



చాటింపు జరిగిన మరుసటి రోజు బుధవారం నుండి వేషాలు ప్రారంభమవుతాయి. మొత్తం ఇది ఏడు రోజుల జాతర. బైరాగి వేషంతో తిరుపతి జాతర ప్రారంభమవుతుంది. మొదట వేషాలమ్మను దర్శించుకొని తర్వాత గంగమ్మ గుడికి చేరుకుంటారు. గారడి వేషం, గొల్ల వేషం, బండ వేషం, కోమటి వేషం, తోటి వేషం, దొర వేషం, మాతంగి వేషం, సున్నపు కుండల వేషం, చప్పరాలు ఇలా రోజుకొక వేషం వేస్తారు. ఇవే కాకుండా కాశి కావడి, సతారం సుంకరి కొండడి వేషం, పులి వేషం, నక్కలోళ్ళ వేషం వంటి వివిధ వేషాలు చెప్పుకోదగ్గవి.

## పూజా విధానాలు

తిరుపతి గంగ జాతరలో గంగమ్మను పూజించే విధానాలు ఎంతో వైవిధ్యంగా ఉంటాయి. పూజా విధానాలు మొక్కుబడితో ఉండొచ్చు, ఆచార వ్యవహారాలతో కూడుకొని ఉండొచ్చు. ఈ పూజా విధానంలో అడుగడుగు దండాలు, పొర్లుదండాలు, వేప చీరలు, కోళ్ళు వదలడం, పొంగళ్ళు, తళిగెలు, బలులు, వెయ్యి కళ్ళ దుత్తలు, అభిషేకాలు చెప్పుకోదగ్గవి.

## బలులు

మొదట దున్నపోతుల్ని బలిచ్చేవారు. కొంత కాలానికి మేకపోతుల్ని, కోళ్ళను బలిచ్చేవారు. జంతుబలిని కూడా నిషేధించే సరికి ప్రస్తుతం గుమ్మడికాయల్ని, నిమ్మకాయల్ని బలిగా సమర్పిస్తున్నారు. గంగమ్మకు రక్తం చిందిస్తే తృప్తి పొందుతుందని, ఆగ్రహోదగ్ధురాలైన ఆమె శాంతిస్తుందని ప్రజల మనోభావం. కాని జంతుబలుల

విషయంలో మానవుని మనస్తత్వం మారలేదు. నాగరికత ఇంతగా అభివృద్ధి చెందిన నేటి రోజుల్లో కూడా బలులివ్వడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

### గంగమ్మ చెంప నరకడం

గంగమ్మ గుడి ముందు ఏడు నుంచి ఎనిమిది అడుగుల ఎత్తు ఉండే పెద్ద గంగమ్మ బొమ్మను కొయ్యతో, వరి గడ్డి, బంకమట్టితో, వివిధ అలంకరణలతో తయారుచేస్తారు. గంగ జాతర చివరి రోజైన మంగళవారం రాత్రి గంగమ్మ బొమ్మను తయారు చేసి బుధవారం తెల్లవారుజాము వరకు ఉంటుంది. ఈ సమయంలో ప్రజలు వేలాదిగా వచ్చి దర్శించుకొని అమ్మవారి అనుగ్రహం పొందుతారు. అమ్మవారికి ఆహారంగా కుప్పగా పోసిన అన్నాన్ని సమర్పిస్తారు. దీనినే "ఎదురు కుంభం" అంటారు.

**ఆలోచించండి – చెప్పండి**

- జాతర్లు సాధారణంగా ఏకాలంలో జరుగుతాయి?
- 'సమ్మక్క – సారక్క' జాతర ఏ ప్రాంతంలో జరుగుతుంది?

పేరంటాలు వేషం జాతర చివరి రోజైన మంగళవారం అర్ధరాత్రి అనువంశిక మిరాశిదారులలో ఒకడైన కైకల కులస్తుడు మాత్రమే వేస్తాడు. మిరాశిదారైన కైకల వాడు వేసిన పేరంటాల వేషం నాలుగు కాళ్ళ మండపం చేరేసరికి వేషం చుట్టూ యువకులు చేరుతారు. అక్కడ్నుంచి బండ్ల వీధి గుండా పేరంటాలు వేషం ఎంతో ఆవేశంతో గంగమ్మ గుడిని చేరుకుంటుంది. గుడి ముందున్న గంగమ్మ బొమ్మను చూస్తూనే వేషానికి పూనకం వచ్చి చిందులేసి, చేత్తో హారతిస్తుంది. గంగమ్మ బొమ్మ దగ్గరుండే వారు, పేరంటాలు వేషానికి హారతిచ్చి, గంగమ్మ పూలహారాన్ని తీసి పేరంటాలు వేషానికి వేస్తారు. తర్వాత చుట్టూ ఉన్న జనం అరుపులు, కేకలు, కిలారింపులు అధికమౌతాయి. పంబలవాడు పంబను వాయిస్తుంటే పేరంటాలు వేషధారి పంబలకు అనుగుణంగా అడుగులేస్తూ, ఆవేశంతో, ఉద్రేకంతో గంగమ్మ బొమ్మ చెంప దగ్గరుండే మట్టిని చెత్తో లాగేస్తాడు. దీన్నే 'గంగమ్మ చెంప నరకడం' అంటారు. పేరంటాల వేషం గంగమ్మ చెంప దగ్గరుండే మట్టిని లాగుతూనే జనం ఆ గంగమ్మ బొమ్మకుండే మట్టి కోసం తొక్కిసలాడుతుంటారు. ఈ మట్టి ఇంట్లో ఉంటే మేలు జరుగుతుందని ప్రజల నమ్మకం. ఇదే విధంగా పేరంటాలు తాళ్ళపాక పెద్ద గంగమ్మ గుడికి చేరుకొని పై విధంగానే ఆవేశంతో, ఉద్రేకంతో గంగమ్మ చెంప దగ్గరున్న మట్టిని లాగేస్తాడు. పేరంటాలు వేషం వెనక్కు వెళ్ళిపోతూ ఎదురుపడ్డ వారికి ఒడిబాలులోని అక్షింతల్ని ఇస్తుంటుంది. ఆ అక్షింతల కోసం జనం తోసుకుంటారు.

ఇలా తిరుపతి గంగజాతర చాటింపుతో ప్రారంభమై వివిధ వేషాలతో, మొక్కులతో, వినోదాలతో, వ్యాపారాలతో, వివిధ పూజలతో సాగి చిట్టచివర గంగమ్మ చెంప నరకడంతో పరిసమాప్తమవుతుంది.

### ఇతర గ్రామాల్లో జరిగే జాతర విశేషాలు

తిరుపతి జాతరలాగే చుట్టుపక్కల గ్రామాల్లో కూడా జాతర చేస్తారు. అయితే అది మూడు రోజుల జాతర. సోమవారం చాటింపుతో ప్రారంభమై బుధవారం గంగమ్మ నిమజ్జనంతో ముగిస్తుంది. సోమవారం ఒక కొత్త కుండలో వేపాకుతో అలంకరించి ఊరేగింపుగా తీసుకెళ్ళుతారు. దీనినే "గెరిగ" అంటారు. రెండవ రోజు మంగళవారం కూడా "గెరిగ" ఊరేగింపుతో పాటు అంబళ్ళు పోయడం, పొంగళ్ళు పెట్టడం చేస్తారు. ఊరంతా వేపాకు తోరణాలు కడతారు. మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు మట్టితో చేసిన గంగమ్మ ప్రతిమను ఊరంతా ఊరేగింపు చేస్తారు. ఈ సమయంలో ప్రతి ఇంటి ముందు

**మీకు తెలుసా?**



1. జాతర్లలో జంతుబలి నిషేధం.
2. జానపదుల ఐక్యతను సంస్కృతిని తెలియజేసేవి జాతరలు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

హారతులివ్వడం, బలివ్వడం, కుడుములు పోయడం, దండకం పాడించడం వంటివి చేస్తారు. బుధవారం తెల్లవారిన తరువాత "గంగ మిట్ట" అని నిర్ణయించిన స్థలంలో అమ్మవారిని నిలిపి, ఆ రోజంతా పూజలు చేస్తారు. వేపాకుతో కట్టి వెయ్యిగండ్ల దుత్తను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పిస్తారు. వేపాకు చీరలు, పొర్లుదండాలు మొదలగునవి చేస్తారు. సాయంకాలం గ్రామ ప్రజలందరూ అన్నం తీసుకొచ్చి అమ్మవారి ముందు పోస్తారు. దీనిని "కుంభం" అని అంటారు. అమ్మవారికి బలి ఇచ్చిన తరువాత ఆ రక్తంతో అన్నం తడిపి గ్రామ సరిహద్దుల్లో చల్లుతారు. దీనిని "పొలి చల్లడం" అంటారు. బుధవారం సాయంకాలం గంగమ్మ విగ్రహాన్ని తీసుకెళ్ళి చెరువులోనో, గుంటలోనో నిమజ్జనం చేస్తారు.

ఈ జాతర రోజుల్లో బంధువులందరూ రావడం విందులు, వినోదాలతో, వేషాలతో ఆనందంగా, ఉత్సాహంగా, సందడిగా ఉంటుంది. అతి ప్రాచీనమైన మన పండుగ జాతర. దీనిని తరతరాలుగా వారసత్వంగా జరుపుకుంటున్నాం. ఇలా గంగ జాతరలు అన్ని చోట్లా జరుగుతున్నా, ప్రత్యేకించి కొన్ని ప్రదేశాల్లో ఎంతో వైవిధ్యాన్ని సంతరించుకొని, మన సంస్కృతిలోని గొప్పదనాన్ని, విశిష్టతను చాటుతున్నాయి.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| కైంకర్యం | = | భగవంతునికి చేయు సేవ |
| ఇనాం | = | ఉచితం |
| ప్రాశస్త్యం | = | ప్రశస్తత్వం |
| నిమజ్జనం | = | స్నానం |
| మిరాశి దారులు | = | వంశపారంపర్యంగా వచ్చిన సొత్తు కలిగినవాడు |

### పర్యాయపదాలు

1. వేపచెట్టు – అరిష్టం, శుకప్రియం, శుభ్రదం
2. వస్త్రం – చీర, వలువ, అంబరం
3. విగ్రహం – ప్రతిమ, ప్రతిచ్ఛాయ, ప్రతినిధి

### నానార్థాలు

1. బలి – గంధకం, అర్పణం, కప్పం
2. క్షేత్రం – భార్య, ఉపవాసం, వరిమడి
3. యాత్ర – జాతర, ఉత్సవం, జీవనాధారం

### ప్రకృతి – వికృతి

1. యాత్ర – జాతర
2. బ్రహ్మ – బొమ్మ
3. వేషం – వేసం

### సంధులు

1. బ్రహ్మోత్సవం = బ్రహ్మ + ఉత్సవం – గుణ సంధి

2. వేంకటేశ్వర = వేంకట + ఈశ్వర - గుణ సంధి
3. పూజలందు = పూజలు + అందు - ఉకార సంధి
4. దేవాలయం = దేవ + ఆలయం - సవర్ణదీర్ఘ సంధి

## సమాసాలు

1. గ్రామ దేవత - గ్రామం యొక్క దేవత - షష్ఠీ తత్పురుష సమాసం
2. చెరువు గట్టు - చెరువు యొక్క గట్టు - షష్ఠీ తత్పురుష సమాసం
3. గంగ జాతర - గంగ యొక్క జాతర - షష్ఠీ తత్పురుష సమాసం
4. పసుపు కుంకుమలు - పసుపును, కుంకుమను - ద్వంద్వ సమాసం

## ప్రశ్నలు

1. తిరుపతిలో వెలసిన గ్రామ దేవత ఎవరు?
2. తిరుపతి గంగమ్మ చారిత్రక విశేషాలేవి?
3. 'తాళ్ళపాక చెరువు' అని పేరు రావడానికి కారణమేమి?
4. తిరుపతి గంగజాతరను వివరించండి.
5. గంగ జాతరలో వేసేటువంటి వేషాలు ఏవి?
6. తిరుపతి పరిసర ప్రాంతాల్లో జాతర ఏ విధంగా చేస్తారు?

## విద్యార్థులకు సూచన

1. మీ గ్రామ దేవతల గురించి తెలుసుకోండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. వివిధ ప్రాంతాలలో జరిగే జాతర్లను విద్యార్థులకు తెలియజేయండి.

## ప్రణాళిక పని

మీ గ్రామాల్లో జరిగే జాతర విధానాన్ని రాయండి.

సూక్తి సుసంపన్నమైన గ్రామీణ భారతాన్ని ఆవిష్కరించడమే మన కర్తవ్యం.

- డా॥ ఎ.పి.జె. అబ్దుల్‌కలామ్.

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

ఉపవాచకం

విభాగం 3

# 3.3. చెలిమి



## అభ్యసన లక్ష్యాలు

- స్నేహం గొప్పతనాన్ని తెలుసుకోవడం.
- ఉత్తముల లక్షణాలను గుర్తించడం.

శ్రీకృష్ణుడు, కుచేలుడు ఇద్దరూ బాల్య స్నేహితులు. వీరు సాందీప మహర్షి వద్ద విద్యాభ్యాసం చేశారు. కుచేలుడు నిరుపేద బ్రాహ్మణుడు, అభిమానవంతుడు, విజ్ఞానం గలవాడు, శాంతుడు, ధర్మపరుడు. అతడు పరమ దరిద్రుడు, అయినా ఏనాడూ ఎవరి దగ్గరా ఏమీ అడగలేదు. దొరికినదే పదివేలనుకుని సంతోషించి, భార్యాబిడ్డలతో ఏదో విధంగా కాలం గడుపుతున్నాడు.

ఒక రోజు అతని పిల్లలు ఆకలికి తట్టుకోలేక, "అమ్మా! పట్టెడన్నం పెట్టు" అంటూ తల్లిని చుట్టుముట్టి ఏడవసాగారు. ఆమె ఏమీ చేయలేక భర్తను సమీపించి, "స్వామీ! పిల్లలు ఆకలితో అల్లాడుతున్నారు. ఈ పేదరికాన్ని తొలగించే ఉపాయాన్ని మీరు ఆలోచించడం లేదు. శ్రీకృష్ణుడు మీ చిన్ననాటి మిత్రుడని చెప్పారుగదా! ఆ మహాత్ముడి దయ సంపాదించి ఈ దారిద్ర్యాన్నుండి మమ్మల్ని రక్షించు. శ్రీకృష్ణుడు తన భక్తులను తప్పకుండా ఆదుకుంటాడు, బాల్యస్నేహితుడైన మీరు కోరితే కాదంటాడా? అన్నది.



భార్య మాటలు విని ఆ కుచేలుడు "శ్రీకృష్ణున్ని చూస్తే ఇహపర సౌఖ్యాలు కలుగుతాయి. ఆయన దర్శనమే మహాభాగ్యం కదా!" అని తలచి "నువ్వు చెప్పింది బాగానే ఉంది. కానీ ఆ జగన్నాయకున్ని వట్టి చేతులతో ఎలా దర్శించగలను?" అని అన్నాడు. వెంటనే ఆమె కొన్ని అటుకులను చినిగి పోయిన వస్త్రంలో పోసి ముడేసి అతని చేతికిచ్చి "ఇక బయలుదేరండి" అంది. కుచేలుడు శ్రీకృష్ణ దర్శనానికి బయలుదేరాడు.

కుచేలుని మనసులో అనేక సందేహాలు మొదలయ్యాయి. 'పేద బ్రాహ్మణుడయిన నేనెక్కడ, ద్వారకానగరాన్ని పాలించే రాజెక్కడా! కనీసం కృష్ణుడు నన్ను గుర్తుపట్టగలడా! అయినా కృష్ణుడు మంచివాడు అలా ఎన్నడూ చెయ్యడు" అనుకుంటూ అతడు ద్వారకా నగరంలోకి ప్రవేశించాడు. మణులు, మాణిక్యాలతో పొదగబడిన బంగారు మేడలు చూసి సంతోషపడ్డాడు. ఒక సుందర మందిరంలో మృదువైన హంసతూలికా పాన్పుపై రుక్మిణీదేవితో వినోదిస్తూ ఉన్న శ్రీహరిని చూశాడు. శ్రీకృష్ణున్ని చూసి పులకించి దగ్గరకి వెళుతుండగా, చిరిగిన పాత వస్త్రం ధరించిన ఆ పేద బ్రాహ్మణున్ని చూసిన వెంటనే కృష్ణుడు సంతోషంతో ఎదురువెళ్ళి అతన్ని కౌగలించుకొని తీసుకువచ్చి, ఎంతో ఆదరంతో తన పాన్పుపై కూర్చోబెట్టాడు. ఎంతో ప్రేమతో బంగారు చెంబులోని నీళ్ళతో అతని పాదాలు కడిగి ఆ నీళ్ళు తన శిరస్సున చల్లుకున్నాడు. పన్నీటితో స్నానం చేయించి, పరిమళ గంధం పూశాడు. శ్రమ తీరేలా విసనకర్రలతో విసిరి, కర్పూర తాంబూలం ఇచ్చి, ఒక ఆవును దానంగా ఇచ్చి అప్పుడు కుశల ప్రశ్నలు వేశాడు. రుక్మిణీదేవి వింజామరులు విసురుతూవుంది. కుచేలుడు ఆనందబాష్పాలతో పులకించిపోయాడు. అదంతా చూసి ఆ అంతఃపుర స్త్రీలు ఆశ్చర్యపోయారు.

"ఆహా! ఈ బ్రాహ్మణుడు పూర్వ జన్మలో ఏం తపస్సు చేశాడో! మహాయోగులకు కూడా అందని జగన్నాథుడి తల్పం మీద కూర్చోగలిగాడు. ఏ మహామునులు ఇతనికి సాటి వస్తారు? వాసుదేవుడంతటి వాడు పరిచర్యలు చేశాడు. ఈ బ్రాహ్మణుడు ఎంత భాగ్యవంతుడో కదా!" అనుకున్నారు.

అప్పుడు కృష్ణుడు కుచేలుడి చెయ్యి తన చేతిలోకి తీసుకుని, వాళ్ళిద్దరూ గురువు దగ్గర ఉన్నప్పుడు జరిగిన సంగతులెన్నో ముచ్చటించాడు. కుచేలుని భార్య, బిడ్డల యోగక్షేమాన్ని అడిగి తెలుసుకున్నాడు. మనం గురువుగారి దగ్గర ఉన్నప్పుడు ఒకనాడు గురుపత్ని కట్టెలు తెమ్మని మనల్ని అడవికి పంపింది. ఆ సమయంలో ఉన్నట్టుండి ఉరుములతో, మెరుపులతో జడివాన కురిసింది. సూర్యుడస్తమించాడు. చీకటి పడింది. ఒకరి చేతులు ఒకరు పట్టుకొని ఆ రాత్రంతా దారి తెలియక మనం ఎటో నడిచి పోతున్నాం. ఎంతసేపు అలా నడిచామో! సూర్యోదయమైపోయింది. వానలో తడిసి చలితో వణుకుతూన్న మనల్ని చూసి గురువుగారు చలించిపోయారు.

"అయ్యో! బిడ్డలారా! మా కోసం ఈ అరణ్యంలో నానా బాధలు పడ్డారు. శిష్యులుగా మీరు మా ఋణం తీర్చుకున్నారు. ఇక మీదట మీకు ధనం, భార్యాపుత్రులు కలిగి జయం, ఆయువు కలిగి వర్ధిల్లుతారు" అని ఆశీర్వదించి మనలను తన ఇంటికి తీసుకు వెళ్ళారు. "అదంతా నీకు జ్ఞాపకం ఉందా? మనం చదువుకునేటప్పుడు ఎంతో స్నేహంగా ఉంటూ చేసిన పనులన్నీ నీకు గుర్తున్నాయా?" అంటూ మాధవుడు మధురంగా మాట్లాడుతుంటే కుచేలుడు ఆనంద భరితుడయ్యాడు.

www.Padasalai.Net

"మహాత్మా! గురుకులంలో మనం చేసిన పనులన్నీ అలా ఉండనివ్వు, ముల్లోకాలకూ గురువైన నీకు వేరే గురువెవరున్నారు? శ్రీహరీ! ఇదంతా నీ మాయ కదా!" అన్నాడు కుచేలుడు.

కుచేలుడి మనస్సు కృష్ణుడికి అర్థమయ్యింది. చిరునవ్వు నవ్వుతూ "నువ్వు ఇక్కడికి వచ్చేటప్పుడు నాకేం తెచ్చావు? అది కొంచెమైనా సరే పదివేలుగా భావించి స్వీకరిస్తాను" అన్నాడు. తాను తెచ్చిన అటుకులు కృష్ణుడికి ఇవ్వలేక కుచేలుడు మౌనంగా ఉండిపోయాడు. అంతా తన యోగదృష్టి ద్వారా తెలుసుకున్న కృష్ణుడు "ఇంద్రాదులకు కూడా లేని సంపదలు ఇతనికి ఇవ్వాలి" అని తలచి, అతని వస్త్రంలో ఉన్న ముడి చూసి ఇదేమిటి? అని విప్పిచూసి ఆ అటుకులు పిడికెడు తీసుకుని "ఇవే నన్నూ, సకల లోకాలను కూడా తృప్తి పొందించగలవు" అంటూ ఎంతో ఇష్టంగా ఆరగించాడు. ఇంకో గుప్పెడు తీసుకోబోతుంటే రుక్మిణి అతని చెయ్యి పట్టుకొని, "స్వామీ! మీ స్నేహితుడు తెచ్చిన అటుకులు మొత్తం మీరే తింటారా! మాకూ కొంచెం ఇవ్వండి" అని తీసుకుంది. ఈ విధంగా శ్రీకృష్ణుడు, రుక్మిణీదేవి కుచేలునికి అతిథి మర్యాదలు చేశారు. దానికి ఎంతో సంతృప్తుడై వీడ్కోలు పలికి తన ఇంటికి బయలుదేరాడు. మార్గమధ్యలో కుచేలుడు కృష్ణ దర్శనం వల్ల కలిగిన ఆనందంతో పరవశించి తనలో ఇలా అనుకున్నాడు. "నా పుణ్యం ఎంత గొప్పదో కదా! కృష్ణుడంతటివాడు నన్ను కౌగలించుకొని ఎన్ని సపర్యలు చేశాడు! సిరిని చేరదీసే చేతులతో నా పాదాలు ఒత్తాడు. నన్ను ఇలా ఘనంగా సత్కరించి నాకు ధనమేమి ఇవ్వదలుచుకోలేదనుకుంటాను. ఎందుకంటే దరిద్రుడు సంపద వల్ల కళ్ళు గానక తనను తలచుకోడని అలా చేసి ఉంటాడు. లేకపోతే దయానిధియైన మహాత్ముడు నాకు సర్వ సంపదలూ ఇవ్వడా!" అని అనుకుంటూ తన ఇంటికి చేరుకున్నాడు.

కానీ, అక్కడ చంద్రకాంత శిలలతో నిర్మించిన బంగారు మేడలు, చిలుకలు, కోకిలలు మొదలైన పక్షుల కలకల ధ్వనులతో కూడిన ఉద్యానవనాలు, పద్మాలతో నిండిన కొలనులు, దాసదాసీ జనులు కలిగి వెలుగుతూన్న గొప్ప భవనాన్ని చూసి, ఆశ్చర్యపడుతూ "అపూర్వంగా లక్ష్మీనివాసంగా ఉంది. ఇది ఏ పుణ్యాత్ముడి భవనమో" అనుకున్నాడు.

ఇంతలో కుచేలుని భార్య భర్త రాక చూసి మహానందంతో, మహా వైభవంతో లక్ష్మీదేవిలాగ ఎదురు వచ్చింది. మనసులోనే అతని పాదాలకు మొక్కి ఆలింగనం చేసుకుంది. స్ఫటికాలతో నిర్మించిన గోడలు, హంసతూలికా పాన్పులు, బంగారు రాశులతో ఎత్తైన పీఠాలు, పల్లకీలు కలిగి ప్రకాశిస్తున్న ఆ భవనంలో అతడు తన భార్యాబిడ్డలతో కలిసి కొత్త జీవితాన్ని ప్రారంభించాడు.

"ఈ సంపద వల్ల నాకు గర్వం రాకూడదు అనుకున్నాడు. ఇన్నాళ్ళు దరిద్రం, దుఃఖం అనుభవించిన నాకు ఇటువంటి సంపద కలగడానికి కారణం శ్రీహరి అనుగ్రహమే కదా! నేను ఆయన సన్నిధికి వెళ్ళినప్పుడు, నా సంగతంతా తన మనసులోనే తెలుసుకుని కూడా ఏమీ చెప్పక, నన్ను సాగనంపి ఇన్ని సంపదలకు నన్ను యజమాని చేశాడు. అటువంటి ఆ పరమాత్మునికి భక్తితో ఏ కొంచెం పదార్థం సమర్పించినా అది కోటి అంతలుగా స్వీకరించి కరుణిస్తాడు అనడానికి నా సంపదే సాక్ష్యం కదా! మలిన దేహం, మాసిన బట్టలు గల నన్ను అసహ్యించుకోకుండా నేను తెచ్చిన అటుకులు తినడం నా అదృష్టం కదా! గోవిందుడి పాద భక్తి నాకు ప్రతి జన్మలోను కలుగు గాక!" అనుకుని శ్రీహరిపై భక్తి పెంచుకుని, సంపదల మధ్య జీవిస్తున్నా వాటిపై ఆసక్తి, రాగద్వేషాలు విడిచి సర్వకార్యాలలోనూ అనంతుడైన కృష్ణధ్యానంతో పరవశిస్తూ అన్ని బంధాలు తెంచుకుని కుచేలుడు చివరికి మోక్షం పొందాడు.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. కుచేలుడు ఎవరు? అతని పరిస్థితి ఎటువంటిది?
2. కుచేలుని భార్య ఏమని చెప్పింది?
3. శ్రీకృష్ణ దర్శనానికి బయలుదేరుతూ కుచేలుడు ఏం తీసుకెళ్ళాడు?
4. శ్రీకృష్ణుడు కుచేలుని గౌరవించిన విధానం విధమెట్టిది?
5. శ్రీకృష్ణ కుచేలురు తమ చిన్ననాటి జ్ఞాపకాలు ఎలా గుర్తు తెచ్చుకున్నారు?
6. శ్రీకృష్ణుడు కుచేలుని అనుగ్రహించిన విధానం ఎటువంటిది?

**సూక్తి**

"ఆపదల్లో విడవకుండా ఉండటం, లోపాలను చూపించడం, గుణాలను మెచ్చుకోవడం, అవసరానికి ఆదుకోవడం, రహస్యాన్ని దాచుకోవడం – ఈ ఐదూ మిత్రుని లక్షణాలు"

– సంస్కృత సూక్తి

www.Padasalai.Net

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

విభాగం 3

# 3.4. భాషాభాగాలు

తెలుగు భాషను ఐదు విభాగాలుగా విభజించారు. అవి

1. నామవాచకం 2. సర్వనామం 3. క్రియ 4. అవ్యయం 5. విశేషణం

**I. నామవాచకం** : 'నామము' – అనగా పేరు. పేర్లను గూర్చి తెలియజేసేది నామవాచకం.

ఉదా: రాముడు, సింహం, గంగానది, హిమాలయం.

**II. సర్వనామం** : నామవాచకానికి బదులుగా వాడబడేది సర్వనామం.

ఉదా: అతడు, ఆమె, అది, ఇది

**III. క్రియ** : పనిని గూర్చి తెలియజేసేది క్రియ.

ఉదా: చదవడం, ఆడడం, రాయడం.

**IV. అవ్యయం** : లింగ, వచన, విభక్తుల చేత మార్పు చెందనిది.

ఉదా: ఆహా!, ఓహో!, అయ్యో.

**V. విశేషణం** : నామవాచకం, సర్వనామాల గుణాలను తెలిపేది విశేషణం.

ఉదా: తెల్లని, తియ్యని, ఎత్తైన, లోతైన.

## I. నామవాచకం (5 రకాలు)

నామవాచకాన్ని "విశేష్యం" అంటారు. దీనిని ఐదు రకాలుగా విభజించవచ్చు.

**1. సంజ్ఞా నామవాచకం:** సంజ్ఞ అంటె పేరు. ఒక మనిషి, ప్రదేశం, పట్టణం మొదలగు వాటి పేర్లను తెలిపేది సంజ్ఞా నామవాచకం.

ఉదా: రాముడు, సీత, అమరావతి

**2. జాతినామవాచకం** : ఒక వస్తువు, తెగ, లేక జాతి పేర్లను తెలిపేది జాతినామవాచకం.

**ఉదా:** స్త్రీ, అడవి, ఆవు.

**3. గుణనామవాచకం** : గుణాలను తెలిపేది గుణనామవాచకం.

ఉదా: పులుపు, నలుపు, పేదరికం.

**4. క్రియానామవాచకం** : క్రియాపదాల నుండి పుట్టిన వాటిని క్రియా నామవాచకాలంటారు.

ఉదా:

| క్రియ | క్రియనామవాచకం |
|---|---|
| చేయు | చేత |
| ఆడు | ఆట |
| కోయు | కోత |

**5. సముదాయక నామవాచకం:** సమూహం (లేదా) గుంపును గూర్చి తెలియజేసేది సముదాయక నామవాచకం.

ఉదా: రామదండు, కౌరవసైన్యం

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com


www.Padasalai.Net

## II. సర్వనామం – రకాలు

**1. పురుష సర్వనామం:** పురుషాలను గూర్చి తెలిపేది.

కర్తను బట్టి పురుషలు మూడు విధాలు. అవి:

**అ. ప్రథమ పురుష:**

దూరంగా ఉన్న వ్యక్తిని, వస్తువును తెలిపేది ప్రథమపురుష

ఉదా: వాడు, వారు, అది

**ఆ. మధ్యమ పురుష:**

ఎదురుగా ఉన్న వారిని గూర్చి తెలిపేది మధ్యమ పురుష.

ఉదా: నీవు, మీరు

**ఇ. ఉత్తమ పురుష:**

తనను గురించి తెలిపేది ఉత్తమ పురుష.

ఉదా: నేను, మేము, మనం.

**2. నిర్దేశిక సర్వనామం:** నిర్దేశించి చెప్పేది.

ఉదా: ఆ పండు, ఈ వ్యక్తి

**3. సంబంధ వాచక సర్వనామం:** వాక్యంలోని ఇతర పదాలతో సంబంధం కలది.

ఉదా: ఎవరు బాగా చదువుతారో వారు పరీక్షలో ఉత్తీర్ణులవుతారు.

**4. ప్రశ్నావాచక సర్వనామం :** ప్రశ్న రూపంలో ఉండే సర్వనామాలు

ఉదా: ఎవరు, ఏమిటి, ఎందుకు, ఎలా మొదలగునవి

**5. సంఖ్యావాచక సర్వనామం:** సంఖ్యను తెలియజేస్తుంది.

ఉదా: ముగ్గురు, నలుగురు, ఇద్దరు మొదలగునవి

**6. విశేషణ సర్వనామం:** సర్వనామ రూపంలో ఉన్న విశేషణ శబ్దాలను విశేషణ సర్వనామాలని అంటారు.

ఉదా: అందరూ మహానుభావులు.

**7. అనిర్దిష్ట సర్వనామం:** ఎవరినీ (వేటినీ) నిర్దేశించి చెప్పకుండా ప్రయోగించే పదాలను అనిర్దిష్ట సర్వనామం అంటారు.

ఉదా: అన్ని, ఇన్ని, కొన్ని, ఎన్ని, కొంత మొదలగునవి.

## III. విశేషణాలు – రకాలు

1. **జాతిప్రయుక్త విశేషణం:** జాతులను గూర్చిన పదాలను తెలియజేసేవి "జాతిప్రయుక్త విశేషణాలు"

ఉదా: అతను జాలరి

**2. క్రియా విశేషణం:** క్రియలో విశేషణాన్ని తెలియజేసేది.

ఉదా: వేగంగా, చక్కగా మొదలగునవి.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

3. **గుణ విశేషణం :** గుణం అంటే స్వభావాన్ని గుణాన్ని తెలియజేసేది.

ఉదా: తెల్లని, తియ్యని, మంచిగా

4. **ద్రవ్య ప్రయుక్త విశేషణం :** 'ద్రవ్యం' అంటే పదార్థం, ధనం మొదలగునవి అలాంటి పదాలు విశేషణాలుగా ఉంటే అవి ద్రవ్య ప్రయుక్త విశేషణాలు.

ఉదా: రాముడు ధనవంతుడు.

5. **సంఖ్యా విశేషణం :** సంఖ్య ద్వారా తెలియజేసే విశేషణం.

ఉదా: క్రీడా మైదానంలో నలుగురు బాలురు ఆడుకుంటున్నారు.
'నలుగురు' అనేది సంఖ్యా విశేషణం.

6. **సంజ్ఞా ప్రయుక్త విశేషణం:** 'సంజ్ఞ అంటే గుర్తు, పేరు వాటిని తెలియజేసే విశేషణం.

ఉదా: ఆమె జనకుని కుమార్తె.
"జనకుడు" అనేది సంజ్ఞా ప్రయుక్త విశేషణం.

## IV. క్రియలు - రకాలు

1. **సమాపక క్రియ :** వాక్యంలో అర్థాన్ని పూర్తి చేసే క్రియ.

ఉదా: సీత గుడికి వెళ్ళింది.

2. **అసమాపక క్రియ :** వాక్యంలో అర్థాన్ని పూర్తి చేయని క్రియ.

ఉదా: సీత గుడికి వెళ్ళి....

3. **సకర్మక క్రియ:** కర్మను కోరు క్రియ ( కర్మకలిగిన క్రియ)

ఉదా: రాధ పాట పాడెను.

4. **అకర్మక క్రియ:** కర్మను కోరని క్రియ (కర్మలేని క్రియ)

ఉదా: రాధ పాడెను.

## అవ్యయాలు - రకాలు

1. **సహజ అవ్యయాలు:** (ప్రతిపదోక్త అవ్యయాలు)

భాషలో సహజంగా ఏర్పడిన అవ్యయాలను ప్రతిపదోక్త అవ్యయాలని మన వ్యాకర్తలు భావించారు.

ఉదా:అక్కడ, అకటా!, ఆహా, ఓహో! అయ్యో!, ఇట్లు, అట్లు, ఎట్లు మొదలగునవి.

2. **లాక్షణిక అవ్యయాలు:**

వ్యాకరణ శాస్త్రాన్ని అనుసరించి ఏర్పడిన అవ్యయాలను లాక్షణిక అవ్యయాలని వ్యాకరణ కర్తలు పేర్కొన్నారు. అసమాపక క్రియా రూపాలు కొన్నింటిని లాక్షణిక అవ్యయాలని అంటారు.

ఉదా: వండి, తిని, తినక, వండుచున్, తినుచున్ మొదలగునవి.

www.Padasalai.Net www.Trb Tnpsc.com



విభాగం 4

# 4.1. నగర గీతం

– అలిశెట్టి ప్రభాకర్

## అభ్యసన లక్ష్యాలు

- గ్రామీణ, పట్టణ వాతావరణ భేదాలను తెలుసుకోవడం.
- మనిషి అందులోను నగరవాసి ఆశాజీవని తెలుసుకోవడం.

### కవి పరిచయం

కరీంనగర్ జిల్లా జగిత్యాలలో 1956 జనవరి 12న జన్మించారు. మొదట చిత్రకారుడిగా జీవితం ప్రారంభించారు. ప్రారంభంలో పత్రికలకు పండుగలు, ప్రకృతి, సినీనటుల బొమ్మలు వేసేవారు. తరువాత జగిత్యాలలో 'సాహితీ మిత్రదీప్తి' సంస్థ పరిచయంతో కవితా రంగంలోకి ప్రవేశించారు. 1974లో ఆంధ్ర సచిత్ర వారపత్రికలో వచ్చిన 'పరిష్కారం' అచ్చయిన మొదటి కవిత. జగిత్యాలలో 'స్టూడియో పూర్ణిమ' (1976), కరీంనగర్‌లో 'స్టూడియో శిల్పి' (1979), హైదరాబాద్‌లో 'స్టూడియో చిత్రలేఖ'(1983) ఏర్పాటు చేసుకొని జీవిక కోసం ఫోటోగ్రాఫర్‌గా, జీవిత పోరాటంలో కవిగా ఎదిగారు. ఏనాడు సంపాదన కోసం ఆరాటపడలేదు. తన కళ ప్రజల కోసమే అని చివరి వరకు నమ్మారు. ఎర్రపావురాలు (1978) మొదటి కవితా సంకలనం. మంటల జెండాలు, చురకలు (1979), రక్తరేఖ(1985), ఎన్నికల ఎండమావి (1989), సంక్షోభగీతం (1990), సిటీలైఫ్(1992) అచ్చయిన కవితా సంకలనాలు. ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఆరేళ్ళపాటు వరుసగా "సిటీలైఫ్" పేరుతో హైదరాబాదు నగరంపై రాసిన మినీ కవితలతో ప్రఖ్యాతి పొందారు. తన కవిత్వంతో పాఠకుల్లో ఆలోచనా దృక్పథాన్ని, సామాజిక చైతన్యాన్ని పెంపొందించిన కవి అలిశెట్టి ప్రభాకర్.

నగారా మోగిందా
నయాగరా దుమికిందా
నాలుగురోడ్ల కూడలిలో ఏమది?
అదే, నగరారణ్యహోరు
నరుడి జీవనఘోష

తల్లి ఒడివంటి
పల్లె సీమల్నొదిలి
తరలివచ్చిన పేదరైతులూ
ఇనప్పెట్టెల్లాంటి
ఈ పట్టణాల్లో
ఊపిరాడని మీ బతుకులూ

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com



www.Padasalai.Net



నగరంలో ప్రతిమనిషి
పఠనీయ గ్రంథమే
మరి నీ బతుకు
పేజీలు తిరగేసేదెవరో!

ఉదయమే
బస్సుల్లో రిక్షాల్లో
పేవ్‌మెంట్లపై విరబూసిన
కాన్వెంటు పువ్వుల సందడి
రాలే చదువుల పుప్పొడి!

సిటీ అంటే అన్నీ
బ్యూటీ బిల్డింగ్‌లు కావు
అటు భవంతులూ ఇటు పూరిళ్ళూ
దారిద్ర్యం, సౌభాగ్యం సమాంతర రేఖలు!

ఇది వెరైటీ సమస్యల మనుష్యుల
సమ్మేళన కోలాహలం!
ఎంతచేసినా ఎవరికీ
తీరిక దక్కదు కోరిక చిక్కదు

మెర్క్యూరీ నవ్వులు, పాదరసం నడకలు
కొందరికి రెండు కాళ్ళు
రిక్షావాళ్ళకి మూడుకాళ్ళు
ఉన్నవాళ్ళకి నాలుక్కాళ్ళు!

## ఆలోచించండి - చెప్పండి

- పల్లెసీమల్ని కవి తల్లి ఒడితో ఎందుకు పోల్చాడు?
- పట్టణాలను ఇనప్పెట్టెలు అని అనడంలో కవి ఉద్దేశం ఏమైవుంటుంది?
- "నగరంలో ప్రతి మనిషి పఠనీయ గ్రంథమే" అనే వాక్యం గురించి మీకేమి అర్థమైంది.
- "పేవ్‌మెంట్లపై విరబూసిన కాన్వెంటు పువ్వుల సందడి" అని కవి ఎవరి గురించి అన్నారు?


kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com



నగరంలో అన్నిపక్కలా
సారించాలి మన చూపులు
మహానగరాల రోడ్లకి
మరణం నాలుగువైపులు!

నగరం మహావృక్షం మీద
ఎవరికి వారే ఏకాకి!
నగరం అర్థంకాని రసాయనశాల!
నగరం చిక్కువీడని పద్మవ్యూహం!!

**మీకు తెలుసా?**



1. ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, చెన్నై మున్నగునవి భారతదేశంలోని ప్రధాన నగరాలు.
2. బెంగులురు?

**భావాలు**

అనేక వాహనాల శబ్దాలు, మనుషుల మాటలు, చిరువ్యాపారుల అరుపులతో నగరంలోని నాలుగు రోడ్ల కూడలిలో వినిపించే రణగొణ ధ్వనులు గుండెలదిరిపోయేలా మోగిస్తున్న ఢంకానాదంలా, ఉధృతమైన వేగంతో దూకే నయాగారా జలపాతం హోరులా అనిపిస్తుంది. నిజానికది అరణ్యంలాంటి నగరం చేస్తున్న ధ్వనిలా, నగరజీవి బతుకుపోరాటంలోంచి వచ్చిన ఉరుములాంటి శబ్దంలా ఉన్నాయని కవి వర్ణించారు.

అమ్మ ఒడిలాంటి పుట్టిన ఊరిని వదిలి ఉపాధి కోసం నగరానికి తరలివచ్చిన వారికి ఇంత పెద్దపట్నంలో తలదాచుకోవడానికి కాసింత స్థలం కూడా దొరకదు. పేదరైతులు ఇనప్పెట్టెల్లాంటి ఇరుకిరుకు మురికి ప్రదేశంలో ఊపిరాడని స్థితిని అనుభవిస్తూ బతుకుతుంటారు.

నగరంలో ప్రతి మనిషీ చదవవలసిన ఒక పుస్తకం లాంటివాడు. అయితే ఎవరూ అతని బతుకు పుస్తకంలోని పేజీలను చదివేవారు ఉండరు. నగరంలోని మనిషి వెనుక అనేక ఆసక్తికరమైన ఆనంద, విషాదగాథలుంటాయి. ఒక్కరైనా అతని బాగోగులు పట్టించుకునేవారే ఉండరనే చేదునిజాన్ని చెబుతున్నారు కవి.

నగరంలో ఉదయాన్నే సిటీబస్సుల్లో, ఆటోల్లో, పేవ్‌మెంట్లపై విరబూసిన పువ్వుల్లాంటి పాఠశాల పిల్లలు సందడి చేస్తుంటారు. వారి మాటల్లోంచి చదువుల పుప్పొడి రాలుతుంది.

నగరం నిండా అన్ని వైపులా అందమైన ఎత్తైన భవనాలు ఉంటాయనుకోవద్దు. ఒకవైపు ఖరీదైన భవంతులూ, మరోవైపు చిన్న చిన్న పూరిపాకలూ ఉంటాయి. ఇక్కడ ఐశ్వర్యం, దారిద్ర్యం పక్కపక్కనే సమాంతర రేఖలుగా కనిపిస్తాయి. నగరం వైవిధ్యమైన సమస్యలతో విభిన్న మనస్తత్వాలతో కూడి కలిసిపోయి సందడిగా ఉంటుంది. నిరంతరాయంగా పనిచేసినా నగరంలోని మనిషికి విశ్రాంతి తీసుకోవడానికి అసలు సమయం దొరకదు.

www.Padasalai.Net

www.Padasalai.Net www.Trb Tnpsc.com

సంపాదించిన ధనంతో కోరికను తీర్చుకొనే తీరిక దొరకదు. కృత్రిమమైన వెలుగుల్లాంటి అసహజపు నవ్వులతో, స్థిరత్వంలేని హడావుడి నడకలతో వెళ్ళేవారు, ఆటోరిక్షాల్లో తిరిగేవాళ్ళు, కార్లలో ప్రయాణించే ధనవంతులూ ఉంటారు.

నగరంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. అక్కడ అన్ని వైపులా ప్రమాదాలు పొంచి ఉంటాయి. నాలుగు దిక్కుల్లోని రోడ్లలో మృత్యువు పొంచి ఉంటుందని కవి హెచ్చరిస్తున్నారు.

వృక్షాల మీద ఉండే పక్షులు పరస్పరం కలిసిపోయి కలివిడిగా ఉంటాయి. కాకి నగరమనే మహావృక్షం మీద నివసించే ఈ మనుషులు సాటిమనిషితో ఎటువంటి ఆత్మీయమైన పలకరింపులు లేకుండా ఇరుగూపొరుగనే భావన కూడా లేకుండా ఎవరికివారే ఏకాకిగా బతుకుతుంటారు. ఈ యాంత్రిక మానసికస్థితిని నిరసిస్తున్నారు కవి.

ప్రయోగశాలలో ఏవేవో రసాయన ద్రవాలు, ఆమ్లాలు ఉంటాయి. వాటి చర్యలు అందరికీ అర్థం కావు. నగరం అంతకంటే అర్థంకాని రసాయనశాలలా ఉంటుంది. నగరంలో బతుకుదామని వచ్చినవారు, ఉపాధి దొరకకపోయినా ఏదో ఒకరోజు దొరుకుతుందని ఆశగా వేచిచూస్తుంటారు. ఇక్కడి సౌకర్యాలు, విలాసాలు, వినోదాలు పైపై మెరుగులు బలంగా ఆకర్షిస్తాయి. మరోవైపు నిరుద్యోగం, జీవనవ్యయం భయపెడుతున్నా నగరం విడిచి వెళ్ళ బుద్ధికాదు. కాలుష్యం కలవరపెట్టినా, ట్రాఫిక్‌జామ్‌లో జీవితం ఇరుక్కుపోయినా నగరం విడిచి ప్రశాంతంగా మన పల్లెకు వెళ్ళనివ్వని, చిక్కుముడి విడదీయలేని పద్మవ్యూహం లాంటిది నగరం.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| పల్లె | = | గ్రామం | ఏకాకి | = | ఒంటరి |
| నరుడు | = | మానవుడు | నూతనం | = | కొత్త |
| వృక్షం | = | చెట్టు | నగారా | = | పెద్ద ఢంకా (వాద్యపరికరం) |
| దారిద్ర్యం | = | బీదతనం | సౌభాగ్యం | = | ఐశ్వర్యం |
| రణం | = | యుద్ధం | గ్రంథం | = | పుస్తకం |

### పర్యాయపదాలు

1. మానవుడు – నరుడు, మనిషి, మర్త్యుడు
2. వృక్షం – తరువు, ఆగమం, మహీరుహం
3. పల్లె – గ్రామం, జానపదం

### నానార్థాలు

1. రేఖ – హస్తరేఖ, శిఖ, దారి
2. పద్మ – లక్ష్మి, ఒక వ్యూహం, ఆడజింక

### ప్రకృతి – వికృతి

1. పట్టణం – పట్నం
2. మనిషి – మనిసి
3. ఘోష – ఘోస


kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

## సంధులు

1. ఊపిరాడని = ఊపిరి + ఆడని - ఇకారసంధి
2. నగరారణ్యాలు = నగర + అరణ్యాలు - సవర్ణదీర్ఘసంధి
3. సమాంతరం = సమ + అంతరం - సవర్ణదీర్ఘసంధి
4. మానవాతీతున్ని = మానవ + అతీతున్ని - సవర్ణదీర్ఘసంధి

## సమాసాలు

1. నగరారణ్యాలు - నగరమనెడి అరణ్యాలు - రూపక సమాసం
2. మహావృక్షం - గొప్పదైన వృక్షం - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
3. విలాసవినోదాలు - విలాసాలును, వినోదాలును - ద్వంద్వ సమాసం.
4. బతుకుపోరాటం - బతుకు యొక్క పోరాటం - షష్ఠీ తత్పురుష సమాసం
5. నగరజీవనం - నగరంలోని జీవనం - షష్ఠీ తత్పురుష సమాసం

## ప్రశ్నలు

1. కవి దేనిని 'నయగారా జలపాత హోరులా" ఉందని వర్ణించారు?
2. నగరంలో పేద రైతుల పరిస్థితి ఎలా ఉందని కవి వర్ణించారు?
3. నగర జీవితంలో వేటిని సమానాంతర రేఖలని పేర్కొన్నాడు? ఎందుకు?.
4. కవి ఎటువంటి యాంత్రిక మానసిక స్థితిని నిరసిస్తున్నాడు?
5. ప్రజలు నగరాల్లో జీవించాలని ఎందుకనుకుంటారు?

## విద్యార్థులకు సూచన

1. వలస బతుకుల్లోని సమస్యలను తరగతి గదిలో చర్చించండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. పల్లెలు, పట్నాలలోని జీవన విధానానికి గల తేడాలను పట్టికగా రాసి విద్యార్థులకు తెలియజేయండి.

## ప్రణాళికా పని

1. మీరు నివసించే నగరంలో ఎంతమంది జనాభా ఉన్నారో తెలుసుకోండి.
2. మీరు ఉన్న ప్రాంతంలో మిక్కిలి పేదరికంలో నివసించే ప్రజల ప్రాథమిక అవసరాలేమిటో తెలుసుకోండి.
3. నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని రకాల కాలుష్యాల నివారణకు మీరు ఎటువంటి చర్యలు తీసుకుంటారో తెలుపుతూ ఒక వ్యాసం రాయండి.

సూక్తి కెరటం నా ఆదర్శం.... లేచి పడుతున్నందుకు కాదు. పడినా లేస్తున్నందుకు.
- స్వామి వివేకానంద

www.Padasalai.Net

www.Padasalai.Net www.Trb Tnpsc.com

గద్యభాగం

విభాగం 4

# 4.2. లలితాంబిక

– రచయితల బృందం



## అభ్యసన లక్ష్యాలు

- భారతీయ అంతరిక్ష పరిశోధనలో మహిళల పాత్రను గుర్తించడం.
- **'ఇస్రో'** విజయాలను, సేవలను తెలుసుకోవడం.

అంతరిక్ష పరిశోధన, ప్రయోగాల్లో మూడు దశాబ్దాల అనుభవం ఆమెది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సాధించిన అనేక విజయాల వెనుక ఆమె కీలక పాత్రను పోషించారు. 2018 ఫిబ్రవరిలో 'ఇస్రో' అంతరిక్షంలోకి నూటనాలుగు ఉపగ్రహాలను విజయవంతంగా పంపిన రికార్డు వెనక ఆమె మేథ ఉంది. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'గగన్ యాన్'కు నాయకత్వం వహించే అరుదైన అవకాశం ఇటీవల ఆమెకు దక్కింది. మన దేశం పక్షాన వచ్చే 2022 నాటికి మానవ రహిత అంతరిక్షనౌకను అంతరిక్షంలోకి పంపే పనిలో ప్రస్తుతం నిమగ్నమై ఉన్న ఆమే డాక్టర్ వి.ఆర్.లలితాంబిక. 56 యేళ్ళ ఈ మహిళా స్పేస్ సైంటిస్టుకు అసలు ఈ రంగం పట్ల ఆసక్తి ఎలా కలిగింది? దాదాపు పదివేల కోట్ల రూపాయల గగన్ యాన్ ప్రాజెక్టు విశేషాలను, అంత పెద్ద ప్రాజెక్టుకు సారథ్యం వహించే అవకాశం ఒక మహిళకు ఎలా దక్కిందో ఈ పాఠం ద్వారా తెలుసుకుందాం!

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

## జననం



లలితాంబిక 1962లో కేరళలోని తిరువనంతపురంలో జన్మించారు. ఆమె బాల్యం, చదువు తిరువనంతపురంలోనే సాగింది. ఆమె తాతగారు గణిత శాస్త్రవేత్తతో పాటు ఖగోళ శాస్త్రవేత్త కూడా. ఆయన ఇంట్లోనే యంత్ర పరికరాలు, లెన్స్‌లు, టెలిస్కోపులు, మైక్రోస్కోపులను తయారుచేసేవారు. తాతగారి ప్రభావం లలితాంబికపై ఎక్కువగా ఉండేది. చిన్నప్పటి నుండి శాస్త్ర, సాంకేతిక రంగాలపై ఆసక్తి కలగడానికి తాతగారి ప్రయోగాలు కూడా ఒక కారణం. తిరువనంతపురంలో లలితాంబిక ఇల్లు "తుంబా" రాకెట్ ప్రయోగ కేంద్రానికి చాలా దగ్గర్లో ఉండేది. ప్రతి బుధవారం ఇస్రో ప్రయోగించే రాకెట్ల వివరాలను తాతగారు ఎప్పటికప్పుడు ఆమెకు తెలియజేసేవారు. ఆ విషయాలన్ని ఆమెలో ఇస్రో పట్ల తెలియని కుతూహలాన్ని కలిగించాయి.

## విద్య – ఉద్యోగం

తిరువనంతపురంలోని కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో బి.టెక్ పూర్తి చేశారు. ఆ కళాశాలలో అత్యధిక మార్కులు సాధించి కళాశాల ప్రథమ విద్యార్థిగా ఉత్తీర్ణురాలయ్యారు. ఆ తర్వాత "గేట్" ప్రవేశ పరీక్షలో మంచి మార్కులను సాధించారు. మద్రాసు ఐ.ఐ.టి లో చేరాల్సింది, కానీ చేరలేక పోయారు. దీనికి కారణం తల్లిదండ్రులు, వయసు మీదపడిన అమ్మమ్మ తొందరపడి లలితాంబికకు వివాహం చేయడమే. ఆమె భర్త కూడా ఇంజనీరే. పెళ్ళి అయిన తర్వాత ఆమె డిగ్రీ చేసిన కళాశాలలోనే కంట్రోల్ ఇంజనీరింగ్ విభాగంలో ఎంటెక్ చేశారు. సాధారణంగా ఎంతో మంది మహిళలు పెళ్ళి తర్వాత కుటుంబ బాధ్యతలు ఎక్కువ అవడంతో చదువును, చేస్తున్న ఉద్యోగాన్ని మధ్యలోనే ఆపేస్తారు. కానీ లలితాంబిక తను సాధించిన అత్యధిక విజయాలన్నీ పెళ్ళయ్యాకేనని గర్వంగా చెబుతారు. ఎంటెక్ తర్వాత ఆమె కేరళలోని రెండు కళాశాలల్లో అధ్యాపకులుగా పనిచేశారు. ఆ తర్వాత ఆమెకు 1988లో ఇస్రోకు చెందిన విక్రమ్ సారాభాయ్ (వి.ఎస్.ఎస్.సి)లో ఉద్యోగం వచ్చింది. అప్పటికే ఆమెకు సంతానం కలిగింది. ఇంటి బాధ్యతలన్నింటిలో ఆమె భర్త సహకారం ఉండేదని లలితాంబిక చెబుతారు. 'ఇస్రో' లో చేరిన తర్వాత ఆమె పి.హెచ్.డి చేశారు.

1988లో ఇస్రో (విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష పరిశోధన సంస్థ)లో చేరేటప్పుడు లలితాంబిక వయస్సు 26 ఏళ్ళు. ఆ సమయంలో అక్కడ చాలా పని జరుగుతోంది. దేశీయ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌకల రూపకల్పన అప్పుడే మొదలయింది. దాంతో కంట్రోల్ ఇంజనీర్లకు ఎక్కువ పని ఉండేది. కంట్రోల్ ఇంజనీర్ అయిన లలితాంబికకు అది చాలా క్లిష్ట కాలం. ఆమె చేరిన రెండు మూడు నెలల్లోనే రెండో ఎ.ఎస్.ఎల్.వి (ASLV – Augmented Satellite Launch Vehicle) ప్రయోగం విఫలమవడాన్ని చూశారు. కంట్రోల్ ఇంజనీర్ల పని అయిన కంట్రోల్ సిస్టమ్‌లో భాగమైన సాఫ్ట్‌వేర్‌లో లోపమే ప్రయోగవైఫల్యానికి కారణం, అప్పట్లో వారికి ప్రతిదీ కొత్తే. కనీసం అనుమానం వస్తే పుస్తకాలు, సమాచారం కూడా లలితాంబికకు లభించేదికాదని బాధపడేవారు. మరోవైపు ఈ వైఫల్యాలతో అంతరిక్ష ప్రయోగాలతో డబ్బులు వృథా చేస్తున్నారంటూ వార్తలు వచ్చేవి. దాంతో ఇస్రో శాస్త్రవేత్తల మనోధైర్యం దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. కానీ తప్పులు, వైఫల్యాల నుంచి ఇస్రో శాస్త్రవేత్తలు ఎంతో నేర్చుకున్నారని, అవే వారి విజయానికి సోపానాలయ్యాయని ఒక సందర్భంలో లలితాంబిక అన్నారు.

## పరాజయం నుండి విజయంవైపు

1993లో తొలి పి.ఎస్.ఎల్.వి ప్రయోగం విఫలం కావడం ఇస్రోలో లలితాంబిక ప్రత్యక్షంగా ఎదుర్కొన్న

www.Padasalai.Net

మొదటి వైఫల్యం. అంటే శాస్త్రవేత్తగా ఆమె తొలి అనుభవం పరాజయంతో ప్రారంభం అయింది. ఒక వైపు ఇంట్లో పసిపిల్లాడు మరోవైపు ఉద్యోగంలో పని ఒత్తిడి. దీనికి తోడు పరాజయం ఆమెను వెంటాడింది. అలా పెను సవాళ్ళతో ఆమె ప్రయాణం మొదలయింది. వైఫల్యాలను సరిదిద్దుకుంటూ సరిగ్గా ఏడాది తిరిగేసరికల్లా లలితాంబికతో పాటు ఆ విభాగపు ఇంజనీర్లందరూ సర్వశక్తులూ కూడగట్టుకుని, రెండో పి.ఎస్.ఎల్.వి (PSLV – Polar Satellite Launch Vehicle) ని ప్రయోగించారు. ఆ ఏడాది కాలంలో ఆ శాస్త్రవేత్తలందరూ చేసిన కృషి, పడిన శ్రమ ఎవరూ ఊహించలేరు. ఏ చిన్న లోపం లేకుండా చూసేందుకు ఎంతో పని చేశారు. కంట్రోల్‌రూమ్ కన్సోల్ (నియంత్రణ విభాగం) దగ్గరే కూర్చుని, అన్ని పారామీటర్లను గమనిస్తూ ఉండేవారు. "సంక్లిష్టమైన అలాంటి వ్యవస్థ సరిగ్గా పనిచేసేలా చూడడం" ఓ విచిత్ర అనుభవమని అంటారు లలితాంబిక. వారి శ్రమ ఫలించింది. అంతే ఇక అక్కడ నుండి 'ఇస్రో' ప్రయోగించిన పి.ఎస్.ఎల్.వి (PSLV)లు ఎప్పుడూ విఫలమవ్వలేదు. వరుసగా 40 పి.ఎస్.ఎల్.వి (PSLV)ల ప్రయోగాలు విజయవంతమయ్యాయి. పి.ఎస్.ఎల్.వి ప్రయోగాలన్నింటికీ లలితాంబిక కంట్రోల్ ఇంజనీర్‌గా సేవలందించారు. బెంగుళూరులోని "ఇస్రో" ప్రధాన కేంద్రానికి వచ్చేంత వరకు లలితాంబిక తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌లో కంట్రోల్ గైడెన్స్ సిములేషన్ విభాగానికి డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేశారు. "రాకెట్ లాంచ్" టెక్నాలజీలో ప్రత్యేకమైన, ముఖ్యమైన విభాగంగా చెప్పుకునే గైడెన్స్, ఆటోపైలెట్ డిజైన్, నావిగేషన్ గైడెన్స్, కంట్రోల్ స్టిములేషన్‌కు సంబంధించిన హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌లలో లలితాంబిక తన టీమ్ (విభాగం) లోని శాస్త్రవేత్తలందరితో కలిసి పనిచేశారు. "ఇస్రోలో 30 ఏళ్ళ అనుబంధం ఉన్నప్పటికీ నేటికీ ఏదైనా ఉపగ్రహ ప్రయోగం జరుగుతోందంటే ఆ రోజున తామందరిలో మొదటి రోజు నాటి అదే హడావిడి ఉంటుందని" అంటారు లలితాంబిక.



**మీకు తెలుసా?**

1. భారతదేశం మొట్టమొదటి సాటిలైట్ 'ఆర్యభట్ట'ను 1975 ఏప్రిల్ 19న రష్యా సహకారంతో ప్రయోగించారు.

## "గగన్‌యాన్"లో లలితాంబిక పాత్ర

"గగన్‌యాన్" అనేది మన దేశానికి సంబంధించిన అత్యంత ప్రతిష్ఠాత్మకమైన మిషన్. దీని కోసం "ఇస్రో" కేంద్ర కార్యాలయంలో ఇటీవలే డైరెక్టరేట్ ఆఫ్ హ్యూమన్ స్పేస్ ప్రోగ్రామ్ (డి.హెచ్.ఎస్.పి)ను ఏర్పాటు చేసి దీనికి లలితాంబికను డైరెక్టర్‌గా నియమించారు. ఆ సందర్భంలో "గగన్‌యాన్ ప్రాజక్ట్‌కి నన్ను డైరెక్టర్‌గా నియమించారు. దీని వల్ల జనం దృష్టి అంతా మా మీద ఉన్నప్పటికీ, నా దృష్టిలో ఇదీ విధి నిర్వహణలో ఓ కొత్త బాధ్యత. అంతే, కాకపోతే, నా మునుపటి బాధ్యలతో పోలిస్తే ఈ డి.హెచ్.ఎస్.పి పూర్తిగా భిన్నమైంది. ప్రాథమిక సూత్రాలు మాత్రం మారవు. అన్నిటికీ ఒకటే. ఈ గగన్‌యాన్‌లో భద్రత చాలా కీలకం. ఎందుకంటే ప్రయోగం విఫలమైతే పర్యావరణానికీ, అంతరిక్షయానానికి సిద్ధపడ్డ మనుషుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుంది. ఈ మిషన్‌లో మేము ఇస్రో చైర్మన్ మార్గదర్శకత్వంలో పనిచేస్తాం. ఈ ప్రాజెక్టును ఎలా ముందుకు తీసుకుపోవాలనే విషయంలో కొన్ని విధానాలనూ, ప్రణాళికలనూ రూపొందిస్తున్నాం. దేశం గర్వించే ఈ ప్రాజెక్టు కార్యనిర్వహణలో ఇస్రో కేంద్రాలన్నీ పాలుపంచుకుంటాయి. అలానే, ఇందులో అంతరిక్ష పరిశోధనా రంగానికి సంబంధించిన విద్యావేత్తల, ఈ రంగంలోని నిష్ణాతుల సేవలు కూడా ఉపయోగించుకుంటాం" అని గగన్‌యాన్ ప్రాజెక్ట్ గురించి తన అభిప్రాయాలను లలితాంబిక తెలిపారు.

## పురస్కారాలు

2001లో లలితాంబికకు "స్పేస్ గోల్డ్ మెడల్" పురస్కారం లభించింది. వ్యక్తిగత మెరిట్ అవార్డయిన

"పెరఫార్మాన్స్ ఎక్సలెన్స్" అవార్డు 2013లో లభించింది.

ఇలా ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని భారత అంతరిక్ష పరిశోధనా రంగంలో ఎన్నో విజయాలు సాధించి, తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న లలితాంబిక నేటి యువతకు ముఖ్యంగా విద్యార్థినులకు, మహిళలకు ఎంతో ప్రేరణనిస్తారనడంలో అతిశయోక్తి లేదు.

లలితాంబిక తన విజయాల గురించి మాట్లాడుతూ "నేనిప్పుడు ఇద్దరు పిల్లలకు అమ్మమ్మను. ఉద్యోగస్తురాలైన గృహిణి విజయం సాధించాలంటే, సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో, ఇంట్లో వాళ్ళ నుండి ఎలాంటి మద్దతు లభిస్తుందనేది కీలకం. ఉద్యోగినులకు ఎప్పుడూ కొన్ని అదనపు సవాళ్ళు ఉంటాయి. అయితే ఇంట్లోవాళ్ళు అండగా నిలిస్తే అదే పెద్ద వరం. అదృష్టవశాత్తూ నా ఈ సుదీర్ఘ ప్రయాణంలో మా అమ్మ, నాన్న, నా భర్త నాకు అండగా నిలిచారు. అలాంటి మద్దతు లేకపోతే ఉద్యోగినులకు నిజంగా చాలా కష్టం. ఏదైనా ఉపగ్రహ ప్రయోగం ఉందంటే, "ఇస్రో"లో పని ఒత్తిడి ఉంటుంది. అనుకున్న సమయానికి అన్ని పూర్తి చేయడం కోసం గడియారం చూసుకోకుండా పని చేయాల్సి ఉంటుంది. దానివల్ల సహజంగానే వ్యక్తిగతంగా కొన్ని త్యాగాలు చేయక తప్పదు. అయితే, అందరం చాలా ఇష్టంగా ఆ త్యాగాలు చేస్తాం" అని చెప్పారు.

**ఆలోచించండి - చెప్పండి**

- భారత ప్రభుత్వం నెలకొల్పిన అంతరిక్ష పరిశోధన సంస్థ ఏది?
- ఉపగ్రహ వాహక నౌకల పేర్లను పేర్కొనండి.

## ఆమె అందరికీ ఆదర్శం.... కాని ఆమెకు

"నాకు మహిళా శాస్త్రవేత్తల్లో మేరీ క్యూరీ అంటే చాలా ఇష్టం. ఆ రోజుల్లో పరిశోధనా రంగంలో విశేష కృషి చేసిన వారిలో కొద్దిమంది మహిళలు మాత్రమే ఉండేవారు. పరిశోధనా రంగంలో నోబెల్ బహుమతి సాధించిన ఆమె అందరికీ ఆదర్శనీయం. అందుకే ఇప్పటికీ మహిళా శాస్త్రవేత్త అనగానే ఆమె పేరే ఠక్కున గుర్తుకు వస్తుంది. ఒక శాస్త్రవేత్తగా నా ప్రయాణాన్ని గమనించి, మీరు విజయవంతమైన వ్యక్తి అని అంటూ ఉంటారు కానీ, నాదృష్టిలో నేనొక్కదాన్నే కాదు ... ఇక్కడ పనిచేస్తున్న అందరం విజేతలమే. ఇది సమిష్టి విజయం". అని అంటారు.

## అభ్యాస వేదిక

### అర్థాలు

వైఫల్యం = ఓటమి

నిష్ణాతులు = నేర్పరి

ఆదర్శనీయం = మార్గదర్శకం (చూపుట)

ప్రతిష్ఠాత్మకం = గౌరవపూర్వకం

సమిష్టి = కలిసియుండు

### పర్యాయపదాలు

1. గర్వం - అభిమానం, గంధం, ధ్వజం
2. దేశం - జనపదం, రాజ్యం, సీమ
3. పుస్తకాలు - కావ్యం, గ్రంథం, కవిత

### నానార్థాలు

1. గగనం - మహావాయువు, శూన్యం, దుర్లభం
2. అంతరిక్షం - ఆకాశం, అభ్రకం

### ప్రకృతి - వికృతి

1. శాస్త్రం - చట్టం
2. సంతానం - సంతు
3. సహాయం - సాయం
4. ప్రయాణం - పయనం

### సంధులు

1. ఉత్తీర్ణురాలయ్యారు = ఉత్తీర్ణురాలు + అయ్యారు - ఉకార సంధి
2. దశాబ్ది = దశ + అబ్ది - సవర్ణదీర్ఘసంధి
3. అత్యధిక = అతి + అధిక - యణాదేశ సంధి
4. లలితాంబిక = లలిత + అంబిక - సవర్ణదీర్ఘ సంధి
5. ఎప్పటికప్పుడు = ఎప్పటికి + అప్పుడు - ఇకార సంధి

### సమాసాలు

1. కీలకపాత్ర - కీలకమైన పాత్ర - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
2. క్లిష్టకాలం - క్లిష్టమైన కాలం - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
3. విధి నిర్వహణ - విధి యొక్క నిర్వహణ - షష్ఠీ తత్పురుష సమాసం.
4. యంత్ర పరికరాలు - యంత్రం యొక్క పరికరాలు - షష్ఠీ తత్పురుష సమాసం.

### ప్రశ్నలు

1. లలితాంబిక బాల్యం - విద్యాభ్యాసం గురించి వివరించండి.
2. లలితాంబిక ఎప్పుడు వి.ఎస్.ఎస్.సి లో చేరారు?
3. లలితాంబిక వి.ఎస్.ఎస్.సి లో చేరినప్పటి పరిస్థితులను వివరించండి.
4. లలితాంబిక ఎన్ని రాకెట్ల ప్రయోగాలకు కంట్రోల్ ఇంజనీర్‌గా పనిచేశారు?
5. 'గగన్‌యాన్' గురించి వివరించండి.
6. లలితాంబకకు లభించిన పురస్కారాలను తెలపండి.

### విద్యార్థులకు సూచన

1. నీకు నచ్చిన విజ్ఞానశాస్త్రవేత్తల వివరాలను గ్రంథాలయాలకు వెళ్ళి సేకరించండి.

### ఉపాధ్యాయులకు సూచన

1. మాజీ రాష్ట్రపతి ఎ.పి.జె.అబ్దుల్ కలాం గారి వైజ్ఞానిక ఉపన్యాసాలను పరిచయం చేయండి.

### ప్రణాళికా పని

1. శ్రీహరికోటను దర్శించి, అందులోని విషయాలను లేఖ ద్వారా మిత్రునికి తెలియపరచండి.
2. నీకు తెలిసిన వ్యోమగాములను చిత్రాలను సేకరించి వారి జీవిత విజయాలను తెలియపరచండి.

సూక్తి విజయాన్ని నిరంతరం నిలబెట్టుకోవడమే విజేతకు ఎదురయ్యే అసలైన సవాల్.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com



www.Padasalai.Net

ఉపవాచకం

విభాగం 4

# 4.3. వనదేవత – వంగారి మాథాయ్

## అభ్యసన లక్ష్యాలు

- వంగారిమాథాయ్ వనసంరక్షణ గూర్చి తెలుసుకోవడం.
- చెట్ల ఆవశ్యకతను గుర్తించడం.



'పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు' – అన్నది అక్షర సత్యం. పచ్చదనం లేకుండా ప్రగతి సాధ్యం కాదు. ఎందుకంటే మనం పీల్చే గాలి, తినే తిండి, మనం కట్టుకుంటున్న బట్టలు, విజ్ఞానాన్ని అందించే పుస్తకాలు, మన ఇళ్ళు, పెళ్ళి పందిళ్ళు, తోరణాలు, చివరకు అంత్యదశలో మనతో కాష్టమై కాలేది చెట్లే కదా! ఇలా మానవుని పుట్టుక నుండి మరణం వరకు చెట్లతో విడదీయలేని బంధం మనది. ప్రతి ఊరి ముందు ఓ పెద్ద చెట్టు పెద్ద మనిషిలా ఆత్మీయంగా మనల్ని ఆహ్వానిస్తుంది. కాసేపు కూర్చోమని ఊరి కబుర్లంతా చెబుతుంది. ప్రకృతిలో భాగమైన చెట్లు అంతరించిపోతే మానవ మనుగడకే ప్రమాదం. ఈ ప్రమాదాన్ని ముందే ఊహించి పోరాటానికి నడుం బిగించిందో మహిళ.

ఆఫ్రికా ఖండం కెన్యా దేశంలో చెరువులు, గుంటలు ఎండిపోతున్నాయి. భూమి కోతకు గురవుతోంది. ప్రకృతి వనరులు కుచించుకుపోతున్నాయి. వన్యప్రాణులు అల్లాడిపోతున్నాయి. అప్పటికే దేశం అప్పుల ఊబిలో కూరుకొని ప్రజలంతా తిండిలేక అల్లాడిపోతున్నారు. అలాంటి సందర్భంలో ఆ దేశం ఆకాశహర్మ్యాల నిర్మాణం కోసం అప్పుచేయాలని నిర్ణయించింది. ఆ సమయంలో ప్రభుత్వాన్ని ఎదిరిస్తూ ఓ గళం వినిపించింది. దీనంతటికి కారణం ప్రకృతిపై మనం చూపిస్తున్న నిర్లక్ష్యమేనని తెలియజేసింది. మానవాళి మనుగడకు మూలాధారం వృక్ష సంపద అంటూ, వేరు నుండి చిగురు దాకా సమస్తం సమర్పించుకుంటాయి వృక్షాలు. అటువంటి వృక్ష సంపదను వృద్ధిచేద్దామని ఉద్యమించిందో మహిళ. పచ్చని పొలాలను, అడవులను విచ్చలవిడిగా నాశనం చేస్తే మానవ మనుగడకు ముప్పు అన్న 'ఆ పుడమి పుత్రిక' మాటలనే నమ్మిన ప్రజానీకం మేము సైతం అంటూ ముందుకొచ్చి

మొక్కలను నాటడం మొదలుపెట్టారు. పచ్చని మొక్కలకు ప్రాణంపోసి, భూమి కోతకు కళ్ళెం వేయగలిగారు. వాన నీటిని ఒడిసి పట్టగలిగారు. జీవ వైవిధ్యం పులకించ సాగింది. ఆ పుడమి పుత్రిక పేరే "వంగారి మాథాయ్" తుది శ్వాస వరకు మొక్కలను నాటి వాటిని పసిపాపలా కంటికి రెప్పలా కాపాడిన ఆకుపచ్చని మనిషి 'వంగారి మాథాయ్'.

## బాల్యం

వంగారి మాథాయ్ 1940 ఏప్రిల్ –1న కెన్యా సెంట్రల్ ప్రావిన్స్ నైరీ జిల్లాలోని 'ఇహిదె' గ్రామంలో 'కికియు' అనే ఓ ఆదివాసి కుటుంబంలో జన్మించారు.

## విద్యాభ్యాసం

వంగారి చిన్ననాటి రోజుల్లో ఆడపిల్లలకు చదువుకునే అవకాశం చాలా తక్కువ. అయినప్పటికీ తన ఎనిమిదవ ఏట తన సోదరులతో కలసి 'ఇహిదె' గ్రామంలో ఒక ప్రాథమిక పాఠశాలలో చదువుకున్నారు. తరువాత 11వ యేట 'నైరీ'లో ఒక కాథలిక్ పాఠశాలలో నాలుగేళ్ళపాటు చదువుకున్నారు. 1959లో ఉన్నత పాఠశాల విద్యను పూర్తిచేశారు. మారిన కెన్యా రాజకీయ పరిస్థితుల కారణంగా పలు పాశ్చాత్య దేశాలు కెన్యాలోని ప్రతిభ గల విద్యార్థులకు తమ దేశాలలో చదువుకొనే అవకాశం కల్పిస్తామని ముందుకు వచ్చారు. దీనిలో భాగంగా అప్పటి అమెరికా అధ్యక్షుడు జాన్.ఎఫ్.కెనడీ అలాంటి విద్యార్థులకు జోసఫ్ పి.కెనడీ జూనియర్ ఫౌండేషన్ ద్వారా ఆఫ్రికాలో ప్రతిభ గల పేద విద్యార్థులకు అమెరికాలో చదువుకోవడానికి అవకాశం కల్పించారు. ఈ పథకమే తరువాత "కెనడీ ఎయిర్ లిఫ్ట్" లేదా "ఎయిర్ లిఫ్ట్ ఆఫ్రికా"గా పేరు పొందింది. ఈ సంస్థ ఎంపిక చేసిన 300 మందిలో వంగారి కూడా ఒకరు. ఆ విధంగా అమెరికా విశ్వవిద్యాలయంలో చదివే అవకాశం పొందింది.

1964లో "యూనివర్శిటీ ఆఫ్ పిట్స్‌బర్గ్"లో జీవశాస్త్రంలో మాస్టర్ డిగ్రీ పొందారు. ఇక్కడే ఆమె మొదటిసారిగా పర్యావరణ పరిరక్షకురాలుగా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు.

1969 మేలో వంగారికి, 'మవాంగ్ మథాయ్'తో వివాహం జరిగింది. తర్వాత అధ్యాపకురాలిగా అటు తరువాత అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. 1971లో ఆవిడకి Phd. డాక్టరేట్ లభించింది. తూర్పు ఆఫ్రికాలో పి.హెచ్.డి. పొందిన తొలి మహిళ ఈమె. (వంగారి)

## గ్రీన్ బెల్ట్ ఉద్యమం

1974లో ఈమె భర్త పార్లమెంట్‌కు పోటీ చేసి గెలుపొందారు. తన పదవీకాలంలో కెన్యాలో పెరుగుతున్న నిరుద్యోగాన్ని అదుపుచేస్తానని అతను వాగ్దానం చేశారు. ఈ సమయంలో వంగారికి తన ఆలోచనను అమలుచేసే అవకాశం దొరికింది. పర్యావరణ పరిరక్షణకు ఉద్యోగ సృష్టి చేసి అటు నిరుద్యోగాన్ని రూపుమాపటంతో పాటు ఇటు సహజవనరులను కూడా అభివృద్ధి చేయవచ్చుననే అద్భుత ఆలోచనలను కార్యరూపంలో పెట్టింది.



గ్రీన్ బెల్ట్ ఉద్యమం

సాధారణ ప్రజలను కూడా పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం చేసే 'ఎన్విరోకేర్ లిమిటెడ్' అనే సంస్థను స్థాపించారు. ఇది మాథాయ్ చేపట్టిన మొట్ట మొదటి మొక్కలు పెంచే కార్యక్రమం. కాని కొన్ని కారణాల వలన ఈ సంస్థ మూతపడింది. 1977లో కెన్యా మహిళల జాతీయ మండలి సదస్సులో మొక్కల పెంపకం గురించి చర్చించారు.

అందుకు మండలి ఆమోదించింది. జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, తమ జాతీయ నాయకుల గౌరవార్థం ఏడు మొక్కలను నాటారు. దీనికి "గ్రీన్‌బెల్ట్ ఉద్యమం" అని పేరు పెట్టారు. ఓ నిరుపేద దేశంలో ప్రజలు ఆకలితో అలమటిస్తున్నప్పుడు ప్రజలు ప్రకృతి పరిరక్షణకు పాటుపడటం వల్ల ప్రయోజనం లేదని గుర్తించి, మొక్కలను పెంచేవారికి తద్వారా లాభం కలిగేలా కొన్ని మార్గాలను రూపొందించారు. లక్షలాది మంది మహిళలు మొక్కలను, విత్తనాలను సేకరించి దేశం మొత్తం నాటించే కార్యక్రమం ప్రారంభించారు. ఈ ఉద్యమంలో లక్షమందికి పైగా స్వచ్ఛంద సేవకులతో దాదాపు మూడుకోట్ల మొక్కలు నాటించి, వాటిని జాగ్రత్తగా పెంచడం ఒక గొప్ప విజయంగా చెప్పొచ్చు. పర్యావరణ పరిరక్షకురాలుగా వంగారి ఎనలేని ఖ్యాతి పొందారు.

గ్రీన్‌బెల్ట్ ఉద్యమ కార్యక్రమాలు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి. కెన్యా వెలుపల దేశాలలో కూడా వ్యాప్తి చెందింది. అనేక దేశాల ప్రతినిధులు కెన్యాలో పర్యటించి "వంగారి మాథాయ్" కృషిని ప్రశంసించారు. ఒక్క వ్యక్తి లక్షలమందికి స్ఫూర్తిగా నిలిచారు.



**మీకు తెలుసా?**

1. అశోక చక్రవర్తి ప్రజా సంక్షేమం కోసం తన రాజ్యమంతా రహదారులకు ఇరువైపుల చెట్లు నాటించారు.

1989 అప్పులలో ఉన్న కెన్యా రాజధాని నైరోబీలోని సువిశాలమైన ఉరు పార్కులోని చెట్లన్నింటినీ తొలగించి 60 అంతస్థుల భవనాన్ని నిర్మించి, అందులో వ్యాపార సంస్థలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని వ్యతిరేకిస్తూ వంగారి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. చివరికి వంగారి ప్రభుత్వంపై విజయం సాధించింది.

1998లో కెన్యా ప్రభుత్వం కరూరా అటవి ప్రాంతాన్ని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నాలను మాథాయ్ ముందుగానే తెలుసుకున్నారు. ఆ అడవిని ప్రైవేటీకరణ చేయకూడదని తన నిరసనను ప్రభుత్వానికి, మాధ్యమాలకు ఉత్తరాల ద్వారా తెలియజేశారు. ప్రభుత్వం నుండి జవాబు రాకపోవడంతో 'గ్రీన్‌బెల్ట్' సభ్యులు కరూరా అడవికి వెళ్ళి అక్కడ మొక్కలు నాటే ప్రయత్నం చేశారు. అక్కడ కాపలా ఉన్నవారు వీరిపై దాడిచేసి గాయపరిచారు. ఈ సంఘటన అంతర్జాతీయంగా ప్రచారం కావడంతో నైరోబీలోని ప్రజలు, విద్యార్థులు తీవ్రంగా స్పందించడం వల్ల చివరకు ప్రభుత్వం దిగివచ్చి కరూరా పార్కును ప్రైవేటీకరించడం మానుకొంది.

కరూరా అడవిని కాపాడే క్రమంలో పోలీసులు ఆమెను లాఠీలతో కొట్టారు. తల పగిలి రక్తం కారుతున్న స్థితిలో పోలీసు రిపోర్టుపై సంతకం పెట్టమని అడుగగా, ఆమె నుదుటనున్న రక్తాన్ని తీసుకుని రక్తంతో సంతకం చేశారు. వంగారి నిబద్ధత అందరిని ఆశ్చర్యపరచింది.




'వృక్షో రక్షతి రక్షితః' అంటారు. కాని చెట్లను, అడవులను కాపాడడానికి పూనుకున్న 'వంగారి మాథాయ్' తన జీవితకాలంలో ఎన్నో ఎదురు దెబ్బలు ఎదుర్కొన్నారు. ఎన్ని కష్టాలు పెట్టినా వాటన్నింటిని పంటి బిగువున భరించి ఉద్యమాన్ని ముందుకు నడిపించారు.

కెన్యా ప్రభుత్వం వేధింపులకు తట్టుకోలేక మాథాయ్ రహస్యంగా జీవిస్తున్న రోజులలో సోవియట్ యూనియన్ మాజీ అధ్యక్షుడు గోర్బచేవ్ స్థాపించిన "గ్రీన్‌క్రాస్ ఇంటర్నేషనల్" నుండి టోక్యోలో జరగనున్న సదస్సుకు మాథాయ్‌కు ఆహ్వానం వచ్చింది. అందుకు ఆమె తానున్న పరిస్థితులలో రాలేనని తెలియజేసింది. దాంతో గోర్బచేవ్ కెన్యా ప్రభుత్వంతో చర్చించి మాథాయ్ టోక్యో ప్రయాణానికి అన్ని ఏర్పాట్లు చేశారు. మాథాయ్‌పై ద్వేషంతో రగిలిపోతున్న దేశాధ్యక్షుడు ఆమెకు అనేక ఆటంకాలను కలిగించాడు. ఈమె

www.Padasalai.Net

ఆ ఆటంకాలను అధిరోహించి వెళ్ళేలోపే అంతర్జాతీయ సమావేశం ముగిసింది. అయినా ఆమె అంకితభావానికి, పట్టుదలకు ప్రపంచం జేజేలు పలికింది.

## పురస్కారాలు

తన లక్ష్యం కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధురాలు వంగారి మాథాయ్. ఆమె నిబద్ధత, నిమగ్నతను ప్రపంచమే కొనియాడింది. సుస్థిర అభివృద్ధి, శాంతి, ప్రజాస్వామ్యం కోసం మాథాయ్ చేసిన విశిష్ట కృషిని గుర్తిస్తూ 2004లో నార్వేజియన్ నోబెల్ కమిటీ పురస్కారం ప్రదానం చేశారు. మానవ మనుగడకు ప్రకృతి పరిరక్షణ ప్రధానమని కితాబిచ్చింది. దాంతో నోబెల్ బహుమతి పొందిన తొలి పర్యావరణవేత్త, తొలి ఆఫ్రికన్ మహిళగా ఆమె గుర్తింపు పొందింది. 1991లో 'గోల్డ్‌మెన్' పర్యావరణ బహుమతి, 1993లో జేమ్స్ ఆడమ్స్ నాయకత్వ పురస్కారం ఇలా అనేక పురస్కారాలు ఆమెను వరించాయి.

## వన దేవత

పర్యావరణం, శాంతి ఈ రెండింటి మధ్య విడదీయలేని అనుబంధం ఉందని నోబెల్ కమిటీ గుర్తించిన మాట నిజమే. అజ్ఞానికి, అవిద్యకు నిలయమైన ప్రాంతంలో ఓ సాధారణ కుటుంబంలో పుట్టి పర్యావరణ ఉద్యమాన్ని, ప్రజా చైతన్యాన్ని సమ్మిళతం చేసే క్రమంలో ఎదురైన కష్టాలకు ఎదురొడ్డి ధైర్యంగా నిలబడి విజయం సాధించడం గొప్ప విషయం. మాథాయ్ పిలుపుతో లక్షలాది కెన్యా గ్రామీణ మహిళలను వనదేవతలుగా మార్చి కరువుతో మోడువారుతున్న కెన్యాపై ఆకుపచ్చని సంతకం చేశారు "వన దేవత" వంగారి మాథాయ్. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమమైన వందకోట్ల వృక్షాలను నాటే ఉద్యమంలో ఆమె కీలక పాత్ర వహించారు.

జర్మనీలో 13 ఏళ్ళ ఫెనిక్స్ అనే బాలుడు మాథాయ్ గురించి తెలుసుకొని తాను కూడా మొక్కలను నాటాలని నిర్ణయించుకుని, 35 లక్షల మొక్కలను నాటాడంటే ఆమె రగిలించిన స్ఫూర్తి ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చు.

భూమాతకు పచ్చని చీరకట్టిన ఆ వనదేవత 2011 సెప్టెంబర్ 25న నైరోబీలో తన తుది శ్వాస విడిచి తనకు ఇష్టమైన చెట్లలో కలిసిపోయారు. పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను అందరికి చాటి చెప్పాలి. లక్షలకోట్ల మొక్కలను నాటిన వనదేవత మార్గంలో మనందరం నడవాలి. మొక్కలను నాటడం ఒక ఉద్యమంలా, ఒక యజ్ఞంలా భావించినపుడే పచ్చని ప్రకృతిలో మనందరం ఆనందంగా జీవించగలం.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. వంగారి మాథాయ్ బాల్యాన్ని గురించి రాయండి.
2. వంగారి విద్యాభ్యాసాన్ని వివరించండి.
3. గ్రీన్‌బెల్ట్ ఉద్యమం గురించి రాయండి.
4. కరూరా అడవి ఉద్యమాన్ని వివరించండి.
5. వంగారి మాథాయ్ పొందిన పురస్కారాలేవి?
6. వంగారి స్ఫూర్తితో మొక్కలు నాటిన జర్మన్ బాలుడి గూర్చి రాయండి.

సూక్తి
1. "చెట్లు నాటితే క్షేమం... చెట్లు నరికితే క్షామం"
2. చెట్లును పెంచు ... ఆరోగ్యాన్ని పంచు



www.Padasalai.Net

విభాగం 4

# 4.4. కాలాలు

## కాలాలు

సమయాన్ని సూచించేవి కాలాలు. ఇవి 4 రకాలు. అవి:

I. భూతకాలం

II. వర్తమానకాలం

III. భవిష్యత్కాలం

IV. తద్ధర్మకాలం

**I. భూతకాలం :** జరిగిపోయిన కాలాన్ని గూర్చి తెలిపేది భూతకాలం.

ఉదా: 1. నేను నిన్న బడికి వెళ్ళాను.

2. ఇంతకు ముందే ఈ పుస్తకం చదివాను.

**II. వర్తమానకాలం :** ప్రస్తుతం జరుగుతున్న కాలాన్ని తెలిపేది వర్తమానకాలం.

ఉదా: 1. నేను నడుస్తున్నాను.

2. వారు ఆడుచున్నారు.

**III. భవిష్యత్కాలం:** జరగబోయే కాలాన్ని తెలిపేది భవిష్యత్కాలం.

ఉదా: 1. నేను బాగా చదివి డాక్టర్ అవుతాను.

2. నేను మా అమ్మానాన్నల కోరిక నెరవేరుస్తాను.

**IV. తద్ధర్మకాలం:** ప్రకృతిలోని వ్యక్తుల, జంతువుల, వస్తువుల ధర్మాన్ని తెలియజేసేది తద్ధర్మకాలం. భూత, భవిష్యత్, వర్తమాన కాలాల కంటె వేరయి మూడు కాలాల అర్థాన్ని తెలిపేది.

1. వాన కురుస్తుంది.
2. సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు.
3. పక్షులు ఎగురుతాయి.
4. పంటలు పండుతాయి.

## వాచకాలు – లింగాలు

తెలుగు భాషలోని వాచకాలను సంస్కృత భాషలో లింగాలు అని అంటారు.

**1. మహద్వాచకం (పుంలింగం):**

పురుషులను వారి విశేషాలను తెలిపేది మహద్వాచకం. దీనిని పుంలింగం అని కూడా అంటారు.

ఉదా: రవి, మంత్రి, లక్ష్మణుడు.

www.Padasalai.Net

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

**2. మహతీవాచకం (స్త్రీ లింగం):**

స్త్రీలను, వారి విశేషాలను గూర్చి తెలిపేది మహతీవాచకం. దీనిని స్త్రీలింగం అని కూడా అంటారు.

ఉదా: సీత, భక్తురాలు, పద్మావతి

**3. అమహద్వాచకం (నపుంసకలింగం):**

స్త్రీలను, పురుషులను గాక ఇతరులను వాని విశేషణాలను తెలిపేది అమహద్వాచకం. దీనిని నపుంసకలింగం అని కూడా అంటారు.

ఉదా: ఇల్లు, కొండ, పావురం.

## వచనాలు

మన తెలుగు భాషలో వచనాలు రెండు విధాలు:

1. ఏకవచనం
2. బహువచనం

**1. ఏకవచనం:** ఒక వస్తువును గూర్చిగాని, ఒక వ్యక్తిని గూర్చిగాని, తెలియజేసేది ఏకవచనం.

ఉదా: బాలుడు, నది, పుస్తకం.

**2. బహువచనం:** రెండు లేదా అంతకంటే ఎక్కువ వ్యక్తులను, వస్తువులను గూర్చి తెలిజేసేది బహువచనం.

ఉదా: బాలురు, నదులు, పుస్తకాలు.

మన తెలుగు భాషలో కొన్ని పదాలు నిత్య ఏకవచనాలుగాను, కొన్ని పదాలు నిత్య బహువచనాలుగాను ఉంటాయి.

**I. నిత్య ఏకవచనాలు:** ఇవి ఎప్పుడూ ఏక వచనాలుగానే ఉంటాయి. వీటికి బహువచన రూపాలు ఉండవు.

ఉదా: బంగారు, వెండి, ఇత్తడి, రాగి.

**II. నిత్య బహువచనాలు:** ఇవి ఎప్పుడూ బహువచనాలుగానే ఉంటాయి. వీటికి ఏకవచన రూపాలు ఉండవు.

ఉదా: పాలు, నీళ్ళు, పెట్రోలు.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

పద్యభాగం

విభాగం 5

# 5.1. చదువు

– కొఱవి గోపరాజు



## అభ్యసన లక్ష్యాలు


- విద్య ఆవశ్యకతను తెలుసుకోవడం.
- పెద్దలు నిందించినా, వాటిని ప్రేరణగా తీసుకొని ఎదగాలని తెలుసుకోవడం.

## కవి పరిచయం

కొఱవి గోపరాజు 16వ శతాబ్దానికి చెందిన కవి. వీరి తల్లిదండ్రులు కామాంబిక, కొఱవి కసవరాజు. గోపరాజు నేటి నిజామాబాద్ జిల్లా భీంగల్ ప్రాంతంవాడు. నాటి పల్లికొండ సంస్థనాధీశుడు, మహారాజు రాణా మల్లన ఆస్థాన పండితుడు. సాహిత్యంతో పాటు రాజనీతి, ఛందస్సు, యోగం, జ్యోతిషం మొదలైన శాస్త్రాలలో ప్రవీణుడు. అందరికీ సులభంగా అర్థమయ్యే విధంగా కథలు చెప్పడం ఈయన ప్రత్యేకత.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com




ఒకప్పుడు ఉజ్జయిని రాజ్యానికి రాజు విక్రమార్కుడు. అతని తర్వాత కాలంలో భోజరాజు రాజ్యాన్ని పరిపాలించాడు. భోజరాజు విక్రమార్కుని కథలు అనేకంగా వినేవాడు. ఆ కథల్లో కమలాకరుని కథ ఒకటి. కమలాకరునికి చదువు పట్ల ఎటువంటి ఆసక్తి లేదు. తండ్రి త్రివిక్రముడు చదువు గొప్పతనాన్ని తెలుపుతూ కొడుకును మందలిస్తాడు. తండ్రి హితవు మాటలతో కమలాకరుడు మారిన విధానం ఈ పాఠం ద్వారా తెలుసుకుందాం. ప్రస్తుత పాఠ్యభాగం కొఱవి గోపరాజు రచించిన "సింహాసన ద్వాత్రింశిక" చతుర్థాశ్వాసం నుండి గ్రహించబడింది.

1. ఆ.వె. భట్టి మంత్రి; సైన్యపాలి గోవింద చం
ద్రుఁడు; త్రివిక్రముడు పురోహితుండు;
నప్పురోహితునకు నాత్మజుండగు కమ
లాకరుండన నవివేకి గలఁడు

2. కం. ఆ కమలాకరుఁడా కమ
లాకర సాదృశ్యముగ జడాశయుఁడై నన్
శోకము మదిఁ బొదలంగ వి
వేకము పుట్టింపఁ దండ్రి వెరవున దూఱెన్

3. కం. చుట్టములకుఁ దలిదండ్రుల
కెట్టి యెడం బ్రియము నెఱపనెడపని చదువుల్
గట్టిగ నెఱుఁగని పుత్రుఁడు
పుట్టుట కులమునకుఁదెవులు పుట్టుటచుమ్మీ

4. కం. విను ముత్తమమగు పుట్టువు
గనుపట్టెడు నట్టిరూపు గల మోదుగుఁ బూ
వును మూర్ఖుండును బ్రబలెడు
వనమున భవనమునఁ దగిన వాసన గలదే

5. కం. పరులకు సోదరులకు భూ
వరులకుఁ గొనరాదు సర్వవశ్యము తానె
వ్వరి కిచ్చినఁ గోటి గుణో
త్తర వృద్ధి భజించు విద్య తన ధన మెపుడున్

6. కం. పరభూమికిఁ జనుచోఁ ద
స్కరులకు నగపడదు వ్రేగుగా దెచ్చట నె
వ్వరినైన హితులఁ జేయును
ధరలో మఱి విద్యఁ బోల ధనములు గలవే

**మీకు తెలుసా?**

1. విద్య మనిషి జీవితానికి వెలుగునిస్తుంది. మనిషి వికాసానికి, నడవడికి తోడ్పడుతుంది. తేజోమయులను చేస్తుంది.

**ఆలోచించండి – చెప్పండి**

- నాశనం కాని ధనమేది?
- గురుకుల ఆశ్రమాలను వివరించండి.


kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

7. ఉ. గద్యముఁ బద్యముం బెనుపఁగైకొను టొండె, ధ్రువాప్రబంధసం
పద్యుతఁడౌట యొండె, మృదుభాషలఁ బ్రొద్దులు పుచ్చుటొండె లో
కోద్యమ లక్షణం బెఱుఁగు టొండె, గడున్భజియించుఁగాక యే
విద్యలు నేరఁడేనిఁ పశువే యగుఁగాదె గణించి చూచినన్



8. శా. ★ సంగీతంబుఁ గవిత్వ తత్త్వమును సౌజన్యంబు భావంబు స
త్సాంగత్యంబు నెఱుంగడేని భువి నాశ్చర్యంబుగా వాలమున్
శృంగ ద్వంద్వము లేని యెద్దతఁడనం జెల్లుం దృణం బాతఁడ
య్యాంగీకంబున మేయఁ డాపసుల భాగ్యం బిచ్చుటం గల్గుటన్

9. సీ. అనుచు నెగ్గించిన నా కమలాకరుం
డభిమానియై తన యాత్మలోన
విద్యలు నేర్చి వివేకినై కాని యీ
జనకు వక్త్రము చూడననుచు వెడలి
కాశ్మీర దేశంబు కడ కేఁగి యొక యోర
జంద్రకేతుండను సంజ్ఞఁ బరఁగు
నుత్తమ ద్విజుఁ గొల్చియుండగా నాతండు
క్రమమున సిద్ధ సారస్వతంబు

తే.గీ. కరుణ నొసఁగిన నతఁడు సాంగంబు గాఁగ
నాల్గు వేదములను గావ్య నాటకములు
దర్శనంబులు నీతిశాస్త్రములు దివిరి
కలయ సంగీత సాహిత్య కళలు నేర్చి

10. వ. అభిజ్ఞుండై గురునానతి వడసి తిరిగి దేశ విశేషంబులం జూడంజరియించుచు........

భావాలు

1. విక్రమార్క మహారాజు యొక్క మంత్రి భట్టి. ఆ రాజు వద్ద గోవిందచంద్రుడనే సైన్యపాలకుడున్నాడు. విక్రమార్కుని పురోహితుడే త్రివిక్రముడు. ఆ పురోహితునికి కమలాకరుడనే కొడుకున్నాడు. అతడు అవివేకి.

2. కమలాకరం అంటే జలాశయం. అది నిశ్చలంగా ఉంటుంది. ఆ విధంగానే కమలాకరుడు ఎటువంటి ఆశయం లేకుండా జలాశయంలా స్తబ్ధుగా ఉన్నాడు. కొడుకుని చూసి తండ్రి మనసులో దుఃఖించాడు. కొడుకుని వివేకిని చేయాలని ఈ విధంగా మందలించాడు.

3. చుట్టాలకు, తల్లిదండ్రులకు సంతోషాన్ని కలిగించే చదువులు పిల్లలు నేర్చుకోవాలి. అటువంటి చదువులు నేర్చుకోని కొడుకులు వంశానికి తెగులు వంటివారు.

4. చక్కని రూపం ఉన్నా కూడా మోదుగు పువ్వు సువాసనలు వెదజల్లలేదు. అలాగే ఉత్తమమైన జన్మ, ఎంత మంచి రూపమున్న వాడైనప్పటికీ మూర్ఖుడు కుటుంబంలో వెలుగును నింపలేడు.

5. పూర్తిగా తన ఆధీనమైన విద్యను ఇతరులు, అన్నదమ్ములు, రాజులు తీసుకోలేరు. మనం ఎవ్వరికిచ్చినా కోటిరెట్లు పెరుగుతుంది. అందుకే విద్య ఎప్పుడూ మన సొంత ధనం వంటిది.

6. వేరే ప్రాంతాలకు వెళ్ళినపుడు విద్యాధనం దొంగలకు కనబడదు. అది మనకు భారం కూడా కాదు, ఎక్కడనైనా ఎవ్వరినైనా హితులను చేస్తుంది. అందుకే ఈ భూమిపై విద్యకు సమానమైన ధనం మరొకటి లేదు అంటారు.

7. వచనకావ్యాలు, పద్యకావ్యాలు చదవాలి. లేదా ధ్రువాప్రబంధ సంపదను (సంగీత, నాట్య, సాహిత్య జ్ఞానాన్ని) పొందాలి. లేదా మంచి మాటలు మాట్లాడుతూ పొద్దు గడపాలి లేకపోతే లోకజ్ఞానమైనా పొందాలి. ఇవి ఏవీ చేయకుండా ఎవరిని ఎంత సేవించినా, ఏ చదువులూ నేర్చికోనివారు పశువులతో సమానం.

8. సంగీతం, కవిత్వంలోని సారం, మంచితనం, మనసులోని భావం, సజ్జనుల తోడి స్నేహం వీటిని గ్రహించలేని వాడిని "భూమిపై తోక, కొమ్ములు లేక తిరుగాడే ఎద్దు" అని అనవచ్చు. అటువంటి వాడు గడ్డి మేయకపోవడం అనేది పశువుల పాలిటి అదృష్టమని చెప్పాలి.

9. తండ్రి వ్యంగ్యపు మాటలకు కమలాకరుడు అభిమానపడ్డాడు. విద్య నేర్చుకొని వివేకియైన తరువాత కాని తండ్రి ముఖం చూడనని మనస్సులో అనుకున్నాడు. కాశ్మీరదేశంలోని చంద్రకేతుడు అనే ఉత్తమ బ్రాహ్మణ గురువును చేరి సేవ చేశాడు. ఆ పండితుని ద్వారా క్రమంగా నాలుగు వేదాలు, వేదాంగాలు, కావ్యనాటకాలు, దర్శనాలు, నీతి శాస్త్రాలు, సంగీత సాహిత్య కళలు నేర్చుకున్నాడు. ఆ తర్వాత గురువుగారి అనుమతితో దేశంలోని విశేషాలు చూడాలని బయలుదేరాడు.

10. ఈ విధంగా తల్లిదండ్రులు, గురువులు, పెద్దలు ఎవ్వరు మందలించినా కోపాన్ని తెచ్చుకోరాదు. దానిని ప్రేరణగా తీసుకొని ఎదగాలి అని పాఠ్యాంశ సారాంశం.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| పుత్రుడు | = | కుమారుడు; | తృణం | = | గడ్డి; |
| వక్త్రం | = | నోరు; | మూర్ఖుడు | = | అవివేకి; |
| భూవరుడు | = | రాజు; | పరులు | = | ఇతరులు; |
| తస్కరుడు | = | దొంగ; | హితవు | = | మంచిమాట; |
| ధరణి | = | భూమి; | శృంగం | = | కొమ్ము. |

### పర్యాయ పదాలు

1. అవివేకి – బుద్ధిహీనుడు, బండ, వివేకహీనుడు
2. విద్య – చదువు, పలుకు, శ్రవణం
3. సైన్యం – చక్రం, బలం, దళం

### నానార్థాలు

1. శృంగం – కొమ్ము, శిరస్సు, చిహ్నం
2. హితం – క్షేమం, ధరింపబడింది.
3. పశువు – ప్రాణి, ఆత్మ, మేడిచెట్టు

### ప్రకృతి – వికృతి

1. విద్య – విద్దె
2. ముఖం – మొగం
3. ఆశ్చర్యం – అచ్చెరువు
4. సంజ్ఞ – సన్న

### సంధులు

1. ఆత్మజుండగు = ఆత్మజుండు + అగు – ఉకార సంధి
2. గుణోత్తర = గుణ + ఉత్తర – గుణసంధి
3. అప్పురోహితుడు = అ + పురోహితుడు – త్రికసంధి

### సమాసాలు

1. మృదుభాషలు – మృదువైన భాషలు – విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
2. సాహిత్య కళ – సాహిత్యమనెడి కళ – రూపక సమాసం
3. తల్లిదండ్రులు – తల్లియును తండ్రియును – ద్వంద్వ సమాసం.


kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com
www.Padasalai.Net

## ప్రశ్నలు

1. ఎటువంటి చదువు వంశానికి తెగులు వంటిది?
2. త్రివిక్రమునికి చదువు పట్ల గల భావాలు ఎలాంటివి?
3. కమలాకరుడు ఎవరి వద్ద సకల విద్యలు అభ్యసించాడు?
4. కమలాకరుని స్వభావం ఎటువంటిది?

## విద్యార్థులకు సూచన

1. చదువు గొప్పతనాన్ని, దాని ద్వారా కలిగే బంగారు భవిష్యత్తు గురించి విద్యార్థులు తెలుసుకోవాలి.

## ఉపాధ్యాయులకు సూచన

1. విద్యార్థులకు చదువు మీద ఆశక్తి కలిగే విధంగా పాఠాన్ని బోధించాలి. కథల ద్వారా వారి మేథస్సును పెంచాలి.

## ప్రణాళికా పని

1. విద్య ఆవశ్యకతను తెలిపే ఓ చిన్న నాటకాన్ని తయారుచేసి, ప్రదర్శించండి.

సూక్తి

విద్యా దదాతి వినయం
వినయాద్యాతి పాత్రతామ్
పాత్రత్వాద్ధనమాప్నోతి
ధనాద్ధర్మం తతఃసుఖమ్

**భావం :** విద్య వల్ల వినయం, వినయం వల్ల యోగ్యత, యోగ్యత వల్ల ధనం, ధనం వల్ల దానం, దానం వల్ల సుఖం లభిస్తాయి.

www.Padasalai.Net

www.Padasalai.Net www.Trb Tnpsc.com



విభాగం 5

# 5.2. సొంత పుస్తకం

– నార్ల వెంకటేశ్వరరావు

## అభ్యసన లక్ష్యాలు

- పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవడం.
- సొంతంగా ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసుకోవాలనే ఆలోచనను ఏర్పరచుకోవడం.
- సొంత పుస్తకం అవసరాన్ని గుర్తించడం.

## రచయిత పరిచయం


నార్ల వెంకటేశ్వరరావు 1908 డిసెంబర్ 1న మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జన్మించారు. వీరి తల్లిదండ్రులు మహాలక్ష్మి, లక్ష్మణరావుగార్లు. ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి పత్రికలకు చాలాకాలం సంపాదకులుగా పనిచేశారు. పత్రికా రచనలే కాకుండా పలు నాటికలు, వ్యాసాలు, కథలను రాశారు. సీత జోస్యం, జాబాలి, ద్రౌపది వీరి ప్రముఖ రచనలు. వీరి రచనలలో సూటిదనం, వ్యంగ్యం, చమత్కారం, లోకజ్ఞత సమపాళ్లలో ఉంటాయి. జర్నలిజానికి ఎనలేని సేవ చేశారు. హేతువాదిగా, మానవతావాదిగా జీవించారు. 'నవయుగాల బాట నార్ల మాట' అనే మకుటంతో కూడిన శతకాన్ని కూడా వీరు రాశారు.

సొంత పుస్తకం

పుస్తకాలు కొనడం అంటే నాకు చెడ్డ సరదా. జేబులో డబ్బున్నా లేకపోయినా, మంచి పుస్తకం కంటబడగానే బేరం చేస్తాను. అది పదే పదే పనిపడగల పుస్తకం కావచ్చు. ఒకసారి చదివిన తర్వాత మరి పనికి రానిది కావచ్చు. అయినా దాన్ని కొనేదాకా మనసు రెపరెపలాడుతుంది. అప్పుచేసి కూడా పుస్తకాలు కొనడం తరచు జరుగుతూ వుంటుంది. ఉప్పూ, పప్పూ, కూడు, గుడ్డా, మందూమాకూ, అవసరాలు కూడా మరచిపోయి పుస్తకాలు కొనడమూ, తర్వాత పస్తాయించడమూ మామూలైపోయింది. ఎప్పటికప్పుడు పుస్తకాల షాపులవైపుకు మరి వెళ్ళరాదని అనుకుంటాను. కానీ, ఏం లాభం? ఉదయాన్నే "ఇక కల్లు ముట్ట"నని ఒట్టు వేసుకుని సాయంత్రం కాగానే కల్లు పాకలో దూరే తాగుబోతు మాదిరిగా, మళ్ళీ నాలుగైదు రోజులనాటికే పుస్తకాల షాపులో ప్రత్యక్షం! "ఇది వ్యసనం సుమా!" అంటారు కొందరు మిత్రులు. కావచ్చు. కానీ, ఉత్తమ వ్యసనం.

ఈ మద్రాసులో ఎన్ని గ్రంథాలయాలు లేవు? ఎంతెంత పెద్ద గ్రంథాలయాలు లేవు? నిజమే. 'కాని, మద్రాసులో పెద్ద పెద్ద ధర్మసత్రాలు కూడా ఎన్నోలేవా? ఉన్నవని నేను వెళ్ళి వాటిలో కాపురం వుంటున్నానా?

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com




సత్రం దారి వేరు, ఇంటి దారి వేరు. సత్రం మీద హక్కు ఒక్కరిది కాదు, పదిమందిదీ. దానిలోకి ముసాఫిర్లు వస్తూ వుంటారు. పోతూ వుంటారు. నా సౌకర్యం ప్రకారం, నా చిత్తం వచ్చినట్లు అక్కడ వుండడానికి వీలా? కాగా, ముచ్చిక మూడు రోజులుండనిచ్చి, నాల్గవనాడు బయటికి నడవమంటారు. ఇక, వుంటానంటే, రోజుకు పావలా, అర్థా అద్దె కింద ఇమ్మంటారు. ఇక నా యింటికి నేనే పెద్దను. నా సౌకర్యాన్ని బట్టి అన్నీ నేను అమర్చుకొంటాను; నా చిత్తం వచ్చినట్లు దానిలో కాపురం వుంటాను. అది అద్దె కొంపైనా దానిలోనుంచి నన్ను కదలమనటానికి (రెండో కంట్రోల్ ఆర్డర్ పుణ్యమా అని) ఎవ్వరికీ అధికారం లేదు. రాజభవనం లాంటి సత్రం కూడా సొంత పూరిగుడిసెతో సరితూగలేదు. ఏ పక్షికి ఆ పక్షి విడిగా గూడు కట్టుకోవడం ఈ రహస్యం తెలియబట్టే కావచ్చు!

ధర్మ సత్రానికి, పబ్లిక్ లైబ్రరీకి చాలా సామ్యం వున్నది. లైబ్రరీలో కోరిన పుస్తకం కోరినప్పుడు దొరకడం కష్టం. దొరికినా ఏ వారానికో, పక్షానికో తిరిగి యిచ్చి వేయాలి. ఈ గడువు దాటితే రోజుకు అణా చొప్పున జరిమానా కట్టుకోవాలి. అట్టాగట్టా చిరిగితే అదొక చిక్కు. ఇందువల్లనే కన్నెమరా పబ్లిక్ లైబ్రరీ కంటె కూడా నా చిన్న పుస్తక సంచయంపైనే నాకెక్కువ ప్రేమ, అధికాభిమానం.

"యెరువు పుస్తకం వల్ల కలిగే ఆనందం బహు స్వల్ప"మని శ్టాన్లీ బాల్డ్విన్ అన్నాడు. ఈ అభిప్రాయంతో నేను పూర్తిగా ఏకీభవిస్తాను. సొంత పుస్తకాన్ని ఒక్క బిగిని చదివి వెయ్యవలసిన అగత్యం వుండదు. ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎంత కావాలంటే అంతే, తాపీగా చదువుకోవచ్చు. ప్రారంభించిన తర్వాత విడవకుండా చదివించే పుస్తకమైతే, ఏకతాకీని దాన్ని పూర్తిచేసి, తిరిగి కోరినప్పుడు కోరిన భాగాలు చదువుకొని, మధుర స్మృతుల్ని పునరుద్దీపింప జేసుకోవచ్చు. ముఖ్యంగా జ్ఞాపకం వుంచుకోవలసిన భాగాల్ని మార్క్ చేసుకోవచ్చు. పుస్తకాన్ని చదువుతూ వుండగా తోచిన వాటిని మార్జిన్‌లో వ్రాసుకోవచ్చు. ఇదేమీకాక, పుస్తకం విసుగు కలిగించినా, అసహ్యాన్ని పుట్టించినా, కోపాన్ని తెప్పించినా, దాన్ని విసిరి పుచ్చుకు గిరాటు కొట్టవచ్చు.

**ఆలోచించండి – చెప్పండి**

- ప్రపంచంలో అతిపెద్ద గ్రంథాలయం ఏది?
- గ్రంథాలయోద్యమాన్ని ఎవరు ప్రారంభించారు?

అదే యెరువు పుస్తకమైతే, ఇలా చెయ్యగలమా? పంజాబ్ కేసరి లాలాలజపతిరాయ్ ఒకనాడు లాహోర్ నుంచి ఢిల్లీకి ప్రయాణం చేస్తున్నాడు. పెద్ద ప్రయాణం, ఉబుసుపోదు. అందుచేత కాలక్షేపానికి కొన్ని పుస్తకాలు ముందుగానే జాగ్రత్త పెట్టుకున్నాడు. రైలు సాగారిన వెంటనే రుడియర్డ్ కిప్లింగ్ నవల "కిం" అనే దాన్ని తీసి, దాన్ని ఆయన చదవనారంభించాడు. పది, పదిహేను పేజీలు చదివాడో లేదో దానిలో భారత జాతిని నిరసిస్తున్న ధోరణి ఆయనకు ఆగ్రహం కలిగించింది. పరిగెత్తుతూ వున్న తన రైలు కిటికీ గుండా వెంటనే ఆయన దాన్ని గిరాటు కొట్టాడు. ఆ మరుక్షణంలో అది యెరువు తెచ్చిన పుస్తకమన్న సంగతి జ్ఞాపకం వచ్చింది. అందుపై ఆయన నాలుక కరచుకోవలసి వచ్చింది. అదే సొంత పుస్తకమైతే, తాను చేసిన భేషైన పనికి నొచ్చుకోవలసిన అగత్యం లాలాజీకి కలిగేది కాదుగదా?

ఏ బిడ్డ అయినా ముద్దుగానే వుంటుంది. కాని, పరాయి బిడ్డ మన బిడ్డ పాటి ముద్దు వస్తుందా? యెరువు పుస్తకానికి, సొంత పుస్తకానికీ ఇదే భేదమని నా అభిప్రాయం. నా అభిప్రాయమే! కాదు నా అనుభవం కూడా. అందుచేతనే డబ్బుకన్ని తిప్పలు పడుతున్నా, అప్పుసప్పుల పాలైపోతున్నా పుస్తకాలు కొనడం మానలేదు.



కొంతమంది అదృష్టవంతులు పుస్తకాలు కొనరు, వాటిని సేకరిస్తారు. ఈ సేకరణ విద్య నాకు పట్టు పడలేదు. నిజానికి ఇది చాలా తేలిక పని. "చదువుకునిస్తాను. ఒకసారి పుస్తకమివ్వండి." అని మొహమాట పెట్టడం, దాన్ని జమ కట్టుకొనడం – ఎంత తేలిక పనో చూడండి! చచ్చుపీనుగ ఎవడైనా తన పుస్తకం తనకు తిరిగి కావాలని విడవకుండా వెంట పడితే, "ఇదిగో, అదిగో" అంటూ వాయిదాలు వెయ్యవచ్చు. పది వాయిదాల తర్వాత వాడికే విసుగు పుడుతుంది. లేదా "ఎక్కడ పెట్టానా కనబడ్డం లేదు. కొత్త ప్రతి కొనియిస్తా" నని చెప్పవచ్చు. మెత్తనివాడైతే "వద్దులేండి" అని అననే అంటాడు. అనకపోతే "రేపు కొంటాను, మాపు కొంటాను" అని తిరిగి కాలయాపన చెయ్యవచ్చు. ఎంత మొండిఘటానికైనా అప్పటికి ప్రాణం విసిగిపోతుంది. లేకపోతే, మొన్న బీరువా సర్దుతుంటే నీ పుస్తకం కనబడింది అని చెప్పి, దాన్ని వాడి ముఖాన గిర గిర తిప్పికొట్టవచ్చు. కానీ, నూటికొకసారైనా వ్యవహారం మింతవరకు పోదు.

మొగమాటపడి పుస్తకాన్ని యెరువిచ్చి "కొత్త ప్రతిని కొనియిస్తా" నన్న మాటకు "ఫరవాలేదు, వద్దులేండి" అని చెప్పడం నా అనుభవంలో అనేక పర్యాయాలు జరిగింది. ఒక్కసారి మాత్రం తెగబడి "సరే, ఎప్పుడు కొనియిస్తా"రని అడిగాను. "నేను కొని యివ్వడం దేనికి? పైక మిస్తాను. మీరే కొనుక్కోండి" అని ఆ పెద్దమనిషి పై యెత్తు వేశాడు. నేను మరీ మొండికెత్తి "సరే, యివ్వండి" అని డబ్బుకు చెయ్యిజాచగా "మూర్ మార్కెట్లో దాన్ని మీరు అర్ధరూపాయికి కొన్నామన్నారుగదా?" అంటూ తన మనీపర్సు పైకి తీసాడు. చక్కని గ్రంథాన్ని కారు చౌకగా కొనగలిగానన్న సంతోషాన్ని పట్టలేక దాన్ని యెరువిస్తూ నేను నోరు జారిన ముక్క నాకు జ్ఞాపకం లేకపోయినా, అతడు మాత్రం మరచిపోలేదు. కాస్త తెల్లబోయి కొంచెం ఉడికిలుతూ కూడా "కాని, ఇప్పుడు కావాలంటే ఆ పుస్తకం మూర్ మార్కెట్‌లో వుంటుందా? ఉన్నా, మళ్ళీ అర్ధరూపాయికే దొరుకుతుందా? దాని



**మీకు తెలుసా?**

1. 'సరస్వతీమహల్ గ్రంథాలయం' తంజావూరులో ఉంది.

అసలు ధర అయిదు రూపాయలు" అని నేనన్నాను. "ఈ అర్ధ రూపాయి మీ వద్ద వుంచండి. దొరికినప్పుడే కొనవచ్చు. ఆలస్యమైతే యేమీ మించుకుపోదులేండి?" అని ఎనిమిదణాల డబ్బులు నా చేతిలో పెట్టబోయాడు ఏం చెయ్యను? పరాజయాన్ని గుర్తించక తప్పిందికాదు.

పుస్తకాలు కొనడం కంటే కూడా అవి చేతులు మారకుండా పదిలపరుచు కోవడమే కష్టమైనపని. సుఖాన్ని, ఆనందాన్ని దాచుకోవడం మానవ ప్రకృతికి విరుద్ధం. పది మందికి పంచిపెట్టినప్పుడే మన సుఖం, మన ఆనందం మరింత పరిపూర్ణమైనట్టు తోస్తాయి. మంచి పుస్తకాన్ని చదివి ఆనందించినప్పుడు, మిత్రుల దగ్గరనో, పరిచితుల దగ్గరనో దాని ప్రశంస చెయ్యకుండా వుండలేము మన ప్రశంస విని, "అది మీ వద్ద వున్నదా"? అని వాళ్ళు అడగకనూ మానరు. అబద్ధాన్ని చెప్పడానికి నోరు రాక – చేసిన నేరాన్ని అచ్చుకుంటున్న ముద్దాయిలాగా – వున్నదని అంగీకరిస్తాము. వెంటనే ఒకసారి చదువుకొని యిస్తామని అడుగుతారు. మొగమాటపడి యిచ్చివేస్తాము "చదువుకొని యివ్వడంలో" మొదటి భాగం తప్పక జరుగుతుంది, రెండవదే సంశయాస్పదం. అలాగని మాట దగ్గించకపోతే హాస్యానికి, చతురోక్తికి పేరొందిన అమెరికన్ రచయిత మార్క్‌ట్వెయిన్ చేతిలో అతగాడెవ్వడో దెబ్బతిన్నట్లు మనం కూడా దెబ్బతినవలసి వచ్చినా రావచ్చు. మార్క్ ట్వెయిన్ ఒకనాడొక పుస్తకం కావలసి వచ్చి, తన పొరిగింటి ఆసామికి దాని పేరు చెప్పి "అది మీ లైబ్రరీలో వున్నదా?" అని అడిగాడు. "ఉన్నది కావాలంటే మీరు దాన్ని నా లైబ్రరీలో కూర్చుని సంతోషంగా చదువుకోవచ్చు" అని అతగాడన్నాడు. "థ్యాంక్స్" చెప్పి, మార్క్ ట్వెయిన్ చల్లగా వూరుకున్నాడు. తర్వాత కొన్ని రోజులకు ఆ పొరుగింటి ఆసామికి "లాన్ మోవర్" కావలసి వచ్చింది. (లాన్ మోవర్ అంటే మీకు తెలిసే వుంటుంది. పచ్చిక బయలు మీద ఈడ్చినప్పుడు, పచ్చికను చదునుగా కత్తిరించే సాధనమది) "మీ వద్ద లాన్ మోవర్ వున్నదా?" అని అతగాడు కబురు చేశాడు. "ఉన్నది. కావాలంటే మీరు దాన్ని మా లాన్ (పచ్చిక బయలు) మీద సంతోషంగా ఉపయోగించుకోవచ్చు" అని మార్క్ ట్వెయిన్ జవాబు పంపించాడు.



ఎవరేమి అనుకున్నా సరే ఖాతర్ చెయ్యక పుస్తకాన్ని ససేమిరా యెరువివ్వనివారు కొందరుంటారు. వీరు ఏ తరహా వారై వుంటారో తెలియజెప్పడానికి ఈ కింది కథ ఉపకరిస్తుంది. ఒక పెద్దమనిషి తనకు సుపరిచితుడైన వ్యక్తిని ఏదో పుస్తకాన్ని యెరువివ్వమనగా, అతడు "సారీ" అన్నాడట. "ఈ కాస్త భాగ్యానికే మాట పోగొట్టుకున్నానే" అని ఆ పెద్దమనిషి ముఖం చిన్నబుచ్చుకుని తన బాధను కప్పిపుచ్చుకోవడానికి "అది మీ వద్ద లేదు కాబోలు లేండి" అన్నాడట. అంతట "అయ్యో! లేకేమండి! నిక్షేపంలా వున్నది. అయినా, దాన్ని మీకెందుకివ్వనంటున్నానో చెబతాను ఇలా దయచెయ్యండి" అంటూ ఆ నిర్భాగమాటి ఆ పెద్దమనిషిని తన లైబ్రరీకి వెంటబెట్టుకు వెళ్ళి, ఇలా అన్నాడట, "చూడండి – ఇరవై వేల గ్రంథాలు బారులు తీర్చి వున్నాయి. వీటిలో ప్రతిదీ చదువుకిస్తానని చెప్పి నేను పుచ్చుకున్న పుస్తకమే సుమండీ!"

నిర్భాగమాటిని కాను కనుక నేను పుస్తకాల్ని యెరువివ్వక తప్పదు, అవి పోవడమూ తప్పదు. కొత్త పుస్తకాలను చూడగానే మనసు రెపరెపలాడుతుంది. కనుక పోతూవున్నా వాటిని కొనకనూ తప్పదు. ఇతరుల మాట చెప్పలేను గాని, నా విషయంలో జరిగేది మాత్రమింతే ఇప్పటికీ, ఎప్పటికీ!

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| ముసాఫిర్లు | = | ప్రయాణికులు |
| ముద్దాయి | = | నేరం మోపబడినవాడు |
| పస్తాయించడం | = | బాధపడడం |
| చిత్తం | = | మనసు |
| ధర్మ సత్రం | = | ఉచిత వసతి గృహం |
| పక్షం రోజులు | = | పదిహేను రోజులు ( కృష్ణపక్షం, శుక్లపక్షం రెండు పక్షములు ఒక నెల) |
| జరిమానా | = | అపరాధ రుసుం |
| ఏక తాకీన | = | విరామం లేకుండా |
| ఎరువు పుస్తకం | = | ఇతరుల పుస్తకం |
| గిరాటుకొట్టు | = | విసిరి కొట్టు |
| పైకం | = | డబ్బు |
| సంశయాస్పదం | = | అనుమానం |
| ప్రశంస | = | పొగడ్త |
| ఏకీభవించు | = | అంగీకరించు |
| వ్యసనం | = | అలవాటు |

### పర్యాయపదాలు

1. చిత్తం – మనసు, మది, మానసం
2. అద్దె – బాడుగ, కిరాయి
3. ఎరవు – అప్పు, చేబదులు, ఋణం

### నానార్థాలు

1. పక్షం – రెక్క, పదిహేను రోజులు, పగ
2. సంచయం – సమూహం, కూడబెట్టుట, ప్రోగు
3. మధుర – ఒక పట్టణం, విషం, తియ్యనిది

### ప్రకృతి – వికృతి

1. సంతోషం – సంతసం
2. విద్య – విద్దె
3. పుస్తకం – పొత్తం

www.Padasalai.Net

## సంధులు

1. అధికాభిమానం = అధిక + అభిమానం – సవర్ణదీర్ఘ సంధి
2. మొండికెత్తు = మొండికి + ఎత్తు – ఇకార సంధి
3. కొనిస్తారని = కొనిస్తారు + అని – ఉకార సంధి

## సమాసాలు

1. ఉప్పూ పప్పూ – ఉప్పును పప్పును – ద్వంద్వ సమాసం
2. కూడు గుడ్డా – కూడును,గుడ్డను – ద్వంద్వ సమాసం
3. ఉత్తమ వ్యసనం – మంచిదైన వ్యసనం – విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
4. మధురస్మృతులు – మధురమైన స్మృతులు – విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
5. మొండి ఘటం – మొండిదైన ఘటం – విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
6. ధర్మ సత్రం – ధర్మము కొరకు సత్రం – చతుర్థీ తత్పురుష సమాసం
7. రాజభవనం – రాజుల యొక్క భవనం – షష్ఠీ తత్పురుష సమాసం

## ప్రశ్నలు

1. ఏది ఉత్తమ వ్యసనం అని రచయిత అభిప్రాయం?
2. సొంత ఇంటికి, ధర్మ సత్రానికి గల భేదాన్ని వివరించండి?
3. సొంత పుస్తకం వలన ప్రయోజనాలను వివరించండి.
4. యెరువు పుస్తకం వలన పంజాబ్ కేసరికి ఎదురైన అనుభవం ఎటువంటిది?
5. మార్క్ ట్వెయిన్ చతురోక్తిని వివరించండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. కాల పట్టికలో గ్రంథాలయ సందర్శనకు సమయం కేటాయించాలి.
2. పుస్తక ప్రదర్శనశాలకు విద్యార్థులను తీసుకెళ్ళాలి.
3. విద్యార్థులను కొత్త పుస్తకాలు చదివే దిశగా ప్రోత్సహించాలి.

## విద్యార్థులకు సూచన

1. విరామ సమయంలో గ్రంథాలయానికి వెళ్ళి చదవాలి.
2. పుస్తకాలను సేకరించే అలవాటును పెంపొందించుకోవాలి.

## ప్రణాళికా పని

1. మాసపత్రికలో ఉన్న 'పుస్తక సమీక్ష'లను సేకరించండి.
2. మంచి కథలు చదివి విద్యార్థులు సొంత మాటల్లో సొంత కథ రాయండి.

**సూక్తి** మంచి పుస్తకం మంచి మనసుకు మరో పేరు సొంత పుస్తకం మంచి మనిషికి మరో తోడు

– ఇరివెంటి కృష్ణమూర్తి

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

ఉపవాచకం

విభాగం

5

# 5.3. అతిలోభినెత్తిన చక్రం



అధిష్ఠానపురంలో నలుగురు మంచి స్నేహితులు ఉండేవారు. కాని నలుగురూ పేదవారే. ఒక రోజు వాళ్ళు ఇలా మాట్లాడుకుంటున్నారు. "కాసులు లేనివాడు అవమానాలు పడతాడు. బంధువుల మీద స్నేహితుల మీద ఆధారపడి ఉంటాడు. డబ్బులేని వారిని అందరూ ఈసడిస్తారు. చివరికి భార్య కూడా గౌరవించదు. మిత్రులు కూడా అసహ్యించుకుంటారు. డబ్బు లేని వాళ్ళను పట్టించుకోరు" అన్నాడు ఒకడు.

"ఔను, అందువలన మనం డబ్బు సంపాదిండానికి కృషి చేయాలి. ధనార్జనకై మనం ఎక్కడికైనా పోదాం" అన్నాడు రెండవవాడు. మూడవవాడు, నాల్గవ వాడు కూడా మొదట చెప్పిన వాళ్ళ మాటల్ని అంగీకరించారు. నా అనే వాళ్ళనందరినీ వదలిపెట్టి వేరే చోటికి ప్రయాణం అయ్యారు నలుగురు. వాళ్ళు దేశాలు పట్టి తిరిగి తిరిగి అవంతి దేశంలో అడుగు పెట్టారు. అక్కడ ఉన్న నదిలో నలుగురూ స్నానం చేశారు. తదుపరి బయలుదేరి వెళుతుండగా, భైరవానందుడు అనే యోగి ఎదురైనాడు. నలుగురు స్నేహితులు ఆ యోగిని సేవించారు. తనని సేవించిన ఆ నలుగురు స్నేహితులను తన మఠానికి తీసుకువెళ్ళాడు. అందరినీ కూర్చోబెట్టి "మీరు ఎక్కడ నుండి వస్తున్నారు? ఎక్కడికి వెళుతున్నారు? అని ప్రశ్నించాడు భైరవానందుడు.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

"స్వామీ! మేము నలుగురం స్నేహితులం పేదవాళ్ళం. డబ్బుగాని, మృత్యువుగాని దొరికేటంత వరకు యాత్ర చేయాలని సంకల్పించాం" అన్నాడు నాల్గవవాడు. ఔను స్వామి! సాహసంతో పనిచేసే వారికి, అవసరం వచ్చినప్పుడు వెనుకంజు వెయ్యని వారికి సర్వసంపదలు వాటికి అవే సమకూరుతాయి. అదృష్టం, మానవ ప్రయత్నం అనే రెండూ – సంపద సమకూరడానికి సమానమైన కారణాలు. ఆకాశం నుండి కిందపడే నీరు సరస్సులను నింపుతుంది. కాగా మానవ ప్రయత్నం వల్ల భూగర్భం నుండి బయటకు తీసిన నీరే బావులను నింపుతుంది. ఈ ప్రపంచంలో కష్టపడకుండా సుఖాలు పొందలేం. కష్టపడి పనిచేయని వారిదగ్గర సిరిసంపదలుండవు. ఉన్నా నిలువవు అన్నాడు రెండవవాడు.

"స్వామీ! మా సంగతి అంతా విన్నారుగదా! మాకు డబ్బు వచ్చే ఉపాయం చెప్పండి. మీరు గొప్ప శక్తివంతులు అని మేము విన్నాం. బడబాగ్నిని సముద్రుడు మాత్రమే భరించగలడు, అదే విధంగా మా కష్టాలను మీరు మాత్రమే తీర్చగలరు" అన్నాడు మూడవవాడు.

వారి మాటలు విని భైరవానందుడు ఎంతగానో ఆనందించాడు. నలుగురికి నాలుగు జపమాలలు ఇచ్చాడు. చిరంజీవులారా! మీరు వీటిని ధరించి ఉత్తర దిక్కుగా హిమాలయాల వైపుకు ప్రయాణం చేసి వెళ్ళండి. మార్గ మధ్యంలో ఈ జపమాల జారిపడుతుంది, ఆ పడిన స్థలంలో నిధి ఉంటుంది. అక్కడ తవ్వి నిధిని తీసుకొని వెనక్కి రండి అన్నాడు భైరవానందుడు. ఆ నలుగురు ఆయనకు నమస్కరించి జపమాలలు తీసుకొని వాటిని ధరించి బయలుదేరి వెళ్ళారు.

కొంత దూరం వెళ్ళాక నలుగురిలో ఒకరి జపమాల జారిపడింది. అక్కడ తవ్వించూడగా రాగి గని కన్పించింది. దానిని చూసి మనం కావలసినంత రాగిని తీసుకొని వెనక్కి తిరిగి వెళ్ళిపోదాం అన్నారు నలుగురిలో ఒక్కడు "ఓరి! వెధవా ఈ రాగితో మన పేదరికం పోతుందా? ఇంకా ఏమేమి దొరుకుతుందో చూద్దాం? ముందుకి పోదాం" అన్నాడు మరొక్కడు. రాగిని తీసుకొని వెళ్ళాలి అనుకున్నవాడు అందుకు అంగీకరించలేదు – తను మోయగలిగినంత రాగిని తీసికొని ఇంటిదారి పట్టాడు. తక్కిన ముగ్గురు ముందుకెళ్ళారు.

కొంతదూరం పోయాక మరొక జపమాల జారిపడింది – అక్కడ తవ్వి చూడగా వెండి దొరికింది, వాడు సంతోషంతో "ఈ వెండిని కావల్సినంత తీసుకొని ఇంటికి వెళ్ళిపోదాం" అన్నాడు – ముగ్గురిలో ఒకడు. మొదట రాగి, తరువాత వెండి దొరికాయి, ఇంకా ముందుకు వెళ్ళితే బంగారు దొరుకుతుంది అన్నాడు మరొకడు. దానికి రెండవవాడు అంగీకరించలేదు. కావల్సినంత వెండిని తీసుకొని వెనక్కి వెళ్ళిపోయాడు. మూడవవాని జపమాల కింది పడింది. అక్కడ తవ్వి చూడగా బంగారం దొరికింది. వాడు సంతోషించి "ఓరి! మిత్రమా బంగారు కంటే విలువైనది ఏది లేదు, కావల్సినంత తీసుకొని వెనుదిరిగి పోదాం" అన్నాడు. అందుకు నాల్గవవాడు అంగీకరించలేదు. "ఓరేయి సన్నాసి ఇంకా ముందుకు వెళ్ళితే ఏకంగా వజ్రాల నిధి దొరకవచ్చు" అన్నాడు. నీకు ఆ ఆశ ఉంటే వెళ్ళు నీరాకకై ఇక్కడే వేచియుంటాను. సరేనని నాల్గవవాడు ముందుకు ప్రయాణం సాగించాడు. కొంతదూరం వెళ్ళేసరికి దేహమంతా రక్తం కారుతున్న వ్యక్తి కనిపించాడు అతని నెత్తి మీద చక్రం తిరుగుతోంది. ఆ సమయంలో నాల్గవవాడు అతని సమీపించి నీవు ఎవరు, నీ నెత్తి మీద ఎవరైనా గాయాలు చేశారా? చక్రం ఎందుకు తిరుగుతోంది అని ప్రశ్నించగానే ఆ చక్రం వచ్చి వాని నెత్తిన గిర్రున తిరగడం ప్రారంభమయింది. అంతకు ముందు నెత్తిన చక్రంతో బాధపడుతున్న వ్యక్తి మాట్లాడ్డం ప్రారంభించాడు. "మీలాగే నేను కూడా భైరవానంద యోగి చెప్పినట్లుగానే అనుసరించాను. అయితే నా దురాశవల్ల బంగారంతో ఆగక నీలాగే ఎక్కువ నిధికై ఆశపడి వచ్చాను. ఈ స్థలం కుబేరునికి సంబంధించింది. ఇక్కడ ఉన్న నిధులను కుబేర చక్రం కాపాడుతూ

ఉంటుంది. నాకు ముందు మనలాగే ఒక్కడు ఇక్కడకు వచ్చి చక్రవలయంలో చిక్కుకోగా నేను రావడంతో అతడు చక్రబాధ నుండి విముక్తి పొందాడు. ఇప్పుడు నీ రాక చేత నేను ఈ బాధ నుండి విముక్తుడనయ్యాను" అని చెప్పి వెళ్ళి పోయాడు.

బంగారు గని దగ్గర తన స్నేహితుని కోసం వేచియున్న మూడవవాడు తన స్నేహితున్ని వెతుక్కుంటూ వచ్చి స్నేహితుని దీనావస్థను చూచి కారణం అడుగగా చక్రవలయంలో చిక్కి స్తంభించిన వృత్తాంతాన్ని తెలియజేశాడు. అపుడు మూడవవాడు "ఉన్న సంపదతో తృప్తి చెందాలే కాని అత్యాశ పనికిరాదు. ఎంత విద్య ఉన్నప్పటికి బుద్ధి అన్ని విధాల ఉత్తమమైంది" అని తెలియజేశాడు.

నీతి: దురాశ దుఃఖానికి చేటు.

### విద్యకన్నా బుద్ధిమిన్న

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. లోకంలో డబ్బులేని వాడు ఏవిధమైన అవమానాలు ఎదుర్కొంటాడు?
2. భైరవానంద యోగితో ఆ నలుగురు మిత్రులు చెప్పిన తమ మనోవేదన ఎట్టిది?
3. భైరవానంద యోగి స్నేహితులకు ఇచ్చిన వరం ఎలాంటిది?
4. నాల్గవవాని అత్యాశ ఎటువంటిది?
5. ఈ కథలోని నీతిని తెలపండి?

**సూక్తి**

వినదగు నెవ్వరు చెప్పిన
వినినంతనే వేగపడక వివరింపదగున్
కనికల్ల నిజము తెలిసిన
మనుజుడె పో నీతిపరుడు మహిలో సుమతీ.

**భావం :** ఎవరు చెప్పిన మాటలనైనా పూర్తిగా విని, తొందరపడకుండా, బాగా పరిశీలన చేయాలి. అలా నిజానిజాలు తెలుసుకొని ప్రవర్తించేవాడే వివేకవంతుడు. అలాంటి వివేకం, విచక్షణ ఇచ్చేది విద్య. (అలాంటి వివేకం, విచక్షణ విద్య ద్వారా లభిస్తాయి.)

www.Padasalai.Net

www.Padasalai.Net www.Trb Tnpsc.com

వ్యాకరణం

విభాగం 5

# 5.4. సంధులు

## సంధి

**నిర్వచనం:** "పూర్వపర స్వరంబులకు పరస్వరంబేకా దేశంబగుట సంధి యనంబడు."

**వివరణ:** మొదటి పదం చివరగల అచ్చుకు, రెండవ పదం మొదటగల అచ్చుకు బదులుగా రెండవ పదం మొదటగల అచ్చే రావడాన్ని 'సంధి' అని అంటారు.

ఉదా॥ అది + ఇ + ఏమి = అద్ + ఏమి = అదేమి

## సంస్కృత సంధులు

### I. సవర్ణదీర్ఘ సంధి

అ, ఇ, ఉ, ఋ లకు సవర్ణాలైన అచ్చులు పరమైనచో సవర్ణ దీర్ఘమేకాదేశమగును.

**వివరణ :** ఒకే విధంగా పలుకబడే అక్షరాల్ని "సవర్ణాలంటారు". సంస్కృతంలోని అచ్చులలో హ్రస్వాక్షరాన్ని చెప్పినా దీర్ఘాక్షరం చెప్పినట్లే భావిస్తారు. అ, ఆ, ఇ ఈ, ఉ ఊ, ఋ ౠ, అనే హ్రస్వదీర్ఘాలను "సవర్ణాలు" అని అంటారు. సవర్ణాలు పరమైనపుడు దీర్ఘం రావడం వలన దీనిని 'సవర్ణదీర్ఘ సంధి' అని అంటారు.

ఉదా॥
1. దేవ + ఆలయం = దేవాలయం
2. కవి + ఇంద్రుడు = కవీంద్రుడు
3. భాను + ఉదయం = భానూదయం
4. మాతృ + ఋణం = మాతౄణం

### II. గుణ సంధి

'అ' కారమునకు ఇ, ఉ, ఋ లు పరంబగునపుడు క్రమంగా ఏ, ఓ, అర్ లు ఏకాదేశమగును.

**వివరణ:** మొదటి పదం చివర ఉన్న అ, ఆ లకు ఇ, ఈ లు పరమైతే **"ఏ"** కారం, ఉ, ఊ, లు పరమైతే **"ఓ"** కారం, ఋ, ౠ లు పరమైతే **"అర్"** కారం అనేవి రెండచ్చుల స్థానంలో ఆదేశమవుతాయి.

ఉదా॥

1. అమర + ఇంద్రుడు = అమర్ + అ + ఇంద్రుడు

   (అ + ఇ = ఏ) = అమర్ = ఏంద్రుడు = అమరేంద్రుడు

2. గంగా + ఉదకం = గంగ్ + ఆ + ఉదకం

   (ఆ + ఉ = ఓ) =గంగ్ + ఓదకం = గంగోదకం

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

3. రాజ + ఋషి = రాజ్ + అ + ఋషి

(అ + ఋ = అర్) = రాజ్ + అర్షి = రాజర్షి

### III. యణాదేశ సంధి:

ఇ, ఉ, ఋ, లకు అసవర్ణములైన అచ్చులు పరమైనచో క్రమముగా య, వ, ర, లు ఆదేశమగును.

**వివరణ:** అసవర్ణాలు అంటే సవర్ణాలుకాని అచ్చులు.

'ఇ, ఈ, లకు అసవర్ణాలైన అచ్చులు పరమైతే 'య' (్య) "ఉ, ఊ" లకు అసవర్ణాలైన అచ్చులు పరమైతే 'వ' (్వ); "ఋ, ౠ" లకు అసవర్ణాలైన అచ్చులు పరమైతే 'ర' (్ర) ఆదేశంగా వస్తాయి. య,వ,ర,లను "యణ్ణులని" అంటారు. యణ్ణులు ఆదేశంగా రావడం వలన ఈ సంధిని యణాదేశ సంధి అని అంటారు.

ఉదా॥

1. గిరి +అగ్రం = గిర్ + ఇ + అగ్రం (ఇ + అ = య) = గిర్యగ్రం
2. గురు +అర్థం = గుర్ + ఉ + అర్థం (ఉ + అ = వ) = గుర్వర్థం
3. పితృ + ఆజ్ఞ = పిత్ + ఋ + ఆజ్ఞ (ఋ + ఆ = ర) = పిత్రాజ్ఞ

### III. వృద్ధి సంధి:

అకారమునకు ఏ, ఐ లు పరమైనచో 'ఐ' కారం, ఓ, ఔ లు పరమైనచో 'ఔ' కారం ఆదేశమగును.

**వివరణ:** 'అ' కారానికి ఏ,ఐ లు పరమైతే 'ఐ' కారం ఓ, ఔ లు పరమైతే ఔ కారం ఆదేశంగా వస్తాయి. ఐ, ఔ లకు వృద్ధులు అని పేరు. వృద్ధులు ఆదేశం అవడం వలన దీనిని 'వృద్ధి సంధి' అంటారు.

ఉదా॥

1. భోగ + ఏకం = భోగ్ + (అ+ఏ=ఐ) + కం = భోగైకం.
2. దేశ + ఐక్యత = దేశ్ (అ+ఐ=ఐ) + ఐక్యత = దేశైక్యత.
3. దివ + ఓకసులు = దివ్ + (అ+ఓ=ఔ) ఔకసులు = దివౌకసులు.
4. మహా + ఔన్నత్యం = మహ్ + (ఆ+ఔ=ఔ) ఔన్నత్యం = మహౌన్నత్యం.

## తెలుగు సంధులు

### I. అకార సంధి: అత్తునకు సంధి బహుళము.

**వివరణ:** మొదటి పదం చివరలో అకారం ఉండి రెండవ పదం మొదటి ఏ "అచ్చు" ఉన్నా సంధి బహుళంగా వస్తుంది.

బహుళం అంటే నాలుగు ప్రయోజనాలు కలిగి ఉంటుంది.

**1. నిత్యం:** సంధి కార్యం తప్పకుండా జరుగుతుంది.

ఉదా॥ చింత + ఆకు = చింతాకు.

**2. నిషేధం:** సంధికార్యం జరుగదు.

ఉదా॥ దూత + ఏగెను = దూతయేగెను.

**3. వైకల్పికం:** ఒకసారి సంధి కార్యం జరుగుతుంది ఒకసారి సంధికార్యం జరగదు.

ఉదా॥ మేన + అత్త =మేనత్త (సంధి జరిగినది)

మేన + అత్త = మేనయత్త (సంధి జరగలేదు)

**4. అన్యవిధం :** సంధికార్యం చెప్పిన విధంగా కాక వేరొక విధంగా జరుగుతుంది.

ఉదా॥ ఒక + ఒక = ఒకానొక (అన్యరూపం)

**II. ఇకారసంధి:** ఏమ్యాదులందిత్తునకు సంధి వైకల్పికము.

**వివరణ:** ఏమి, ఏది, ఏవి, ఇది, ఇవి, అది, అవి మొదలైన శబ్దాలలో చివరి ఉన్న "ఇ" కారానికి అచ్చు పరమైనప్పుడు సంధి వైకల్పికమవుతుంది.

ఉదా॥ అది + ఏమి = అద్ + ఇ + ఏమి = అదేమి (సంధి జరిగినది)

అదియేమి (సంధి జరగలేదు)

**III. ఉకార సంధి :** ఉత్తునకచ్చు పరంబగునపుడు సంధి నిత్యము.

**వివరణ:** హ్రస్వమైన ఉకారాన్ని "ఉత్తు" అని అంటారు. దానికి అచ్చు చేరినట్లయితే సంధి తప్పకుండా జరుగుతుంది.

ఉదా॥ సోముడు + ఇతడు = సోముడ్ + ఉ + ఇతడు = సోముడితడు.

**IV. యడాగమ సంధి :**

సంధిలేని చోట స్వరంబు కంటె పరంబయిన స్వరంబునకు యడాగమంబగు.

**వివరణ:** సంధి లేని చోట ఉన్న అచ్చుకు వేరొక అచ్చు చేరేటప్పుడు ఆ రెండు అచ్చుల మధ్య 'య్' (యడ్) ఆగమంగా వస్తుంది.

ఉదా॥ చూచి + అనె = చూచి + య్ + అనె = చూచియనె.

**V. త్రిక సంధి:**

1. ఆ, ఈ, ఏ లు త్రికములనబడును.
2. త్రికంబు మీది అసంయుక్త హల్లునకు ద్విత్వంబు బహుళంబుగానగు.
3. ద్విరుక్తంబగు హల్లు పరంబగునపుడాచ్ఛికంబగు దీర్ఘంబునకు హ్రస్వంబగు.

**వివరణ:** ఆ – ఈ– ఏ అనే మూడింటికి "త్రికములు" అని పేరు. త్రికములకు తర్వాత అసంయుక్తమైన హల్లు ఉంటే ఆ హల్లుకు "ద్విత్వం" వస్తుంది. ఆ తర్వాత ద్విత్వమైన హల్లుకు ముందున్న దీర్ఘం హ్రస్వం అవుతుంది.

ఉదా॥ 1. ఆ + కన్య = ఆ + క్కన్య = అక్కన్య

2. ఈ + బాల = ఈ + బ్బాల =ఇబ్బాల

3. ఏ + చోట = ఏ + చ్చోట = ఎచ్చోట.

పద్యభాగం

విభాగం 6

# 6.1. తిన్నని ముగ్ధ భక్తి

\- ధూర్జటి

## అభ్యసన లక్ష్యాలు

- తిన్నని శివ భక్తిని తెలుసుకోవడం.
- ప్రకృతిలో మమేకమై జీవించేవారు బోయవారని గుర్తించడం.
- ప్రకృతికి మారుపేరు బోయపల్లెయని గుర్తించడం.

## కవి పరిచయం

16 వ శతాబ్దంలో విజయనగరాన్ని పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయల 'అష్టదిగ్గజ' కవులలో దూర్జటి ఒకరు. ధూర్జటి తల్లి సింగమ, తండ్రి రామనారాయణ. గొప్ప శివభక్తుడైన ధూర్జటి శ్రీకాళహస్తి మాహాత్మ్యం, శ్రీకాళహస్తీశ్వర శతకం మొదలైన కావ్యాలను రచించారు. ధూర్జటి కవిత్వం రాయలవారిచే మిక్కిలి ప్రశంసించబడింది. 'శ్రీకాళహస్తి మహాత్మ్యము' క్షేత్ర మాహాత్మ్యాన్ని తెలియచేసే కావ్యం. ఇది 756 గద్య పద్యాలతో కూడిన నాలుగు ఆశ్వాసాల చంపూ ప్రబంధం. మూలకథ స్కాందపురాణం నుండి గ్రహించబడింది. ఈ ప్రబంధంలో సాలె పురుగు (శ్రీ), పాము (కాళము), ఏనుగు (హస్తి) ల వృత్తాంతం, వశిష్ఠుని వృత్తాంతం, బ్రహ్మ వృత్తాంతం, తిన్నడను కన్నప్ప కథ, నత్కీరుని కథ, వేశ్యాపుత్రికల కథ మొదలైన ఉపాఖ్యానాలు ఉన్నాయి. ధూర్జటి 'శ్రీకాళహస్తి మహాత్మ్యాన్ని'ను కాళహస్తీశ్వరునికే అంకితం చేశారు.

ప్రస్తుత పాఠ్యభాగం "శ్రీకాళహస్తి మాహాత్మ్యం" నుండి గ్రహించబడింది.

## పాఠ్యభాగ సందర్భం

బాహుదానది ఒడ్డున పూర్వం 'పొత్తపినాడు' అనే ప్రాంతంలో 'ఉడుమూరు' అనే బోయపల్లె ఉండేది.ఆ పల్లె రాజు నాథనాథుడు. అతని భార్య తండె. వీరికి జన్మించిన కొడుకు తిన్నడు. ఒకనాడు తిన్నడు వేటకు వెళ్ళాడు. వేటాడి, అలసిపోయి ఒక పొగడ చెట్టు కింద నిద్రపోయాడు. అతనికి కలలో శివుడు సాక్షాత్కరించాడు. కేతకీ నది ఒడ్డున ఉన్న శివలింగాన్ని సేవించమని కోరాడు. తిన్నడు శివలింగం దగ్గరికి వెళ్ళి దట్టమైన అరణ్యంలో నీవు ఒంటరిగా ఉండటం ఎందుకు? తన బోయపల్లెలో అన్ని రకాల పదార్థాలున్నాయనీ, కావలసినంత సేవకులున్నారనీ తన పల్లెకు రమ్మని శివున్ని బ్రతిమలాడాడు.

www.Padasalai.Net

www.Padasalai.Net www.Trb Tnpsc.com



తిన్నడు శివలింగానికి సేవచేయుట

1. శా. ఓ సామీ యిటువంటి కొండ దరిలో నొంటిం బులుల్ సింగముల్
గాసింబెట్టెడి కుట్ర నట్టడవిలోఁ, గల్జువ్వి క్రీనీడ, నే
యాసంగట్టితి వేటిగడ్డనిలు? నీ వాఁకొన్నచో కూడు నీ
ళ్ళేసుట్టంబులు దెచ్చిపెట్టెదురు? నీకిందేఁటికే లింగమా!

2. ఉ. కొండల గానలం దిరిగి, క్రొవ్విన పందుల లేళ్ళ దుప్పులన్
జెండినఁ బెక్కుచందములఁ జిన్నక పెద్దక గారు కమ్మఁగా
వండుదు రట్ల పిట్టలను వండుదు రచ్చుటనుండ నేల? నా
కొండొకటానతీక, యుడుమూరికి రాఁగదవయ్య! లింగమా!

3. క. ఓ లింగమ! విను నివ్వరి
ప్రాలును, నొడిపిళ్లు, గునుకుఁబ్రాలును, వెదురుం
బ్రాలును, సవరపు మెకముల
పాలును, గల వచట నీకుఁ బాయసమునకున్

4. తే.★ పుట్టతేనియ పెరతేనె పుట్టజున్ను
తొఱ్ఱతేనియ గల వందుఁ దోఁచి తోఁచి
కాలిదులదులనై పిండిపోలె రాలు
నట్టి నింజెట్లు గలవు నీకారగింప

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

5. సీ. నేరేడు పండులు నెలయూటి పండులుఁ
గొండమామిడి పండ్లు దొండ పండ్లు
బాలపండులు నెమ్మిపండులు బరివంక
పండులుఁ జిటిముటి పండ్లుఁ గలివె
పండులుఁ దొడివెందపండ్లుఁ దుమ్మికి పండ్లు
జాన పండులు గంగరేను పండ్లు
వెలగ పండులు పుల్ల వెలఁగ పండులు మోవి
పండ్లు నంకెన పండ్లు బలుసు పండ్లు

తే. బీర పండ్లను బిచ్చుకబీర పండ్లుఁ
గొమ్మి పండ్లీత పండ్లను గొంజి పండ్లు
మేడి పండ్లను మొదలుగాఁ గూడిమాడి
చెంచెతలు దెత్తు రిత్తు విచ్చేయుమయ్య!

**ఆలోచించండి - చెప్పండి**

- శ్రీకాళహస్తీశ్వర దేవాలయం ఏ రాష్ట్రంలో ఉంది?
- "శ్రీకాళహస్తి" అని పేరు ఏర్పడడానికి గల కారణాన్ని తెలుసుకోండి.

6. శా. ఇల్లో, ముంగిలియో, యనుంగుఁజెలులో యీడైన చుట్టంబులో
యిల్లాలో, కొడుకో, ధరింప వశమే, యే పోఁడుముల్లేక? మా
పల్లెంగోరిన వెల్లనుం గలవు తెప్పల్గాఁగ, నీకిచ్చెదన్
జెల్లంబో! యిట నొంటినుండ కటువిచ్చేయంగదే లింగమా!

7. మ. నను మన్నించెదవేని, నీవిపుడు రా నా వెంట, రాకుండినన్
నిను నేఁబాసి చనంగ నోప, నిచటన్నీతోడిదే లోకమై
మనువాడం, గనువాడ నీకరుణ, నీ మౌనంబు చిత్తంబు వ
చ్చినచో మానెదుఁగాక, నిన్నిపుడు కస్తింబెట్ట నాకేటికిన్

8. వ. అని యమ్మహాదేవు నుడుమూరికి రమ్మనుచుం బ్రార్థించినం బలుక కుండినం. దదీయ భక్తి పరవశుండై, సంపెఁగతావి బ్రుంగుడైన భృంగంబు తెఱంగుననున్న యవసరంబునం, దిన్నండొంటి పంది వెంటందగిలి యొంటి నెక్కడఁబోయెనో? యని బోయలు చొప్పురోయం దివిరి యడుగుల వెంబడింబడి తప్పక చనుదెంచి కాంచి యిట్లనిరి.

– తిన్ననిఁగని బోయలు దుఃఖించుట

9. శా. అన్నా! నిన్నలయించి తెచ్చిన వరహం బెందుఁ బోయె?న్నము
న్గన్న న్మన్ననఁజూడవేటికి? వడిన్ గన్నీరు గాఱంగ నే
మన్నన్బల్కవదేమి కారణమొ? వేఁటాడంగ నేతెంచి, యిట్లు
న్నం దల్లియుఁ దండ్రియు న్మఱుఁగరే యుల్లంబులో నక్కటా!

www.Padasalai.Net www.Trb Tnpsc.com

10.తే. నీదుగాలికిఁ బసివట్టి, నిఱ్ఱునీల్గి
పట్టెడల బిగఁబట్టిన మట్టువడక
నిలువకేతెంచి, వేఁట కుక్కలు కుమార!
చుట్టుక గునిసి యాడంగఁ జూడవేమి?

11.సీ. వలలును దెరలుఁ బ్రోగులఁ జుట్టఁగా లేదు,
పోటుకోలొకటియుఁ బుచ్చ లేదు,
తెగిన మెకంబులఁ దేలేదు, విడివేఁట
పిట్టలకును మేఁతపెట్టలేదు,
చెంచులేరికినేమి సేదదేఱఁగ లేదు
చెడకుండ మెకములఁ జేయలేదు
కుక్క లిఱ్ఱులు సివంగులు మేపుగొనలేదు
బలివెట్టి కాట్రేనిఁ గొలువలేదు

తే. వేఁటలాడంగ వచ్చిన వేడుకెల్ల
నక్కటా! తండ్రికెఱిఁగింప నంపలేదు
మ్రానుపడియుండ నేఁటికి మేనుమఱచి?
యేల మాజాలి మాన్పవే, యెఱుక పఱచి?

12.శా. ఓ తండ్రీ! నిను డించిపో మనసు మాకొక్కింతగా నేర్చునే?
మీ తోఁబుట్టులుఁ దల్లిదండ్రులు చెలుఁ లీమ్రెల్ల 'నేతేరఁగా,
మా తిన్నం డిపుడెందుఁబోయె? ననిన, న్మాప్రాణముల్వోవె?' రా
వే తిట్టింపక, పల్లెలోన, మముఁదేవే వన్నెయు న్వాసియున్?

13.తే. ఎంత యలమటఁబడిన, మమ్మేలచూడ?
వింతయు నెఱుకు ఱేనికి నెఱుక పఱుపఁ
బోయెదము, చెప్పవలసిన బుద్ధి చెప్పి
యనుపు, మని పాదములు పట్టుకొనిన, నతఁడు

14.వ. ఎట్టకేలకు శివలింగ సంగతాభంగుర హృదయాంతరంగుఁడగు
శబర పుంగవుండు కృపాపాంగుండై చిఱునవ్వు నవ్వి
యవ్వనచరుల కిట్లనియె.

15.క. ఈ లింగములోఁ బ్రాణముఁ
గాలము గడదాఁక నోడగట్టిన దూలం

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

బై లంకె నుండఁ జేసితి,
నేలా తుందుడుకు? పల్లె కేఁగుడు మీరల్

16. క. ★ నా వెంట నితఁడు వచ్చిన
నే వచ్చెద మిమ్ముఁగూడి యిప్పుడు, లేదా,
యేవంక నభవుఁడుండిన
నా వంకెన, తోడునీడయై వసియింతున్

**మీకు తెలుసా?**

1. 'వేట సప్తవ్యసనాలలో ఒకటి.
2. భక్తి 9 రకాలని నారదమహర్షి పేర్కొన్నారు.
3. వాల్మీకీ మహర్షి కూడా తొలుత బోయవాడే.

17. శా. నాకుం జుట్టము తల్లిదండ్రులు జెలు ల్నాథుండు నీ దైవమే,
మీ కిచ్చోఁ బని లేదు కస్తిపడఁగా మీ పల్లెకుం బొండు, కా
రా కూరంబులు చేసినం, గదిలి నే రా, నిచ్చటం బ్రాణముల్
పోకార్తుందుది నాదు వేలుపునకై, బొంకన్నిజం బింతయున్

18. క. అని శివుఁ గ్రమ్మఱఁ దిన్నఁడు
మనమున నిలుపుకొని, తనువుమఱచిన బుద్ధిన్
మునుపటి తెఱఁగున నుండిన
వనరుచు, వనచరులు చనిరి వలసిన రీతిన్

## భావాలు

1. ఓ స్వామీ! ఇటువంటి కొండ చఱియలో, ఒంటరిగా, పులులూ, సింహాలూ బాధపెట్టే ఈ భయంకరమైన అడవిలో కల్జువ్వి చెట్టు కింద నీడలో ఏటి ఒడ్డున (నదీ తీరంలో) ఏ కోరికతో ఇల్లు కట్టుకున్నావు? నీకు ఆకలివేస్తే, బంధువులెవరు నీకు అన్నపానాదులను తెచ్చిపెడతారు? ఓ లింగమా! (ఓ ఈశ్వరా!) నీకు ఇక్కడ ఏమి పని?
2. ఓ లింగమా! (ఓ ఈశ్వరా!) కొండలు, అడవులు తిరిగి, కొవ్వెక్కిన పందులు, లేళ్ళు, దుప్పులను వేటాడి నేను తీసుకొని వస్తే, మా అక్కలిద్దరూ ఆ మాంసాన్ని కమ్మగా వండుతారు. అలాగే నేను వేటాడి తెచ్చిన పిట్టలను సైతం వండుతారు. కాబట్టి నీవు ఇక్కడ ఉండడం ఎందుకు? నాకు మారుమాట చెప్పక, మా ఉడుమూరుకు రావయ్యా!.
3. ఓ లింగమా! నేను చెప్పింది విను. అక్కడ మా ఉడుమూరిలో నీకు పరమాన్నం వండి పెట్టడానికి, నివ్వరి బియ్యం, "ఒడిపిళ్ళు" బియ్యం,"గునుకు" బియ్యం "చమరీ మృగముల పాలు" మొదలైనవన్నీ ఉన్నాయి.
4. మా ఊరిలో నీకు తినడానికి పుట్టతేన, పెరతేనె, పుట్టజున్ను, తొర్రతేనె ఉన్నాయి. ఆ తేనెలలో ముంచి ముంచి తినడానికి, దుల దులమని ధ్వని చేస్తూ కాల్చిన పిండివలె రాలే "ఇంజెట్లు" కూడా ఉన్నాయి.
5. ఓ లింగమా! చెంచెతలు అందరూ కలసిమెలసి, నేరేడు పండ్లు, నెలయూటి పండ్లు, కొండ మామిడి పండ్లు, దొండ పండ్లు, పాల పండ్లు, నెమ్మి పండ్లు, బరివంక పండ్లు, చిటిముటి పండ్లు, కలివి పండ్లు, తొడివెంద

పండ్లు, తుమ్మికి పండ్లు, జాన పండ్లు, మోవి పండ్లు, అంకెన పండ్లు, బలుసు పండ్లు, బీర పండ్లు, పిచ్చుకబీర పండ్లు, కొమ్మి పండ్లు, ఈత పండ్లు, గొంజి పండ్లు, మేడి పండ్లు మొదలైన వాటినటినన్నింటిని తీసుకొని వస్తారు. వాటినన్నింటినీ నీకిస్తాను. దయచేసి రావయ్యా!

6. ఓ ఈశ్వరా! ఇల్లు, వాకిలి, ప్రియమైన స్నేహితులు, ఇష్టమైన బంధువులు, భార్య, కుమారుడు ఇలా ఏ బంధాలు లేకుండా జీవించగలమా? మా పల్లెలో కోరిన ప్రతి వస్తువు దొరుకుతుంది. వాటిని నీకిస్తాను. నువ్వు ఒంటరిగా ఇక్కడ నివసించవద్దు, మా ఊరికి రా!

7. "నా మాట వినేటట్లయితే నువ్వు ఇప్పుడే నా వెంట రా! నువ్వు రాకపోతే నిన్ను విడిచి నేను వెళ్ళలేను. నీవే నా లోకంగా భావించి జీవిస్తాను. నీ దయను పొందుతాను. మౌన్నాన్ని విడిచి నాతో మాట్లాడమని నిన్ను బాధపెట్టను" అని తిన్నడు ఆ మహాదేవుని (శివున్ని) తన ఊరికి రమ్మని ప్రార్థించెను.

8. కానీ, ఆ లింగమూర్తి మాట్లాడకుండా ఉండటంతో తిన్నడు ఈశ్వరునిపై భక్తితో, ఒళ్ళు తెలియకుండా, సంపెంగ పువ్వు వాసనలో మునిగిన తుమ్మెదలా ఉండిపోయాడు. ఆ సమయంలో "తిన్నడు, ఒంటరిగా పంది వెంట తగుల్కొని, ఎక్కడకు వెళ్ళాడో" అని బోయవారు అతని జాడను వెతుకుతూ, అడుగుల గుర్తులను అనుసరిస్తూ, దారి తప్పకుండా వచ్చి, తిన్నడిని చూసి ఇలా అన్నారు.

9. "అన్నా! నిన్ను శ్రమ పెట్టి, ఇక్కడికి తీసుకుని వచ్చిన అడివిపంది, ఇప్పుడు ఎక్కడకు పోయింది? నువ్వు మమ్మల్ని ఎందుకు పట్టించుకోవడం లేదు? ఇంతగా నీవు కన్నీరు కార్చడానికి, మాతో మాట్లాడక పోవడానికి కారణం ఏమిటి? వేటాడడానికి వచ్చి నీవు ఈ విధంగా ఉంటే, నీ తల్లిదండ్రులు మనస్సులో బాధపడరా?

10. కుమారా! వేటకుక్కలు నీ ఉనికిని (గాలిని) పసికట్టి ఒళ్ళు ఎక్కువగా విరుచుకుంటుంటే, మేము వాటి మెడతాళ్ళు బిగించి పట్టుకున్నా ఆగకుండా, నీ చుట్టూచేరి గునుస్తుంటే వాటిని నీవు ఎందుకు చూడడం లేదు?

11. వలలను, తెరగుడ్డలను, తాళ్ళనూ, చుట్టగా చుట్టలేదు. పోటుకోలను ఒక్కదానిని కూడా లాగలేదు. చనిపోయిన జంతువులను ఒక చోటికి తీసుకురాలేదు. ఆకలితో మండి పోతున్న డేగలకు మేత పెట్టలేదు. చెంచులు ఎవరికీ ఆయాసం తీరలేదు. చంపిన జంతువుల మాంసం చెడిపోకుండా ఏర్పాట్లు చేయలేదు. కుక్కలు, మగ జింకలు, సివంగులు, మేత మేయడం లేదు. బలి ఇచ్చి, కాత్రేనిని (శివుని) సేవించడంలేదు. నువ్వు వేటాడినప్పటి ముచ్చట్లని నీ తండ్రికి తెలపడానికి ఎవరనీ పంపలేదు. ఈ రోజు నీవు ఒళ్ళు మరచి నిశ్చేష్ఠునిగా ఉండటానికి గల కారణం చెప్పి, మా దుఃఖాన్ని ఎందుకు పోగొట్టవు? అని బోయలు తిన్నడితో అన్నారు.

12. ఓ తండ్రీ! నిన్ను ఇక్కడ విడిచి వెళ్ళడానికి మా మనస్సు అంగీకరించడం లేదు. "మీరందరూ వచ్చారు కదా! మా తిన్నడు ఇప్పుడు ఎక్కడికెళ్ళాడని" మీ తోబుట్టువులు, తల్లిదండ్రులు, స్నేహితులు అడిగితే..... మా ప్రాణాలు పోకుండా ఉంటాయా? (జవాబు చెప్పలేక) చెంచుపల్లెలో మమల్ని తిట్టించకుండా, మాతో నీవు రా! మాకు పేరు ప్రతిష్ఠలను తీసుకురా!

13. ఎంతగా మేము ఆరాటపడినా, నువ్వు మమల్ని ఎందుకు చూడడం లేదు? ఈ విషయాన్నంతా ఎఱుక రాజుకు తెలిసేలా చెప్పడానికి మేము వెళతాం. మాకు నీవు చెప్పవలసిన బుద్ధి చెప్పి పంపించు" అని బోయలు, తిన్నడి పాదాలు పట్టుకొన్నారు.

14. అప్పుడు మనస్సు శివలింగం నందు లగ్నమై, చలింపని హృదయం గలవాడైన, బోయలలో శ్రేష్ఠుడైన ఆ తిన్నడు దయతో బోయవారిని చూసి, మందహాసంతో ఇలా అన్నాడు.

15. నీళ్ళలో నేల తగిలే దాకా ఓడకు లంగరు వేసి గట్టున ఉన్న దూలానికి తాడుతో కట్టేసినట్లు, ఈ లింగంలో నా ప్రాణాన్ని (లంకెవేసి) ఉంచి కట్టేశాను. మీకు తొందర ఎందుకు? మీరు పల్లెకు వెళ్ళండి.

16. ఇప్పుడు ఈ శివుడు, నా వెంట వస్తేనే, నేను మీతో కలసి మన పల్లెకు వస్తాను. లేదా ఎక్కడ శివుడు ఉంటే అక్కడే ఆయనకు తోడునీడగా ఉంటాను.

17. "నాకు బంధువు, తల్లిదండ్రులు, స్నేహితులు, ప్రభువు అంతా ఈ దేవుడే! మీరు ఇక్కడ బాధపడాల్సిన పనిలేదు. మీరు పల్లెకు వెళ్ళండి. మీరు నన్ను రమ్మని ఎంత బలవంతం చేసినా, నేను కదలిరాను. ఇక్కడే నా దేవుడి కోసం ప్రాణాలు పోగొట్టుకొంటాను. నేను అసత్యం చెప్పను. ఇదంతా నిజం."

18. ఆ విధంగా బోయవారికి చెప్పి తిన్నడు శివుడిని మరలా తన మనస్సులో నిలుపుకొని ధ్యానంలో మునిగిపోయాడు. ఇక చేసేది లేక శబర కుమారులు (బోయలు) జరిగిన విషయం రాజుకు చెప్పడానికి వచ్చిన దారినే తిరిగి వెళ్ళారు.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| ఒడిపిళ్ళు | = | ఒడి పిళ్ళు అనే ఒక జాతి బియ్యం |
| సంగత | = | తగిలియుండిన (లగ్నమైన) |
| సివంగులు | = | వేటకై పెంచిన జంతువులు |
| ముంగిలి | = | వాకిలి |
| ఆరగించుట | = | తినుట |
| మేను | = | శరీరం |
| వరాహం | = | పంది |
| సేద | = | ఆయాసం |
| మేపు | = | ఆహారం |
| చెంచులు | = | బోయలు |
| కాట్రేనిన్ | = | శివుడిని (అరణ్యానికి రాజు) |
| మెకములు | = | జంతువులు |
| చెల్మి | = | స్నేహం |
| అభంగుర | = | చలింపని |
| అంతరంగుడు | = | నడిమి చోటు గలవాడు |
| బొంకు | = | అబద్ధం |

www.Padasalai.Net

నిజం = సత్యం
ప్రాలు = బియ్యం
గునుకు = తృణధాన్యం
ఇంజెట్లు = కందమూలం

## పర్యాయ పదాలు

1. తేనె – పుష్పరసం, పవిత్రం, మధువు
2. అడవి – అరణ్యం, కాంతారం, గహనం
3. వెదురు – వంశం, వేణువు, తృణధ్వజం
4. శివుడు – శంభుడు, శర్వుడు, శ్రీకంఠుడు

## నానార్థాలు

1. పాలు – చెట్టురసం, క్షరం, భాగం
2. లింగం – శివప్రతిమ, ప్రకృతి, అనుమానం
3. ఫలం – పండు, ప్రయోజనం, పరిణామం
4. ఎఱుక – సోదె, పరిచయం, తెలివి

## ప్రకృతి – వికృతి

1. ప్రాణం – పానం
2. భక్తి – బత్తి
3. పిత్స – పిట్ట

## సంధులు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1. ఒడలందెల్ల | = | ఒడలు | + | అందెల్ల | – | ఉకార సంధి |
| 2. ఇట్లనియె | = | ఇట్లు | + | అనియె | – | ఉకార సంధి |
| 3. చేరబోయి | = | చేర | + | పోయి | – | సరళాదేశ సంధి |
| 4. అవ్వనచరుల్ | = | ఆ | + | వనచరుల్ | – | త్రిక సంధి |

## సమాసాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. నలుదిక్కులు | = | నాలుగు సంఖ్యగల దిక్కులు | – | ద్విగు సమాసం |
| 2. మహాలింగం | = | గొప్పదైన లింగం | – | విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |
| 3. తల్లిదండ్రులు | = | తల్లియును, తండ్రియును | – | ద్వంద్వ సమాసం |
| 4. నెలయూటి పండ్లు | = | నెలయూటి అను పేరుగల పండ్లు | – | సంభావన పూర్వపద కర్మధారయ సమాసం |
| 5. వేటకుక్కలు | = | వేట కొరకు కుక్కలు | – | చతుర్థి తత్పురుష సమాసం |

## ప్రశ్నలు

1. తిన్నడు తెలిపిన పండ్ల రకాలను పేర్కొనండి?


kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

2. తిన్నడు శివున్ని తన ఊరికి రమ్మని పిలిచిన తీరును తెలపండి?
3. తిన్నని చూచి బోయలు ఏ విధంగా దుఃఖించారు?
4. ఇంటికి రమ్మని పిలిచిన బోయలకు తిన్నడిచ్చిన సమాధానాన్ని తెలపండి?

## విద్యార్థులకు సూచన

1. కొన్ని భక్తి కథలను గూర్చి విద్యార్థులే చర్చించండి.
2. కొన్ని క్షేత్రాలకు వెళ్ళి అచ్చటి క్షేత్ర మాహాత్మ్యాల్ని తెలుసుకోండి.

## ఉపాధ్యాలుకు సూచన

1. ప్రబంధ ప్రక్రియలను గురించి వివరించండి.
2. భక్తి కథలను కొన్నింటిని పరిచయం చేయండి.

## ప్రణాళికా పని

1. మరికొంత మంది శివభక్తులను, వారి భక్తిని గూర్చి తెలుసుకోండి.
2. ఆళ్వార్లు, నాయన్మార్ల గురించి తెలుసుకోండి.

**సూక్తి** మన అజ్ఞానాన్ని తెలుసుకోవడమే నిజమైన జ్ఞానం
– సర్వేపల్లి రాధాకృష్ణన్.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com



www.Padasalai.Net


విభాగం 6

# 6.2. వ్యాపార దిగ్గజం – సత్య నాదెళ్ళ

– రచయితల బృందం

## అభ్యసన లక్ష్యాలు

- భారతీయుల ఘనతను తెలుసుకోవడం.
- టెక్నాలజీ ఏవిధంగా అభివృద్ధి చెందిందో తెలుసుకోవడం.




"పట్టుదల, కార్య దక్షత, నిజాయితి, నాయకత్వం, సేవాభావం అనే లక్షణాలను సాధించినప్పుడే ఎంతటి క్లిష్టమైన విజయ శిఖరాలనైనా అధిరోహించగలడు. దీనికి నిదర్శనం సత్య నాదెళ్ళ.

వైఫల్యాన్ని ఎదుర్కోడం కాదు, వైఫల్యం నుంచి ఏం నేర్చుకున్నామనేది ముఖ్యం. నా విజయగాథలన్నీ నా వైఫల్యాల నుంచి నేర్చుకున్న గుణపాఠాలే.

మానవ పరిణామ క్రమంలో రాతియుగం, ఇనుపయుగం మొదలైన దశలను దాటి నేడు నడుస్తున్న యుగం సాంకేతికయుగం. అంతర్జాలంతో అనుసంధానమై ప్రపంచమంతా కుగ్రామంలా మారిపోయిన కంప్యూటర్ యుగం. కరెంట్ బిల్లు మొదలుకుని క్రయోజనిక్ రాకెట్ ఇంజన్ దాకా ప్రతి చోటా కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం విస్తరించింది. కంప్యూటర్ అక్షరాస్యత అత్యవసరంగా మారిన కాలమిది. విద్య, వైద్యం, వ్యవసాయం, రక్షణ ఇలా ఒకటేమిటి అన్ని రంగాల్లోనూ కంప్యూటర్ సాంకేతికత ప్రధానపాత్ర పోషిస్తోంది. మన

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

దేశంలో శరవేగంగా విస్తరించి అతి స్వల్పకాలంలోనే కోట్లమందిని వినియోగదారులుగా మార్చుకున్న మొబైల్ ఫోన్ కూడా కంప్యూటర్ విజ్ఞాన ఫలితమే.

## మైక్రోసాఫ్ట్

1976లో బిల్ గేట్స్ "మైక్రోసాఫ్ట్" సంస్థను స్థాపించాడు. ఇది కంప్యూటర్ రంగంలో ఒక అగ్రశ్రేణి సంస్థ. నాటి నుండి నేటి వరకు టెక్నాలజీ ద్వారా ప్రపంచ గమనానికి కొత్త ఒరవడిని ఉరవడిని కల్పించిన ఘనత మైక్రోసాఫ్ట్‌కు దక్కుతుంది. ఇంత గొప్ప సంస్థకు C.E.O. (Chief Executive Officer) గా పని చేసే భాగ్యం ఒక భారతీయున్ని, అందులోను ఒక తెలుగువాడిని వరించడం విశేషం. ఆయనే 'సత్యనారాయణ నాదెళ్ళ అలియాస్ సత్య నాదెళ్ళ'. కోట్లాది రూపాయల వ్యాపార సామ్రాజ్యానికి పాలనాధిపతిగా ఎంపికయ్యాడు. అకుంఠిత దీక్షాదక్షతలతో ఇంత గొప్ప అవకాశాన్ని చేజిక్కించుకున్న మన వాడైన సత్యనాదెళ్ళ గురించి తెలుసుకుందాం.



**మీకు తెలుసా?**

1. సాఫ్ట్‌వేర్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ సి.ఇ.వో సత్యనాదెళ్ళ 2014లో దాదాపు రూ॥ 505 కోట్ల భారీ వేతన ప్యాకేజీ ఆర్జించారు.
2. సత్యనాదెళ్ళ మరో ఇద్దరు రచయితలతో కలిసి "హిట్ రిఫ్రెష్" అనే పుస్తకాన్ని రచించారు.

1962వ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ నుండి ఐ.ఎ.యస్.కు ఎంపికైన నాదెళ్ళ యుగంధర్ నాయుడుది అనంతపురం జిల్లా, ఎల్లనూరు మండలం, బుక్కాపురం గ్రామం. వీరి శ్రీమతి ప్రభావతి. ఈ దంపతులకు 1967లో సత్య నాదెళ్ళ జన్మించారు. కలెక్టరుగా, ప్రధానమంత్రి నేతృత్వంలోని కేంద్ర ప్రణాళికా సంఘం సభ్యునిగా, ప్రధానమంత్రి కార్యదర్శిగా పనిచేసిన యుగంధర్ మంచి అధికారిగా మన్ననలు అందుకున్నారు. విద్యావంతుల కుటుంబంలో పుట్టిన 'సత్య' బాల్యం నుండే తెలివితేటలు ప్రదర్శించేవాడు. తండ్రికున్న కార్యదీక్షా లక్షణాల్ని పుణికి పుచ్చుకొని పెరిగాడు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిగా అందరితో కలివిడిగా ఉండడం, అందర్నీ కలుపుకొని పోవడం, నిజాయితీగా వ్యవహరించడం, ఆత్మవిశ్వాసంతో అడుగులు వేయటం, కష్టాల్లో ఉన్నవారిని ఆదరించటం, చేయూతనివ్వడం లాంటి సర్వోన్నత లక్షణాలను అలవర్చుకున్నాడు. సత్యకు క్రికెట్ అంటే ఎంతో మక్కువ. క్రికెట్ జట్టులో సభ్యుడిగా, తన ప్రతిభను నిరూపించుకొని కెప్టెన్‌గా కొనసాగాడు. క్రికెట్ బృందాన్ని సమన్వయపరిచే క్రమంలోనే నాయకత్వ లక్షణాలు నేర్చుకున్నానని, ఆటలు ఆడటం ద్వారా మాత్రమే ఒత్తిడిని అధిగమించడం, విజయం కోసం పోరాడటం వంటి గుణాలు అలవడతాయని తాను నమ్ముతానని ఒక ఇంటర్వ్యూలో సత్య నాదెళ్ళ చెప్పారు. పాఠశాల విద్య పూర్తయిన తర్వాత మణిపాల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో చదివి 1988లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్‌లో బి.ఇ. డిగ్రీ పొందారు. ఆ తరువాత అమెరికాలోని విస్కాన్సిన్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్సులో మాస్టర్స్ డిగ్రీ, చికాగో యూనివర్సిటీ నుంచి బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందారు.

www.Padasalai.Net

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

సత్యనాదెళ్ళ ప్రతిభను గుర్తించిన ఎన్నో సంస్థలు ఉద్యోగంలో చేరమని ఆహ్వానించాయి. అమెరికాలో అనేక సాఫ్ట్‌వేర్ సంస్థల్లో వివిధ హోదాల్లో పని చేశారు. కొంతకాలం సన్ మైక్రో సిస్టమ్స్‌లో పనిచేసిన తరువాత 1992లో మైక్రోసాఫ్ట్‌లో ఆయన అడుగు పెట్టారు. వ్యాపార సేవల విభాగంలో కీలక పాత్ర పోషించి ఐదేళ్లలోనే కంపెనీ వ్యాపారాన్ని 6 వేల కోట్ల నుండి 31 వేల కోట్లకు చేర్చారు. ఆ తరువాత కొంతకాలం బిల్‌గేట్సుకు టెక్నాలజీ సలహాదారునిగా వ్యవహరించారు. సంస్థ ఉత్పత్తులు, టెక్నాలజీ రూపకల్పనలో దిశానిర్దేశం చేయటం మీద దృష్టి నిలిపారు. మైక్రోసాఫ్ట్‌లో క్లౌడ్ ఆపరేటింగ్ సిస్టమ్‌ను రూపొందించిన ఘనత సత్య నాదెళ్ళదే. మైక్రోసాఫ్ట్‌లో ఇంటర్నెట్ స్కేల్ క్లౌడ్ సేవలను దీని మీదే నిర్వహిస్తున్నారు. అనేక అంతర్జాతీయ కంపెనీల అధునాతన సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్‌ల నిర్వహణకు ఇదే కీలకం అయింది. అంతేగాక మైక్రోసాఫ్ట్‌లో 20 బిలియన్ డాలర్లకు పైగా వ్యాపారం చేసే సర్వర్ అండ్ టూల్స్ విభాగానికి అధిపతిగా ఆయన దాన్ని పూర్తిగా పునర్వ్యవస్థీకరించారు. ఆన్‌లైన్ సర్వీసెస్ డివిజన్, బిజినెస్ డివిజన్లలో "సత్య" వైస్ ప్రెసిడెంటుగా బాధ్యతలు నిర్వహించారు. 38 ఏళ్ళ క్రితం మైక్రోసాఫ్ట్‌ను నెలకొల్పిన బిల్‌గేట్స్, స్టీవ్ బోమర్ లే మైక్రోసాఫ్ట్ సంస్థకు ఇంతవరకు సి.ఇ.వో.లుగా పని చేశారు. ఇప్పుడు సత్య నాదెళ్ళ మూడవ సి.ఇ.వో. గా 2014 ఫిబ్రవరి 4న పదవీ బాధ్యతల్ని స్వీకరించి మైక్రోసాఫ్ట్ సంస్థను ప్రగతిపథంలో పరిగెత్తిస్తున్నారు.

**ఆలోచించండి - చెప్పండి**

- గూగుల్ సంస్థ ప్రస్తుత సి.ఈ.ఓ. ఎవరు?
- "పెప్సీ" సంస్థ సి.ఈ.ఓ. ఎవరు?

ఇటువంటి గొప్ప అవకాశం భారతీయులకు, అందులోనూ తెలుగువారికి లభించడం గర్వించదగిన విషయం. సి.ఇ.వో. (C.E.O.) ఎంపిక కోసం సంస్థ ఐదు నెలల పాటు కసరత్తు చేసి సత్యనాదెళ్ళను ఎంపిక చేసింది. మైక్రోసాఫ్ట్ సంస్థ వ్యవస్థాపకులైన బిల్‌గేట్స్ సత్య నాదెళ్ళను సి.ఇ.వో. గా నియమిస్తూ "మైక్రోసాఫ్ట్ సంస్థ కొత్త మార్పులకు లోనవుతున్న తరుణంలో సంస్థను ముందుకు నడిపేందుకు సత్యను మించి మరొకరు లేరంటూ" కితాబిచ్చారు. అత్యుత్తమ ఇంజనీరింగ్ నైపుణ్యాలు, వ్యాపార దృక్పథం, అందర్నీ ఏకతాటిపైకి తీసుకురాగల సత్తా కలిగిన నాయకుడిగా సత్య తన సామర్థ్యాన్ని నిరంతరం నిరూపించుకుంటూనే ఉన్నారంటూ బిల్‌గేట్స్ ప్రశంసించారు. మరోవైపు మైక్రోసాఫ్ట్‌కు సరైన సారథి అనీ, ఆయనతో కలసి 20 ఏళ్ళు పనిచేశానని మైక్రోసాఫ్ట్‌కు సరైన సమయంలో, సరైన నాయకుడు లభించాడని స్టీవ్ బోమర్ తెలిపాడు.

సి.ఇ.వోగా బాధ్యతలు చేపట్టిన తొలిరోజున ఉద్యోగులకు రాసిన ఈ- మెయిల్‌లో "అసాధ్యాలను సాధ్యం చేయగలమని నమ్మాలి... అసంభవమన్న భ్రమలను తొలగించగలగాలి" అంటూ ప్రసిద్ధ రచయిత "ఆస్కార్ వైల్డ్" చేసిన వ్యాఖ్యలను ఉటంకించారు. సాఫ్ట్‌వేర్ శక్తిని పూర్తి స్థాయిలో వెలికి తీసుకురాగలగడంతో పాటు డివైజ్‌ల ద్వారా, సర్వీసుల ద్వారా ప్రతి వ్యక్తి, ప్రతి సంస్థ సాధికారత సాధించగలిగేలా చూడగలగడం తమ వల్లే సాధ్యమవుతుందని సత్య పేర్కొన్నారు. మైక్రోసాఫ్ట్ ముందు అపార అవకాశాలున్నాయని, వాటిని అందిపుచ్చుకునేందుకు మరింత వేగంగా స్పందించడంతో పాటు మరింత కష్టపడవలసి ఉంటుందని ఈ సందర్భంగా 'సత్య' వ్యాఖ్యానించారు. టెక్నాలజీతో ప్రపంచాన్నే మార్చేసిన అరుదైన సంస్థలలో ఒకటైన మైక్రోసాఫ్ట్‌కి సి.ఇ.వో బాధ్యతలు చేపట్టడం తనకెంతో గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ పరిశ్రమలో సంప్రదాయానికన్నా నవకల్పనకే పెద్దపీట దక్కుతుందని నాదెళ్ళ పేర్కొన్నారు.

www.Padasalai.Net

## అభ్యాస వేదిక

### అర్థాలు

ప్రపంచం = లోకం
ఘనత = గొప్పతనం
ప్రతిభ = తెలివి
ప్రశంసించడం = పొగడడం

### సంధులు

1. అత్యుత్తమ = అతి + ఉత్తమ – యణాదేశసంధి
2. అత్యవసరం = అతి + అవసరం – యణాదేశసంధి
3. కాలమిది = కాలము + ఇది – ఉకారసంధి
4. క్లిష్టమైన = క్లిష్టము + ఐన – ఉకారసంధి

### సమాసాలు

1. అసంభవం – సంభవం కానిది – నఞ్ తత్పురుష సమాసం.
2. అసాధ్యం – సాధ్యం కానిది – నఞ్ తత్పురుష సమాసం.
3. జీవిత భాగస్వామి – జీవితం యొక్క భాగస్వామి – షష్ఠీ తత్పురుష సమాసం.
4. వ్యాపార దృక్పథం – వ్యాపారం యొక్క దృక్పథం – షష్ఠీ తత్పురుష సమాసం.

### ప్రకృతి – వికృతి

1. విద్య – విద్దె
2. గుణం – గొనం
3. కుమారుడు – కొమరుడు

### పర్యాయపదాలు

1. ఇనుము – లోహం, శస్త్రకం, ఉక్కు
2. వేగం – శీఘ్రం, ద్రుతం, లఘువు

### నానార్థాలు

1. రాగి – ఎఱుపు, తామ్రం, రావిచెట్టు
2. యుగం – కాలపరిమాణ విశేషం, ద్రవ్యం, వయస్సు

### ప్రశ్నలు

1. సత్య నాదెళ్ళ ఎప్పుడు, ఎక్కడ జన్మించారు?

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

2. సత్య నాదెళ్ళ తల్లిదండ్రుల పేర్లను తెలపండి.
3. నాదెళ్ళ విద్యాభ్యాసం గురించి రాయండి.
4. సత్య నాదెళ్ళ వ్యాపార దిగ్గజంగా మారటానికి తోడ్పడిన అంశాలేమిటి?
5. టెక్నాలజీ రూపకల్పనలో నాదెళ్ళ కృషిని తెలపండి.

## విద్యార్థులకు సూచన

1. సత్య నాదెళ్ళ లాగే ఇంకా ఎందరో, నేటి యువతరానికి మార్గదర్శకంగా ఉన్నారు, వారి జీవిత చరిత్రలను సేకరించండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. విద్యార్థులకు మంచి స్ఫూర్తిని ఇచ్చే వారిని గురించి విపులంగా తెలపండి.

## ప్రణాళికా పని

**కింది పట్టికలో ఇవ్వబడిన వ్యాపారవేత్తల గౌరవ పురస్కారాలను రాయండి.**

| | వ్యాపారవేత్తలు | గౌరవ పురస్కారాలు |
|---|---|---|
| 1. | ముఖేష్ అంబానీ | గ్లోబల్ లీడర్షిప్ అవార్డు |
| 2. | అజీమ్ ప్రేమ్ జీ | పద్మ భూషణ్, పద్మ విభూషణ్ |
| 3. | జహంగిర్ రతన్ టాటా | |
| 4. | శివ నాడార్ | |
| 5. | లక్ష్మీ మిట్టల్ | |
| 6. | సుందర్ పిచ్చయ్ | |

సూక్తి: సంకల్పమే సకల విజయాలకు మూలం.
సాధించాలనే తపనే విజయం వైపు వేసే తొలి అడుగు.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

ఉపవాచకం

విభాగం 6

# 6.3. కలంకారీ చిత్రాలు-మన సంస్కృతీ విశేషాలు







మన దేశంలోనే కాక విదేశాలలో కూడా ఎక్కువ ప్రాచుర్యం పొందిన కలంకారీ హస్తకళ మన ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాళహస్తి ప్రాంతానికి చెందినదని గర్వంగా చెప్పుకోవచ్చు. కలంకారీ కళ ఈనాటిది కాదు. దీనికి ఇంచుమించు 3000 సంవత్సరాల చరిత్ర ఉన్నది. హరప్పా తవ్వకాలలో కూడా కలంకారీ చిత్రాలు గల వస్త్రాలు బయల్పడ్డాయి. కలంకారి హరప్పా నుంచి ఈజిప్టు వరకు అందరూ మెచ్చిన కళ. పర్షియా, మధ్యప్రాచ్య దేశానికి కలంకారీని పరిచయం చేసింది మన దేశమే. శ్రీకృష్ణదేవరాయలు కలంకారీకి ఎక్కువ ప్రాధాన్యమిచ్చి ప్రోత్సహించినట్లు చరిత్రలో మనం చూడవచ్చు. అంతేగాక నిజాం పాలకులతో పాటు ఆనాటి విదేశీ వర్తకులు బ్రిటిష్ వ్యాపారులందరూ కలంకారీ వస్త్రాలను ఎంత ధరైనా వెచ్చించి కొనుగోలు చేసేవారట. కాలక్రమంలో బ్రిటీష్ పాలనలో ఎన్నో కుటీర పరిశ్రమలతో పాటు కలంకారీ కళ కూడా కొంచెం మరుగున పడింది. స్వాతంత్ర్యానంతరం సరోజినీ నాయుడి బంధువైన కమలాదేవి ఛటోపాధ్యాయ అంతరించిపోతున్న హస్త కళలను ప్రోత్సహించాలని, పునరుద్ధరించాలని అప్పటి ప్రధాని నెహ్రూ గారిని కోరారు. దానితో మరుగున పడిపోతున్న మన కలంకారీ హస్తకళ పూర్వవైభవాన్ని సంతరించుకుంటూ, ప్రజాభిమానాన్ని చూరగొంటున్నది.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

## కలంకారీ

కలంకారీ అంటే వెదురుతో చేసిన కలంతో సహజమైన రంగులను ఉపయోగించి వస్త్రాలపై బొమ్మలు చిత్రించే ఒక కళ. ఇది చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తిలో పుట్టింది. 'కారీ' అంటే పని అని అర్థం. 'కలం' లాంటి వెదురుతో చేయడం వలన 'కలంకారీ' అని పేరొచ్చింది.

## కలంకారీ చిత్రీకరణ

మొట్ట మొదట బట్టను కలంకారీ కళాకారుడు చిత్రించదలచిన కాన్వాసుగా తయారుచేసుకొంటాడు. దళసరిపాటి గాడా చేనేత బట్టను నాలుగైదు సార్లు శుభ్రం చేస్తారు. ఈ విధంగా శుభ్రం చేసిన బట్టను గేదె పాలు, కరక్కాయల రసం కలిపిన మిశ్రమంలో ముంచి ఎండలో ఆరబెడతారు. ఈ విధంగా ఆరబెట్టిన బట్ట ఇప్పుడు కలంకారీ అద్దకానికి సిద్ధమయ్యింది. చింత బొగ్గుతో తయారైన కణికెలతో ఈ బట్ట మీద భావానుగుణంగా హస్తకళానైపుణ్యంతో చిత్రాలను చిత్రిస్తారు. సుదీర్ఘమైన ఈ కలంకారీ విధానంలో ఇది మొదటి మెట్టు.

కలంకారీ చిత్రకారుల హస్తకళాకౌశలం చూడడానికి నైపుణ్యవంతంగా ఉంటుంది. కలాన్ని వేళ్ళతో పట్టుకొని, కావలసిన రంగులో ముంచిన చిన్న గుడ్డనుగానీ, దూదినిగానీ, కలంలో పెట్టి వేలితో నొక్కుతూ కావలసినంత రంగు ద్రవాన్ని కలం గుండా ప్రవహింపజేస్తూ పై రేఖాచిత్రాల మీద వర్ణం వేస్తాడు. నిపుణుల చేతిలో సంపూర్ణంగా చిత్రించిన చిత్రాలు చైతన్యవంతంగా తయారవుతాయి. సహజమైన వర్ణాలు ఉపయోగించడం వలన కంటికి ఇంపుగా ఉంటుంది. ఈ విధంగా ఉతికి ఉడకబెట్టి చిత్రాలు గీసి పెయింటింగ్ వేసి ఎండబెట్టి కలంకారీ అద్దకపు బట్టను పూర్తిచేస్తారు. మన కలంకారీ కళ ప్రపంచ కలంకారీ చిత్రాల్లోనే ఓ విశిష్ట స్థానాన్ని పొందింది. ఈ రంగులను మొక్కలు, కూరగాయల నుంచి తయారుచేస్తారు.

ఆంధ్రదేశంలో ప్రత్యేకంగా కలంకారీ చిత్రకళకు రెండు కేంద్రాలు ప్రసిద్ధి పొందాయి. మొదటిది శ్రీకాళహస్తి, రెండవది అద్దకాలకు ముఖ్య కేంద్రమైన మచిలీపట్టణం.

## గీతలు

కలంకారీ అద్దకాల అంచుల్లో చిత్రించే గీతల అమరిక ఎంతో అందంగా ఉండడమే కాకుండా, ఇవి మన సంస్కృతికి సంబంధించిన అనేక అంశాల్ని విశదం చేస్తాయి. నుదిటి మీది గీతలు జీవితాన్ని శాసించేవైతే కలంకారీలోని గీతల క్రమం, వృత్తాలు మన మనస్సుకి ఆహ్లాదాన్నిస్తాయి. సాధారణంగా అంచులేని చీరలు కట్టడం అశుభం అంటారు. ఇక్కడ కలంకారీలో చుట్టూ గీతలు అంచులుగా మధ్య వృత్తాలుండడం వలన దుస్తులకు ఎంతో నిండుతనాన్ని చేకూరుస్తాయి.

## వృత్తాలు

అంచుల్లో గీతలు అందంగా ఉండటానికి గీతలతో పాటు మధ్యన వలయాలను కలంకారీ వస్త్రాల్లో ఎక్కువ వేస్తారు. ప్రకృతిలోని సూర్యుడు, చంద్రుడు, భూమి ఇవన్నీ గుండ్రంగా ఉంటాయి. కాలచక్రం, జీవిత చక్రం, భాగ్యచక్రం ఇలా మన జీవిత గమనం అంతా వృత్తంలో ఇమిడి ఉంది. సాంఘికంగా దీనికి గల ప్రాధాన్యం చాలా ఎక్కువ. మతపరంగా దేవాలయం చుట్టూ గుండ్రంగా ప్రదక్షిణ చేస్తారు. పెళ్ళిలో వధూవరులు అగ్ని సాక్షిగా వివాహం మండపం చుట్టూ ప్రదక్షిణం చేస్తారు. మనం ఆచరించే కర్మకాండల్లోనే కాక కళల్లో ముఖ్యంగా నృత్యం చేసేటప్పుడు, కోలాటం చేసేటప్పుడు వలయాకారంగా తిరుగుతూ చేయడం వలన చూపరులకు ఆకర్షణీయంగా ఉంటుంది.

ఈ విధంగా కలంకారీ చిత్రాల్లో రంగుల్లో వివిధ రకాల పరిమాణాల్లో మనల్ని ఆకట్టుకునే ఈ వలయాలు సమాజానికి, వ్యక్తికి, అతని మానసికస్థితికి, మంచి చెడుకు, అందానికి, అన్నిటికి సంకేతాలు. మన సంస్కృతిని వివరించే వాహికలు.

## రూపాలు

బాహ్యరూపం గుణాల్ని వివేచించడానికి ఎలా ఆధారమవుతుందో అదేవిధంగా కలంకారీ చిత్రాల్లోని రూపాలుగా ఏనుగులు, చిలకలు, హంసలు, నెమళ్ళు ఇంకా గొల్లభామలు, కలశాలు, భారత, రామాయణ ఘట్టాలు మన సంస్కృతిని వివరించేవిగా ఉంటాయి.

ముఖ్యంగా ఏనుగు అంబారీల్ని దుస్తుల అంచుల్లో వేస్తారు. ఇక్కడ ఏనుగు మిగతా జంతువుల కన్నా పెద్దదిగా ఉండటం వల్ల ఒక ఠీవితో అందాన్ని పెంచుతుంది. ఏనుగు మన సంస్కృతిలో అత్యంత సన్నిహితంగా ఇమిడిన జంతువు. ఆపుకోలేని సంతోషం కలిగితే "ఏనుగు అంబారీ" ఎక్కినట్లుందంటాం. విఘ్నేశ్వరుడి తల ఏనుగు తల. ఇది విజ్ఞానానికి ప్రతీక. మన కవులు స్త్రీ సౌందర్య వర్ణనకు ఏనుగును పోలికగా గ్రహిస్తారు. సైన్యంలో రథాల తర్వాత ఉండేవి గజాలే. ఇంద్రుని వాహనం ఐరావతం. క్షీరసాగర మథనంలో లక్ష్మీదేవితో పాటు ఏనుగు ఉద్భవిస్తుంది. కృష్ణదేవరాయల నాటి కవుల్ని అష్టదిగ్గజాలతో పోలుస్తాం. ఏనుగు అందానికి, పవిత్రతకి, తెలివితేటలకి సంకేతం కనుకనే కలంకారీ చిత్రాల్లో ఇది ప్రధానమైన మూలాంశంగా రూపుదిద్దుకుంది.

ఇంకా కలంకారీ చిత్రాల్లో మనల్ని ఆకట్టుకునేవి చిలుకలు. ఇవి మిగతా పక్షుల కన్నా విలక్షణమైనవి. కవుల సాహిత్యంలో చిలుక రాయబారానికి ఎంతో ప్రాధాన్యం ఉంది. చిలుక అందానికి, పచ్చదనానికి ప్రతీక. చారిత్రికంగా పరిశీలిస్తే రాజులు అంతఃపురాల్లో చిలుకల్ని పెంచేవారని తెలుస్తుంది. మనం "చిలుక జోస్యం" కూడా చెప్పించుకుంటాం. ఇలా రూపం, లావణ్యం, నిజాయితి చిలుక లక్షణాలు.

చిలుకతోపాటు హంసల్ని కూడా అద్దకాల అంచుల్లో చిత్రిస్తారు. మన కావ్యాల్లో రాయబారాన్ని నెరిపేవి ఈ హంసలే. బ్రహ్మ వాహనం హంస. ఇది స్వచ్ఛతకు ప్రతీక. నెమళ్ళు కూడా హంసల్లాగా అందంగా ఉండటం వలన వాటిని కూడా దుప్పటి అంచుల్లో, మధ్యలో ఎక్కువగా వేస్తారు. కృష్ణుని అందం నెమలి మూలానే ఇనుమడించింది. చెంచులు నెమలిని కుల దేవతగా ఆరాధిస్తారు. చారిత్రికంగా షాజహాను కాలంలో నెమలి సింహాసనానికి విలువ ఎక్కువ. ఇలా ఇది కూడా కలంకారీ నమూనాగా మిగిలింది.

కేవలం రేఖలుగా పక్షులుగా జంతువులుగానే కాక కలంకారీ చిత్రాలు మన సాంఘికమైన ఆచారాల్ని తెలుపుతాయి. కొన్ని దుస్తుల్లో మధ్యగా చిత్రింపబడిన "కలశం" మనం పెద్ద వారికిచ్చే సత్కారాన్ని సూచిస్తుంది. ఇది పూజా సంబంధ విషయం.

ఇంకా ఇందులో చిత్రింపబడిన పూలు, లతలు, దీపాల్లాంటి డిజైన్లు మన సంప్రదాయాల్నే గాక పర్షియన్ సంప్రదాయాల్ని చిత్రాల్లో వివరించేవిగా ఉంటాయి.

కలంకారీ అద్దకాలు అందంగా ఉండటానికి కావలసినవి రంగులు. ఈ రంగులకు ఈ అద్దకాలలో ప్రాముఖ్యం ఎక్కువ. చిత్రాల్లోని రంగుల కలయిక అందానికే కాక ఆచార సంప్రదాయాల్ని వివరిస్తుంది. కలంకారీలో వాడే ప్రధానమైన రంగులు నాలుగు. నలుపు, ఎరుపు, నీలం, పసుపు. భిన్నత్వం వలన, ముదురు రంగులవడం వలన ఇవి అద్దకాల్లో ఎంతో శోభాయమానంగా ఉంటాయి.

మనదేశంలో రంగులకు అధిక ప్రాధాన్యం ఇవ్వబడింది. ఒక్కొక్క దిక్కు ఒక్కొక్క రంగును సూచిస్తుంది.

తూర్పు తెలుపును, ఉత్తరం పసుపుని, పశ్చిమం నీలాన్ని, దక్షిణం ఎరుపుని తెలియజేస్తుంది. కొన్ని రంగులు జంతువులను, పక్షుల్ని, దేవతల్ని సూచిస్తాయి. మనదేశంలో నలుపు, ఎరుపు, పసుపులను దుష్టశక్తులను అరికట్టే రంగులుగా పరిగణిస్తారు.

ఈ విధంగా కలంకారీ చిత్రాల్లోని రేఖలు, రూపాలు, రంగులు మన జీవితానికి సంబంధించిన అనేక అంశాల్ని వెల్లడి చేస్తూ, దేశ విదేశీయులనందరినీ ఆకర్షిస్తూ మన వారి ప్రత్యేకతను చాటి చెప్తున్నాయి.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. "కలంకారీ" అర్థాన్ని వివరించి ఈ కళ ఏ ప్రాంతానికి చెందినదో తెలపండి?
2. కలంకారీ రంగులను వేటితో తయారుచేస్తారు?
3. కలంకారీ చిత్రాల్లో చిత్రించే గీతలకు గల ప్రాధాన్యతను వివరించండి.
4. కలంకారీ చిత్రాల్లో చిత్రించే వివిధ జంతువులు, పక్షుల గురించి క్లుప్తంగా వివరించండి.
5. కలంకారీ అద్దకాల్లో ఏ ఏ రంగులను వాడతారు?

www.Padasalai.Net

సూక్తి
పుట్టుకతోనే పూలవనం కాదు జీవితం
ప్రతి మొక్క నువ్వే నాటాలి
అందమైన వనంలా మలచుకోవాలి.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

విభాగం 6

# 6.4. సమాసాలు

"సమర్థంబగు పదంబులేక పదంబగుట సమాసమునాఁబడు" అనగా అనేక పదాలు కలసి ఒక పదమై అర్థాన్ని బోధించడాన్ని సమాసమని అంటారు. మాటల కుదింపునే సమాసమని స్థూలంగా నిర్వచించవచ్చు.

**విగ్రహవాక్యం:** సమాసంలో లోపించిన విభక్తి ప్రత్యయాలను చేర్చి చెప్పేది విగ్రహవాక్యం. ఇది సమాసాన్ని గుర్తించడానికి ఉపకరిస్తుంది.

ఉదా॥ రాజభటుడు

పై పదం ఏ సమాసానికి చెందిందో మామూలుగా చదివినప్పుడు తెలియదు. దానిని "రాజు యొక్క భటుడు" అని రాస్తే స్పష్టంగా తెలుస్తుంది. అలా చేయడానికి ఉపయోగపడుతుంది 'యొక్క' అనేది. ఈ "యొక్క" అనే ప్రత్యయం "షష్ఠీవిభక్తి"లోనిది. దీనిని బట్టి **"రాజభటుడు"** అనేది షష్ఠీ తత్పురుష సమాసానికి చెందినదని తెలుసుకోవచ్చు. ఇలా తెలుసుకోవడానికి ఉపయోగపడేదే విగ్రహవాక్యం.

భాషను బట్టి సాంస్కృతికం, ఆచ్ఛికం, మిశ్రమం అని సమాసాలు మూడు విధాలు.

**1. సాంస్కృతిక:** సంస్కృత పదాలకు సంబంధించిన సమాసం, సాంస్కృతికం. ఇది సిద్ధ, సాధ్యమని రెండు విధాలు.

**అ) సిద్ధం:** కేవలం సంస్కృత పదాలతో మాత్రమే ఏర్పడిన సమాసం.

ఉదా॥ రాజాజ్ఞ, లక్ష్మీవల్లభుడు, తటాకోదకం.

**ఆ) సాధ్యం:** కేవలం సంస్కృత పదాలు కాక సంస్కృత సమాలైన పదాలతో ఏర్పడిన సమాసం.

ఉదా॥ రాముని బాణం, తటాకంబునుదకంబు.

**2. ఆచ్ఛికం:** అచ్చ తెలుగు పదాలకు సంబంధించిన సమాసం ఆచ్ఛికం.

ఉదా॥ తేనియానతి, చెఱువునీరు.

**3. మిశ్రమం:** సంస్కృత సమాసాలైన పదాలు, ఆచ్ఛిక పదాలు కలిసిన సమాసం మిశ్రమం.

ఉదా॥ వర్గపు పోరాటం, అనేకమారులు, అల్పవుదండు.

**అర్థాన్ని బట్టి సమాసాలు 6 విధాలు**

1. తత్పురుష సమాసం
2. కర్మధారయ సమాసం
3. ద్విగు సమాసం
4. ద్వంద్వసమాసం
5. బహువ్రీహి సమాసం
6. అవ్యయీభావ సమాసం

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com



www.Padasalai.Net

**1. తత్పురుష సమాసం:** విభక్తి ప్రత్యయాలను విగ్రహవాక్యంలో ఉపయోగించే సమాసాలు "తత్పురుష సమాసాలు". తత్పురుష సమాసంలో రెండవ పదం యొక్క అర్థం ప్రధానంగా ఉంటుంది. మొదటిమాట చివర ఉన్న విభక్తి ప్రత్యయం సమాసమైనపుడు లోపిస్తుంది. పూర్వపదం చివర ఉండే విభక్తిని బట్టి తత్పురుష సమాసాలు 8 విధాలు.

**I. ప్రథమా తత్పురుష సమాసం :** దీనిలో మొదటి పదం ప్రథమా విభక్తి ఉంటుంది. సమాసం చేసినపుడు లోపిస్తుంది.

ఉదా॥ 1. అర్ధరాత్రి – రాత్రి యొక్క అర్ధభాగం.

2. పూర్వకాలం – కాలం యొక్క పూర్వభాగం

**II. ద్వితీయా తత్పురుష సమాసం:** ఇందులో మొదటి పదం చివర **"నిన్– నున్ – లన్ – కూర్చి – గురించి"** అనే ప్రత్యయాలలో ఒకటి ఉండి సమాసం చేసినపుడు లోపించును.

ఉదా॥ 1. కృష్ణాశ్రితుడు – కృష్ణుని ఆశ్రయించినవాడు.

2. నెలతాల్పు – నెలను తాల్చినవాడు .

**III. తృతీయా తత్పురుష సమాసం:** ఇందులో మొదటి పదం చివర **"చేతన్ – చేన్ – తోడన్ – తోన్"** అను ప్రత్యయాలలో ఒకటి ఉండి సమాసం చేసినప్పుడు లోపించును.

ఉదా॥ 1. విద్యాహీనుడు – విద్య చేత హీనుడు

2. ఆత్మసముడు – ఆత్మతో సముడు

**IV. చతుర్థీ తత్పురుష సమాసం:** ఇందులో మొదటి పదం చివర **"కొరకు – కై"** అను ప్రత్యయాలలో ఒకటి ఉండి సమాసం చేసినపుడు లోపించును.

ఉదా॥ 1. హోమధేనువు – హోమం కొరకు ధేనువు.

2. శివపూజ – శివుని కొరకు పూజ

**V. పంచమీ తత్పురుష సమాసం:** ఇందులో మొదట పదం చివర **"వలన – కంటే – పట్టి"** అను ప్రత్యయాలలో ఒకటి ఉండి సమాసం చేసినపుడు లోపించును.

ఉదా॥ 1. కోపావేశం – కోపం వలన ఆవేశం

2. ప్రాణాధికుడు – ప్రాణం కంటే అధికుడు

**VI. షష్ఠీతత్పురుష సమాసం:** ఇందులో మొదటి పదం చివర **"కిన్ – కున్ – యొక్క– లోన్ లోపల"** అను ప్రత్యయాలలో ఒకటి ఉండి సమాసం చేసినపుడు లోపించును.

ఉదా॥ 1. రాజపుత్రుడు – రాజు యొక్క పుత్రుడు

2. గాలితరంగాలు – గాలి యొక్క తరంగాలు

3. మునిశ్రేష్ఠుడు – మునులలో శ్రేష్ఠుడు

**VII. సప్తమీ తత్పురుష సమాసం:** ఇందులో మొదటి పదం చివర **"అందు – న"** అను ప్రత్యయాలలో ఒకటి ఉండి సమాసం చేసినపుడు లోపించును.

ఉదా॥ 1. శిరోరత్నం – శిరస్సు నందలి రత్నం

2. మాటనేర్పరి – మాటలయందు నేర్పరి

**VII. నఞ్ తత్పురుష సమాసం:** 'అ'కార, 'న'కారాలు పూర్వమందుండి వ్యతిరేకార్థాన్ని తెలిపే సమాసం. ఈ నకారానికి హల్లు పరమయితే 'అ' కారంగాను అచ్చు పరమైనచో 'అన్' గాను మారుతుంది.

ఉదా॥ అసాధ్యం – సాధ్యం కానిది

అనంతం – అంతం లేనిది

## 2. కర్మధారయ సమాసం

విశేషణానికీ, నామవాచకానికీ (విశేష్యానికి) జరిగే సమాసం.

**అ. విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం:** ఇందులో మొదటి పదం విశేషణంగాను, రెండవ పదం విశేష్యంగాను ఉంటుంది.

ఉదా॥ 1. తెల్లనివెన్నెల – తెల్లనైన వెన్నెల

2. దీనగాథ – దీనమైన గాథ

3. మృదు స్వభావం – మృదువైన స్వభావం

**ఆ. విశేషణ ఉత్తర పద కర్మధారయ సమాసం:** ఇందులో మొదటి పదం విశేష్యంగాను, రెండవ పదం విశేషణంగాను ఉంటుంది.

ఉదా॥ 1. రాజోత్తముడు – రాజులలో ఉత్తముడు

2. కపోత వృద్ధం – వృద్ధమైన కపోతం

**ఇ. విశేషణోభయ పద కర్మధారయ సమాసం:** ఇందులో పూర్వోత్తర పదాలు రెండూ విశేషణాలుగా ఉంటాయి.

ఉదా॥ 1. శీతోష్ణం – శీతలమైనది, ఉష్ణమైనది

2. ధీరోదాత్తుడు – ధీరుడు, ఉదాత్తుడు అయినవాడు

**ఈ. సంభావనా పూర్వపద కర్మధారయ సమాసం:** ఇందులో మొదటి పదం సంజ్ఞావాచక విశేషణంగాను, రెండవ పదం జాతినామ వాచకంగాను ఉంటుంది.

ఉదా॥ 1. మధురానగరం – మధుర అను పేరు గల నగరం

2. శింశుపావృక్షం – శింశుప అను పేరు గల వృక్షం

www.Padasalai.Net

**3. ద్విగు సమాసం:** "సంఖ్యాపదం పూర్వమందుగల సమాసం". ఇందులో మొదటి పదం సంఖ్యావాచక విశేషణంగా, రెండవ పదం విశేష్యంగా ఉంటుంది.

ఉదా॥ 1. సప్తసాగరములు – ఏడు సంఖ్య గల సాగరములు

2. నవరత్నాలు – తొమ్మిది సంఖ్యగల రత్నాలు

**4. ద్వంద్వ సమాసం:** "ఉభయ పద ప్రధానం ద్వంద్వం." అనగా రెండు పదాల యొక్క అర్థం ప్రధానంగా కలది.

ఉదా॥ 1. అన్నదమ్ములు – అన్నయును, తమ్ముడును

2. కష్టసుఖములు – కష్టమును, సుఖమును

**5. బహుపద ద్వంద్వం:** ఇందు రెండు పదాల కంటే ఎక్కువ పదాల అర్థం ప్రధానంగా ఉంటాయి.

ఉదా॥ 1. గంగయమునసరస్వతి – గంగయును, యమునయును, సరస్వతియును

2. రామలక్ష్మణభరతశత్రుఘ్నులు – రాముడును, లక్ష్మణుడును, భరతడును, శత్రుఘ్నుడును.

**6. బహువ్రీహి సమాసం:** "అన్యపదార్థ ప్రధానం బహువ్రీహి." సమాస పదంలోని అర్థంగాక, ఇతర భిన్నమైన అర్థం ప్రధానమైతే దానిని బహువ్రీహి సమాసం అంటారు. బహువ్రీహిలో విగ్రహవాక్యం చెప్పుకునేటపుడు 'కలది, కలవాడు' అనే పదాలు విగ్రహ వాక్యం చివరన వస్తాయి.

ఉదా॥ ముక్కంటి – మూడు కన్నులు కలవాడు (శివుడు)

చతుర్ముఖుడు – నాలుగు ముఖములు కలవాడు (బ్రహ్మ)

**2. అవ్యయీభావ సమాసం:** "పూర్వ పదార్థ ప్రధానం". లింగ, విభక్తి, వచన, శూన్యమైన అవ్యయం పూర్వపదంగా ఉంటుంది.

ఉదా॥ ఉపవనం – వనానికి సమీపంలో

యథాశక్తి – శక్తి ఎంతో అంత (శక్తిననుసరించి)

www.Padasalai.Net

పద్యభాగం

విభాగం 7

# 7.1. అజంతా శిల్పి

– ఉందేల మాలకొండా రెడ్డి

## అభ్యసన లక్ష్యాలు

- భారతీయ శిల్ప కళపై అవగాహన కలిగించడం.
- అజంతా శిల్పాలు, చిత్రాలపై విజ్ఞానాన్ని పెంపొందించడం.

### కవి పరిచయం

ఉందేల మాలకొండా రెడ్డి ప్రముఖ కవి, ఇంజనీరు, ఈయన 1932 ఆగష్టు 23న ప్రకాశం జిల్లా ఇనిమెట్ల గ్రామంలో జన్మించారు. చెన్నై గిండీలోని ఇంజనీరింగు కళాశాలలో ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తి చేశారు. బ్రిటన్‌లోని ఎడిన్‌బరో విశ్వవిద్యాలయం నుండి ఇంజనీరింగులో డాక్టరేట్ పొందారు. చిన్న తనం నుండే కవిత్వం రాసే అలవాటున్న మాలకొండా రెడ్డి "దైవానికి మతంలేదు, నేతాజీ, వివేకానందుడు, సత్యం శివం సుందరం" వంటి పలు రచనలు రచించారు. వీరికి "కవికిరీటి, బాల సరస్వతి, విద్యాభూషణ్" లాంటి బిరుదులు కలవు.

### పాఠ్యభాగ సందర్భం

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన అజంతా గుహలు మహారాష్ట్రలో ఉన్నాయి. అజంతా శిల్పాలు, చిత్రాలు భారతీయ కళావేత్తల దృష్టినేగాక, ప్రపంచ కళాహృదయుల దృష్టిని కూడా ఆకర్షించి ప్రశంసలందుకొన్నవి. కళాపిపాస కలిగిన ప్రతివ్యక్తి అజంతా శిల్ప కళాక్షేత్రాన్ని సందర్శించి జన్మసాఫల్యం చేసుకుంటారు. ఈ అజంతా శిల్ప సౌందర్యాన్ని మన కళ్ళకు కట్టినట్లుగా కవి ఎంతో రమణీయంగా చిత్రించారు.

1. ఓ అజంతా దివ్య శిల్పీ!
ఓ మహోన్నత విశ్వ శిల్పీ!

సృష్టిలో సౌందర్యమంతా
చిత్తమందలి రాగమంతా
మూగ బొమ్మల భంగిమలలో
సోగ కన్నుల యొప్పిదములో
కుప్పవోసిన నీదు రంగుల కుంచెనేమందూ?

2. రంగులా అవి కావు గీర్వా
ణాంగనల జవ్వనపు పొంగులు
ఇలకు డిగ్గి ద్రవించి నిల్చిన
యింద్ర చాప వినూత్న భంగులు
ఊల చెక్కిళులందు ఏగతి రంగరించితివో?



3. నీవు మెట్టిన కొండలన్నీ
నిద్ర మేల్కొని లేచి చూచెను
నీవు తాకిన ముదిమి బండలు
నిండు జవ్వనమున హసించెను
జడములకు గిలిగింత పెట్టెదు – జాణవీవౌరా!

4. నిష్ఠురాశ్మము చేతగొని, నవ
నీతమట్టుల సాగదీసితి
పూవుగా – పూవు బోణిగా, విరి
తీవగా కల్పించి చూపితి,
వీ అపూర్వ మహేంద్ర జాలము నెచట నేర్చితివీ?

5. కటికి ఊలను జీల్చి అచ్చర
కలికిమిన్నల వెలికి దీసిన
ప్రతిమలను కులికించి, అభినయ
గతులు నేర్పిన నీదు పోగర
మంత్రదండము కానిచో ఆ మహిమ లెక్కడివీ?



6. ఉలిని కవ్వము చేసి యీ గిరి
తల మహాంబుధి నీవు చిలుకగ
శిలలె అలలై అప్సరసలను
శీర్షములపై మోసి తెచ్చెను
నవకళామృత ముద్భవించెను భువనభోగ్యమ్మై!

7. ఎందు చూచిన బుద్ధ దేవుని
మందహాసమె గోచరించును
ఎచట పిలిచిన కరుణదేవుని
హృదయవీణయె బదులుపలుకును
శిలలు కావివి, శాక్యమౌని సజీవరూపములే!

8. ముకుళితాక్షుండైన బుద్ధుని
భ్రూలతలె గిరిరూపు దాల్చెను
కరుణ దేవుని హృదయమే యిటు
కరగి సెలయేరై స్రవించెను
ప్రకృతి కాదిది, బోధిసత్త్వుని పరమరూపమ్మే!

9. గతశతాబ్దుల కళారోచులు
కన్నులకు మిఱుమిట్లు గొల్పెను
నడలకందని ఊహలేవో
ఎడదలో పరవళ్లు త్రొక్కెను
నీ అజంతా గుహల ముందట – నిలుచుకొన్నంత

10. ఎపుడు తొలిచిన శిలాగుహలివి
ఎపుడు మొలిచిన కళాలతలివి
ఇప్పుడే ఉలిమొనలు కదలిన
చప్పుడులు విన్పించునేలా!
ఇపుడె పూచిన యట్లు వాసన లెగయగానేలా!



**మీకు తెలుసా?**

- "అమరశిల్పి జక్కన ప్రఖ్యాతిగాంచిన శిల్పి".
- తమిళనాడులో పల్లవుల కాలంలో శిల్పకళ అభివృద్ధి చెందింది.
- ప్రఖ్యాతిగాంచిన 'మోనాలిసా' చిత్రాన్ని లియోనార్డోడావిన్సీ గీశారు.

**ఆలోచించండి – చెప్పండి**

- ఆంధ్రుల శిల్పకళకు నిదర్శనంగా ఉన్న శిల్పాలేవి?
- అజంతా, ఎల్లోరా గుహలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?

**భావాలు**

1. ఈ అజంతా కొండ గుహలలో ఇంతటి అపురూపమైన అందాలను సృష్టించిన ఓ దివ్యశిల్పీ! ఈ విశాలవిశ్వంలో ఉన్న శిల్పులందరికన్న మహోన్నతుడవైన ఓ మహాశిల్పీ! నీకు ఇవే నా అభినందనలు, ఇవే నా జోహార్లు! నీవు నీ చేతి కుంచెతో ఈ గుహల లోపల రాతి గోడల మీద రంగురంగుల బొమ్మలను గీశావు. అవి మౌన చిత్రాలు (మూగ బొమ్మలు) మాట్లడలేవు. అయినా ఆ బొమ్మల భంగిమలలో వాటి అందమైన కనుచూపులలో సృష్టిలో ఉన్న సౌందర్యాన్ని, మనసులోని అనురాగాన్ని తెచ్చి రాశి పోశావు. అలాంటి నీ చేతినీ, నీ చేతి కుంచెను నేను ఏమని ప్రశంసించగలను? ఎంతని పొగడగలను?

2. చిత్ర విచిత్రమైన ఓ చిత్రలేఖకుడా! ఈ బొమ్మలకు నీవు అద్దినవన్నీ మామూలు రంగులా? కావు. అవి దేవకాంతల యౌవనపు పొంగులు! ఎక్కడో ఆకాశంలో విరిసే ఇంద్రధనుస్సు ఈ నేల మీదికి దిగి వచ్చినప్పుడు అందులోని ఏడు రంగులూ కరిగి ప్రవహిస్తే, ఒడుపుగా ఆ రంగుల్ని పట్టుకొని నీవు ఈ రాళ్ల చెక్కిళ్ళలో ఎంత అందంగా రంగరించావో కదా!

3. నీవు పాదం మోపితే చాలు, నిద్రించే కొండలన్నీ ఒక్కసారిగా మేల్కొని లేచి చూస్తాయి. నీవు నీ చేతితో ఒక్కసారి అలా తాకితే చాలు యుగాలనాటి ఈ ముదుసలి బండలు సైతం నిండు యవ్వనంతో చిరునవ్వులు చిందిస్తాయి. అంటే నీవు సృష్టిలోని జడ పదార్థాలకు (చలనము లేని వాటికి) కూడా చక్కిలిగింతలు పెట్టగలిగిన నేర్పరివి!

www.Padasalai.Net

4. కఠినమైన బండరాళ్లను నీ చేతుల్లోకి తీసుకొని మృదువైన వెన్నలాగా సాగదీశావు. పువ్వుగా, పూలగొత్తుగా, పూల తీగగా మలిచావు. అపూర్వమైన ఈ విద్యని – ఇంద్రజాలాన్ని నీవెక్కడ నేర్చుకున్నావో చెప్పవయ్యా!
5. కొండలలోని ఈ గండశిలలను చీల్చి అందులోంచి అప్సరస కాంతలను బయటకు తీసినట్టుగా అందమైన శిల్పాలను చెక్కుతున్నావు. వాటికి రకరకాల నాట్యరీతులు, అభినయాలు నేర్పుతున్నావు. అంటే నీ చేతిలోని ఆ బంగారు ఉలి ఏదో మంత్రదండం కాబోలు! లేకుంటే ఇన్ని మహిమలు నీకు ఎక్కడి నుంచి వస్తాయి?
6. నీవు నీ చేతిలోని ఉలినే కవ్వంగా చేసుకొని ఈ కొండ అనే మహాసముద్రాన్ని చిలికావు. అప్పుడు ఆ చుట్టూ చెదిరిపడిన శిలలే అలలై అప్సరసలను తమ తల మీద మోసి తెచ్చాయి. దాని ఫలితంగా అందులోంచి మొత్తం ఈ ప్రపంచమంతా ఆస్వాదించదగిన ఒక సరికొత్త చిత్ర 'కళామృతం' పుట్టింది.
7. ఇక్కడ ఈ నీ చిత్రాలలో ఎటువైపు చూసినా ఆ బుద్ధ భగవానుని చిరునవ్వే కనిపిస్తుంది. ఎక్కడ నిలబడి పిలిచినా ఆ కారుణ్యమూర్తి హృదయ వీణే బదులు పలుకుతుంది. అంటే ఇవి కేవలం శిలలు మాత్రమే కావు – జీవమున్న బుద్ధుని ప్రతిరూపాలు!
8. సగం మూసిన కన్నులతో ధ్యానముద్రలో ఉన్న బుద్ధ భగవానుని తీగల్లాంటి ఆ కనుబొమ్మలే కొండల రూపాన్ని ధరించింది. కరుణ నిండిన ఆయన హృదయమే కరిగి నీరై సెలయేరై ప్రవహిస్తూ ఉంది. అలాగే చుట్టూ ఉన్న ఈ పచ్చని ప్రకృతి కేవలం ప్రకృతి మాత్రం కాదు. ఇది ఆ బుద్ధుని దివ్యమంగళ రూపమే!
9. ఈ అజంతా గుహల ముందర నిలబడి ఇలా చూస్తూ ఉంటే గత శతాబ్దాల కళాకాంతులు నా కళ్లకు మిరుమిట్లు గొల్పుతున్నాయి. నడకలకు అందని ఏవో ఊహలు నా హృదయంలో పరుగులు తీస్తున్నాయి.
10. అంతేకాదు! ఇక్కడ మరో విశేషం! ఈ రాతి గుహలను ఏ శిల్పులు ఎప్పుడు తొలిచారో! ఈ కళల తీగెలు ఎపుడు మొలిచాయో! అయినా ఆ శిల్పులు వీటిని ఇప్పుడే ఉలిమొనలతో చెక్కుతున్నట్టుగా, ఆ శబ్దం ఎలా వినబడుతుందో వినండి. ఆ కళాలతల్లో పుష్పాలు ఇప్పుడే విరబూస్తున్నట్టుగా ఈ పరిమళాలు అంతటా ఎలా వ్యాపిస్తున్నాయో! ఆశ్చర్యం! ఎంత ఆలోచించినా ఇది మన ఊహకందని విషయం.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| చిత్తం | = | మనస్సు |
| కుంచె | = | చిత్రాలకు రంగు వేయడానికి ఉపయోగించే ఉపకరణం |
| గీర్వాణాంగనలు | = | దేవతాస్త్రీలు |
| జడం | = | అచేతనం |
| ఇల | = | భూమి |
| ప్రతిమ | = | బొమ్మ |
| అంబుధి | = | సముద్రం |
| శీర్షం | = | తల |

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

| | | |
|---|---|---|
| నిష్ఠురాశ్మం | = | కఠినమైన రాయి |
| నవనీతం | = | వెన్న |
| మందహాసం | = | చిరునవ్వు |
| ఉద్భవించు | = | పుట్టు |
| శాక్యమౌని | = | శాక్య వంశంలో జన్మించిన ముని |
| లత | = | తీగ |
| మిఱుమిట్లు గొల్పె | = | కన్నులు చెదిరిపోయే విధంగా |
| ఉలి | = | రాళ్లు తొలుచు, మలుచు సాధనం |
| శతాబ్దం | = | వంద యేళ్లు |

## పర్యాయ పదాలు

1. కొండ – నగం, అద్రి, పర్వతం
2. హాసం – నవ్వు, హాస్యం, నగవు
3. అంబుధి – సముద్రం, సాగరం, పయోధి
4. తల – శిరస్సు, మస్తకం, ఉత్తమాంగం

## నానార్థాలు

1. ఉలి – అల్పం, సేనం, సాధన విశేషం
2. లత – కస్తూరి, కొమ్మ, చీమ
3. కళ – అందం, ధ్వని, అజీర్ణం

## ప్రకృతి – వికృతి

1. హృదయం – ఎద
2. సముద్రం – సంద్రం
3. నిద్ర – నిద్దుర
4. యవ్వనం – జవ్వనం

## సంధులు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1. మహోన్నత | = | మహా | + | ఉన్నత | – | గుణసంధి |
| 2. చిత్తమందలి | = | చిత్తము | + | అందలి | – | ఉకారసంధి |
| 3. నిష్ఠురాశ్మం | = | నిష్ఠుర | + | అశ్మం | – | సవర్ణదీర్ఘసంధి |
| 4. మహిమలెక్కడివి | = | మహిమలు | + | ఎక్కడివి | – | ఉకారసంధి |

## సమాసాలు

1. దివ్యశిల్పి - దివ్యమైన శిల్ప - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
2. ముకుళితాక్షుడు - ముకుళితమైన కన్నులు కలవాడు - బహువ్రీహి సమాసం
4. ఉలిమొనలు - ఉలి యొక్క మొనలు - షష్ఠీ తత్పురుష సమాసం
5. హృదయ వీణ - హృదయమనెడి వీణ - రూపక సమాసం
6. శిలా గుహలు - శిలయందలి గుహలు - సప్తమీ తత్పురుష సమాసం
7. కళాలతలు - కళ అనెడి లతలు - రూపక సమాసం

## ప్రశ్నలు

1. అజంతా శిల్ప సౌందర్యాన్ని రాయండి?
2. చిత్రలేఖకుడి కుంచె సృష్టించిన చిత్రాలెటువంటివి?
3. శిల్పి గొప్పతనాన్ని తెలపండి.
4. అజంతా గుహలలో ఉన్న బుద్ధుని చిత్రాలను వర్ణించండి.
5. శిల్పి పాదం మోపితే శిలలు ఏమవుతాయి?
6. కవి మనోభావనలో అజంతా గుహల సౌందర్యం ఎటువంటిది?

## విద్యార్థులకు సూచన

1. మీ చుట్టుప్రక్కల ప్రాంతాలలో అందుబాటులో ఉన్న శిల్పాలను చూడండి.
2. సామాజిక మాధ్యమం ద్వారా అజంతా, ఎల్లోరా శిల్పాల చిత్రాలను సేకరించండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. వివిధ రకాల శిల్పకళ గూర్చి విద్యార్థులకు పరిచయం చేయండి.
2. మహాబలిపురం, మధురై, తంజావూరు మొదలైన ప్రాంతాలకు విద్యార్థులను తీసుకెళ్ళండి.

## ప్రణాళికా పని

1. శిలలపై శిల్పాలు చెక్కినారు - పాటను వినండి, ఆ దేవాలయాల చిత్రాలను సేకరించండి.
2. "అమరావతి నగరాన అపురూప శిల్పాలు" - ఈ విషయంపై బృందంగా ఏర్పడి చర్చించండి.

సూక్తి సౌందర్యం, సత్యం - వీటి రసవత్సమ్మేళనమే కళ - ఠాగూర్.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

గద్యభాగం

విభాగం 7

# 7.2. తెలుగు జానపద గేయాలు

- ఆచార్య బిరుదురాజు రామరాజు

## అభ్యసన లక్ష్యాలు

- తెలుగు జానపద సాహిత్యం గొప్పతనాన్ని తెలుసుకోవడం.
- తెలుగులో ఎన్ని రకాల జానపద గేయాలున్నాయో తెలుసుకోవడం.
- జానపద సాహిత్యం శిష్టసాహిత్యానికి మూలమని గుర్తించడం.

## కవి పరిచయం

తెలుగు జానపద సాహిత్యమనగానే మనకు గుర్తుకువచ్చేవారు ఆచార్య బిరుదురాజు రామరాజు. వరంగల్ జిల్లా దేవునూరు గ్రామంలో ఈయన జన్మించారు. కవి, పరిశోధకులు, అనువాద రచయిత, సంపాదకులుగా వీరు ప్రసిద్ధులు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులుగా, డీన్‌గా పనిచేశారు.

"తెలుగు జానపద గేయ సాహిత్యం" ఈయన పరిశోధనా గ్రంథం. చరిత్రకెక్కని చరితార్థులు, ఆంధ్రయోగులు, మరుగునపడిన మాణిక్యాలు, ఉర్దూ – తెలుగు నిఘంటువు, తెలుగు జానపద రామాయణం, తెలంగాణ పల్లెపాటలు, తెలంగాణ పిల్లలపాటలు మొదలైనవి ఈయన ఇతర రచనలు.

ఇతర భాషలలోని జానపద గేయాలలాగే తెలుగు జానపద గేయాలు కూడా విలక్షణమైన సాహిత్య సాంస్కృతిక విలువలను సంతరించుకున్నాయి. ప్రజల నోటి నుండి అప్రయత్నంగా వెలువడిన ఈ గేయాలలో చక్కటి శిల్పం కానవస్తుంది. ఈ గేయ సంపదను భద్రపరచి, విశ్లేషించి, పరిశీలించడం ఎంతైనా అవసరం. తెలుగు భాషా సంస్కృతుల చరిత్ర ఎంత ప్రాచీనమైందో తెలుగు జానపద గేయ చరిత్ర కూడా అంత ప్రాచీనమైంది. ఈ జాతీయ కవిత ప్రజలకు అత్యంత సన్నిహితం కావడం చేత తెలుగులోని శిష్ట సాహిత్యం కంటే జానపదగేయాలే తెలుగువారి సంస్కృతికి ఉత్తమ దర్పణంగా ఉన్నాయి.

వాస్తవానికి జానపదగేయాలు శక్తిని, చైతన్య స్ఫూర్తిని తెలుగు ప్రజల జీవన స్రవంతి నుండే పరిగ్రహించాయి. అందువల్ల మతపరమైన ఉద్యమాలు, వీరకృత్యాలు, మహాపురుషుల గాథలు, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, విశ్వాసాలు, వినోద సాధనాలు, సౌందర్యం, సంపద, విషాద వృత్తాంతాలు. ఒక్క మాటలో చెప్పాలంటే తెలుగు ప్రజల జీవితం యావత్తూ జానపద గేయాలలో మధుర మంజుల శృతిలో ప్రతిధ్వనిస్తుంది. తెలుగువారి దైనందిన జీవితంలో కవితా సౌరభం గుభాళిస్తుంది. మనోల్లాసానికి, ఆనందానికి మాత్రమే కాక ఈ గేయాలను పడవ నడిపేవారు, కుప్పనూర్చేవారు, పొలం దున్నేవారు, బరువులు మోసేవారు,

కాయకష్టం చేసే ఇతర ప్రజలు శ్రమ పోగొట్టుకునే నిమిత్తం పాడుకుంటారు. వీటిలో సరళమైన భావాలు, ఇతివృత్తం ఉంటాయి. వీటిలోని కవితను ఆస్వాదించేందుకు కేవలం మేధస్సు కంటే మృదు హృదయం అవసరం. తెలుగు జానపద కవిత ఎంత సంపన్నమైందో ఎంత వైవిధ్యం కలదో



## పౌరాణిక గేయాలు

శిష్ట సాహిత్యంలో లాగే జానపద గేయాలకు కూడా పురాణేతిహాసాల నుండి కథావస్తువును స్వీకరించారు. రామాయణాది గ్రంథాల అనువాదాలలో మూలంలో లేని గాథలు ఎన్నో కానవస్తున్నాయి. జానపదగేయాలలో దాదాపు ప్రసిద్ధ పౌరాణిక గాథలన్నీ ఉన్నాయి. పౌరాణిక గాథలపైన మన గ్రామీణులు గొప్పభక్తి, ప్రేమాభిమానాలు చూపుతారు. పురాణాలలోని అమూల్యమైన ఉపదేశాలను విద్యావంతులు చదువుకుని అర్థం చేసుకుంటారు. కాగా పామరులు వాటిని జానపద గేయాల ద్వారా గ్రహిస్తారు. పామరులు ఈ ఉపదేశాలను అర్థం చేసుకునే విధంగా జానపద గేయాలలో పొందుపరిచారు. రామాయణ, మహాభారత, భాగవతాది పురాణాలు వారి వారి అభీష్టానుగుణంగా రూపుదాల్చాయి. శిష్ట సాహిత్యంలో లాగే ఇతర గాథల కంటే రామాయణ సంబంధమైన గేయాలే అధికంగా ఉన్నాయి.

శాంతాకల్యాణం, పుత్రకామేష్టియాగం, శ్రీరాముల ఉగ్గుపాట, రాఘవకల్యాణం, రాములవారి అలుక, సుగ్రీవవిజయం, అంగద రాయబారం లక్ష్మణమూర్ఛ, లంకాయాగం, శ్రీరామపట్టాభిషేకం,



ఊర్మిళాదేవినిద్ర తదితరాలు రామాయణంలోని కొన్ని ఘట్టాలను వివరిస్తున్నాయి. తెలుగు వారికి ముఖ్యంగా స్త్రీలకు సీతమ్మ ఆరాధ్య దేవత. సీత పుట్టుక, సీతాకళ్యాణం, సీతనత్తవారింటికంపుట, సీతసమర్త, సీతశుభగోష్టి, సీతవామనగుంటలు, సీతమ్మ అలుక, సీత అగ్నిప్రవేశం, సీతచెర, మాయలేడిపాట మున్నగునవి సీతాదేవిని గురించిన పాటలు. రామాయణం తర్వాత భారత సంబంధమైన పాటలు అధిక సంఖ్యలో ఉన్నాయి.

**ఆలోచించండి – చెప్పండి**

- జానపదగేయాలు ప్రచారానికి అత్యుత్తమ సాధనం. దీనిపై మీ అభిప్రాయం చెప్పండి.
- వీరగీతాల ధ్యేయం వేరు. ఇతర జానపద గేయాల ధ్యేయం వేరు. దీనిని వివరించండి.
- భక్తిగీతాలు కొందరికి జీవనోపాధి. ఎలాగో చెప్పండి.

## చారిత్రక గేయాలు

జానపదగేయ వాఙ్మయంలో చారిత్రక గేయాలకు విశిష్ట స్థానం ఉంది. ఇతివృత్తం, శైలి, కథా కథన విధానాలలో తక్కినవాని కంటే ఇవి భిన్నంగా ఉంటాయి. వీటిలో వీరరసం ప్రధానంగా ఉంటుంది. అందుచేత ఈ గేయాలను వీరగీతాలని వ్యవహరిస్తారు. వీరరస ప్రధానమైన సంఘటన జరిగిన వెంటనే చారిత్రక లేదా వీరగీతం ఉద్భవిస్తుంది. అటువంటి సన్నివేశాన్ని కన్నులారా చూసినప్పుడు చెవులారా విన్నప్పుడు జానపదుడు ఉద్వేగంతో దానిని గానం చేసి వినిపిస్తాడు. ఆ పాట క్రమక్రమంగా పాకిపోతుంది. ఈ విధంగా విస్తరించడంలో పాటలోని వస్తువు కాలక్రమంలో మార్పు చెందుతుంది. ఇట్టి గీతాలు ప్రతి భాషలోనూ ఉన్నాయి. వీరగీతాల ధ్యేయం వేరు, ఇతర జానపద గేయాల ధ్యేయం వేరు. వీరగీతాలు కేవలం వినోదానికి, ఉల్లాసానికి మాత్రమే కాదు. అవి వీరత్వాన్ని దేశభక్తిని ఉద్బోధించి ఉద్దీపింప చేస్తాయి. తెలుగునాడు తొలి నుండి వీరసీమగా వాసికెక్కింది. ఈ సీమలో ఎందరో వీరాధివీరులు జన్మించారు. ఇచ్చట పుట్టిన చిగురు కొమ్మైనా చేవ గలదే.

మియాసాబ్ కథ, సోమనాద్రి కథ, రామేశ్వరరావు కథ, రాణిశంకరమ్మ కథ, సలై వెంకటరెడ్డి కథ, సదాశివరెడ్డి కథ, పర్వతాల మల్లారెడ్డి కథ, సర్వాయి పాపని కథ, బిల్లూరి కొండ్రాయుని కథ, కుమార రాముని కథ, తెలంగాణాలో బహుళ ప్రచారం పొందిన వీర గీతాలు పల్నాటి వీరులకథలు, కాటమరాజు కథ, దేశింగురాజుకథ, బొబ్బిలికథ, పెద్దాపురం కోడిపందేలకథ, అల్లూరి సీతారామరాజుకథ మొదలైనవి ఆంధ్రప్రాంతమంతటా ప్రచారం పొందాయి. మహాభారత కాలం నుండి సమర్థ నీతి ప్రకారం ద్వంద్వ యుద్ధం జరిగినప్పుడు ఒక వీరునితో శత్రుదళం నుంచి ఒక్కడు మాత్రమే తలపడాలి. అలా కాక ఒక వీరునిపై పెక్కుమంది తలపడి అతనిని హతమార్చినట్లయితే ప్రజల దృష్టిలో అది వీరమరణం అవుతుంది. కాలక్రమంలో అతనిని జానపదులు దైవసమానుడుగా భావిస్తారు. అంతటితో వీరపూజ ప్రారంభమవుతుంది. హైదరాబాదు విమోచనోద్యమంలో అసువులు బాసిన వీరుల గాథలు ఆంధ్రదేశమంతటా ప్రచారంలోకి వస్తున్నాయి.

## పారమార్థిక గేయాలు

భక్తి, కర్మ, జ్ఞాన మార్గాలు అనే మూడూ మోక్షసాధనాలని భారతీయుల విశ్వాసం. ఈ మూడింటిలో భక్తి మార్గం అత్యంత సులభమైనట్టిది. తెలుగునాట వైష్ణవాది కీర్తనలు వేల సంఖ్యలో ప్రజాబాహుళ్యంలో అధిక ప్రచారం పొందాయి.

అదృష్టవశాత్తూ అతి ప్రాచీనమైన భక్తిగీతాలు కొన్ని మనకు లభ్యమవుతున్నాయి. ఈ భక్తి గీతాలు పాడుకుంటూ జంగంవారు, హరిదాసులు, తమ జీవనాన్ని సాగించుకుంటున్నారు. అదే వారి జీవనోపాధి.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

భద్రాచలరామదాసు కీర్తనలు, తూము నరసింహదాసు కీర్తనలు, పరాంకుశదాసు, ప్రకాశదాసు, వెంకటదాసు కీర్తనలు తెలుగు సీమ అంతటా వినవస్తాయి. పదములు, దరువులు, మేలుకొలుపులు, భూపాళములు, లాలిపాటలు, జోలపాటలు, మంగళహారతులు, స్తోత్రములు, తారావళులు, నామావళులు కూడ కీర్తనల కిందకే వస్తాయి.

భారతదేశం తత్వవేత్తలకు పుట్టినిల్లు. పండితులే కాక పామరులు సైతం వేదాంత సత్యాలను పాడుకుంటారు. వాటి గురించి చర్చించుకుంటారు. వీటిని 'తత్వాలు' అని అంటాం. సంఘ వ్యవస్థలోని కులభేదాలను ఎక్కువ తక్కువలను ఈ గీతాలలో ఖండించారు. వరలక్ష్మిపాట, శ్రావణ శుక్రవారపు పాట, తులసిపాట, లక్షవత్తులపాట, కామేశ్వరీపాట మొదలైనవి నోముల పాటలు. బొడ్డెమ్మ పాట, బతకమ్మపాట తెలంగాణలో బహుళ ప్రచారం పొందినట్టివి.

## స్త్రీ పాటలు

గృహజీవనంలో పురుషునికంటే స్త్రీకి ఎక్కువ ప్రాధాన్యత ఉన్నది. కాబట్టి సంసార విషయాలకు సంబంధించిన కవితకు ఆలంబనం స్త్రీలే. వీటిని స్త్రీల పాటలు అనవచ్చు. వీటిలో వాస్తవికతపాలు ఎక్కువ. శిశుజననం పురస్కరించుకొని అనేక రకాల పాటలు పాడుతారు. లాలిపాటలు, జోలపాటలు పాడి పిల్లలను నిద్రపుచ్చుతారు. తల్లి తన కుమారున్ని రాముడిగానో, కృష్ణుడిగానో, తన కుమార్తెను సీతగానో, రుక్మిణిగానో, గౌరిగానో తలచుకొని, ఈ పాటలు పాడుతూ ఆనంద తన్మయత్వం చెందుతుంది.

స్త్రీ జీవితంలో వివాహం అతి ముఖ్యమైన ఘట్టం. పెండ్లికి సంబంధించిన వివిధ ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, లాంఛనాలు, పరిహాసాలు వర్ణిస్తూ పెక్కు జానపదగేయాలు ఉద్భవించాయి. వీటిని పెండ్లి పాటలు, అని అంటారు. ఇవి కట్నాలతో ప్రారంభమై అప్పగింతలతో ముగుస్తాయి. ఈ పాటలన్నిటిలో తెలుగువారి సాంఘిక, సాంస్కృతిక జీవనం పూర్తిగా ఆవిష్కృతమవుతుంది.

**మీకు తెలుసా?**



నండూరి సుబ్బారావు, నేదునూరి గంగాధరం, నాయని సుబ్బారావు, నాయని కృష్ణకుమారి, ఆర్వీయస్. సుందరం, జీ.ఎస్.మోహన్, పేట శ్రీనివాసులు రెడ్డి మొదలైనవారు జానపద సాహిత్యంపై విశేష కృషి చేసినవారిలో ప్రముఖులు.

## శ్రామిక గేయాలు

కవిత్వం కేవలం ఉల్లాసం కలిగించేందుకే కాక కష్టనివారణ కోసం కూడా ఉదయిస్తుంది. స్త్రీ పురుషులు కాయాకష్టం చేస్తున్నప్పుడు శ్రమ కనపడకుండా ఉండేందుకు అలసట చెందకుండా ఉండేందుకు అప్రయత్నంగా వారి నోట నుండి కూనిరాగాలు, మాటలు వెలువడతాయి. సామూహిక కర్తృత్వంలో ఇటువంటి రాగాలు, మాటలు జానపద గేయాలుగా పరిణమించి క్రమంగా వ్యాప్తి చెందుతాయి. పిండి విసురుతున్నప్పుడు, ఇల్లు అలుకుతున్నప్పుడు, ధాన్యం దంచుతున్నప్పుడు, నాగలి దున్నుతున్నప్పుడు, నాట్లు వేస్తున్నప్పుడు, పొలానికి నీరు పెడుతున్నప్పుడు, విత్తనాలు చల్లుతున్నప్పుడు, పంటనూరుస్తున్నప్పుడు, పడవ లాగుతున్నప్పుడు, రాళ్లు కొడుతున్నప్పుడు, బరువులు మోస్తున్నప్పుడు, రోడ్డురోలరు లాగుతున్నప్పుడు, ఇంటికప్పులు వేస్తున్నప్పుడు, పల్లకి మోస్తున్నప్పుడు రకరకాల పాటలు పాడతారు. ఈ పాటలు పాడుతూ పనిచేయడం వల్ల హృదయంలోనూ, మనస్సులోనూ ఉండే బాధ తొలగిపోవడమే కాక, శారీరక శ్రమ కూడా తెలియదు. శ్రామిక గీతాలకు వస్తువేదైనా ఉండవచ్చు. వృత్తికి సంబంధించిన పాటలు, శ్రామికులు

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

పాడుకుంటారు. శ్రామిక గేయాలన్నీ సాధారణంగా వారి పనిపాట్లకు అనుగుణంగా ఉంటాయి. శ్రామికుల శరీరభాగాల కదలికలో ఉచ్ఛ్వాస నిశ్వాసాలలో ఈ గీతాలకు తాళ లయలు సమకూరుతాయి.

## పిల్లల పాటలు

జానపదగేయాలందు పిల్లల పాటలదొక ప్రత్యేక శాఖ. పసిపిల్లల లేత హృదయం ఎంత నిష్కపటమో, నిర్మలమో, స్వచ్ఛమో, మార్ధవమో, వారి పాటలు కూడా అంత నిష్కపటంగాను, నిర్మలంగాను, స్వచ్ఛంగాను, మార్ధవంగాను ఉంటాయి. ఈ గేయాలు రెండు విధాలు. పిల్లల కోసం పెద్దలు రచించి తరతరాల నుండి వస్తున్నవి ఒక రకం. పిల్లలు రాసి ఒక తరం నుండి మరోతరానికి అందినవి రెండవ రకం. పెద్దలు రాసిన వాటిల్లో పిల్లలను లాలించేందుకు రాసినవి లాలిపాటలు. నిద్రపుచ్చేందుకు రాసినవి జోలపాటలు. ఈ లాలిపాటలు, జోలపాటలలోని భావాలు పిల్లలకు అర్థం కావు. వాటిలోని సంగీతం, లయ పిల్లలను లాలిస్తాయి, నిద్రపుచ్చుతాయి.

పిల్లలు పాడే పాటలలో కొన్ని తమ సొంత రచనలు, మరికొన్ని పెద్దల రచనలకు తమ కవిత్వం కలిపి కూర్చినట్టివి ఉంటాయి. అనుకరణలో పిల్లలు పెద్దల రచనలలోని ధ్వనులను, మాటలను గ్రహిస్తారు. వాటిలో అర్థం ఉండదు. వాటిని 'అర్థం లేని పాటలు'గా వ్యవహరిస్తారు. బాలబాలికలు ఆటలలో పాడేపాటలు ఇట్టి కోవకు చెందినట్టివి. చెమ్మచెక్క, కోతికొమ్మచ్చి, గుడుగుడుగుంచం, గొబ్బిళ్ళు, చిట్టి చిట్టి చిర్ర ఇందుకు కొన్ని ఉదాహరణలు.

## కరుణరస గేయాలు

నిత్య జీవితంలో సుఖం కంటే దుఃఖమే ఎక్కువగా తారసిల్లుతుంది. అందుచేత కరుణరస ప్రధానమైన సన్నివేశాలను చిత్రించే జానపద గేయాలు బహుళంగా ఉన్నాయి. ఎరుకల నాంచారమ్మ కథ, రాములమ్మ పాట, సరోజనమ్మ పాట, మూసి పొంగే పాట మొదలైనవి తెలంగాణాలో ప్రచారంలో ఉన్న కరుణరస గేయాలు.

తెలుగు జానపద గేయాలలో అధిక ప్రచారం పొందిన వాటి సంగ్రహ చరిత్ర ఇది. అముద్రితమైన ఈ గేయాలు అసంఖ్యాకంగా ఉన్నాయి. వాటిని భద్రపరచేందుకు తగు శ్రద్ధ వహించక పోయినట్లయితే నాగరికత పల్లెసీమలకు విస్తరించిన కొలది ఇవి క్రమంగా అంతరించిపోతాయి. వాటికి సాహితీ పరమైన విలువ మాత్రమే కాక సాంఘిక, సాంస్కృతిక, భాషా విషయ ప్రాధాన్యత కూడా ఉన్నది. నిఘంటువులో లేని ఎన్నో అందమైన నుడికారాలు, పదాలు, ప్రయోగాలు వాటిలో అభినర్పితాలయ్యాయి. ప్రతిభ గల కవులు వాటిని చక్కటి కావ్యాల్లోను, ప్రాజక్టుల ద్వారాను భారత దేశానికి కొత్త రూపురేఖలు తీర్చిదిద్దేందుకు బృహత్తర కృషి చేస్తున్నారు. ఇటువంటి తరుణంలో జానపద గేయాలు నిరక్షరాస్యులైన ప్రజలలో ప్రచారానికి అత్యుత్తమ సాధనం కాగలవు. ఈ విషయంలో వంగీయులు, హిందీవారు ఎక్కువ పురోగతి సాధించారు. వారు తమ జానపద గేయాలను జాగ్రత్తగా భద్రపరచుకున్నారు. వాటిని ఉత్తమంగా వినియోగించుకుంటున్నారు. తెలుగువారు కూడా వారిని ఆదర్శంగా గ్రహించి జానపదగేయాలను భద్రపరచాలి.

## అభ్యాస వేదిక

### అర్థాలు

జానపదం = గ్రామం

గృహం = ఇల్లు

శ్రమ = అలసట

అభ్యాసం = అలవాటు

నాదం = ధ్వని

నిఘంటువు = పదాలకు అర్థం తెలియజేసే గ్రంథం

### సంధులు

1. పురాణేతిహాసాలు = పురాణ + ఇతిహాసాలు - గుణసంధి
2. గేయాలన్నీ = గేయాలు + అన్నీ - ఉకారసంధి
3. నాదామృతం = నాద + అమృతం - సవర్ణదీర్ఘసంధి
4. అత్యుత్తమ = అతి + ఉత్తమ - యణాదేశసంధి

### సమాసాలు

1. తల్లిదండ్రులు - తల్లియును, తండ్రియును - ద్వంద్వ సమాసం
2. శ్రామిక గీతాలు - శ్రామికుల యొక్క గీతాలు - షష్ఠీ తత్పురుష సమాసం
3. జానపద గేయాలు - జానపదుల యొక్క గేయాలు - షష్ఠీ తత్పురుష సమాసం
4. శిష్టసాహిత్యం - శిష్టుల యొక్క సాహిత్యం - షష్ఠీ తత్పురుష సమాసం

### ప్రకృతి - వికృతి

1. కావ్యం - కబ్బం
2. లక్ష్మి - లచ్చి
3. స్త్రీ - ఇంతి
4. గృహం - గీము

### నానార్థాలు

1. రసం - పాదరసం, అనురాగం, పసరు
2. ఉత్సాహం - సంతోషం, ప్రయత్నం, ధైర్యం
3. అమృతం - సుధ, మధురం, ఉదకం

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com



www.Padasalai.Net

## పర్యాయపదాలు

1. హృదయం – ఎద, చిత్తం, డెందం
2. మృదువు – సౌమ్యం, మెత్తనిది, మార్దవం

## ప్రశ్నలు

1. జానపదగేయాలను ఎవరు, ఎందుకు పాడుకుంటారు?
2. జానపదగేయాలకు కథావస్తువును దేని నుండి స్వీకరిస్తారు?
3. చారిత్రక గేయాల గురించి క్లుప్తంగా రాయండి.
4. కొన్ని పౌరాణిక గేయాలను పేర్కొనండి.
5. జానపద సాహిత్యం ఎందుకు అంతరించిపోతుంది?

## విద్యార్థులకు సూచన

1. అమ్మమ్మ, తాతయ్యల నుండి నేర్చుకున్న జానపద పాటలను తరగతిగదిలో పాడి వినిపించండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. జానపద గేయాలే తెలుగువారి సంస్కృతికి ఉత్తమ దర్పణమని విద్యార్థులకు తెలియజేయండి.

## ప్రణాళికా పని

మీ మీ ప్రాంతాల్లోని జానపద గేయాలను సేకరించండి.

సూక్తి

జానపదం – జ్ఞానపదం
అది జాతి వికాసానికి, చైతన్యానికి ప్రతిబింబం

www.Padasalai.Net

ఉపవాచకం

విభాగం 7

# 7.3. తేనీరు

– మునిమాణిక్యం నరసింహారావు



-- కాంతం, కాంతం, తలుపు !

లోపలినుంచి కాంతం వచ్చి తలుపు తీసి తేనీళ్ళు తయారయినవి– అన్నది.

-- తీసుకురా.

-- లోపలికి దయచేయవచ్చు.

కాంతానికి టీ విషయమై విసుగు. నేను ఉపాధ్యాయ వృత్తిలో ఉండి కొద్ది వేతనంతో ఎట్లో సంసారము గడుపుతున్నాను. ఏదో వస్తే అందులోనే సంసారము గడుస్తున్నది. ఇందులో హవ్యం కవ్యం అల్లా ఉంచగా ఎన్నో ఖర్చులు. ఇటువంటి సమయంలో సొమ్ములు చేయించలేదని కాంతానికి విసుగు.

ఈ స్థితిలో ఈ బాధ పడలేక ఒకరోజు జమాఖర్చూ ముందు వేసుకొని కూర్చున్నాను. ఏదైనా ఖర్చు తగ్గించటానికి వీలవుతుందేమో అని మా ఆశ.

పైనుంచి క్రిందికి పట్టీ చూచాను. కొన్ని అనవసరపు ఖర్చుగా కనిపించినవి. బియ్యం, ఉప్పు, పప్పు విషయంలో వివాదం లేదు. మిగతా వాటిలో కొంచెము ఘర్షణ జరిగింది. అవి రెండు సబ్బుబిళ్ళలు ఇవి మానేద్దూ. అని నేనన్నాను.

-- సబ్బుబిళ్ళలు మానవలసిందే అయ్యే ఖర్చులు అవుతుంటె దీనికే వచ్చినది.

-- మరి ఏమి తగ్గించమంటావు?

-- ఏమో, నాకేమి తెలుస్తుంది?

-- అవును పాపం, నీకేమి తెలుస్తుంది? ప్రతి నెలా రెవిక గుడ్డలు కొనటం మటుకు తెలుస్తుంది.

-- కోరిన సొమ్ములు లేవు సరిగదా, ఇంత కోరిన గుడ్డ అయినా కొనుక్కోవద్దు అంటారా ఏమిటి?

-- మరి ఏమిటి చేయటం?

-- ఏమిటి చేయటమా? టీ నీళ్ళు మానగూడదూ. కావలసినంత మిగులుతుంది. మూడు పూటలా ఆ నీళ్ళూ తాగుతా కాయ్యే ఎక్కడి డబ్బూ అదే మింగుతుంది.

-- ఆ-- టీ యే మానటం అది తాగకపోతే ఏం తోచదు.

-- ఎందుకు తోచదూ, ఏదో పని కల్పించుకొంటే.

-- మనస్సు స్థిరంగా ఉండాలా పనిచేయటానికి.

-- పట్టుదల ఉంటేసరి – ఈ పని మానివేయాలి, ఈ పని చేయాలి అని. ఈ నీళ్ళేనా ఏమిటి మనిషికి పట్టు యిచ్చేది.

-- అందుకనే మానెయ్యలేకుండా వున్నాను.

-- ఏం విడ్డూరమండీ ! నేను మానిపించనా?

-- నేను మానలేను, నీవు మానిపించనూలేవు.

-- మానరూ! మానిపిస్తే?

పందెం !

-- ఏమిస్తారు మీ చేత మానిపిస్తే?

-- ఏమి అడిగితే అదే.

-- సరే, చూడండి నా తమాషా.

కాంతం బహుటక్కరు. ఏమి టక్కు పన్నుతుందో అని భయం వేసింది నాకు. కాంతం పట్టినపట్టు నెగ్గించుకొనే మనిషి, ఆవిడ టక్కులు మన మూహించలేము. ఇదివరలో నాకు అనుభవము కాబట్టి తగిన జాగ్రత్తలో ఉండటానికి ప్రయత్నపడ్డాను. ఆ రోజుననే మా వదినగారు కూడా వచ్చింది. వారిద్దరికి గుసగుసలు రహస్య ప్రసంగములు ఎక్కువయినయి. ఈ కొంటెపిల్ల నన్నేమి అవమానపరుస్తుందో గదా అని భయం వేసింది. వారిద్దరు కలిసి ఏదో ఒక పెద్ద కుట్ర పన్నుతున్నారని మాత్రం నాకు గట్టిగా నమ్మకం గలిగింది. నన్ను జూచి పలుమారు నవ్వటము నా నమ్మకాన్ని దృఢపరిచింది.

ఆడవాళ్ళు ఎంతకైనా సాహసులే. లోకంలో అనేక యుద్ధాలకు స్త్రీ కారణం లోకంలో మాట ఎందుకు? మా ఇంట్లో మా కాంతం మూలంగా ఎన్ని యుద్ధాలు జరిగినవి. ఎన్నిమార్లు సంధి కుదిరింది. ఆడదాని ప్రోత్సాహంవల్ల కాదూ అది పురుషుడు పాపం జేసింది.

ఆ రోజు నా మీద ఏదో కుట్ర పన్నుతుందనుకొన్నాను. కుట్రపన్ని ఏం జేస్తుంది అనవచ్చును. ఆ కుట్రవల్ల తన పని నెరవేర్చుకోవటమేగాక నన్ను అవమానపరుస్తుంది.

నా జాతకఫలం అటువంటిది గోపాలపురం నుంచి జాతక ఫలం సంవత్సరానికి తెప్పించా. అందులో "యీ నెలలో నీకు గొప్ప అవమానం జరుగనున్నది" అని కూడా వ్రాసి ఉన్నది. ఇంతగా భయపడటానికి కారణం ఏమిటంటే ఇదివరలో అనేకమార్లు అవమానం భరించాను. జుట్టు మంచానికి కట్టి వెయ్యటం, తాంబూలంలో చింత గింజలు పెట్టటం, లేకపోతే సగం కొరికిన వక్కలు ఉంచటం, జ్ఞాపకం వచ్చినవి.

అందుకని తగిన జాగ్రత్తపడ్డాను. నిద్ర లేవడంతోనే చప్పున లేవక ముందు జుట్టు స్వేచ్ఛగా ఉందీ లేనిదీ విచారించి ఝూడించి ముడివేసుకొని క్రింద ఏమీ లేకుండా చూచుకొని దిగాను. ఇప్పటికి ఒక గండం గడిచింది.

కాని దానితో ఏమయినది ఇల్లు అలకంగానే పండుగ కాదు. ఎన్నో గంటలు జరగాలె క్షణంలో నన్ను అవమాన పరచే శక్తి గలది కాంతం. ఆ రోజు అంతా జాగ్రత్తగా ఉన్నాను. భోజన సమయములో కూరల విషయమై పరీక్షించి మరీతిన్నాను. పులుసులో ముక్కల విషయమై ప్రత్యేకంగా జాగ్రత్తపడ్డాను. మధ్యాహ్నం నిద్రపోవటం మాని ఏదో పుస్తకం ముందు వేసుకొని దీక్షగా చదువుచున్నట్లు నటిస్తూ అక్క చెల్లెంద్ర ప్రసంగాలు వినేటందుకు ప్రయత్నించాను. వాళ్లు ఆవతల గదిలో ఉండటంవల్ల నాకు సరిగా వినిపించలేదు కాని కొన్ని ముక్కలు అప్పుడప్పుడు వినిపించినవి.

-- నిజంగా

-- మరేమిటి

-- దాని తరువాత నన్ను నిన్ను గూడ తిడితే

-- తర్వాత వాళ్ళిద్దరూ గుసగుసలాడారు. నవ్వుతూ మావదినగారు.

-- పాపం భరించలేడేమో అన్నది.

-- నే జేస్తానుగా అని కాంతం ధైర్యం మొలికే కంఠముతో పలికింది.

దీని తరువాత మరేమో రహస్య ప్రసంగములు జరిగినవి. అవన్ని ఒక పెద్ద నవ్వుతో ముగిసినవి. నాకు అదుర్దా ఎక్కువయింది. కాంతం వైఖరి జూస్తే నాకేమాత్రం మనశ్శాంతి లేదు. వారి సంభాషణవల్ల ఏదో భరింపరానిది నా మీద వేస్తారని బోధపడ్డది. దానికితోడు కాంతం ముసిముసి నవ్వులు నా అనుమానాన్ని మరీ బలపరిచినవి. ఆ నవ్వులెందుకు! ఆ సంతోషమో! ఆ రహస్య ప్రసంగాలెందుకో నాకు బోధపడలేదు. కాంతంలో రెండు భావాలు కనబడుతున్నవి. ఒకటి కొంచెం భయం. రెండోది ఒక విధమైన సంతోషము. ఇట్టి మిళిత భావ ప్రకటన కుట్రకోసం అని ఎవరు గ్రహించలేరు. ఆ కుట్రవల్ల నాకవమానం కలుగుతుంది. నేను తిడతానేమో అని భయం తాను తప్పక గెలుస్తానని సంతోషం. అయితే అంత భరింపరాని అవమానమా? ఏమిటి చెపుమా? అని ఆలోచించాను. ఏమి బోధపడలేదు. ఆc.. నేను భరింపలేని కార్యాన్ని చేయటానికి కాంతం పూనుకొన్నది. వదినెగారు జంకుతున్నది.

2

ఇల్లా ఆలోచిస్తూ కుర్చీలో కూర్చున్నాను. ఆలోచనలో నుండగా నిద్రపట్టింది. ఇంతలో కాంతం వచ్చింది. కుర్చీ వెనుకగా వచ్చి నా కళ్ళు మూసింది. నేను ఉలిక్కిపడి లేచి చేతులు విదిలించుకొన్నాను. కాంతం నా ఎదుటికి వచ్చి నిలుచున్నది.

-- ఏమిటి కొత్త ఎత్తు ఎత్తుతున్నావు. మీ అక్కయ్య నీవు కలిసి నా మీద ఏదో కుట్ర పన్నుతున్నారు ఏమిటీ చెబుదూ ?

-- మీ వన్నీ టక్కరు మాటలు - ఊరుకొందురూ - ఈ మాట కేమిగాని నాకు మురుగులు చేయించరూ.

-- చేయిస్తానులే.

మీరు ఎప్పుడూ అల్లాగే అంటారు. నేను బతికి ఉండగా .....

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

-- అల్లా అంటేనే నాకు కోపం వస్తుంది.

-- మరి నాకు మురుగులు చేయించండి.

-- ఎప్పుడు ?

-- ఈ రోజే.

-- సరి బాగానే ఉంది పట్టు.

-- చూడండి కొనిపించకపోతే.

-- నేను చేయించనంటే కొట్టి చేయిస్తావా అన్నాను.

కొట్టటం అంటే జ్ఞాపకం వచ్చింది. మా యిద్దరికీ మరీ చిన్నతనంలో వివాహం అయింది. వివాహంలో ఒకరోజున గంధం పూయించారు. నాకు గంధం పూయటానికి పెండ్లి కూతురు వచ్చింది. మొదట వద్దు అన్నాను. మా వాళ్ళంతా పూయించుకోమంటే సరే అని మెడ ఎత్తాను. మెడ క్రింది పూస్తున్నట్లే పూసి చెంపమీద లెంపకాయ కొట్టింది. అందుకని కొడతావా ఏమిటీ అని ఎప్పుడూ ఎత్తిపొడుస్తూంటాను.

కాంతం సొమ్ము విషయమై గట్టిపట్టు పట్టింది. టీ మానిపిస్తానని పంతం గట్టింది. రెండు పనులు ఒకేమారే నెరవేర్చగలదు. ఎట్లాగయితేనేమి ఆ పగలు గడిచింది. రాత్రి స్నానానికి లెమ్మన్నారు. రాత్రి గడిస్తే బ్రతికినట్లే. ప్రతి విషయంలోను జాగ్రత్తపడ్డాను. భోజనానంతరము తమల పాకులు వేసుకొనివచ్చింది కాంతం ఆ యీ నెల తబుకులోనే పెట్టుకొని వచ్చింది. ఈ నెల తబుకు జూచినప్పుడు మా ప్రథమ పరిచయం స్ఫురించింది. మరొక్కమారు ప్రేమవాహిని ప్రవహించింది. "కాంతం" అని దగ్గరకు లాగు కొన్నాను. కాంతం చిరునవ్వు నవ్వి విదలించుకొని వెళ్ళి పోయింది. అల్లరి జంతువని నాలో నేననుకొని ఒక విసిగింపు నవ్వు నవ్వుకొన్నాను.

రాత్రి పడుకొన్నాను కాని నేను భరింపరాని దేమిటా అనేశంక బాధిస్తూనే వుంది. అట్టే నిద్రపట్టలేదు, తెల్లవారురఝామున మెళకువ వచ్చింది కాంతం ఓడిపోయింది. నన్ను ఏమి అవమానం చెయ్యలేదని ధైర్యం వచ్చింది. అప్పుడు బాగా నిద్రపట్టింది. నేను మళ్ళీ మేలుకొనేటప్పటికే సుమారు ఎనిమిది గంటలవుతుంది. "బతికానురా" బాబూ అనుకొని ఒళ్ళు తెలియని సంతోషంతో మంచము చప్పున దిగాను. కాలు క్రింది పెట్టానో లేదో భగ్గుమన్నది. భగభగమనే మంటలో కాలు పెట్టినట్లు తోచింది. కాంతం అని కేకవేశాను, కాంతం వచ్చి.

- అబ్బా! చూచి దిగవద్దూ - అ పాడు టీ కప్పు అక్కడ మర్చిపోయినాను - చూడక ఆ వేడి తేనీరు కాలుమీద పోసుకున్నారు. ఆ పాడు తేనీళ్ళు తాగవద్దంటే వినరుగా. ఒక సంవత్సరం టీ మానివెయ్యండి. ఇటువంటి చక్కని మురుగులు వస్తవి. (అని తన ముద్దు చెయ్యి ఎత్తి నాకు చూపింది).

- ఎక్కడివి అన్నాను.

నిన్న మా అక్కయ్య తెచ్చింది సుబ్బమ్మకు కావాలని చేయించుకొని తీసుకునిపోతుంటే నేను తీసికొన్నాను. ధర మీరు ఒక్కమారు భరించలేరని అప్పుడప్పుడు యిచ్చేట్టు ఏర్పాటు చేశాను.

"అవును దారులు కొట్టే రకం మీది" అన్నాను. కాంతానికి ఆ బంగారపు మురుగులు ఎంతో అందముగా ఉన్నవి. నీ చిట్టి చిట్టి చేతులకూ - బంగారుగాజు లందమే" -- అనే పదం జ్ఞాపకం వచ్చింది. మురుగులు పెట్టుకొన్న ఆ చక్కని చేతికొరకై, ఒక సంవత్సరం టీ మానితే నేమి అనుకొన్నాను. హేమకంకణముతో ముద్దులు

www.Padasalai.Net www.Trb Tnpsc.com

మూటగట్టుతున్న ఆ శిరీష కోమల హస్తాన్ని పైకెత్తి ముద్దుబెట్టుకోబోయాను. ఆ కొత్త మురుగులు రాచుకొని కాబోలు నా చెంప చిటుక్కుమన్నది. నేను నవ్వుతూ పులకించిన ఆ స్వప్న హస్తాన్ని వదిలినాను. కరకంకణములు ఘల్లుఘల్లు మన ఆమె కిలకిలా నవ్వుతూ పరుగెత్తినది. నా కళ్ళు అప్రయత్నంగా మూతలు పడ్డవి. నేను కళ్ళు తెరచి చూచే సరికి నా మంచం క్రింద టీ కప్పు పగిలి ముక్కలై ఉన్నది.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. కాంతం తన భర్తను ఏమి కోరింది?
2. కాంతం తన భర్తతో ఏమని పందెం కట్టింది?
3. కాంతం తన భర్తను ఎలా ఆట పట్టించేది?
4. కాంతం తన భర్త చేత తేనీరు ఎలా మాన్పించింది?

మూలం : ప్రహసనములు (ప్రసిద్ధ హాస్య నాటికలు)
కవి : చిలకమర్తి నరసింహం

**సూక్తి** అపార్థం చేసుకోవడానికి బదులు అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తే ఎన్నో సమస్యలు దూరమవుతాయి.

www.Padasalai.Net

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com



విభాగం 7

# 7.4. ఛందస్సు

**"ఛందస్సు"** పద్య లక్షణాలకు తెలిపే శాస్త్రం . పద్యాలకు గల పాదాలు, గణాలు, గురు లఘువులు, యతి, ప్రాస మొదలైన వాటి గురించి ఇందులో తెలుపబడింది.

ఛందస్సులో **'గురు లఘువుల'** పరిజ్ఞానం అత్యవసరం.

ఏకమాత్రాకాలంలో ఉచ్చరించబడేది లఘువు. లఘువును 'ల' అని వ్యవహరిస్తారు.

**లఘువు గుర్తు** – " I "

ద్విమాత్రా కాలంలో ఉచ్చరించబడేది గురువు. గురువును 'గ' అని వ్యవహరిస్తారు.

**గురువు గుర్తు** – "U"

## గురు లఘువుల లక్షణాలు

### గురువు

1. దీర్ఘాక్షరాలు గురువులు – ఆ (U) – ఓ (U) – రా (U)
2. నిండుసున్నతో కూడిన అక్షరాలు గురువులు – అం (U) – కం (U)
3. విసర్గతో కూడిన అక్షరాలు గురువులు – తః (U) – నః (U)
4. పొల్లు హల్లు కలిగిన అక్షరాలు గురువులు – కన్ (U), చున్ (U)
5. ఒకే పదంలోని సంయుక్తాక్షరానికి ముందున్న అక్షరం గురువు – భక్తి (U), పద్మము (U)
6. ద్విత్వాక్షరానికి ముందున్న అక్షరం గురువు – అన్న (U) , అమ్మ (U)
7. ఐ, ఔ, లు వానితో కూడిన హల్లులు గురువులు – ఐన (U) – ఔర (U) – పైరు (U)

### లఘువు

1. హ్రస్వాక్షరాలన్నీ లఘువులు – అ, ఇ, ఉ, ఋ, ఎ, క, త, య (I I I I I I I I)
2. 'ఋ' కారం ( ృ ) తో కూడిన అక్షరాలు సంయుక్తాక్షరాలు కావు – అదృష్టం అనే పదంలో 'అ' గురువుకాదు. – అదృష్టం (అ – I)
3. ద్విత్వాక్షరాలు, సంయుక్తాక్షరాలు లఘువులు – క్క, వ్వ, స్న, ట్ల (I I I I)
4. ఒక పదం తరువాత ప్రారంభమయ్యే పదం మొదటి అక్షరం సంయుక్తాక్షరమైన, ద్విత్వాక్షరమైన, దాని ముందున్న పదం యొక్క చివరి అక్షరం గురువు కాదు (ఉదా॥ నిను మ్రొక్కుదు" – అనే పదంలో 'మ్రొ' అను సంయుక్తాక్షరం చేత 'ను' గురువు కాదు)

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

5. తేల్చి పలుకబడే రేఫతో కూడిన అక్షరాలు లఘువులు.

6. రేఫ అంటే రకారం : "ర" అనే అక్షరంతో కూడిన మరొక హల్లు రేఫతో కూడిన అక్షరం. అలాగే దాని ముందున్న అక్షరం కూడా లఘువే అవుతుంది.

I I I   I I I   I I I
ఉదా॥ అద్రుచు, విద్రుచు, కద్రుచు

**గణాలను సులభంగా గుర్తించే సూత్రం**

| I | U | U | U | I | U | I | I | I | U |
|---|---|---|---|---|---|---|---|---|---|
| య | మా | తా | రా | జ | భా | న | స | ల | గం |

మనకు కావలసిన గణం దగ్గర నుండి వరుసగా మూడక్షరాలను తీసుకోవాలి ఉదాహరణకు 'మ' గణం కావాలని అనుకుంటే "మా తా రా" అని వరుసగా మూడక్షరాలను గ్రహించాలి దీని ద్వారా 'మ' గణం మూడు గురువులను కలిగి ఉంటుందని తెలుస్తుంది. అలాగే తక్కిన వాటిని తెలుసుకోవచ్చు.

## గణాలు

ఏకాక్షర గణం, లఘువుగాగానీ, గురువుగాగానీ ఉండవచ్చు.

రెండక్షర గణాలు నాలుగు విధాలుగా ఉంటాయి.

1. గ గ – U U ఉదా॥ రా (U) మా (U)
2. ల ల – I I ఉదా॥ ర (I) మ (I)
3. గ ల – U I ఉదా॥ వం (U) ట (I) (లేదా) హగణం
4. ల, గ – ఉదా॥ ర (I) మా (U) (లేదా) వగణం

## మూడక్షర గణాలు

గురు, లఘువుల భేదాల మూలంగా ఇవి ఎనిమిది విధాలు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. మగణం | – | U U U | (సర్వ గురువు) | ఉదా॥ | శ్రీ రా మా (U U U) |
| 2. భగణం | – | U I I | (ఆది గురువు) | ఉదా॥ | శ్రీ ప తి (U I I) |
| 3. జగణం | – | I U I | (మధ్యగురువు) | ఉదా॥ | మ హే శ (I U I) |
| 4. సగణం | – | I I U | (అంత్యగురువు) | ఉదా॥ | గి రి జా (I I U) |
| 5. నగణం | – | I I I | (సర్వలఘువు) | ఉదా॥ | పు రు ష (I I I) |
| 6. యగణం | – | I U U | (ఆదిలఘువు) | ఉదా॥ | పి నా కీ (I U U) |
| 7. రగణం | – | U I U | (మధ్యలఘువు) | ఉదా॥ | ద్రౌ ప దీ (U I U) |
| 8. తగణం | – | U U I | (అంత్య లఘువు) | ఉదా॥ | సా రం గి (U U I) |

www.Padasalai.Net

**I. సూర్యగణాలు (రెండు)**

**1. నగణం :** దీనిలో మూడు లఘువులుంటాయి.

I I I   I I I   I I I
ఉదా: మ న ము, ర స న, వి సు రు

**2. హగణం :** దీనిలో ఒక గురువు, ఒక లఘువు ఉంటాయి.

U I   U I   U I
ఉదా: నే ను, వా డు, మీ రు

**II. ఇంద్ర గణాలు (7)**

ఇవి ఆరు. నల నగ, సల, భ, ర, త అనే గణాలు.

**1. నల:** ఇందులో నాలుగు లఘువులుంటాయి.

I I I I   I I I I   I I I I
ఉదా: ప వ న ము, ద డ ద డ, ము రి పె ము

**2. నగ:** ఇందులో మూడు లఘువులు, ఒక గురువుంటుంది.

I I I U   I I I U   I I I U
ఉదా: వ రు స గా, పొ గ రు తో, వ య సు లో

**3. సలం:** ఇందులో రెండు లఘువులు, ఒక గురువు, ఒక లఘువు ఉంటుంది.

I I U I   I I U I   I I U I
ఉదా: మ న సా ర, వి న వో యి, చె వు లా ర

**4. భగణం:** ఇందులో ఒక గురువు, రెండు లఘువులుంటాయి.

U I I   U I I   U I I
ఉదా: దే వ త, భా మి ని, రా జు లు

**5. రగణం:** ఒక గురువు, ఒక లఘువు, ఒక గురువుంటుంది.

U I U   U I U   U I U
ఉదా: సో ద రా, ప్రే మ తో, చూ డు మా

**6. తగణం:** ఇందులో రెండు గురువులు, ఒక లఘువుంటుంది.

U U I   U U I   U U I
ఉదా: ఈ నా డు, మా రే డు, పో రా డు

**యతి:** పద్య పాదంలోని మొదటి అక్షరాన్ని 'యతి' అంటారు. ఈ యతినే వళి, విరతి, విశ్రాంతి, విరామం, విశ్రామం అని కూడా పిలుస్తారు. సాధారణంగా తెలుగులోని పద్యాలన్నిటికి 'యతి' ఉంటుంది. పద్యపాదంలోని మొదటి అక్షరానికి, నిర్ణీత అక్షరానికి గల మైత్రిని యతిమైత్రి అంటారు.

వృత్తాలలో కొన్ని పర్యాయాలు పద్యపాదంలోని మొదటి అక్షరానికి నిర్దేశ సంఖ్యాక్షరానికి యతి చెల్లుతుంది. ఒక్కొక్క పద్యానికి ఒక యతికాని లేక రెండుమూడు యతులు కాని ఉండవచ్చు.

**ప్రాస:** పద్యపాదంలోని రెండవ అక్షరాన్ని ప్రాస అంటారు. ప్రాసాక్షరం అన్ని పాదాలలో ఒకే హల్లుగా ఉండాలి. అచ్చులు వేరైనా దోషం లేదు. ప్రాసాక్షరం సంయుక్తాక్షరమైతే నాలుగు పాదాలలోను సంయుక్తాక్షరంగానే ఉండాలి.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

## వృత్తాలు

### 1. ఉత్పలమాల :

1. దీనిలో ప్రతిపాదంలో వరుసగా భ,ర,న,భ,భ,ర,వ అనే గణాలుంటాయి.
2. పదవ అక్షరం యతి స్థానం.
3. ప్రాస నియమం కలదు. మొత్తం ఇరవై అక్షరాలుంటాయి.
4. నాలుగు పాదాలైతే ఒక పద్యమౌతుంది.

ఉదా:
U U I / U I U / I I I / U I I / U I I / U I U / I U
ఇ ష్ట ము / లై న వం / ట క ము / లి ట్లు భు / జిం చి య / తం డు వా / ర్చి సం
భ ర న భ భ ర వ

యతిమైత్రి:– 1 – 10 వ అక్షరాలైన "ఇ – లి" లకు యతిమైత్రి చెల్లింది.

### 2. చంపకమాల :

1. దీనిలో ప్రతి పాదంలో వరుసగా న,జ,భ,జ,జ,జ,ర అనే గణాలుంటాయి.
2. పదకొండవ అక్షరం యతి స్థానం. ప్రాసనియమం కలదు.
3. మొత్తం ఇరవై యొక్క అక్షరాలుంటాయి.
4. నాలుగు పాదాలైతే ఒక పద్యమౌతుంది.

ఉదా:
I I I / I U I / U I I / I U I / I U I / I U I / U I U
త ల గ / డి గిం చి / ధా త ప / రి ధా న / ము గ ట్టి / గ ని చ్చి / లె స్స గా
న జ భ జ జ జ ర

యతిమైత్రి : 1 – 11 అక్షరాలైన "త – ధా" లకు యతిమైత్రి చెల్లింది.

### 3. శార్దూలం :

1. దీనిలో ప్రతిపాదంలో వరుసగా మ,స,జ,స,త,త,గ అనే గణాలుంటాయి.
2. పదమూడవ అక్షరం యతిస్థానం. ప్రాసనియమం కలదు.
3. మొత్తం అక్షరాలు పందొమ్మిది.
4. నాలుగు పాదాలైతే ఒక పద్యమవుతుంది.

ఉదా:
U U U / I I U / I U I / I I U / U U I / U U I / U
ప్రా రం భిం / చి న వే / ద పా ఠ / ము న కున్ / బ్ర త్యూ ష్టి / మౌ నం చు / నో
మ స జ స త త గ

యతిమైత్రి : – 1 – 13 అక్షరాలైన " ప్రా – బ్ర అనే వాటికి యతిమైత్రి చెల్లింది.

### 4. మత్తేభం :

1. దీనిలో ప్రతిపాదంలో వరుసగా స,భ,ర,న,మ,య,వ, అనే గణాలుంటాయి.
2. పద్నాలుగో అక్షరం యతిస్థానం. ప్రాసనియమం కలదు.
3. మొత్తం ఇరవై అక్షరాలుంటాయి.
4. నాలుగు పాదాలైతే ఒక పద్యమౌతుంది.

ఉదా:

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| I I U | U I I | U I U | I I I | U U U | I U U | I U |
| ఎ వ రో | మో క్ష ము | ని చ్చు వా | ర ల ని | మీ కే లా | వృ థా భ్రాం | తి మీ |
| స | భ | ర | న | మ | య | వ |

యతిమైత్రి :-1 – 14 అక్షరాలైన "ఎ – కే" లకు యతిమైత్రి చెల్లింది.

www.Padasalai.Net

పద్యభాగం

విభాగం 8

# 8.1. ముసలివాడు

– దేవరకొండ బాలగంగాధర తిలక్

## అభ్యసన లక్ష్యాలు

- ఆధునిక కవితలపై ఆసక్తిని కలిగించడం.
- వృద్ధాప్యంలో వృద్ధుల జీవనస్థితిని తెలుసుకోవడం.
- విద్యార్థులకు కవితలు రాసే సృజనాత్మకతను పెంపొందించడం.

### కవి పరిచయం

బాలగంగాధర తిలక్ 1921 ఆగష్టు 1న గోదావరి జిల్లాలో తణుకు సమీపంలోని మండపాకలో జన్మించారు. తండ్రి సత్యనారాయణకు గాంధీ కంటే కూడా బాలగంగాధర తిలక్ అంటే చాలా ఇష్టం. అందువల్ల తన తండ్రి తనకు ఆ పేరు పెట్టినట్లుగా తిలక్ చెప్పుకొనేవారు. తిలక్ గురువు "తెలుగు రాజు"గా ప్రశస్తి పొందిన ఉన్నత పాఠశాల పండితుడు పెన్మెత్స సత్యనారాయణరాజు. ఈయన దగ్గర తిలక్ ఛందస్సు, వ్యాకరణం, ప్రబంధాలు నిష్ఠగా చదువుకున్నారు. ఈయన నవ్యసాహిత్య పరిషత్తులో సభ్యుడయ్యారు. ఆధునిక భావాల్ని అలవోకగా అలవర్చుకున్నారు. తిలక్ తణుకులో సాహిత్యాధ్యయనం చేస్తూ, కవిత్వం రాస్తూ కాలం గడిపేవారు. "ప్రభాతము – సంధ్య" అనేది వీరి కవితాసంకలనం. తిలక్ తన 45వ ఏట 1966 జూలై 9న స్వర్గస్థులైయ్యారు. మహాకవి చనిపోయిన తర్వాత ఆయన రచించిన వచన కవితల్ని "అమృతం కురిసిన రాత్రి"గా ప్రచురించారు. ఈ కావ్యానికి ఆంధ్రప్రదేశ్, కేంద్ర సాహిత్య అకాడమీల అవార్డులు లభించాయి.

ప్రస్తుత పాఠ్యభాగమైన ముసలివాడు "అమృతం కురిసిన రాత్రి" అను కావ్యం నుండి గ్రహించబడింది.

కనుగూడులు నల్లనయి
పెనుమ్రోడులు చల్లనయి
కీలు కీలుగా బాధగా
నాడు నాడులు లాగగా
చలిగాలి చూరులో కసరినటు
చలిచీమ మట్టిలో దొలిచినటు
వచ్చినది మూగినది ముసిరినది
ముసలితనము.
ముసలివాణ్ణి నాయనలారా
ముసలివాణ్ణి

పై కప్పు వంగి పదు
పాడిల్లు వలె నిలిచి
వీధిపోయే వింత వింతల
చూసి రోసి
బ్రతుకొక్క ఆరినవత్తి కొడిలా తలచి మిథ్యలా కలచి
గతించిన జితించిన బ్రతుకులోకి
గులక రాళ్ళు గలగల మ్రోగే
గుల్ల బ్రతుకు లోనికి
కల్ల బ్రతుకు లోనికి
చూసి రోసి
బ్రతుకొక్క ఆరినవత్తి కొడిలా తలచి
మిథ్యలా కలచి
పెదవి సందుల వెగటు నవ్వును బిగబట్టి
కర్రనానుకు సాగిపోయే
ఎముకల గూడుని అరిగిపోయిన జోడుని
ముసలివాణ్ణి నాయనలారా
ముసలివాణ్ణి

ఒకనాడు నె ప్రొఫెసర్ని
సామ్యవాదిని
గ్రంథకర్తని
అపుడు భవిష్యత్తు రంగురంగుల వల
ఈనాడు గుండెలో మెదిలే పీడకల
నేడు కనుల సందుల నిరాశ
మసి మసిగ పాకిపోయే
కసికసిగ
ముసలివాణ్ణి నాయనలారా
ముసలివాణ్ణి

ఒకనాడు నే వలచి పెండ్లాడిన
ఒయ్యారపు నాభార్య అదిగో



www.Padasalai.Net

విధి లిఖించిన వెర్రి చిత్రమువలె
ఎండిపోయిన ఏటిగట్టువలె
నడుమునొప్పి తనకు మిగిలినశక్తిగా
పక్షవాత భయం తన భవిష్య దాశగా
కదలలేక మెదలలేక
మెతుకులు కతకలేక చావును
వెతికికొనే
నా వయ్యారపు భార్య అదిగో

గదిమూలల సాలిగూడులు
గది గోడల గబ్బిలాలు
గదిలోపల పక్షవాతపు
కుక్కి మంచపు కౌగిలింతలో
చెదపట్టిన భాగవతం
బిలహరి రాగంలో చదివే
ముసలివాణ్ణి నాయనలారా
ముసలివాణ్ణి

నాకు కలలో కనిపించును
డాక్టరు స్టెతస్కోపు
విరిగిన బాతుమెడ
దున్నపోతులు
నా భార్యశవం
ముసలివాణ్ణి నాయనలారా
ముసలివాణ్ణి

చివరకు చివరకు అక్కడికే అక్కడికే
అది జీవిత పరమసత్యం
అది నాగరికత గమ్యస్థానం
అది చరిత్రల సారాంశం
అక్కడి చీకటి లోతెరుగని చీకటి
దట్టపు చీకటి
సుడి తిరిగే చీకటి
పాములు బుసకొట్టే చీకటి
తుది ఊపిరి మసలే
అక్కడికే అక్కడికే వెళ్ళబోయే
ముసలివాణ్ణి నాయనలారా
ముసలివాణ్ణి నాయనలారా
ముసలివాణ్ణి

**మీకు తెలుసా?**

- వృద్ధుల బాధలను తొలగించడానికి సమిష్టి కుటుంబ విధానమే చక్కని దారి
- "కలసి ఉంటే కలదు సుఖం"

**ఆలోచించండి - చెప్పండి**

- వృద్ధాప్య దశను ఆనందంగా గడపడానికి తీసుకోవలసిన చర్యలను గూర్చి ఆలోచించండి.
- తెలుగులో భాగవతాన్ని రాసినదెవరు?

www.Padasalai.Net

www.Padasalai.Net www.Trb Tnpsc.com

### భావాలు

నా కళ్ళ చుట్టూ ముడతలు పడి నల్లని చారలు ఏర్పడ్డాయి. నా ఉడుకు రక్తం చల్లబడింది. శరీరంలో గల కీలు కీలు బాధను కలిగిస్తూ, నాడీమండలమంతా లాగుతుండగా, చలిగాలి ఎలా మెల్లమెల్లగా ఇంటి కప్పును చేరినట్లు, చలిచీమలు మట్టిని తవ్వినట్లు, నాకు ముసలితనం మూగుతూ, ముసురుతూ వచ్చి చేరింది. నేను ముసలివాన్ని నాయనా!

పాడుపడిన ఇంటి పైకప్పు వంగినట్లు, నేను గూనితో వంగి, వీధిన పోయే వింతలను చూసి చూసి విసుగనిపించి, నా జీవితమే ఆరిపోయిన దీపపు వత్తిలా, ఊహలా కలిసిపోయింది. గతంలోని జ్ఞాపకాలను గుర్తుతెచ్చుకొని ఆనాడు అనుభవించిన కష్టాలు, బాధలు నాకు జీవితంపై విరక్తిని కలిగిస్తుండగా, అవన్నీ తలచుకుంటే నా జీవితం ఒక ఆరిన దీపపు వత్తిలా అనిపిస్తుంది. నవ్వాలనే ఆలోచనే లేకుండా, కర్ర సహాయంతో నడుస్తున్న ఎముకల గూడుని, అరిగిన పాదరక్షలలాంటివాడిని. నేను ముసలివాన్ని నాయనా!

ఆ రోజుల్లో నేను ఆచార్యునిగా, అభ్యుదయవాదిగా, గ్రంథకర్తగా పేరుపొందాను. ఆనాడు నా భవిష్యత్తును రంగురంగుల కలగా ఊహించాను. కాని నేడు నా గుండెల్లో కదలే పీడకలలా అనిపిస్తుంది. నా జీవితం నేడు నిరాశలతో నిండి, చీకటి కమ్ముకొని, ముందడుగు వేయలేకుంది. నేను ముసలివాన్ని నాయనా!

ఆనాడు నేను ఇష్టపడి వివాహం చేసుకొన్న సౌందర్యవతియైన నా భార్య, ఇప్పుడు విధి వంచిత చిత్రంలా, ఎండిన ఏటి గట్టులాగా, నడుము నొప్పులతో, పక్షవాతంతో కదలలేక, మెదలలేక, మెతుకులు తినలేక, చావును ఎదురుచూస్తూ ఉన్న ఆమే నా అందమైన భార్య.

నా నివాసాన గదుల మూలలందు సాలెగూడులు, గదుల గోడలలో గబ్బిలాలు, మంచానికి పక్షవాతంతో అతుక్కుపోయిన నా భార్య కనిపిస్తారు. చెదలు పట్టిన భాగవతాన్ని ఎంతో ఇష్టంతో బిలహరి రాగంలో పాడుకుంటున్న నేను ముసలివాన్ని నాయనా!

నా కలలో డాక్టరు స్టెతస్కోపు, విరిగిన బాతు మెడ, యముని వాహనమైన దున్నపోతులు, నా సతీమణి శవం కనిపిస్తూ ఉంటుంది. నేను ముసలివాన్ని నాయనా!

చివరకు అందరూ వెళ్ళేది భూమిలోనికే. అదే జీవిత పరమసత్యం. అదే నాగరికతకు అంతం. అదే చరిత్ర సారాంశం. అక్కడి చీకటి యొక్క లోతు ఎవరూ ఎరుగరు. అది దట్టమైన చీకటి, సుడులు తిరిగే చీకటి, పాములు బుసలుకొట్టే చీకటి. చివరి శ్వాస వదిలే ప్రాంతానికే కదులుతున్నాను. నేను ముసలివాన్ని నాయనా! ముసలివాన్ని.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| గతకలేక | = | తినలేక | గమ్యస్థానం | = | చివరి స్థానం |
| మిథ్య | = | మాయ | ముసిరినది | = | అల్లుకున్నది |
| వెగటు నవ్వు | = | ఇష్టంలేని నవ్వు | జోడులు | = | పాదరక్షలు |
| చూరు | = | ఇంటి పైకప్పు | గతించిన | = | ముగిసిన |

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

## పర్యాయపదాలు

1. భయం - భీతి, వెఱపు, త్రాసం
2. గబ్బిలం - అజినపత్ర, చీకురాయి, తైలపాయిక
3. చీకటి - అంధకారం, తిమిరం, తమస్సు

## నానార్థాలు

1. చిత్రం - బొమ్మ, మనోహరం, ఆశ్చర్యం
2. విధి - బ్రహ్మ, విధం, పని
3. ఆశ - దిక్కు, కోరిక

## ప్రకృతి - వికృతి

1. ఆశ - ఆస
2. శక్తి - సత్తి
3. చిత్రం - చిత్తరువు
4. సత్యం - సత్తు

## సంధులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. | బతుకొక్క | = | బతుకు | + | ఒక్క | - | ఉకారసంధి |
| 2. | పెండ్లాడిన | = | పెండ్లి | + | ఆడిన | - | ఇకారసంధి |
| 3. | కర్రనానుకు | = | కర్రను | + | ఆనుకు | - | ఉకారసంధి |
| 4. | దొలిచినట్లు | = | దొలిచిన | + | అట్లు | - | అకారసంధి |
| 5. | లోతెరుగని | = | లోతు | + | ఎరుగని | - | ఉకారసంధి |

## సమాసాలు

1. చలిగాలి - చలితో కూడిన గాలి - తృతీయా తత్పురుష సమాసం
2. బిలహరి రాగం - బిలహరి అను పేరు గల రాగం - సంభావనా పూర్వపద కర్మధారయ సమాసం
3. పాడిల్లు - పాడైన ఇల్లు - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
4. దట్టపు చీకట - దట్టమైన చీకటి - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

## ప్రశ్నలు

1. తనకు ముసలితనం ఎలా వచ్చిందని తాత తెలిపాడు.
2. ముసలివాని రూపురేఖలు ఎలాంటివి?
3. ముసలివాని పూర్వజీవన విధానాన్ని గురించి తెలుపండి.
4. ముసలివాని భార్య ఎలాంటి కష్టాలను అనుభవిస్తూ ఉంది.
5. ముసలివాని నివాసం ఏ విధంగా ఉంది?

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

6. ముసలివాని కలలో కనిపించిన అంశాలేవి?
7. ప్రతిమానవుడు చివరకు ఎక్కడకు వెళ్తాడు? ఆ ప్రాంతం ఎలా ఉంటుంది?

## విద్యార్థులకు సూచన

1. వృద్ధాప్య దశలో తల్లిదండ్రుల అవసరాలను ఎలా తీర్చాలో తోటి విద్యార్థులతో చర్చించండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. శ్రావణకుమారుడు లాంటి ఆదర్శపురుషుల నీతి కథలను విద్యార్థులకు తెలియజేయండి.

## ప్రణాళికా పని

1. మీకు సమీప ప్రాంతంలో ఉన్న నిరాధారులైన వృద్ధులకు వృద్ధాశ్రమంలో ఆశ్రయం కల్పించండి.
2. అనాథ ఆశ్రమంలో ఉన్నవారి సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించండి.

**సూక్తి**

వయసు మళ్ళిన వారివి వెనుకటి కాలపు గాథలు,
వయసులో ఉన్న వారివి ముందున్న స్వప్నాలు.

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

గద్యభాగం

విభాగం 8

# 8.2. క్రీడాకారిణులు

\- రచయితల బృందం

**అభ్యసన లక్ష్యాలు**

- మహిళా క్రీడాకారిణుల గురించి తెలుసుకోవడం.
- విద్యతో పాటు క్రీడల ఆవశ్యకతను గుర్తించడం.



"ఆధునిక స్త్రీ చరిత్ర సృష్టిస్తుంది" అన్నారు. అవకాశం, ప్రోత్సాహం ఇస్తే 'చరిత్రను తిరగరాస్తుంది' అని నిరూపిస్తున్నారు నేటి స్త్రీలు. మన సంస్కృతికి మూలధారమైన "కుటుంబంలో" స్త్రీ అమ్మగా, కోడలుగా, భార్యగా అనేక పాత్రలు పోషిస్తూ, కుటుంబ బరువు బాధ్యతలు మోయడానికే ఇన్నాళ్ళు సరిపోయింది. ఆడపిల్ల పుట్టుకనే భారంగా భావించే సమాజం మనది. ఎందరో మహానుభావులు, సంస్కర్తల పోరాట ఫలితంగా స్త్రీలు నేడు చదువుకోవడానికి పూనుకున్నారు. ఆచారాలు సంప్రదాయాలు అనే సంకెళ్ళు తెంచుకుంటూ ఒక్కొక్క అడుగు ముందుకేసుకుంటూ వస్తున్నారు. చాలా కుటుంబాల్లో ఆడపిల్లలను డాక్టర్‌గానో, టీచర్‌గానో చదివించడానికి ఇష్టపడతారుగాని ఆటలంటె ఒప్పుకోరు. 'ఆటలెందుకు ఆడపిల్లకి' చక్కగా చదువుకోకుండా అని చెప్పే అమ్మానాన్నలు ముందరికాళ్ళకు బంధాలు వేస్తూనే ఉన్నారు. వీటన్నింటిని దాటి క్రీడలవైపు వచ్చినా స్త్రీలు క్రీడల్లో పాల్గొనడానికి శారీరక, మానసిక బలం కంటె ఇబ్బందికర పరిస్థితులు, వేధింపులు, సాధింపులు ఎదుర్కోవలసి వస్తుంది. ఓడిపోతే ఇంటా బయటా అవమానాలు, వెకిలి చూపులు, నిరాశపరచే బంధుమిత్రులు ప్రతీచోట ఉన్నారు.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

గెలుపు, ఓటమీ అందరికీ సమానమే కాని స్త్రీలకు జీవన్మరణ సమస్య, ఖచ్చితంగా గెలవాల్సిన తరుణం. ఓడితే ఈ సంస్కృతి "ఆడదానివి నీకెందుకు ఈ ఆటలు" , అంటూ శాశ్వతంగా మళ్ళీ వంటగదికే పంపిస్తుంది. ఒక్క ఆడపిల్ల గెలిస్తే యావత్తు స్త్రీ జాతి గెలిచినట్లు, ఒక్క ఆడపిల్ల గెలుపు కోట్ల మంది ఆడపిల్లల రేపటి భవిష్యత్తును నిర్ణయిస్తుంది. ప్రతి ఆడపిల్ల తాను గెలిచినంత సంతోషపడడమే కాకుండా, నేనూ సాధించగలను అనే మానసిక ధైర్యాన్ని పొందుతుంది అంటే అతిశయోక్తి కాదేమో.

'నేడు స్త్రీలు ప్రవేశించని రంగమంటూ లేదూ' పురుషులతో సమానంగా క్రీడల్లో మహిళలు తమ సత్తాను చాటి చూపిస్తున్నారు. ఆ నాటి పరుగుల రాణి పి.టి.ఉషా నుండి నేటి పి.వి.సింధూ వరకు క్రీడల ద్వారా అనేక పతకాలను సాధించడమే కాకుండా, మన కీర్తి ప్రతిష్ఠలను, మువ్వన్నెల జెండాను అంతర్జాతీయంగా ఎగురవేశారు. క్రీడలలో మన ఆంధ్రులకు కీర్తి ప్రతిష్ఠలను చేకూర్చిన వారిలో కరణం మల్లేశ్వరి, సానియా మీర్జా, సైనా నెహ్వాల్, పి.వి.సింధు మొదలైనవారు ముఖ్యులు.

### "టెన్నిస్ ధృవతార సానియా మీర్జా"



సానియా మీర్జా 1986 నవంబరు 15న మహారాష్ట్రలోని ముంబైలో జన్మించింది. తండ్రి ఇమ్రాన్ మీర్జా, తల్లి నసీమా, వీరు ముద్రణారంగ వ్యాపారంలో పనిచేశారు. సానియా జన్మించిన కొంత కాలానికే వారు హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. సానియా తన ఆరవ ఏటనే టెన్నిస్ ఆడటం మొదలుపెట్టింది. పట్టుదల, అంకిత భావం, నిరంతర శ్రమతో అంచెలంచెలుగా ఎదిగింది. తన తండ్రే తనకు తొలి గురువు. తరువాత ఆండ్రసన్ శిక్షణలో ఆటలోని మెలకువలన్నీ నేర్చుకుంది.

2003 నుండి 2013 వరకు సింగిల్స్ నుండి విరమణ తీసుకునే దాకా భారతదేశంలో సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో నెం.1 క్రీడాకారిణిగా గుర్తింపబడ్డారు. 2005లో యూఎస్ ఓపెన్ గ్రాండ్ స్లాం టోర్నమెంట్‌లో నాల్గవ రౌండ్‌కు చేరిన మొదటి భారత మహిళగా నిలిచారు. 2007లో ఆమె క్రీడా జీవితంలో గొప్ప మలుపుగా చెప్పుకోవచ్చు. 2007 యూఎస్ ఓపెన్ సిరీస్‌లో 8వ స్థానం దక్కించుకోవడంతో సానియా సింగిల్స్‌లో ప్రపంచ 27వ ర్యాంకు సాధించింది.

నవంబరు 2014 అంతర్జాతీయ ప్రీమియర్ టెన్నిస్ లీగ్ మిశ్రమ డబుల్స్‌లో టెన్నిస్ దిగ్గజం రోజర్ ఫెడరర్, రోహన్ బొప్పన్నా, అనా ఇవనోవిక్, ఫ్రెంచి క్రీడాకారుడు గేల్ మోంఫిల్స్ తదితరులతో సానియా ఆట తీరు అభిమానులను ఆకట్టుకుంది. ఐపిటిఎల్ 2014లో భారత్ గెలుపునకు ఆమె చాలా కీలకమైన పాత్ర పోషించారు. ఆఫ్రో-ఏషియన్ క్రీడలలో 4 స్వర్ణపతకాలను సాధించింది. ఆసియా క్రీడలు, కామన్‌వెల్త్ క్రీడల్లో సానియా 14 పతకాలు సాధించింది. అందులో 6 బంగారు పతకాలు కావడం గమనార్హం.

**ఆలోచించండి - చెప్పండి**

**ఈ అంతర్జాతీయ క్రీడలు ఎన్ని సంవత్సరాలకొకసారి జరుగుతాయి?**

- ఆసియా క్రీడలు
- కామెన్‌వెల్త్ క్రీడలు
- ఆఫ్రో - ఆసియా క్రీడలు
- ఒలింపిక్ క్రీడలు

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

సానియా విజయాలను గుర్తించి, ఆమెకు అర్జున అవార్డు (2004), రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న అవార్డు (2015), పద్మశ్రీ (2016), పద్మభూషణ్ (2016) అవార్డులు లభించాయి. క్రీడలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకొని భావితరాలకు ఆదర్శంగా నిలిచింది సానియా మీర్జా.

## బ్యాడ్మింటన్‌కు ప్రతీక సైనా నెహ్వాల్



చిన్ననాటి నుండి తన లక్ష్యాన్ని ఎన్నుకొని, పట్టుదల, ఏకాగ్రతతో కృషిచేసి విజయాన్ని సాధించిన స్త్రీమూర్తులలో భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ చెప్పదగినవారు.

ఈమె హర్యానాలోని హిస్సార్‌లో 1990 మార్చి 17న జన్మించారు. తల్లి ఉషారాణి, తండ్రి హర్వీర్‌సింగ్. తల్లిదండ్రులిద్దరూ హర్యానా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ సాధించినవారే. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటుగా, పుల్లెల గోపీచంద్ శిక్షణలో తన ప్రతిభను మెరుగుపరచుకొంది.

2006లో ఫిలిపీన్స్ ఓపెన్ బ్యాడ్మింటన్‌ను గెలిచిన తొలి భారతీయురాలిగా రికార్డు సృష్టించడంతో సైనా ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఆ టోర్నమెంట్‌లో అందరినీ ఓడించి చివరకు విజేతగా నిల్చింది. 2007లో ఇండియన్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో విజయం సాధించి, జాతీయ క్రీడలలో స్వర్ణ పతకాన్ని గెలుచుకుంది. 2008లో ప్రపంచ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌గా నిలిచారు. ఈ ఘనత సాధించిన తొలి భారతీయురాలిగా రికార్డు సృష్టించింది. 2008లో ఒలింపిక్ క్రీడలలో సైనా నెహ్వాల్ క్వార్టర్ ఫైనల్ వరకు చేరుకుంది. 2010 జూన్ 20న సింగపూర్‌లో జరిగిన ఓపెన్ బ్యాడ్మింటన్ సూపర్ సీరిస్ టైటిల్‌ను గెలిచి రెండు సూపర్ సీరిస్ టైటిళ్ళు సాధించిన తొలి భారతీయ క్రీడాకారిణిగా అవతరించింది. ఎన్నో పతకాలు, అవార్డులు ఆమెను వరించాయి. ముఖ్యంగా 2012 వేసవి ఒలింపిక్ క్రీడలలో 3 కాంస్య పతకాలు, ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్స్‌లో 'స్వర్ణపతకాన్ని', కామన్వెల్త్ క్రీడలలో 'స్వర్ణపతకాన్ని' సాధించింది. వీరు తమ ఆటలలో కనబరచిన ప్రతిభకు గాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న అవార్డు (2010), అర్జున అవార్డు (2009), పద్మశ్రీ అవార్డు (2010), పద్మభూషణ్ (2016) అవార్డులు లభించాయి.

## పోరాటాల రాణి పి.వి.సింధూ



2016 రియో ఒలింపిక్స్ భారతీయులకు చాలా ముఖ్యమైన ఒలింపిక్. 2016 ఆగష్టు 19న తొలిసారిగా భారతదేశం తరపున బ్యాడ్మింటన్ ఫైనల్‌కి వెళ్ళింది. ఆమె మన తెలుగమ్మాయి కావడం మనందరికి గర్వకారణం. అంతవరకు పి.వి.సింధూ అంటె ప్రపంచానికి పెద్దగా పరిచయం లేదు. యావద్భారత దేశం చూపంతా సింధూపైనే అటువైపు ఉన్న ప్రత్యర్థి కరోలినా మారిన్ – బలమైన ప్రత్యర్థే! అందరిలో ఒకటే ఉత్కంఠ ఇద్దరి మధ్య ఆట హోరాహోరీగా జరుగుతుంది. 120 కోట్లమంది ప్రతినిధిగా పి.వి.సింధూ పోరాటం వీరోచితం, తాను ఒక వ్యక్తిలా ఆడడం లేదు భారతీయశక్తిగా పోరాడుతోంది. భారతదేశానికి వచ్చిన మొదటి అవకాశం. ఆటస్థలంలో ఉన్న వారే కాకుండా ప్రపంచమంతటా అటువైపే

చూస్తున్నారు. సింధూ పోరాటం చూస్తున్న ప్రతి తండ్రి నా కూతుర్ని కూడా ఇలా తయారుచేస్తాను అని గర్వంగా భావిస్తున్న సమయం, అది భావోద్వేగమయిన తరుణం. అందులో ఒకటే ఆశ సింధూ .. గెలవాలి, సింధూ .. గెలవాలి. ఆటలో ఇద్దరూ పోరాడిన గెలుపు మాత్రం ఒకరిదే. వీరోచితంగా పోరాడినా స్వల్ప వ్యత్యాసంతో సింధూ ఓడిపోయింది అయినా, ఆ పోరాటపటిమను, పట్టుదలను చూసిన మన ప్రధానమంత్రి ఆమెను ప్రశంసించారు. యావద్భారతదేశం తడిసిన కళ్ళతో సింధూ పోరాటాన్ని అభినందించింది. 'రజతపతకం' సాధించిన తొలి మహిళగా పి.వి.సింధూ రికార్డు సృష్టించింది.

> **మీకు తెలుసా?**
> **క్రీడాకారులను గురించి తెలుసుకోండి.**
> - చెస్ – విశ్వనాథన్ ఆనంద్
> - స్నూకర్ – గీత్‌సేథి
> - షూటింగ్ – అభినవ్ బింద్రా
> - బాక్సింగ్ – మేరికోమ్

పూసర్ల వెంకట సింధూ అనే పేరు అప్పుడే ప్రపంచమంతా మారుమోగింది. తెలుగునేలపైన 1995 జూలై 5న పి.వి.రమణ, పి.విజయ దంపతులకు హైదరాబాదులో జన్మించింది. "పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది" అంటారు. కానీ స్వయంకృషి, పట్టుదల, పోరాటంతో వికసించి, పరిమళించే వారు కొందరే ఉంటారు. అటువంటివారిలో ఒకరే మన పి.వి.సింధూ.

తల్లిదండ్రులు ఇద్దరూ వాలీబాల్ క్రీడాకారులు అయినప్పటికీ సింధూ మాత్రం మాజీ బాడ్మింటన్ క్రీడాకారుడు "పుల్లెల గోపీచంద్" స్ఫూర్తితో బ్యాడ్మింటన్‌ను ఎంచుకుంది. సింధూ ఎనిమిదేళ్ళ వయస్సు నుండే బ్యాడ్మింటన్ ఆడటం ప్రారంభించింది. 21 సెప్టంబర్ 2012న అంతర్జాతీయ బ్యాడ్మింటన్ సమాఖ్య ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో టాప్ 20 జాబితాలో చోటు దక్కించుకోవడం ద్వారా తొలిసారిగా అంతర్జాతీయ గుర్తింపును పొందింది. తన పోరాటం, పట్టుదల ద్వారా ఎందరో ఆడపిల్లలకు స్ఫూర్తిగా నిలిచింది పి.వి.సింధూ.

స్త్రీ, పురుష భేదం లేకుండా అందరికీ నేడు సమాన అవకాశాలు లభిస్తున్నాయి. అన్ని రంగాలలో స్త్రీలు ఉన్నప్పటికి ఇంకా సాధించవలసింది ఎంతో ఉంది అన్న లక్ష్యంతో స్త్రీలు పోరాడాలి. ఎన్ని అవరోధాలు, ఆటంకాలు ఎదురైనప్పటికీ "మొక్కవోని దీక్షతో" ముందుకు సాగాలి. అప్పుడే సమసమాజ స్థాపనకు నాంది అవుతుంది.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| ప్రతిష్ఠ | = | గొప్పతనం |
| ప్రత్యర్థి | = | ప్రతివాది |
| అంతర్జాతీయంగా | = | ప్రపంచవ్యాప్తంగా |
| స్ఫూర్తి | = | ప్రేరణ |
| ప్రతిభ | = | అప్పటికప్పటికి వికసించెడు బుద్ధి |
| శిక్షకుడు | = | అభ్యాసం ఇచ్చేవాడు |

www.Padasalai.Net

స్వర్ణం = బంగారం

రజతం = వెండి

కాంస్యం = కంచు

## ప్రకృతి - వికృతి

1. స్థానం - తానం
2. శక్తి - సత్తి
3. స్త్రీ - ఇంతి

## నానార్థాలు

1. పోరాటం - కలహం, యుద్ధం
2. ఆట - క్రీడ, నింద
3. ప్రతిష్ఠ - కీర్తి, గౌరవం

## పర్యాయపదాలు

1. స్త్రీ - ఇంతి, వనిత, మహిళ
2. శిక్ష - అభ్యాసం, దండనం, షడంగం

## సంధులు

1. ప్రపంచమంతటా = ప్రపంచం + అంతటా - ఉకారసంధి
2. భావోద్వేగం = భావ + ఉద్వేగం - గుణసంధి
3. అతిశయోక్తి = అతిశయ + ఉక్తి - గుణసంధి

## సమాసాలు

1. కీర్తిప్రతిష్ఠలు - కీర్తియును ప్రతిష్ఠయును - ద్వంద్వ సమాసం
2. స్వర్ణపతకం - స్వర్ణంతో చేసిన పతకం - తృతీయా తత్పురుష సమాసం
3. కాంస్యపతకం - కాంస్యంతో చేసిన పతకం - తృతీయా తత్పురుష సమాసం

## ప్రశ్నలు

1. సానియా మీర్జా ఎప్పుడు ఎక్కడ జన్మించారు? తల్లిదండ్రుల పేర్లను తెలపండి.
2. సానియా మీర్జా పొందిన అవార్డులు ఏవి?
3. సైనా నెహ్వాల్ ఎప్పుడు ఎక్కడ జన్మించారు? వారి తల్లిదండ్రుల పేర్లను తెలపండి.
4. పి.వి.సింధూ ఒలింపిక్ బ్యాడ్మింటన్ ఫైనల్ ఆట గూర్చి రాయండి.
5. సైనా నెహ్వాల్ బ్యాడ్మింటన్ ప్రస్థానాన్ని రాయండి.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

## విద్యార్థులకు సూచన

1. ప్రాచీన కాలం నాటి క్రీడలను తెలుసుకోండి.
2. ప్రపంచ దేశాలు – వాటి క్రీడల పట్టిక తయారుచేయండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. విద్యార్థులకు క్రీడారంగంలో గల అవకాశాలు గురించి వివరించండి.
2. క్రీడాకారిణులు కరణం మల్లేశ్వరి, మిథాలీరాజ్, మేరికోమ్ మొదలైన వారిని గూర్చి చెప్పండి.

## ప్రణాళికా పని

**కింది విషయాన్ని చదివి ఖాళీలను పూరించండి**

భారతదేశపు ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గోపీచంద్ 1973 నవంబర్ 16న ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా నాగండ్లలో జన్మించారు. 2001లో చైనాకు చెందిన చెన్‌హుగ్‌ను ఓడించి ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ గెల్చి, ఈ ఘనతను సాధించిన రెండో భారతీయుడిగా నిల్చాడు. గోపీచంద్ సాధించిన అపురూప విజయానికి గుర్తింగా 1999లో అర్జున పురస్కారం, 2000 – 01లో రాజీవ్ ఖేల్‌రత్న అవార్డులు లభించాయి. 2005లో భారత ప్రభుత్వం అతనిని పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. ప్రస్తుతం గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమిని నిర్వహిస్తూ సైనా నెహ్వాల్, పి.వి.సింధూ వంటి ప్రసిద్ధ క్రీడాకారులను రూపుదిద్ది ప్రపంచ క్రీడారంగంలో భారతదేశానికి సముచిత స్థానాన్ని కల్పించడానికి ప్రయత్నిస్తున్నారనడంలో అతిశయోక్తి లేదు.

1. గోపీచంద్ ______________________ సం॥లో జన్మించెను.
2. 1999న ______________________ పురస్కారం లభించింది.
3. పి.వి.సింధూ శిక్షకుడు ______________________ .
4. భారత ప్రభుత్వం గోపీచంద్‌ను ______________ పురస్కారంతో సత్కరించింది.

సూక్తి నైపుణ్యానికి సహాయపడేవి నిరంతర శ్రమ, సాధనే.
– ఋగ్వేదం

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

ఉపవాచకం

విభాగం 8

# 8.3. కనువిప్పు

- శ్రీచిలకమర్తి లక్ష్మీనరసింహం



**ఈ నాటకంలోని పాత్రలు**

1. రామశాస్త్రులు
2. కామశాస్త్రులు
3. పేరిశెట్టి
4. భద్రాచలం

(అప్పుడే కామశాస్త్రి ప్రవేశిస్తున్నాడు.)

కామశాస్త్రి : (తనలో) రామశాస్త్రి చాలా పొగరుబోతుగా ఉన్నాడు. అతని పొగరు అణచడానికి ఏ మార్గం లేకుండా ఉంది. ఈ గ్రామంలో అందరూ నేనే గొప్ప పండితుడని అన్ని కార్యాలకు (పనులకు) నా దగ్గరకు వచ్చి శాస్త్రమడిగి వెళతారు. ఈ రామశాస్త్రి ఏ రోజు నా దగ్గరకు రాడు. నన్నొక పెద్దమనిషిగా కూడా చూడడు. కానీ సమయం దొరక్కపోతుందా? దొరికినపుడు పెట్టుకుంటా.

(సరిగ్గా ఆ సమయంలో రామశాస్త్రి ప్రవేశిస్తాడు)

రామశాస్త్రి : (తనలో) ఈ విషయంలో కామశాస్త్రి ధర్మశాస్త్రం ఎలా చెప్తాడో చూడాలి. అతడు చెప్పే ధర్మశాస్త్రం ప్రకారం అతడు పండితుడో, కాడో ఈ ఊరి ప్రజలకు తెలియజేయాలి. అతని నిజరూపాన్ని బయటపెట్టాలి. ఎవరిని మోసం చేద్దామా అని ఎదురుచూస్తూ కూర్చున్నట్లుంది.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

(ప్రకాశవంతంగా) "కామశాస్త్రి గారు నమస్కారం"!

కామశాస్త్రి : ఓహో శాస్త్రిగారా! ఇదేమి ఆశ్చర్యం! ఎప్పుడూ లేనిది మా ఇంటి వైపు వచ్చారు. ఊరకేరారు మహాత్ములు. రండి! రండి!!

రామశాస్త్రి : కొంచెం పని ఉంటె వచ్చాను. మీరు కాక ఈ ఊర్లో ఎవరు ధర్మమూర్తులు. ఒక చిన్న సందేహం మిమ్మల్ని అడగాలని వచ్చాను. అడగమంటారా!

కామశాస్త్రి : అబ్బా! మీకు సందేహం రావడం .... నేను తీర్చడమా! నేనెంతవాడిని! అన్నీ మీకే తెలుసు కదా! ఊరంతటికీ మీరే గురువు కదా! మొన్నీ మధ్యనే పేరిశెట్టితో నాకు ఏమీ తెలియదని కూడా చెప్పారట, తెలియని వారి దగ్గరకు మీరెందుకు వచ్చారు?

రామశాస్త్రి : అయ్యా శాస్త్రిగారు! నేను అలా ఎవ్వరినీ అనలేదు మీరు నన్ను కావాలని ఆటపట్టించకండి. మొదట నా సందేహాన్ని తీర్చండి శాస్త్రిగారు!

కామశాస్త్రి : సరే ... మీకు అవసరం ఉంటేనే కదా వచ్చారు. లేకపోతే ముఖమే చూడరు. ఇంతకీ మీ సందేహం ఏమిటో చెప్పండి.

రామశాస్త్రి : చెపుతానండి. ఈ విషయం చెప్పడానికి నాకే సిగ్గుగా ఉంది. అయినా చెప్పక తప్పుతుందా! మా అబ్బాయి మరికొందరు పిల్లలు కలిసి నిన్న సాయంకాలం ఒక ఆడకుక్కను తీసుకువచ్చి దాని పాలు పితికి తాగారు. రాత్రి నేను ఇంటికి వచ్చిన తర్వాత మావాళ్ళు ఈ విషయం చెప్పారు. నాకు చాలా భయంగా ఉంది. దీనికేమైనా పరిహారం చెప్తారా? ఇలాంటివి మీకే కదా బాగా తెలుసు.

కామశాస్త్రి : (తనలో) ఆహా! వీడు బాగా దొరికాడు వెతకబోయిన తీగ కాలికి తగిలినట్లుంది. వీడికి నా శక్తి ఎలాంటిదో చూపించాలి. దీనితో వీడి పొగరు అణచాలి. ముప్పతిప్పలు పెట్టించాలి. (ప్రకాశవంతమైన ముఖంతో) అయ్యో! శాస్త్రిగారు ఎంత పని జరిగిందండీ! ఎంత పని చేశాడండీ!

రామశాస్త్రి : అవునండీ! ఇప్పుడు నేను ఏమి చెయ్యాలండీ!

కామశాస్త్రి : అయ్యో! నాకు చాలా బాధగా ఉందండి. ఈ పాపానికి పరిహారం చాలా గొప్పగా చెయ్యాల్సి ఉంటుంది. లేకపోతే శాస్త్రాలు ఒప్పుకోవు. శాస్త్రాలకు చిన్నా, పెద్దా తేడా లేదు కదా!

రామశాస్త్రి : శాస్త్రంలో ఉన్నదానికి మీరేం చేస్తారు? ఉన్నదేమిటో చెప్పండి.

కామశాస్త్రి : చెప్పడానికి నాకు నోరు రావడం లేదు. ఎలా చెప్పమంటారు?

రామశాస్త్రి : ఎందుకయినా మేము సిద్ధంగా ఉన్నాం. దయచేసి మీరు చెప్పండి.

కామశాస్త్రి : (తనలో) నా మాటలతో వీడి తలతిక్క కుదిరేలా చేస్తాను. వీడి పొగరు దిగేలా, కాళ్ళు పట్టుకునేలా, అడుక్కుతినేలా చెయ్యాలి (బయటికిచెపుతూ) కుక్కపాలు తాగితే నాలుక ముందు భాగాన్ని కోసెయ్యాలని ధర్మశాస్త్ర శిఖామణి శకటాయనులు చెప్పారు. ఎర్రగా కాలిన ఇనుప ముక్కతో కాల్చాలని బండాయనులవారు చెప్పారు. ఈ రెండింటినీ చేయలేకపోతే మీ పిల్లవాడు దేనికీ పనికి రాకుండా పోతాడు. ఏం చెయ్యమంటారు?

రామశాస్త్రి : అయ్యో! రామా! చిన్న పిల్లాడు! చూస్తూ చూస్తూ నాలుకను కోయడం, కాల్చడం చేయగలమా? పెద్దలకు కూడా సాధ్యం కాదు. చేయకూడని, చేయరాని పరిహారాలు ఎలా చేయడం?

కామశాస్త్రి : (కోపంతో) ఏంటీ! చెడ్డపనులా? చేయకూడని పనులా? కొడుకు చేసిన పనులు బాగున్నాయా? చెడ్డవారితో తిరిగి చేయకూడని పనులు చేసి చెడ్డ పంచాంగాలు చెప్తారా! ధర్మశాస్త్రమా! మజాఖా!! శాస్త్రం అంటే ఊరికే కాదు. శాస్త్రం చెప్పినట్లు చెయ్యాలి. లేకపోతే నరకానికి వెళ్తావు. ఇష్టమైతే చెయ్యి, లేకపోతే వదిలేయ్ అంతే!

రామశాస్త్రి : శాస్త్రిగారు! కోపగించుకోవద్దు. ఏదో పిల్లవాడు. అందుకే అలా అన్నాను. నన్ను క్షమించి ఇంకా వేరే ఏదైనా తక్కువ పరిహారం ఉంటె చెప్పి... కరుణించండి.

కామశాస్త్రి : ఓహో! కరుణించేందుకు నేనెవరిని ఇది నా ఇష్టమా? ధర్మశాస్త్రం అది ఏమి చెప్తే అదే. నేనా చెప్పాను? కరుణించేందుకు నాకేం అధికారముంది?

రామశాస్త్రి : అయ్యా! ఇంకా వేరే గ్రంథాలు చూసి రెండవ పరిహారం ఏదైనా ఉంటె వెదికి పెట్టండి.

కామశాస్త్రి : వెతకటమెందుకు? శాస్త్రాలన్నీ నా మనస్సులోనే ఉన్నాయి.

రామశాస్త్రి : ఔను నిజమే! ఇలాంటి శాస్త్రాలు మీ నాలుకపై ఉంటాయని నాకు తెలుసు. కాకపోతే ప్రతి దానికి ఏవో మినహాయింపులు ఉంటాయి కదా!

కామశాస్త్రి : ఉండకపోవు! ఋషులు ఇలాంటి నియమాలు చెప్పేటప్పుడు దేశకాల పరిస్థితులను బట్టి చెప్తారు. సరే దీనికీ ఒక ఉపాయం ఉన్నది. కుక్క పాలు తాగినవారు ఇరవై తులాల బంగారంతో కుక్కను చేయించి ధర్మశాస్త్రాలు చదివిన పండితుడికి దానం ఇచ్చి శివాలయంలో అభిషేకం చేయించాలి. అలాగే నూట ఎనిమిది మందికి అన్నదానం చేయాలి. ఇలా చేస్తే పాపం పోతుంది. లేకపోతే ఇటు ఏడు అటు ఏడు తరాలకు పాపం పట్టిపీడిస్తుంది. ఇలా కనుక చేయకపోతే నీకు మోక్షం లభించదు.

రామశాస్త్రి : శాస్త్రిగారు! ఇది దాని కంటె మేలు. కానీ నా పరిస్థితి గురించి మీకు తెలియదా? నా ఆస్థి గురించి మీరు ఎరుగరా ఏమి? నా ఆస్థి, బంగారం, ఇల్లు అమ్మినా పది తులాల బంగారం కూడా రాదు. మరి ఈ కాస్తంతలో బంగారం కుక్క, దేవాలయంలో అభిషేకం, అన్నదానం ఎలా చేయగలను? చేయించడం నా వల్ల అవుతుందా?

కామశాస్త్రి : మీ పనంతా ఆటలా ఉంది. అది కాదన్నావ్, ఇదీ కాదంటున్నావ్. కొడుకుతో మాత్రం కుక్కపాలు, పంది పాలు అంతా తాగిస్తావు. పరిహారం చేయకుండా ఉంటె మన కుల పెద్దలకు నీపై లేఖ రాసి నిన్ను కులం నుండి వెలివేసేలా చేస్తా. కులం అంటే అంత చులకనా నీకు!

రామశాస్త్రి : కులం నిలుపుకోవాలనే కదా మీ దగ్గరకి వచ్చాను. సరేగాని నా కొడుకుతో పాటు ఇంకా కొందరు పిల్లలు కూడా కుక్కపాలు తాగారు కదా వారి సంగతేమిటీ?

కామశాస్త్రి : వాళ్ళ గతి వేరూ మీ గతి వేరూనా! అందరి గతీ ఒక్కటే. వాళ్ళనలా పిలిపించి ఏటి గట్టున

స్నానాలు చేయించి వారి చేతిలో కూడా బంగారు కుక్కలను దానం చేయిస్తా! ఇల్లో, పొలమో అమ్మి ఇచ్చుకుంటారు. అంతేగాని ధర్మశాస్త్రాన్ని పాడుచేస్తానా? ఈ కామశాస్త్రి ఉన్నంత వరకు శాస్త్ర నియమాలు పాడుగావు. ఏమనుకుంటావు, నాకు అందరూ ఒక్కటే.

రామశాస్త్రి : ఔను మీరలాంటివారే. మీకందరూ ఒక్కటే.

కామశాస్త్రి : పక్షపాత బుద్ధివుంటే గౌరవాలు దక్కవు.

రామశాస్త్రి : అందుచేతనే తమతో ఒక సంగతి మనవి చేయాలనుకుంటున్నాను. మీరు నిదానంగా వినండి.

కామశాస్త్రి : చెప్పండి. కావలసినంత నిదానం నాలో ఉంది.

రామశాస్త్రి : కుక్కపాలు తాగిన వారిలో మీ వాడు కూడా ఉన్నాడు.

కామశాస్త్రి : (కోపంతో లేచి) ఆ! హా! ఎంత మాట, ఎంత మాట! మా వాడు బుద్ధిమంతుడు. కావాలనే మీరు నా పైన అసూయతో నా పేరు చెడగొట్టాలని, చెడిన మీ వాడితో పాటు మా వాడు కూడా ఉన్నాడని చెబుతున్నారు. మా వాడు మీ వాడిలా అల్లరి చిల్లర వాడు కాదు. ఇలాంటి మాటలన్నందుకు మీ నాలుక పడిపోతుంది. అగ్నిదేవుండంతటి నన్ను బాధపెడుతున్నావు. నా ఉసురు తగులుతుంది. మీరందరూ జాగ్రత్త!

రామశాస్త్రి : నేను అబద్ధమాడుతున్నానని మీరనుకుంటున్నట్లుంది. ఇక్కడ ఇంత మంది పెద్దలున్నారు. పేరిశెట్టి. వెంకటరెడ్డి, గంగిరెడ్డి, రామయ్య, భద్రాచలంగారు ఉన్నారు. వారిని అడగండి నిజమేమిటో తెలుస్తుంది.

పేరిశెట్టి : కామశాస్త్రి గారు, మీ పిల్లవాడు ఎంచెక్కా కుక్క పాలు తాగాడండీ!

భద్రాచలం : ఔనండీ శాస్త్రిగారు! ఆ మాట నిజమే నేను కూడా అక్కడే ఉన్నాను.

కామశాస్త్రి : (తెల్లబోయి) మా వాడా! మా వాడా! అంత పని చేశాడా! చెడ్డవారి సహవాసం చేసి చెడినట్టున్నాడు. నా పైన కక్షచేత కావాలనే వాడితో ఎవరో ఈ పని చేయించుంటారు.

రామశాస్త్రి : విచారించి ప్రయోజనం లేదు. అందరికి కలిపి ఏదో ఒక పరిహారం ఆలోచించండి. ఎలాగో మీరు పక్షపాతం లేని వారు, కుల ముఖ్యులు. ఇద్దరం కంసాలి వీరయ్యను పిలిచి చెరో కుక్కను చేయించి ప్రక్క ఊరిలో ఉన్న సోమయాజులకు దానం చేస్తే సరిపోతుంది.

కామశాస్త్రి : (తనలో) వీడు సరైనోడు. కపట బుద్ధి గలవాడు, ముందుగా నా కొడుకు మాట చెప్పకుండా నా చేత అడ్డమైన మాటలు మాట్లాడించి చివరకు నా గుట్టు బయటపెట్టాడు. ఇప్పుడేమి చేయాలి. వీళ్ళెవ్వరికీ ధర్మశాస్త్రాలు తెలియవు. అందుచేత సమయస్ఫూర్తితో గండం గట్టెక్కాలి. కానీ ఎప్పుడైనా రామశాస్త్రి దొరక్కపోతాడా అప్పుడు చూద్దాం.

రామశాస్త్రి : ఏమంటారు శాస్త్రులు గారు కంసాలి వీరయ్యను పిలిపించనా?

కామశాస్త్రి : ఉండవయ్యా నీ తొందర కూలిపోను. బంగారం మూలుగుతుందా ఏమిటి ధర్మశాస్త్రాలు మళ్ళీ తిరిగేస్తాను. ఔను నిన్న ఆదివారం కదా నాలుగు గంటల సమయంలో కదా ఈ పని జరిగింది. మా వాడికి ఎనిమిది యేండ్లు మీ వాడి వయస్సు అంతేకదా!

రామశాస్త్రి : ఔనండి.

కామశాస్త్రి : (కొన్ని పుస్తకాల పేజీలు తిప్పి చూసి) అయితే చెబుతాను వినండి. ఆదివారం నాలుగు గంటల సమయంలో ఎనిమిదేండ్ల పిల్లవాడు నల్లకుక్క పాలుతాగితే తప్పులేదని గండాయనశాస్త్రం చెబుతుంది. అందువలన మన పిల్లలు బంగారు కుక్కలను దానం చేయాల్సిన పని లేదు.

అందరూ : (ఫక్కున నవ్వి) ధర్మశాస్త్రం చాలా బాగున్నది.

రామశాస్త్రి : ఎన్నో శాస్త్రాల పేర్లు విన్నాంగాని మీరు చెప్పే శకటాయన, భండాయన, గండాయన శాస్త్రాల పేర్లు వినలేదు. ఇవన్నీ మీరు సృష్టించిన శాస్త్రాలే. ఏదేమైతే ఏమి మా పిల్లవానికి ఆపత్తు తప్పింది. మా పిల్లవాడితో కలిపి మీ పిల్లవాడి పేరు వచ్చే సరికి శాస్త్రాలన్నీ తలకిందలైపోయాయి. బంగారు కుక్కతో పనిలేక పోయింది. బుద్ధిబలమే గొప్పదని తేలిపోయింది. ఏదయితే ఏమి? ఈ రోజు మనం శాస్త్రగారితో బంగారు కుక్క అనే హాస్యనాటికను శాస్త్రిగారికి తెలియకుండానే ఆడుతున్నాం అని అందరూ నవ్వుకుంటూ అక్కడి నుండి బయలుదేరారు.

కామశాస్త్రి : ...! ! ?? " "

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. కామశాస్త్రి ఎలాంటివాడు?
2. రామశాస్త్రి ఎలాంటివాడు?
3. రామశాస్త్రి ఎందుకు కామశాస్త్రి వద్దకు వచ్చాడు?
4. కామశాస్త్రి రామశాస్త్రికి ఎలాంటి పరిహారాలు చెప్పాడు?
5. ఈ పాఠ్యభాగ సారాంశం ఏమిటి?

మూలం : ప్రహసనములు (ప్రసిద్ధ హాస్యనాటికలు)
కవి: చిలకమర్తి లక్ష్మీనరసింహం

సూక్తి

ప్రయత్నం ఎప్పటికీ వృథా కాదు
వైఫల్యం శాశ్వతంగా ఉండదు.
కొన్నిసార్లు చిన్న ప్రయత్నమే
నీకు ఉన్నత స్థానాన్ని కల్పిస్తుంది.
– భగవద్గీత.

www.Padasalai.Net

వ్యాకరణం

విభాగం 8

# 8.4. అలంకారాలు

ఆభరణాలు ఒక కన్యకకు అందాన్ని ఇచ్చినట్లే అలంకారాలు కావ్య కన్యకకు మరింత అందాన్ని చేకూరుస్తాయి.

అలంకారాలు రెండు విధాలు. అవి

1. శబ్దాలంకారాలు 2. అర్థాలంకారాలు

## 1. శబ్దాలంకారాలు:

శబ్దం ప్రధానంగా కలిగినవి శబ్దాలంకారాలు.

**I. వృత్త్యానుప్రాసాలంకారాం :** ఒకే హల్లు పలుమార్లు వచ్చునట్లు చెప్పుట.

ఉదా॥ 1. సమద విపక్ష శిక్షణ విచక్షణ! దక్షిణ దోరనుక్షణ ఇందు "క్ష" అనే హల్లు పలుమారులు వచ్చింది.

2. అందంబందమై ఆనందం కనులవిందై డెందం బృందమైనది.

ఇందు బిందువుతో కూడిన హల్లు "ంద" పలుమారులు వచ్చింది.

### II. ఛేకానుప్రాసాలంకారం

రెండేసి హల్లులు అర్థ భేదం లేకుండా వెంట వెంటనే ప్రయోగించబడితే అది ఛేకాను ప్రాసమవుతుంది.

ఉదా॥ 1. హారతి హారతి కిచ్చిరి.

ఇందులో హారతి, హారితి అనే రెండు జంట పదాలు అర్థ భేదంతో వెంట వెంటనే ప్రయోగింపబడ్డాయి. మొదటి "హారతి" అనే దానికి కర్పూర హారతి అని, రెండవ హారతి అనే పదానికి "పేరు" అని అర్థభేదం కూడా ఉన్నందు వలన ఇది ఛేకానుప్రాసాలంకారమైంది.

### III. లాటానుప్రాసాలంకారం

అర్థభేదం, శబ్దభేదం లేకుండా అవే పదాలు తాత్పర్య భేదంతో రెండు సార్లు ప్రయోగింపబడితే అది లాటానుప్రాసం

ఉదా॥ 1.కమలాక్షు నర్చించు కరములు కరములు

ఇందులో కరములు (చేతులు) కరములు (శ్రేష్ఠమైన చేతులు) అని తాత్పర్య భేదం వలన ఇది లాటానుప్రాసాలంకారమైంది.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

## 2. అర్థాలంకారాలు:

అర్థం ప్రధానంగా గల అలంకారాలను అర్థాలంకారాలని అంటారు.

**I. ఉపమాలంకారం:** ఉపమాన ఉపమేయాలకు మనోహరమైన సామ్యాన్ని చెప్పిబడిన యెడల అది ఉపమాలంకారమగును.

ఇందులో నాలుగు ముఖ్యాంశాలు ఉన్నాయి.

1. ఉపమేయం – వర్ణింపదలచిన వస్తువు.
2. ఉపమానం – పోల్చబడు వస్తువు.
3. ఉపమావాచకం – పోలికను తెలుపునట్టిది.

   ఉదా॥ వలె, పోలె, పగిది, భంగి, రీతి.
4. సమానధర్మం – ఉపమాన ఉపమేయాలలో గల సమానధర్మాన్ని తెలుపునట్టిది.

   ఉదా॥ శ్రీరాముని ముఖం చంద్రబింబం వలె ప్రకాశించుచున్నది.

ఇందులో

శ్రీరాముని ముఖం – ఉపమేయం

చంద్రబింబం – ఉపమానం

వలె – ఉపమావాచకం

ప్రకాశించుచున్నది – సమాన ధర్మం.

శ్రీరాముని ముఖం చంద్రబింబం వలె ప్రకాశించుచున్నదని చక్కనైన రీతిలో పోలిక చూపబడింది.

**II. రూపకాలంకారం:** ఉపమాన ఉపమేయాలకు అభేదాన్ని చెప్పుట

**వివరణ:** ఉపమాన ధర్మాన్ని ఉపమేయంలో ఆరోపించడమే రూపకాలంకారమవుతుంది.

ఉదా॥ సంసార సముద్రాన్ని తరించడానికి విష్ణుసేవా నౌకయే సాధనం.

ఇందులో 'సంసారం – అనే సముద్రం' 'విష్ణుసేవ – అనే నౌక' ఇలా అభేదం చెప్పినట్లయితే రూపకాలంకారమవుతుంది.

**III. అతిశయోక్తి అలంకారం:** వస్తుధర్మాన్ని మించి అతిశయంగా చెప్పుట.

ఉదా॥ ఆ నగరంలోని మేడలు ఆకాశాన్ని అంటుతున్నాయి.

ఇందులో వస్తు ధర్మం – మేడలు చాలా ఎత్తుగా ఉండటం, అతిశయం – ఆకాశాన్ని తాకుతునట్లు చెప్పడం. మేడలు ఎంత ఎత్తుగా ఉన్నా ఆకాశాన్ని తాకటం వీలుకాని విషయం. ఆ విధంగా ధర్మాన్ని మించి అతిశయంగా చెప్పడం వలన ఇది అతిశయోక్తి అలంకారమవుతుంది.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

పద్యభాగం

విభాగం 9

# 9.1. గరుడ జంబుకోపాఖ్యానం

## అభ్యసన లక్ష్యాలు

- నక్క జిత్తులమారని తెలుసుకోవడం.
- జంతు పాత్రల సహాయంతో మానవులకు హితాన్ని ఉపదేశించడం.

### కవి పరిచయం

శ్రీమదాంధ్ర మహాభారతంలో నాల్గవ పర్వమైన విరాటపర్వం నుంచి చివరి పర్వమైన స్వర్గారోహణ పర్వం వరకు మొత్తం పదిహేను పర్వాలను ఒక్కచేతి మీదుగా తెలుగులోకి అనువాదం చేసిన మహాకవి తిక్కనసోమయాజి. తిక్కన పదమూడవ శతాబ్దానికి చెందినవారు.

తిక్కన నెల్లూరు సీమను పాలించిన మనుమసిద్ధి మహారాజు ఆస్థానంలో మంత్రిగా, ఆస్థానకవిగా ఖ్యాతి గడించారు. తిక్కన తన మొదటి కావ్యమైన నిర్వచనోత్తర రామాయణాన్ని మనుమసిద్ధికి అంకితమిచ్చారు. తిక్కన పంచమ వేదమైన ఆంధ్రమహాభారతాన్ని రచించి హరిహరనాథునికి అంకితం చేశారు. తిక్కనకు కవిబ్రహ్మ, ఉభయకవి మిత్రుడు అనే బిరుదులు ఉన్నాయి. తిక్కన తెలుగు కవులకు, సంస్కృత కవులకు ఉభయకవి మిత్రుడై మన్ననలను పొందారు.

ప్రస్తుత పాఠ్యభాగం శ్రీమదాంధ్ర మహాభారతం శాంతిపర్వం, తృతీయాశ్వాసం నుండి గ్రహించబడింది. ఈ కథను భీష్ముడు ధర్మరాజుకు చెప్పే సందర్భంలోనిది.

1. సీ.

గాంగేయుఁడిట్లనుఁ గౌంతేయఁపూర్వజు
నకు విదిశా పట్టణమున నొక్క
బాలుండు మృతుఁడైన బంధులు ప్రేత భూ
మికిఁగొనిపోయి యమేయశోక
వివశాత్ములై పలవింపంగా గ్రద్ద యొ
క్కటి వచ్చి మీర లిక్కడ భయంబు
దక్కి యేడ్చుచునుండఁ దగ దిదె క్రుంకెడు
బ్రొద్దు రాక్షసులును భూతములుఁ బి

www.Padasalai.Net

www.Padasalai.Net www.Trb Tnpsc.com


తే. శాచములు వ్రచ్చి తిన నిపుడేచి వచ్చు
జనన మరణముల్? వింతలె చన్న శిశువు
తోన యందుఱుఁ జనుటకుఁ బూనియుండు
వారలే? పొండు పీనుంగు వైచి వేగ.

2.క.★ తెగిపోయినవా రేడ్చిన
మగుడుదురే? వెఱ్ఱులార! మానుఁడు మీరుం
దెగుదురు తడసిన, నావుడు
నగు నట్టిద కర్జ, మనుచు నందఱు భీతిన్

3.వ. శవంబు విడిచి పోవంజూచిన, నొక నక్క
బొక్కలో నుండి వెడలి వారలతోడ నిట్లనియె

4.సీ. గ్రద్దమాటలకేల కడు భీతిఁ బొందితి
రక్కటా! బాలుని నఱవదను
నిటు వైచి పోవఁగా ళ్ళెట్లాడె నేద్వుఁడు
శోకంబు వోవ నిచ్చోటఁ గొంత
ప్రొద్దంతలో విధి క్రూరుండు గాకున్నఁ
బ్రాణంబు గ్రమ్మఱ రాక గల్గు
నో యెఱుంగుదురే; యినుండును నస్తాద్రిఁ
జేరఁడు, వెఱవక మీరు నిలువుఁ

తే. డనిన వారును మనమున నాసపుట్టి
మగిడి వచ్చిన గ్రద్ద యిమ్మందబుద్ధి
యైన నక్కమాటలు విననగునె? వికృత
మయ్యెఁ బీనుంగు, వచ్చునే యసువు లింక?



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

5.క. కడు బెట్టిదుండు కాలుఁడు
మిడుక మిడుక నపహరించు, మీరీ యాసల్
విడవుఁడు, బాలునికి సుగతిఁ
బడయుఁడు దానాదు లైన బహుధర్మములన్

6.వ. అని పలికిన నాగృధ్రంబు వచనంబు లాక్షేపించి యజ్జంబుకంబు
వారల నుద్దేశించి.

7.క. క్రూరంబు గృధ్ర మిట్టి కు
మారకునిం జూచి చూచి మసలకపోవన్
మీరెట్లోర్చెదరో క
న్నీరిటు నసుబోటులకును నిలువ కొలికెడున్.

8.క. దయమాలి పోవ నేటికిఁ?
బ్రయత్నమునఁ బొదువ దైవబలమున మీకుం
బ్రియ మెసఁగ బ్రదుకు బ్రదుకం
డయినను మఱి పోవరాదె? యని చెప్పుటయున్

9.వ. గ్రద్ద యిట్లనియె

10.ఆ.★ ఏను బుట్టివేయు నిన్నూఱు మున్నూఱు
గలవు వత్సరములు గాన నెందు
బాలు యౌవనస్థుఁ బ్రౌఢుని వృద్ధునిఁ
జచ్చిపోయి మగిడి వచ్చువాని

11.క. ఒకటి గలదు, వత్తురు వే
ఱొక గర్భంబునకు మృతులు నుక్కివమౌ న
క్కకు నేటి బుద్ధి పీనుఁగు
నకు బ్రదుకటె! కలుగు నిట్టి నవ్వులు గలవే?

12.సీ. అనవుడు నెగవెక్కియా బిడ్డవైచి పో
యెడు వారలకు నడ్డపడుచు నక్క
వినుఁడు రాఘవుఁడు నేర్పున బ్రదికింపఁడే
మృతుఁడైన భూసుర సుతుని మగుడ?
సృంజయు కొడుకు సచ్చిన నారదుఁడు ప్రభా
వంబునఁ గ్రమ్మఱ వానిఁదేఁడె?
యట్టుల యొక్క సిద్ధుఁ డమరుండు మీ యేడ్పు
లాలించి దయ బాలు నసువు లొసఁగె

మీకు తెలుసా?



- మహాభారతాన్ని "పంచమ వేదం"గా చెబుతారు.
- వ్యాసమహర్షి భారతాన్ని సంస్కృతంలో 1 లక్ష శ్లోకాలతో రాశారు.
- లోకహితాన్ని బోధించె " భగవద్గీత" ఇందులోనిదే.

www.Padasalai.Net

www.Padasalai.Net www.Trb Tnpsc.com

ఆ. నేని మేల కాదె! యిది యేల పోయెద?
రనిన వారు మగిడి యరుగుదెంచి
శిశువు శవము చుట్టుఁజేరి పెల్లేడ్చిరి
పనవిపనవి యంత నినుడుఁ గ్రుంకె.

13.వ. ఆ గృధ్రంబును జంబుకంబును నాఁకలిచేత వందురుచుండి తాన తాన బాలశవంబు నాహారంబు గొకొనుటకై యివ్విధంబునం దమతమ పల్కునేర్పున నజ్జనంబుఁగ్రమ్మఱించెఁ బ్రొద్దు గ్రుంకినం దా నచ్చోట నిలువనేరదు గావున గ్రద్ద యటమున్న వారు వోవునట్టి తెఱంగు మాటలాడె, రాత్రియైనం దనకు మేలుగావున నక్కవారలు దడయుటకుం దగిన చందంబుఁ జెప్పె, నది వాని తెఱంగు ప్రేతవనవిహారనిరతుం డగు శంకరుండు కరుణాకింకరుండు నగుట నప్పుడు

14.ఆ. అట్లు పనవియేడ్చు నజ్జనంబులకుఁ బ్ర
త్యక్షమై 'వరంబు లడుగుఁ' డనిన
సంప్రమోద భక్తి సంభ్రమ భరితులై
చక్క నవనిఁ జాఁగి మ్రొక్కి వారు.

ఆలోచించండి - చెప్పండి
- మహాభారతంలో ఎన్ని పర్వాలున్నాయి?
- ఉపాఖ్యానాలు అంటే ఏమిటి?
- భీష్ముని గొప్పతనమేమిటి?

15.క.★ బాల మరణ శోకంబునఁ
దేలకయుండంగఁ గావు దేవోత్తమ! నీ
వాలించిన బ్రదికితిమి ద
యాళుహృదయ! పార్వతీ ప్రియా! చంద్రధరా!

16.వ. అనుచు లేచి నిలుచుటయు శివుండా శిశుప్రాణంబు లొసంగి వీడు శతాయుస్సంపన్నుం డగువాఁడని యానతిచ్చి, యా గృధ్ర జంబుకంబులకు నాఁకలి యెన్నండును లేకయుండం బ్రసాదించి యంతర్హితుండయ్యె, సంతోషంబున నంతరంగంబులు నంగంబులుం బొదల నజ్జనంబులు బాలునెత్తికొని పలుమాఱుంజూచుచు, గౌఁగిలించుచుం జనిరి. గృధ్రంబును జంబుకం బును ముదంబునం బొంగుచుం బోయి తమతమ కులంబులలోఁ బ్రభూతంబులై ప్రవర్తిల్లె, నార్త జనబాష్ప ప్రమార్జనంబు ప్రభువులకుం
గర్తవ్యం బగుటకును నిజకార్యార్థులగు కపటుల
నేర్పు మాటల తెరువు లెఱింగికొనుటకును
నుదాహరణం బైన యీ గృధ్ర జంబుకోపాఖ్యానంబు.

17.క. వినినఁ బఠించిన వ్రాసినఁ
గొనియాడిన దురితపీడకుందొలఁగి నరుం
డనుపమ ధర్మములకు భా
జన మగు, నాయుః ప్రవృద్ధి సంపద నొందున్.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

భావాలు

1. ధర్మరాజుతో భీష్ముడు ఇలా అన్నాడు. విదిశాపట్టణంలో ఒక పిల్లవాడు చనిపోయాడు. అతడిని చుట్టాలు వల్లకాటికి తీసుకొని వెళ్ళారు. వారంతా మిక్కిలి దుఃఖంతో ఒంటిమీద తెలివి తప్పి గోడుగోడుమని ఏడుస్తున్నారు. ఒక గద్ద వచ్చి మీరు ఈ శ్మశానంలో భయపడకుండా ఏడుస్తూ ఉండటం మంచిది కాదు. చీకటి పడుతున్నది. ఈ సమయంలో రాక్షసులూ, భూతాలూ, పిశాచాలూ పీనుగులను చీల్చుకొని తినడానికి చెలరేగి వస్తాయి. చావు పుట్టుకలు ఇంతవరకు లేనివా ఏమి? చచ్చిపోయిన బిడ్డతో మీరంతా చనిపోవడానికి సిద్ధపడుతున్నారా? తొందరగా పీనుగును పాతేసి వెళ్ళండి.
2. చనిపోయినవారు ఎంత ఏడ్చినా తిరిగిరారు. పిచ్చిగా ఏడవటం మానుకొండి. ఆలస్యం చేస్తే మీరూ చావగలరు అన్నది గద్ద. అక్కడకు వచ్చిన చుట్టాలంతా అలాగే జరుగుతుందేమో అనుకుని భయపడ్డారు.
3. భయపడి పీనుగును విడిచిపెట్టి పోవాలనుకుంటున్నప్పుడు అపుడే కలుగులో (బొరియ) నుండి వెలుపలకు వస్తున్న నక్క ఇలా అన్నది.
4. "గద్ద మాటలకు అంత భయపడటం దేనికి? అయ్యో! చక్కటి పిల్లవాడిని ఇక్కడ పాతిపెట్టి వెళ్ళిపోవడానికి మీకు కాళ్ళు ఎలా వచ్చాయి? మీ కడుపుకోత తీరేదాక ఈ వల్లకాటిలోనే ఏడ్వండి. అంతలో బ్రహ్మ దయ ఉంటే పిల్లాడు బతుకుతాడో ఏమో? ఎవరికి తెలుసు. ఇంకా సూర్యుడు అస్తమించలేదు మీరు భయపడకుండా ఉండండి" అని నక్క చెప్పింది. అప్పుడు వారు ఆశతో తిరిగి వచ్చారు. గద్ద వచ్చిన వారిని చూచి, " ఈ మందమతి నక్క మాటలు వినవచ్చా? శవం రూపం చెడింది, పోయిన ప్రాణాలు మళ్ళీ వస్తాయా ఏమి?" అన్నది.
5. యముడు చాలా కఠినాత్ముడు. కుయ్యో మొర్రోమని బాధపడుతుండగా ప్రాణాలు తీసుకొని వెళ్ళిపోతాడు. మీ పిల్లవాడు ప్రాణాలతో వస్తాడని ఆశ వదలుకొని, దానధర్మాలు చేసి ఆ పిల్లవాడికి పుణ్యగతులు కలిగించండి."
6. అని చెప్పిన గద్ద మాటలను నక్క కాదని తోసిపుచ్చింది. ఆ పిల్లవాడి చుట్టాలతో ఇలా అన్నది.
7. గద్దది రాతి గుండె మీరు ఇలాంటి బిడ్డను చూస్తూ చూస్తూ వదలివెళ్ళడానికి ఎలా తట్టుకుంటారో? నా వంటి వాళ్ళకే కళ్ళు చెమ్మగిల్లుతున్నాయి.
8. నిర్దయగా వెళ్ళిపోవడం ఎందుకు? పంతంపట్టి తలపడండి. దైవం కలసివస్తే మీరంతా సంతోషించేటట్లు ఆ పిల్లవాడు లేచి వస్తాడు. అలా కాకపోతే అప్పుడు వెళ్ళొచ్చు" అని చెప్పగానే
9. గద్ద ఈ విధంగా చెప్పింది.
10. నేను పుట్టి పదిహేను వందల ఏళ్ళయింది. ఇంత సుదీర్ఘ కాలంలో చచ్చి తిరిగి బతికి వచ్చిన పసివాడినిగానీ, కుర్రవాడినిగానీ, వయసు వచ్చిన వాడిని గానీ, ముసలివాడిని గానీ ఎక్కడా చూడలేదు.
11. ఒక సంగతి చెబుతాను వినండి. చనిపోయిన వారు మరోజన్మ ఎత్తుతారు. జిత్తులమారి నక్కకు ఇదేమి బుద్ధి? శవం ఎక్కడైనా తిరిగి బతుకుతుందా? ఇలాంటి వింతలూ ఉన్నాయా?
12. గద్ద అలా అనగానే పైకి వెక్కి వెక్కి ఏడుస్తూ ఆ పిల్లవాడిని అక్కడే పాతిపెట్టడానికి వెళ్ళబోతున్న వాళ్ళకు నక్క అడ్డుపడింది. ఒక్క మాట వినండి అన్నది. మునుపు రఘురాముడు ప్రాణం పోయిన బాపడి

కొడుకును నేర్పుగా బతికించలేదా? నారదుడు తన మహిమ చూపి సృంజయుడనే రాజకుమారుడికి ప్రాణాలు పోయలేదా? ఆ విధంగానే ఒక సిద్ధుడైన దివ్యపురుషుడు మీ శోకాలు చెవినిబడి మీ పిల్లవాడికి ఊపిరి పోయవచ్చును. ఇది మీకు మంచిదే కదా! వెళ్ళిపోతారెందుకు అనగానే ఆ పీనుగ చుట్టాలందరూ వెనక్కి తిరిగి వచ్చి ఆ పీనుగు చుట్టూ చేరి పేరుపేరునా చెప్పుకుంటూ పెద్ద పెట్టున రాగాలు పెట్టి ఏడ్చారు. అంతలో సూర్యుడు అస్తమించాడు.

13. ఆ గద్దా, నక్కా ఆకలికి నకనకలాడుతూ దేని మట్టుకు అది ఆ పిల్లవాడి శవాన్ని పీక్కు తినాలని ఇలా మాటకారితనం చూపాయి. ఆ శవం చుట్టాలను వెనుకకు మళ్ళించాయి. చీకటి పడితే గద్ద ఉండలేదు, దానికి కళ్ళు కనబడవు కావున చీకటి పడక ముందే వారు తిరిగి వెళ్ళేటట్లు మాట్లాడింది. రాత్రి అయితే నక్కకు మేలు కావున వారు ఆలస్యం చేయడానికి అనువుగా చెప్పింది. ఇలా చెప్పడం ఆ జంతువుల స్వభావం. శ్మశానంలో విహరించాలనే కోరికతో దయాళువైన శివుడు ఆ సమయంలో

14. తలచుకొని తలచుకొని ఏడుస్తున్న అక్కడి వారి ఎదుటకు వచ్చి 'మీకేం కావాలో కోరుకోండి' అనగానే ఎంతో సంతోషించారు. భక్తి సంభ్రమాలతో తేలిపోతూ నేలమీద సాగిలపడి మొక్కారు. (మొక్కుతూ)

15. ఓ శివుడా! నీవు జాలిగుండె కలవాడవు. నెలవంకను నెత్తిన పెట్టుకొన్నవాడవు. పార్వతీ పతివి. దేవతలలో ఉన్నతుడివి. ఈ పిల్లవాడి చావు అనే దుఃఖంలో మునిగిపోకుండా మమ్ములను రక్షించు. నీవు మా మొర వింటే మేము బతికిపోయినట్టే.

16. అంటూ వాళ్ళు లేచి నిలబడ్డారు. శివుడు ఆ పిల్లవాడికి ప్రాణంపోసి 'వీడు నిండుగా నూరేళ్ళు బతుకుతాడు' అని చెప్పాడు. ఆ గద్ద, నక్కలను కనికరించి ఎన్నటికీ ఆకలి లేకుండేటట్లు చేసి మహాశివుడు కనుమరుగయ్యాడు. చెప్పలేనంత సంతోషంతో ఆ పిల్లవాడి చుట్టాలు ఆ పిల్లవాడిని ఎత్తుకొని పదే పదే చూసుకొంటూ కౌగలించుకొంటూ వెళ్ళారు. గద్దా నక్కా పట్టలేనంత సంతోషంతో ఉప్పొంగిపోతూ తమతమ కులంలో గొప్పవారయ్యారు. కష్టాలలో ఉన్నవాళ్ళ కన్నీరు తుడవటం రాజులు చేయాల్సిన పని అనీ, కడుపే కైలాసం అనుకొని తమ తమ పనులు చక్కబెట్టుకొనే మాయగాళ్ళ మాటకారితనాన్ని తెలుసుకొనడానికి మంచి ఉదాహరణ ఈ గద్దా నక్క కథ. ఈ కథను

17. విన్నా, చదివినా, రాసినా, మెచ్చుకొన్నా ఆ మనిషికి తను చేసిన పాపాల వలన కలిగే బాధ తొలగుతుంది. ఎంతో పుణ్యం వస్తుంది. జీవితకాలం పెరుగుతుంది. సకల సంపదలూ కలుగుతాయి.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| గృధ్రం | = | గ్రద్ద | జంబుకం | = | నక్క |
| మృతుడై | = | చనిపోయిన వాడై | ప్రేత భూమి | = | శ్మశానం |
| అమేయం | = | అధికం | పలవింపగా | = | విలపింపగా |
| క్రుంకుట | = | అస్తమించుట | పీనుగ | = | శవం |
| తెగిపోయిన | = | చనిపోయిన | మగుడ | = | తిరిగి |
| మానుడు | = | వదులుకొండి | భీతి | = | భయం |
| బొక్క | = | బొరియ | అబ్జం | = | తామర |
| వదనం | = | ముఖం | శోకం | = | దుఃఖం |
| విధి | = | బ్రహ్మ | క్రూరుడు | = | కసాయివాడు |
| ఇనుడు | = | సూర్యుడు | అస్త్రాద్రి | = | అస్తమించు కొండలు |
| వికృతం | = | వికారం | అసువు | = | ప్రాణం |
| కాలుడు | = | యముడు | మిడుకమిడుకన్ | = | పరితపిస్తుండగ |
| అపహరించు | = | ఎత్తుకొని పోవు | ఒలుకు | = | కారు |
| ఉక్కివయౌ | = | మాయలమారి అయిన | రాఘవుడు | = | రాముడు |
| భూసురుడు | = | బ్రాహ్మణుడు | పనవి పనవి | = | తలచి తలచి |
| సంప్రమోదం | = | సంతోషం | శత | = | నూరు |
| అంతర్హితం | = | అదృశ్యం | ఉపాఖ్యానం | = | ఉపకథ |
| దురితం | = | పాపం | ప్రవృద్ధి | = | అభివృద్ధి |

వివశాత్ములు = ఒంటి మీద తెలివి తప్పిన వారు

ప్రేతవనవిహారనిరతుడు = శ్మశాన వాటికలో తిరుగు శివుడు

వేయునిన్నూఱుమున్నూఱు = 1000 + 200 + 300 =1500

### పర్యాయపదాలు

1. భీతి – భయం, దిగులు, ఉద్వేగం
2. రాక్షసులు – అసురులు, దనుజులు, దైత్యులు
3. సంతోషం – ముదం, ప్రీతి, హర్షం

### నానార్థాలు

1. కాలుడు – యముడు, శివుడు, శని

www.Padasalai.Net

2. కుమారుడు – కుమారస్వామి, బాలుడు, యువరాజు
3. కులం – శరీరం, ఇల్లు, వంశం

## ప్రకృతి – వికృతి

1. యముడు – జముడు
2. కార్యం – కరం
3. బ్రహ్మ – బొమ్మ
4. ఆశ – ఆస

## సంధులు

1. ఇచ్చోటు = ఈ + చోటు – త్రిక సంధి
2. ఇమ్మందబుద్ధి = ఈ + మందబుద్ధి – త్రిక సంధి
3. వారేడ్చిన = వారు + ఏడ్చిన – ఉకారసంధి
4. దేవోత్తమ = దేవ + ఉత్తమ – గుణ సంధి
5. ఎట్లోనర్చెదరో = ఎట్లు + ఒనర్చెదరో – ఉకార సంధి
6. మాటలాడు = మాటలు + ఆడు – ఉకార సంధి

## సమాసాలు

1. అమరుడు – మరణం లేని వాడు – నఞ్ తత్పురుష సమాసం
2. భూసురుడు – భూమి యందు సురుడు – సప్తమీ తత్పురుష సమాసం
3. నక్క మాటలు – నక్క యొక్క మాటలు – షష్ఠీ తత్పురుష సమాసం
4. బహుధర్మములు – అనేకములైన ధర్మములు – విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
5. దానధర్మాలు – దానమును, ధర్మమును – ద్వంద్వ సమాసం
6. దైవబలం – దైవం యొక్క బలం – షష్ఠీ తత్పురుష సమాసం
7. చంద్రధరుడు – చంద్రుని ధరించినవాడు – బహు వ్రీహి సమాసం
8. మరణశోకం – మరణం వలన శోకం – పంచమీ తత్పురుష సమాసం

## ప్రశ్నలు

1. దుఃఖంతో బాధపడుతూ పిల్లవాడి శవంతో వచ్చిన బంధువులకు గద్ద ఏమి చెప్పింది?
2. గద్ద మాటలకు భయపడిన వారితో నక్క ఏమని చెప్పింది?
3. గద్ద నక్కల స్వార్థాన్ని తెలపండి.
4. శివుడిని బంధువులు ఏమి కోరుకున్నారు?
5. ఈ పాఠంలో తెలిపిన నీతిని పేర్కొనండి.

## విద్యార్థులకు సూచన

1. మీ గ్రంథాలయంలో ఇలాంటి కథలను సేకరించండి.
2. "తింటే గారెలే తినాలి వింటే భారతం వినాలి" అని ఎందుకన్నారో మీ స్నేహితులను అడిగి తెలుసుకోండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. ఇలాంటి కథలను మరిన్ని బోధించి విద్యార్థులలో జ్ఞానాన్ని పెంపొందించండి.
2. విద్యార్థులకు భారతంలోని 18 పర్వాలను గురించి అవగాహన కలిగించండి.

## ప్రణాళికా పనులు

1. భారతంలోని పర్వాల పేర్లను సేకరించండి.
2. భారతంలోని కర్ణుని దానశీలతను గూర్చి తెలుసుకోండి.
3. వేదాలు ఎన్ని? అవి ఏవి? వాటిని గూర్చి తెలుసుకోండి.

మూలం – ఆంధ్రమహాభారతం, శాంతి పర్వం.

సూక్తి

ఎప్పుడూ ప్రయత్నించని వ్యక్తి కంటే
ప్రయత్నించి విఫలమైన వ్యక్తి మేలు.

www.Padasalai.Net

గద్యభాగం

విభాగం 9

# 9.2. ధర్మదీక్ష

– పిలకా గణపతిశాస్త్రి

## అభ్యసన లక్ష్యాలు

- అన్ని ప్రాణులనూ జాలితో, దయతో చూడాలనే ఆలోచనను పిల్లల్లో పెంపొందించడం.
- ఎవరి పని వారు సక్రమంగా చేస్తే సత్ఫలితాలు వాటంతట అవే వస్తాయని గ్రహించడం.

### కవి పరిచయం

పిలకా గణపతిశాస్త్రిగారు తూర్పుగోదావరి జిల్లాలోని కట్టుంగ గ్రామంలో 1911 ఫిబ్రవరి 24న జన్మించారు. విజయనగరంలో విద్యనభ్యసించారు. సాహిత్య విద్యా ప్రవీణ, ఉభయ భాషా ప్రవీణ పూర్తి చేశారు. 'రత్నపుహారం' వీరి తొలి రచన. "సాహిత్య విద్యా ప్రవీణ" బిరుదాంకితులు. ఆంధ్రశిల్పి అను పత్రికకు సంపాదకులు. రాజమండ్రిలోని ఆంధ్రయువతీ సంస్కృత పాఠశాలలోను, కందుకూరి వీరేశలింగం పంతులు పాఠశాలలోనూ పండితులుగా పనిచేశారు. వీరు రచించిన "విశాల నేత్రాలు" అను నవలకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ బహుమతి లభించింది. మీనాంబిక, మణిదీపిక, కాశ్మీర పట్టమహిషి, ప్రాచీన గాథాలహరి, నాగమల్లిక, అందని చందమామ అనునవి ఇతర రచనలు. సంస్కృత, బెంగాలీ భాషల నుంచి అనేక అనువాదాలు చేశారు. వీరి రచనలు సరళమైన అలంకారిక శైలిలో ఉంటాయి.

ప్రస్తుత పాఠ్యభాగం 'ప్రాచీన గాథాలహరి' నుండి గ్రహించబడింది.

ఆవుదూడ 'అంబా' అని గొంతెత్తి అరిచింది! గోధూళి వేళ అయ్యేసరికి ఆళవీగ్రామంలో నందగోపాలుని ఆలమంద అంతా తిరిగి వచ్చేసింది. కాని ఒకే ఒక్క ఆవు మాత్రం తిరిగి రాలేదు.

బాగా చీకటి పడింది. అయినా ఆవు తిరిగి రాలేదు. గోశాలలో గోవత్సాలన్నీ తోకలెత్తి పెట్టి ఎంతో సంతోషంగా పాలు కుడుచుకుంటున్నాయి. కాని తిరిగిరాని ఆ ఆవుని తలచుకొని దాని లేగదూడ మాత్రం 'అంబా అంబా' అని అదేపనిగా అరవడం మొదలుపెట్టింది. ఆ దూడ పుట్టినప్పటి నుంచీ నందగోపాలుని ఇల్లంతా పాడి పంటలతో కలకలలాడింది.

అందుచేత ఆ ఆవన్నా, ఆ దూడన్నా నందగోపాలునికెంతో ఇష్టం. అది అదే పనిగా అరవడం మొదలుపెట్టేసరికి అతనికారాత్రి మరి అన్నం సయించలేదు. రాత్రి తెల్లవార్లూ నందగోపుడు అదేమైపోయిందో అని ఆరాటపడుతూనే ఉన్నాడు.


www.Padasalai.Net

మరునాడు తెల్లవారుఝామునే లేచి, ఆవును వెదకి పట్టుకోవడం కోసం ఆళవీ గ్రామానికి సమీపంలో ఉన్న అడవికి బయలుదేరి వెళ్ళాడు.

నందుడు ఊరి పొలిమేర సమీపించేసరికి పొద్దుపొడిచింది. పొరుగూళ్ళ జనం తీర్థప్రజలాగ ఆళవీ గ్రామానికి నడిచి వస్తున్నారు. కాని నందుడొక్కడు మాత్రం గ్రామ సమీపంలో ఉన్న అడవికి బయలుదేరి వెళుతున్నాడు! ఆ ప్రజానీకం ముఖాలన్నీ అరుణోదయకాంతులలో నూతనానందావేశాలతో కళకళలాడుతున్నాయి. చిన్న, చిన్న పసిపాపలను కూడా వెంటబెట్టుకొని వారంతా ఎక్కడికి వెళుతున్నారో అని నందుని హృదయాంతరాళంలో జిజ్ఞాస రేకెత్తింది. నడవలేక నడవలేక నడుస్తున్న ఓ ముసలి తాత దగ్గరికి వెళ్ళి నెమ్మదిగా అడిగాడు.

"ఎక్కడికి తాతా! ఈ ప్రయాణం!"

"ఆళవికి పోతున్నాను బాబూ!"

"ఏమిటి విశేషం!"

"నీకింకా తెలియదా?"

"నాకేమీ తెలియదే!"



"ఈ వేళ ఉదయమే గౌతమబుద్ధులు ఆళవికి విచ్చేస్తున్నారట! ఆ మహాత్ముని ఒక్కసారి కళ్ళార సందర్శించి వద్దామని బయలుదేరాను. తిరిగీ ఈ జన్మలో మరి ఆయన సందర్శన భాగ్యం కలుగుతుందో! కలగదో!" అని ఆ వృద్ధుడొక పెద్ద నిట్టూర్పు విడిచిపెట్టాడు. నందగోపుడతన్ని మళ్ళీ అడిగాడు.

"వారీవేళంతా ఆళవిలోనే ఉంటారా?"

"మధ్యాహ్న భిక్ష ముగించుకొని వెంటనే తిరిగి శ్రావస్తీ నగరానికి వెళ్ళిపోతారట!"

"అయ్యో! అలాగా!" అని నందగోపుడు తిరిగీ నిట్టూర్పు విడిచిపెట్టాడు. ముసలితాత అతని వాలకం చూచి ఇలా అడిగాడు

"మీదేవూరు నాయనా?"

"ఆళవీ గ్రామమే"

"అలాగా! అయితే పొరుగూళ్ళ జనం అంతా తీర్థ ప్రజలాగ ఇక్కడికే వస్తూంటే నీవు ఉన్న గ్రామం విడిచిపెట్టి పోతావేమయ్యా!" అని ఒక చిరునవ్వు విసిరాడా ముసలితాత. నందుడతనికి తన ప్రయాణ కారణం తెలియజేశాడు. అడవిలో ఆ ఆవు ఏ పులివాత పడిందోనని భయపడుతున్నానని కూడా అన్నాడు. ఆ మాట విన్న తరువాత ముసలితాత మరి అతని మాటకడ్డు చెప్పలేక తన దారిని వెళ్ళిపోయాడు. అతని వెంట ఇంకా ఎందరెందరో పరిసర గ్రామస్థులు ఆళవీ గ్రామం వైపు నడిచి వెళ్ళారు.


kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

అది చూడగానే నందగోపాలుని హృదయంలో ఆరాటం ప్రారంభమైంది. గోవు గొడవ విడిచిపెట్టి తాను కూడా వారి వెంటపడి పోవాలని అనుకున్నాడు. వెంటనే వెనక్కి తిరిగి రెండు మూడడుగులు వేశాడు.

అంతలో అతని హృదయంలో లేగదూడ 'అంబా' అని అరిచినట్టయింది. ఆవు ఒంటరిగా అడవిలో పులివాత పడిపోతున్నట్టు కనబడింది! 'అంబా' అని గుండె పగిలిపోయేలా అరిచినట్టు వినబడింది!

అది నందగోపాలుని ఇంట పుట్టిన ఆవు. క్రమంగా అతని పాపలతోబాటే పెరిగి పెద్దదయింది. అతని పాపలందరూ ఆ ఆవుపాలు తాగి క్రమంగా పెరిగి పెద్దవారైనారు. నందుడు కూడా క్రమక్రమంగా వారితో బాటే ఆ ఆవు పాలు తాగి పెద్దవాడైనాడు.

ఇటీవల ఆ ఆవుకొక కోడెదూడ పుట్టింది. అంతవరకు పుట్టినవన్నీ పెయ్యదూడలే. కోడె పుట్టిన వేళా విశేషమేమోగాని ఆనాటి నుండి నందగోపుని ఇల్లంతా పసిపాప నవ్వులతో కలకలలాడింది. అతని గుండెలో మళ్ళీ ఆ లేగదూడ 'అంబా' అని అరిచినట్లు వినబడింది!

నందగోపాలునికిక కాలుసాగలేదు. ముందుగా తొందర తొందరగా అడవికి వెళ్ళి ఆవును వెదికి పట్టుకొని ఆ తరువాతే గౌతమదేవుని సందర్శించాలని అనుకొన్నాడు. ఒకవేళ తాను తిరిగి వచ్చేసరికి తథాగతుడు గ్రామం విడిచి వెళ్ళిపోతే! ఇక మళ్ళీ ఆయన ధర్మ ప్రసంగం వినే అదృష్టమే కలుగదేమోనని నందగోపాలునికెంతో భయం వేసింది. తాను చేసుకున్న పూర్వపుణ్యం అంతే అనుకొని ఒక్క వేడి నిట్టూర్పు విడిచిపెట్టాడు. తొందర తొందరగా ఆవును వెదికి పట్టుకుని తిరిగి వచ్చి, అధమ పక్షం గౌతమదేవుని దర్శన భాగ్యమైనా పొందవలెనని సంకల్పించాడు. బాగా తొందరగా అంగలు వేసుకుంటూ అడవిలోకి వెళ్ళిపోయాడు.

నందగోపుడు ఆవు కోసం అడవి అంతా గాలించేసరికి మిట్ట మధ్యాహ్నం అయింది. ఎండనెత్తి మాడ్చివేస్తుంది. లోలోపల ఆకలి దహించి వేస్తోంది. నాలుక పిడచ గట్టుకు పోతోంది. అయినా నందుడు తన పట్టు విడవలేదు.

అంతలో అడవిలో ఎక్కడో మారుమూలగా ఒక ఆర్తనాదం వినబడింది. నందునికది ఆవు 'అంబా' అని పిలిచిన పిలుపులాగే స్ఫురించింది. గబగబా చెట్లు, పుట్టలు దాటి ఆ పిలుపు వినిపించిన ప్రదేశానికి చేరుకున్నాడు. అక్కడ హఠాత్తుగా అతనికొక పెన్నిధి కనిపించినట్టయింది!

**మీకు తెలుసా?**

అష్టాంగ ధర్మాలు

1. సమ్యక్ దృష్టి
2. సమ్యక్ వాక్కు
3. సమ్యక్ కర్మ
4. సమ్యక్ సంకల్పం/లక్ష్యం
5. సమ్యక్ చేతన/మనస్తత్వం
6. సమ్యక్ జీవనం
7. సమ్యక్ వ్యాయామం
8. సమ్యక్ భావన

(సమ్యక్ అంటే సత్యమైన)

అది నందుడు చిన్నప్పటి నుండి పెంచి పెద్ద చేసిన ఆవు! అడవిలో దారి తప్పి తిరుగుతూ మాటిమాటికీ 'అంబా – అంబా' అని అరుస్తుంది. ఏ పెద్ద పులినో చూసి బెదిరిపోయి కంగారుగా పరుగెత్తి ఉండవచ్చుననీ, అందువల్లనే అడవిలో దారితప్పి తికమకలు పడుతూ ఉండవచ్చుననీ నందగోపాలకుడు ఊహించాడు. వెంటనే దాన్ని వెంటబెట్టుకొని ఇంటికి బయలుదేరాడు.

ఆవుతో అతడు గ్రామం పొలిమేర చేరుకునేసరికి మిట్టమధ్యాహ్నం దాటిపోయింది. తొందర తొందరగా నడిచి వెళ్ళి బుద్ధదేవుని ధర్మబోధ వినాలని అనుకొన్నాడు. ఆ అదృష్టం కలిసి రాకపోతే పోనీ అధమం ఒక్కసారి

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

కళ్ళారా ఆ మహామహుని సందర్శన భాగ్యమైన పొందవలెనని ఉవ్విళ్ళూరిపోతూ గౌతమదేవుడు శిష్యగణంతో విశ్రమించిన వటవృక్షం వైపు సాగిపోయాడు. గోవు కూడా అతని వెంట ఒక చిన్న లేగదూడలా నడిచిపోయింది.



ఆనాడు ఆళవీ గ్రామంలో అరుణోదయ కాంతులు, కాషాయాంబరధారులైన బౌద్ధభిక్షుక సమూహాలు ఒకేసారిగా ప్రత్యక్షమైనాయి. ఆ భిక్షువులతో గౌతమదేవుని ముఖజ్యోతి అప్పుడప్పుడే ఉదయిస్తున్న భానుబింబంలా మెరిసింది.

అది చూసి ఆళవీ గ్రామస్థులందరూ భిక్షువులందరికీ ఎదురేగి అతిథి సత్కారాలతో ఎంతో ఆప్యాయంగా ఆదరించారు. విశాల వటవృక్షచ్ఛాయల్లో వారందరికీ విడుదులేర్పాటు చేశారు.

తరువాత క్రమక్రమంగా భిక్షాసమయం ఆసన్నమయ్యింది. భిక్షుకులందరూ తమతమ భిక్షాపాత్రలు ధరించి ఆళవీ గ్రామంలో ప్రవేశించారు. కాని గ్రామస్థులెవ్వరు దానికనుమతించలేదు. తామంతా ప్రత్యేకంగా వారికి విందు చేయబోతున్నామనీ, ఆ విందారగించవలసిందనీ పరిపరివిధాల ప్రాధేయపడ్డారు. భిక్షువులు మొదట తమ భిక్షాధర్మం విసర్జించడానికి అంగీకరించలేదు. చిట్ట చివరికి ఆచార్యదేవుని అనుజ్ఞపై ఆ విందు భోజనానికంగీకరించారు.

కొంతసేపటికి శ్రమణుకులందరూ భోజనాలు ముగించుకొని ప్రశాంత వట తరుచ్ఛాయలో సమాసీనులైనారు. అప్పటికించుమించుగా రెండు యామాల కాలం గడిచిపోయింది. తథాగతుడు వటవృక్ష మూలంలో అమర్చిన సుఖాసనంపై విశ్రమించి ఎవరి కోసమో ఎదురుచూస్తున్నట్లుగా ఆళవీ గ్రామం పొలిమేరల వైపు అవలోకిస్తున్నాడు.

భోజనానంతరం ఆయన చేసే ధర్మబోధనలను ఆలకించవలెననే ఆసక్తితో ఆళవీ గ్రామస్థులందరూ ఉత్కంఠతో తహతహలాడిపోతున్నారు. కాని వారందరికి బుద్ధదేవుని ముఖంలో కేవలం ప్రశాంత మౌనముద్ర మాత్రమే ప్రత్యక్షమైంది. అలా ఎంతసేపు వేచి ఉన్నా ఒక్క పలుకైనా ఆయన నోటి నుండి వెలువడలేదు.

క్రమక్రమంగా మూడో యామం కూడా గడిచిపోయింది. గౌతమదేవుని విశాల నేత్రాలు అప్పుడెవరి కోసమో నిరీక్షిస్తున్నట్టుగా స్ఫురిస్తున్నాయి. ఆ నిరీక్షణ తాత్పర్యమేమో ఎవరికీ అవగాహన కాలేదు. కొందరు భిక్షువులకు అదేమీ బోధపడక ఆచార్యుని వలనే తాము కూడా దిక్కులు చూడడం మొదలుపెట్టారు. కాని ఎంతసేపటికీ ఏమీ ఫలితం కలగలేదు.

అంతట ఆనతి దూరంలో గంభీరంగా ఒక 'అంబా'రవం వినిపించింది. అందరూ అటువైపు చూశారు. గౌతమ బుద్ధుని నేత్రాలంతకు పూర్వం నుండి ఆ వైపే పరికిస్తున్నాయి.

అంతలో గోవును వెంటబెట్టుకుని తొందర తొందరగా అంగులు వేసుకుంటూ వస్తూన్న నందగోపాలుడు అనతి దూరంలో ప్రత్యక్షమైనాడు. కాని భిక్షువులెవరూ అతని వైపంత ఆత్రంగా పరిశీలించలేదు. అయితే గౌతముని

నేత్రాలు నిశ్చలంగా అతని ఆగమనమే నిరీక్షిస్తున్నట్లున్నాయి. దానికి కారణమేమో వారెవరికీ బోధపడలేదు.

నందుడంతలో గోవును వట వృక్షచ్ఛాయలో నిలిపి నురుగులు గక్కుకుంటూ పరుగెత్తుకు వచ్చి బుద్ధదేవుని పాదాలపై సాగిలపడ్డాడు. కొంతసేపటికి లేచి అతివినయంగా దోసిలి ఒగ్గి నిలబడ్డాడు. చివరికెలాగైనా దర్శన భాగ్యమైనా లభించింది గదా! అని ఎంతో సంతోషించాడు. వెంటనే గౌతముడు లేచి నిలబడ్డాడు. వెనువెంటనే భిక్షువులందరు లేచి నిలుచున్నారు! బుద్ధదేవుడెంతో ఆత్రంగా పక్కనే నిలబడిన భిక్షువులతో

"ఇంకా భోజన పదార్థాలేమైనా మిగిలి ఉన్నాయా?" అన్నాడు.

భిక్షువులు "లేకేమి? సమృద్ధిగానే ఉన్నాయి" అన్నారు.

"అయితే వెంటనే ఆ నందగోపునికి తృప్తిదీరా భోజనం పెట్టించండి! తొందరగా వెళ్ళండి" – అన్నాడు. వెంటనే కొందరు భిక్షువులు నందగోపాలకుని వెంటబెట్టుకొని భోజనశాలలోకి వెళ్ళిపోయారు. నందగోపునికి అన్నం కనబడగానే పంచప్రాణాలు లేచివచ్చాయి. గత రాత్రి నుండి ఆ క్షణం వరకు అతడు ఆకలితో నకనకలాడుతున్నాడు. ఆకలితో నవనాడులు కుంగిపోతున్నాయి. అయినా ఆ అన్నం చూసేసరికి అతనికి ఇంటి దగ్గర కట్టివేసిన ఆవుదూడ జ్ఞాపకం వచ్చింది. అక్కడికతని ఇల్లు కొంచెం దగ్గరలోనే ఉంది.

ఇక అతనికా అన్నం మీద దృష్టిపోలేదు. అంతలో ఇంటి దగ్గర లేగదూడ 'అంబా' అని గొంతెత్తి అరిచింది. అది వినగానే మర్రివృక్షం నీడ కింద నిలబడిన నందగోపుని గోవంతకన్నా గట్టిగా అరిచింది. నందగోపుడన్నం తినకుండా లేచి నిలుచున్నాడు. కాని అతని కెదురుగా గౌతమ బుద్ధుడు నిలబడి చిన్న చిరునవ్వు చిందిస్తూ ఇలా అన్నాడు.

**ఆలోచించండి – చెప్పండి**

- గోవ్యాఘ్రకథను గుర్తుకు తెచ్చుకొని అందులోని నీతిని తెలపండి.
- నిరుపేదల ఆకలి బాధను గుర్తించి వారికి ఎలా సాయపడాలో తెలపండి.

"నాయనా! నీ లేగదూడ పలుపుతెంచుకొని మర్రి నీడలో నిలబడిన తల్లిదగ్గరికి వచ్చి తనివితీరా పాలు కుడుచుకుంటుంది. తొందరలేదులే! నెమ్మదిగా భోజనం చెయ్యి! అన్నాడు. గౌతముడు వటచ్ఛాయ విడిచిపెట్టి భోజనశాలలో ప్రవేశించినట్లు అంత వరకు నందగోపుడు గమనించనే లేదు. ఆయన స్వయంగా అక్కడికి వచ్చి నందగోపునికి కావలసిన భోజన పదార్థాలన్నీ వడ్డింపజేస్తున్నాడు. ఆ ఆప్యాయత చూసేసరికి నందగోపుని హృదయం ద్రవించి నీరైపోయింది.

తథాగతుడు నందగోపుని భోజనం పూర్తి అయ్యే వరకు అతని పక్కనే కూర్చున్నాడు. ఎంతో ఆప్యాయంగా అతని గోవు గురించీ, కోడెదూడను గురించీ ఎన్నెన్నో కుశల ప్రశ్నలు వేశాడు. నందగోపుడు తన కోడెదూడ నుదుటి మీద నల్లని మచ్చలను గురించీ, ఒంటి మీది సుడులను గురించీ ఎవరికీ తెలియని రహస్య సాముద్రిక విషయాలెన్నెన్నో ఏకరువు పెట్టాడు. ప్రత్యేకంగా వంశపారంపర్యంగా గ్రహించిన కొన్ని గోసాముద్రిక రహస్యాలను ఆచార్యదేవునికి ఎరుకపరిచాడు. ఆయన అవన్నీ విని తిరిగీ కొన్ని కొన్ని చిన్న సందేహాలు తీర్చవలసిందని

www.Padasalai.Net

అభ్యర్థించారు. నందగోపుడెంతో చనువుతో అవన్నీ ఆచార్యదేవునికి ఉపదేశించాడు.

అంతేగాక నందగోపుని భోజనం ముగిసే వరకు ఆయన ధర్మబోధలేమీ తలపెట్టనే లేదు. చుట్టూరా నిలిచిన కొందరు భిక్షువులకు వారి ప్రసంగాలన్నీ కేవలం ఇద్దరు గోపాలకుల ప్రసంగాలలా వినిపించాయి! వారంతా నోట మాటలేక అలాగే ఆ విడ్డూరాన్ని తిలకిస్తూ నిలుచుండిపోయారు.

నందగోపుని భోజనానంతరం బుద్ధదేవుడతనిని వెంటబెట్టుకొని నెమ్మదిగా వట వృక్షచ్ఛాయకు తిరిగి వచ్చాడు. వెంటనే అష్టాంగ ధర్మ ప్రవచనం ప్రారంభమైంది. అమృత వర్షప్రాయమైన ఆ ప్రసంగం ఆలకిస్తూ భిక్షువులు, ఆళవీ గ్రామస్థులు ఆనంద తరంగాలలో తలమునకలైనారు. ధర్మప్రవచనం చేస్తూన్నంతసేపు బుద్ధదేవుడు చిరునవ్వులతో నందగోపాలుని వైపు అలవోకగా తిలకిస్తూనే ఉన్నాడు.

అది చూసి భిక్షువులు కొందరు ఆశ్చర్యపడ్డారు. మరికొందరిలో కొంచెం అసూయ కూడా బయలుదేరింది. అయినా కొందరు ధర్మప్రవచనం ముగిసే వరకు ఎలాగో అలాగ నిగ్రహం అవలంభించారు. క్రమక్రమంగా కొంతసేపటికా ధర్మప్రవచనం ముగిసింది. తరువాత బుద్ధదేవుడు నందగోపునికి ధర్మదీక్ష అనుగ్రహించాడు.

వెంటనే బౌద్ధ శ్రమణకులు, గౌతమబుద్ధుడు శ్రావస్తీ నగరానికి ప్రయాణమైనారు.

దానితో అంత వరకు నిగ్రహం అవలంబించిన శ్రమణకులలో కొంచెం చలనం, కలకలం బయలుదేరాయి. మరికొందరు కొంచెం బిగ్గరగానే గుసగుసలు మొదలుపెట్టారు!

వారి గుసగుసలకు కొంచెం కారణం లేకపోలేదు. ఇన్నాళ్ళ నుండి జరుగుతున్న ధర్మప్రసంగంలో గౌతమబుద్ధుడు స్వయంగా ఎవరినీ భోజన విషయమై ప్రశ్నించి ఉండలేదు.

ఈనాడాయన ఎంతోసేపటి నుండి వేచి ఉన్న భిక్షువులను, ఆళవీ గ్రామస్థులను ఉపేక్షించి స్వయంగా దగ్గర కూర్చుని నందగోపుని భోజనం ముగిసేదాకా ధర్మ ప్రవచనం ప్రారంభించనేలేదు. ఇక నందగోపుని విషయం చూస్తే అతడేమీ గొప్ప వాడు కాదు. వట్టి అమాయకుడు.

అలాంటి సామాన్యుని భోజన విషయంలో గౌతమదేవుని కంతటి పక్షపాతం కలగవలసిన అవసరమేమి కలిగింది?

వారి గుసగుసలావిధంగా సాగిపోయాయి. క్రమంగా అవి బుద్ధదేవునికి వినిపించేటంత బిగ్గరగా విజృంభించాయి.

ప్రశాంతంగా శ్రావస్తీ నగరం వైపు సాగిపోతున్న సిద్ధార్థుడా మాటలు విని మరి అడుగు వెయ్యకుండా అలాగే నిలబడి గుసగుసలాడుకొంటున్న శ్రమణకులవైపు చూశాడు. వారిలో ఒక శ్రమణకునితో ఆ గుసగుసలకు కారణమేమని ప్రశ్నించాడు. దానితో భిక్షువులందరూ నిలబడిపోయారు. ఒక శ్రమణకుడు ఆచార్యునికి ఆ భిక్షువుల రహస్య సంభాషణలన్నీ తెలియజేశాడు.

అవి విని బుద్ధుడొక చిరునవ్వు నవ్వాడు. ఆ చిరునవ్వు చూసి భిక్షువులందరు నిర్ఘాంతపోయారు.

బుద్ధదేవుడతి ప్రశాంత స్వరంతో ఇలాగన్నాడు.

“నందగోపాలకుడు నిన్నటి నుండి ఎంతో క్షుధార్తుడై ఉన్నాడు. కనుకనే అతనికి ఆ విధంగా భోజనం పెట్టించాను. ‘క్షుధ’ యాతనలన్నింటిలోనూ అత్యంత దుస్సహమైన యాతన! జీవ చైతన్యమే ఆ యాతనానినాదం! ఇది సవ్యగ్బుద్ధితో అవగాహన చేసుకొన్న వారందరికీ నిర్వాణం కరతలామకం!”

అది వినగానే శ్రమణకులందరు పశ్చాత్తాప్తులై వంచిన తలలింక ఎత్తలేదు. అంతలోనే గౌతముని

www.Padasalai.Net www.Trb Tnpsc.com

గంభీరవాణి ప్రతి ధ్వనించింది.

"నాయనా! నందగోపాలకుని సరళ వర్తనం, సాధుస్వభావం మీరెరుగరు. ఎంతగా ఆకలి చిచ్చు వేధించినా అతడు తన గోపాలక ధర్మం విస్మరించలేదు! అతని గోవాత్సల్యం అపారం! ముప్ఫయి క్రోశాల దూరం నడిచి, ఇంతగా శ్రమపడి ఈ ఆళవీ గ్రామానికెందుకు వచ్చానో మీరెవరైనా ఎరుగుదురా?"

ఆ ప్రశ్నతో గుసగుసలాడిన శ్రమణక బృందం శిరస్సులింకా బాగా కిందికి వంగిపోయాయి.

'ఆ నందగోపాలకుని కోసమే!' అన్నాడు బుద్ధదేవుడు. అది విని శ్రమణకులందరూ నందగోపాలకుని వైపెంతో గౌరవ భావంతో చూశారు. కొందరతనిని సమీపించి సవినయంగా చేతులెత్తి నమస్కరించారు.

గోవులు, గోవత్సాలతో ఆళవీగ్రామం పొలిమేరవరకు బుద్ధదేవుని వెంటసాగిపోతున్న నందగోపాలుడాచార్యదేవుని మాటలు విని గౌతమదేవునికి, శ్రమణకులకు ఎంతో భయభక్తులతో సాగిలపడి, లేచి నిలబడి అమాయకంగా ఇలా అన్నాడు.

"బాబూ! నేనేమీ ఎరుగని వట్టి అమాయకున్ని! అయితే ఆ మహారాజులు నాలాంటివారే! మందలో ఒక్క గోవు తప్పిపోయినా మరి వారికిక అన్నపానాలు సయించవు! వారి మనసు అప్పుడే తీసిన వెన్నపూసలాంటిది!" ఆ అమాయక ప్రసంగం వినగానే శ్రమణకులందరి ముఖాలలోనూ చిరునవ్వులు తాండవించాయి.

తరువాత నందగోపుడెంతో ఆప్యాయంగా లేగను దగ్గరకు తీసుకొని దాని నుదిటిపై ముద్దుల వర్షం కురిపించాడు. దాని మూలంగానే తనకంతటి అదృష్టం కలిగిందని లోలోపల ఎంతో మురిసిపోయాడు.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| గోధూళి వేళ | = | సాయంసంధ్యా సమయం |
| ఆలమంద | = | ఆవుల గుంపు |
| తీర్థప్రజ | = | పుణ్యక్షేత్ర సందర్శనానికి పోవు ప్రజలు |
| విడిది | = | అతిథుల వసతి గృహం |
| గోసాముద్రికం | = | ఆవుల గురించి చెప్పేశాస్త్రం |
| ఉవ్విళ్ళూరు | = | తహతహలాడు |
| అధమం | = | కనీసం |
| భానుబింబం | = | సూర్యుని వలె |
| ఛ్ఛాయ | = | నీడ |
| క్షుధ | = | ఆకలి |
| యామం | = | జాము |
| శ్రమణకులు | = | బౌద్ధ ధర్మాన్ని పాటిస్తూ బుద్ధుడి శిష్యులుగా ఉండేవారు. |

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com



www.Padasalai.Net

## పర్యాయపదాలు

1. అడవి - అరణ్యం, కాననం, కాంతారం
2. ప్రయాణం - గమనం, ప్రస్థానం, యాత్ర
3. అతిథి - అగంతకుడు, ఆవేశికుడు, విందు
4. పుట్టుక - ఉత్పత్తి, భవం, జననం

## నానార్థాలు

1. అమృతం - సుధ, సోమరసం, మధురం
2. గోవు - ఆవు, బాణం, యజ్ఞం
3. పాలు - భాగం, వంతు, క్షీరం
4. భాగ్యం - అదృష్టం, శుభం, ధనం

## ప్రకృతి - వికృతి

1. రాత్రి - రేయి
2. దూరం - దవ్వు
3. ప్రయాణం - పయనం
4. ధర్మం - దమ్మం

## సంధులు

1. అరుణోదయం = అరుణ + ఉదయం - గుణసంధి
2. నూతనానందం = నూతన + ఆనందం - సవర్ణదీర్ఘసంధి
3. నందగోపుడతన్ని = నందగోపుడు + అతన్ని - ఉకారసంధి

## సమాసాలు

1. శిష్యగణం - శిష్యుల యొక్క గణం - షష్ఠీ తత్పురుష సమాసం
2. అష్టాంగధర్మాలు - ఎనిమిది సంఖ్యగల ధర్మాలు - ద్విగు సమాసం
3. అమృతం - మృతం లేనిది - నఞ్ తత్పురుష సమాసం
4. గంభీరవాణి - గంభీరమైన వాణి - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

## ప్రశ్నలు

1. నందగోపుడు ఆరాటపడటానికి గల కారణం ఏమి?
2. నందగోపునికి ఆ ఆవంటే ఎందుకంత ఇష్టం?
3. కవి గౌతమబుద్ధుడుకు ఏయే పేర్లను ఉపయోగించాడు?
4. నందగోపాలుడి గుణగణాలను వర్ణించండి.
5. గౌతమ బుద్ధుడు నందగోపాలుడిపై వాత్సల్యాన్ని ఎలా చూపించాడు? దానికి కారణాలు ఏమిటి?

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

### విద్యార్థులకు సూచన

1. విద్యార్థి దశలో పిల్లలు కర్తవ్య నిర్వహణను అలవరుచుకోవాలి.

### ఉపాధ్యాయులకు సూచన

1. 'భూతదయ'ను గూర్చి అవగాహన కల్పించి విద్యార్థుల్లో అలాంటి గుణాలను పెంపొందించండి.

### ప్రణాళికా పని

ఈ రోజుల్లో కాలుష్యం, ఇతర కారణాల వలన కొన్ని పక్షులు, జంతువులు కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడింది. వీటిని కాపాడుకోవలసిన ఆవశ్యకతను వివరిస్తూ కింది వాటిలో ఒకదాన్ని తయారుచేయండి.

1. పోస్టర్స్ 2. కరపత్రం 3. ప్రసంగ పాఠం

సూక్తి

"కపట మానవ ప్రేమ కన్నా ....
కల్మషంలేని మూగజీవుల అనుబంధం మిన్న"

www.Padasalai.Net

ఉపవాచకం

విభాగం 9

# 9.3. తరిగొండ వెంకమాంబ



www.Padasalai.Net

శ్రీరంగం నుండి కొందరు విద్యార్థులు తమ ఉపాధ్యాయులతో పాటు తిరుమల శ్రీవేంకటేశ్వరుని దర్శించడానికి విహార యాత్రకు బయలుదేరారు. అక్కడ కలియుగ వైకుంఠుడు, భక్తుల కొంగు బంగారమైన శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించారు. అంతేగాక అక్కడ ఉన్న చారిత్రక ప్రదేశాలను కూడా దర్శిస్తున్నప్పుడు వారికి విశేష పూజలందుకుంటున్న ఒక శిలామూర్తి కనిపించింది. ఆ శిలామూర్తి ఎవరని పూజారిని అడుగగా ఆమె శ్రీ వేంకటేశ్వరుని పరమ భక్తురాలు "తరిగొండ వెంకమాంబ"ని తెలిపాడు. ఈ సందర్భంలో ఆమె జీవిత విశేషాలను పూజారిని అడిగి తెలుసుకోవడమే ఈ సంభాషణ ఉద్దేశం.

విద్యార్థులు : పూజారి గారు! పూజలందుకొంటున్న ఈ శిలామూర్తి ఎవరండీ!

పూజారి : పిల్లలూ! ఈమె పేరు తరిగొండ వెంకమాంబ. శ్రీ వేంకటేశ్వరస్వామికి పరమ భక్తురాలు.

విద్యార్థులు : అలాగా! ఆ పరమ భక్తురాలి గురించి మాకు చెబుతారా?

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

పూజారి : తప్పకుండా... చెబుతాను.... వెంకమాంబ చిత్తూరు జిల్లా, గుర్రంకొండ మండలం, తరిగొండ గ్రామ వశిష్ఠ గోత్రులైన కావాళ్ళ కృష్ణమాచార్యులు, మంగమాంబ దంపతులకు 1730లో జన్మించారు. ఆమె తల్లిదండ్రులకు లేక లేక కలిగిన సంతానం కాబట్టి వారు వెంకమాంబను శ్రీ వేంకటేశ్వరస్వామి వరప్రసాదంగా భావించారు.

విద్యార్థులు : ఓ... అయితే వెంకమాంబ దాదాపు 290 సం॥లకు పూర్వం జన్మించారన్నమాట!

పూజారి : అవును పిల్లలూ....!

విద్యార్థి : వెంకమాంబ బాల్యం గురించి చెప్పండి పూజారి గారు?

పూజారి : వేంకటేశ్వరుని అనుగ్రహం వలన జన్మించిందని తల్లిదండ్రులు వెంకమాంబను చాలా గారాబంగా పెంచారు. బాల్యం నుంచే దైవభక్తి ఎక్కువ. వారి కులదైవమైన తరిగొండ శ్రీలక్ష్మీ నృసింహస్వామి అన్నా, శ్రీ వేంకటేశ్వరుడన్నా వెంకమాంబకు భక్తి ఎక్కువ. ఆనాటి సాంప్రదాయాన్ని అనుసరించి వెంకమాంబకు బాల్యంలోనే వివాహం చెయ్యాలని నిశ్చయించారు. పెళ్ళికి ఒప్పుకోని వెంకమాంబ వేంకటేశ్వరస్వామినే భర్తగా భావించింది. కూతురి మాట కాదని పదేండ్లకే బలవంతంగా తల్లిదండ్రులు ఆమెకు వివాహం చేశారు. కానీ వెంకమాంబ సదా దైవభక్తితో కాలం గడిపేది. పెళ్లైన కొంత కాలానికే వెంకమాంబ భర్త మరణించాడు.

విద్యార్థి : అయ్యో! వెంకమాంబ చిన్న తనంలోనే భర్తను కోల్పోయిందా! ఆ తర్వాత ఏమైంది పూజారి గారు?

పూజారి : సమాజం దృష్టిలో వితంతువైనా, వెంకమాంబ శ్రీ వేంకటేశ్వరున్ని భర్తగా భావించడంతో ముత్తైదువుగానే జీవించింది. కృష్ణమాచార్యులు కూతురి మానసిక స్థితి సరిగ్గా లేదనుకుని వితంతువైన వెంకమాంబను రూపాంతర సుబ్రహ్మణ్య యోగి దగ్గరకు తీసుకెళ్ళాడు. అప్పుడాయన వెంకమాంబకు "బ్రహ్మవిద్యోపదేశం" చేశారు. పంచదశి మంత్రాన్ని, నారసింహ మంత్రాన్ని ఉపదేశించారు. అంతేకాకుండా యోగాభ్యాస పద్ధతులను బోధించారు. బ్రహ్మవిద్యా రహస్యాలను విశదీకరించారు.

విద్యార్థులు : అలాగా... చాలా ఆసక్తికరంగా ఉంది పూజారిగారు.

పూజారి : అవును నాయనా! ఆ తర్వాత వెంకమాంబ గురువుల ఆశీస్సులతో మంత్ర జపాన్ని, యోగవిద్యను శ్రద్ధతో సాధన చేసింది. ఒకరోజు హఠాత్తుగా వెంకమాంబకు దివ్యజ్ఞాన సిద్ధి కలిగింది. సరస్వతీ కటాక్షం లభించింది. అప్పటి నుంచి యోగ సాధన, కవిత్వ రచన ఆమెలో సమున్నత స్థాయిలో గుభాళించాయి. తన ఆత్మ సాక్షాత్కార ఇతివృత్తాంతాన్ని తాను రచించిన "శ్రీ వేంకటాచల మాహాత్మ్యం" కావ్యంలో రెండు పద్యాల రూపంలో ప్రస్తావించారు.

విద్యార్థులు : వెంకమాంబ బాల్యంలో చదువుకోలేదు కదా పూజారి గారు, మరి వెంకమాంబ కావ్యాలు ఎలా రాయగలిగారు?

పూజారి : మంచి ప్రశ్న వేశారమ్మా... వెంకమాంబ బాల్యంలో ఓనమాలు దిద్దకపోయినా, వ్యాకరణాన్ని ఔపోసన పట్టకపోయినా, అలంకార శాస్త్రాన్ని అభ్యసించకపోయినా, ప్రాచీన కావ్యాలను

పఠించక పోయినా తరిగొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి అనుగ్రహంతో యోగ విద్య పాటవం, గురుదేవుల ప్రోత్సాహం, వాగ్దేవీ కృపతో తన ఇష్ట దైవం "తరిగొండ నృసింహ దయాపయోనిధి" అని సంబోధిస్తూ ఒక శుభ సమయంలో కవితా రచనకు శ్రీకారం చుట్టింది.

విద్యార్థులు : ఇది చాలా గొప్ప విషయం పూజారిగారు. తరిగొండ వెంకమాంబ గురించి చెపుతుంటే ఇంకా వినాలనిపిస్తోంది. ఆ తర్వాత ఏమైంది పూజారి గారు...? వెంకమాంబ ఎప్పుడు తిరుమలకు చేరుకున్నారు?

పూజారి : చెబుతాను...బాబూ! భర్త చనిపోయినా ముత్తైదువులా జీవితం గడుపుతున్న వెంకమాంబ ప్రవర్తన అప్పటి గ్రామ ప్రజల కోపానికి కారణమైంది. ఈ వ్యవహారాన్ని వివరించడానికి పుష్పగిరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ అభినవోద్ధండ విద్యా నృసింహభారతి తరిగొండ విచ్చేశారు. ఆయన వెంకమాంబతో ఎంతో వాదోపవాదనలు చేసిన తర్వాత ఆమె ఎంతో తపశ్శక్తి కలిగిన గొప్ప భక్తురాలని అంగీకరించారు. సాధ్వి అయిన వెంకమాంబపై ఆంక్షలు పెట్టకూడదని ప్రజలకు హితవు పలికారు. తర్వాతర్వాత జరిగిన కొన్ని సంఘటనల దృష్ట్యా వెంకమాంబ ప్రసన్న ఆంజనేయస్వామి విగ్రహం వెనుక యోగ నిష్ఠలో కాలం గడిపారు. అంతర్వాణి ప్రబోధం మేరకు తన పతిగా భావించిన శ్రీ వేంకటేశుని నిలయమైన తిరుమలకు వెళ్ళాల్సిన సమయం ఆసన్నమైందని భావించి తిరుమలకు అడవి మార్గం ద్వారా బయలుదేరి వెళ్ళారు.

విద్యార్థులు : ఓహ్... ఆ కాలంలో వెంకమాంబ సామాజికంగా ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నారన్న మాట! అయినా ఆమె తన దైవభక్తిని వదల్లేదు. పూజారి గారు... తిరుమలలో వెంకమాంబ ఎక్కడ ఉండేవారు?

పూజారి : తిరుమలలో స్వామివారి గుడికి ఉత్తర దిక్కున వెంకమాంబ నివాసం ఉండేది. భక్తులు దానిని తరిగొండమ్మ మఠం అని, తరిగొండమ్మ తోట అని పిలిచేవారు.

విద్యార్థి : మేము తప్పకుండా అక్కడికి వెళ్ళి చూస్తామండీ! ఇంకా వెంకమాంబ విశేషాలను చెప్పండి పూజారి గారు...!

పూజారి : తప్పకుండా బాబూ! శ్రీవారికి పూల మాలలు, తులసి మాలలు సమకూర్చడానికి తిరుమల పాపవినాశం కాలిబాట పక్కన ఓ తటాకాన్ని తవ్వించింది. అది 'అమ్మోరమ్మ బావి'గా ప్రసిద్ధి చెందింది. బావి తవ్వేటప్పుడు అడ్డుపడిన బండలు బద్దలు చేయడానికి గంగాభవానిని ప్రార్థించింది. ఆ గంగా మాతే ఇక్కడ "బాటగంగమ్మ" గా ప్రసిద్ధి చెందింది. ఇలా వెంకమాంబ మహత్తులు జన బాహుళ్యంలో ఎక్కువ ప్రాచుర్యం పొందాయి.

విద్యార్థులు : వెంకమాంబ ఎంత గొప్ప భక్తురాలు...! పూజారి గారు. మేము తరికొండ వెంకమాంబ అన్నదాన సత్రాన్ని చూశామండి. దాని గురించి కొంచెం వివరిస్తారా?

పూజారి : అలాగే నాయనా! వెంకమాంబ స్వామి వారికి ఎన్నో ఉత్సవాలు, అన్న దానాలు చేశారు. ప్రతియేట నృసింహ జయంతి ఉత్సవాలు, అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ ఉండేవారు. ఈ ఉత్సవాలు, అన్నదానాలు నిమిత్తం ఎందరో రాజులు, జమీందారులు, పాలెగార్లు, ధనిక స్వాములు, రైతులు ఇలా అందరూ ధన సహాయం, భూరి విరాళాలు అందజేసేవారు. ఈ మేరకు దాన పత్రాలు సైతం

తయారైనాయి. పూర్వం ఎక్కడైతే భక్తులకు వెంకమాంబ అన్నదానం చేశారో అక్కడే ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానం వారు మాతృశ్రీ తరిగొండ వెంకమాంబ పేరుతో అన్నదాన సత్రాన్ని నిర్మించి నిత్యం వేలాదిమందికి అన్నదానం చేస్తున్నారు.

విద్యార్థులు : మేము కూడా తిరిగి వెళ్ళేలోపు తరికొండ వెంకమాంబ అన్నదాన సత్రంలో భోజనం చేస్తాం... పూజారి గారు. ఇంతకు ముందు వెంకమాంబ కావ్యాలు రాశారని చెప్పారు కదా! ఏ ఏ కావ్యాలు రాశారో మాకు తెలియజేయండి పూజారి గారు!

పూజారి : తప్పకుండా చెబుతాను. వెంకమాంబ భక్తితో పాటు ఆమె సారస్వత యజ్ఞం కూడా నిర్విఘ్నంగా కొనసాగింది.

1. తరిగొండ నృసింహ శతకం
2. నరసింహ విలాస కథ
3. శివ నాటకం
4. పారిజాతపహరణ సత్కృతి (యక్షగానం)
5. రాజయోగ సారం
6. కృష్ణ నాటకం
7. రమా పరిణయమనే పెండ్లి పాట
8. చెంచు నాటకమను కథ
9. ద్విపద భాగవతం
10. కృష్ణమంజరీ ద్విపద
11. శ్రీ రుక్మిణీ నాటకం
12. గోపికా నాటకం
13. వేంకటాచల మాహాత్మ్యం
14. ముక్తి కాంతా విలాసం ...... ఇలా మొత్తం 18 కావ్యాలను రాశారు.

విద్యార్థులు : అవునా?ఇన్ని రచనలు రచించారా? ఎంత గొప్ప కవయిత్రి వెంకమాంబ! వారు రచించిన రచనలు ఇప్పుడు లభ్యమవుతున్నాయా పూజారి గారు?

పూజారి : పరమయోగిని, భక్తకవయిత్రి వెంకమాంబ సారస్వతాన్ని, జీవనఔన్నత్యాన్ని లోకానికి చాటాలన్న ఉద్దేశంతో తి.తి.దే. వారు తరిగొండ వెంకమాంబ వాఙ్మయ ప్రాజెక్టుని నెలకొల్పారు. ఈ ప్రాజెక్టు తరపున వెంకమాంబ రచనలను ప్రచురిస్తున్నారు, సి.డి, డివిడిలను రూపొందిస్తున్నారు.

విద్యార్థులు : అలాగా.... మేము కొన్ని పుస్తకాలను తప్పకుండా కొనుక్కుని చదువుతాం పూజారిగారు.

పూజారి : అలాగే నాయనా! తప్పకుండా చదవండి.

విద్యార్థులు : వెంకమాంబ జీవితం చివరి కాలం ఎలా గడిచింది పూజారి గారు?

పూజారి : పరమ భక్తురాలు, మహాజ్ఞాని తరికొండ వెంకమాంబ 1817లో ఈశ్వర నామ సంవత్సరం శ్రావణ శుద్ధ నవమి నాడు పద్మాసినియై నిర్వికల్ప సమాధిలో కుండలినీ శక్తిని షట్చక్రాల గుండా ప్రేరేపించి సహస్రారంలో ఉత్తేజం చేసుకొని పరమపదం చేరుకుంది. ఆ సాధ్వీమతల్లి సజీవ సమాధిగా మారిన స్థలంలో బృందావనం వెలిసింది. భక్తులు ఈనాటికి అక్కడికి వెళ్ళి దర్శించుకొని తరిస్తున్నారు.

విద్యార్థులు : నిజంగా వెంకమాంబ కారణజన్మురాలు పూజారి గారు. అటువంటి గొప్ప భక్తురాలు, మానవతా మూర్తి గురించి ఎన్నో విషయాలు మాకు తెలియజేశారు. మాతృశ్రీ వెంకమాంబను గురించి తెలుసుకున్నాక మా ఈ విహారయాత్ర పరిపూర్ణమైందని భావిస్తున్నాం. వెంకమాంబ గురించి ఇన్ని విషయాలు విపులంగా మాకు తెలిపిన మీకు మా హృదయపూర్వక ధన్యవాదాలు పూజారిగారు.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. తరిగొండ వెంకమాంబ బాల్యం గురించి తెలపండి.
2. తరిగొండ వెంకమాంబ యోగసాధన, మంత్రోపదేశాలను వివరించండి.
3. వెంకమాంబ రచనలను పేర్కొనండి.
4. వెంకమాంబ పేరు మీద తిరుమల తిరుపతి దేవస్థానంవారు అమలు చేస్తున్న పథకాలను తెలపండి.

**సూక్తి** అన్నీ భగవంతుడిపైనే ఆధారపడ్డాయన్నట్లు ప్రార్థించు.
అన్నీ నీపైనే ఆధారపడ్డాయన్నట్లు శ్రమించు.

www.Padasalai.Net

విభాగం 9

# 9.4. పారిభాషిక పదాలు

**1. ఔపవిభక్తికాలు:** ఇ,టి,తి అనేవి ఔపవిభక్తికాలు. ఇవి విభక్తి ముందు చేరతాయి/వస్తాయి.

(లేదా)

ఇవి కొన్ని పదాలకు విభక్తులు చేరినపుడు వస్తాయి.

ఉదా॥ ఇ - ఊరు - ఊరిని

టి - గూడు - గూటియందు

తి - నూయి - నూతిలో

**2. సముచ్చయం:** పదాలుగాని, వాక్యాలుగాని కలుపునవి .

ఉదా॥ ను, యును అయినను, కాని

**3. ఆమ్రేడితం:** ద్విరుక్తం యొక్క పరరూపం ఆమ్రేడితం. ఒక పదం రెండుమార్లు పలుకబడినపుడు, రెండవసారి పలుకబడిన పదం ఆమ్రేడితం.

ఉదా॥ 1. కడ + కడ = కట్టకడ

2. బయలు + బయలు = బట్టబయలు

**4. స్త్రీసమం:** ప్రథమా విభక్తి ఏకవచన ప్రత్యాయాలైన డు,ము,వు,లు చివర చేరనట్టి పదాలను, స్త్రీ లింగాలను తెలిపే పదాలను, అచ్ఛిక పదాలను 'స్త్రీ సమాలని' అంటారు. (డు,ము, వు,లు చేర్చడానికి వీలుకాని శబ్దాలు. ఇవి లింగ శబ్దాలు కావు. అయినా స్త్రీలింగ శబ్దాల లక్షణాన్ని కలిగియుంటాయి.)

ఉదా॥ దూత, గోడ, అన్న

**5. ద్విత్వం:** ఒకే విధమైన రెండు హల్లుల కలయిక

ఉదా॥ అమ్మ, అన్న, మొగ్గ

**6. సంయుక్తం :** వేర్వేరు హల్లుల కలయిక సంయుక్తం

ఉదా॥ కన్య, విద్య, పుత్రుడు

**7. శబ్దపల్లవం:** ధాతువులకు క్రియాపదాలకు, నామవాచకాలకు మరికొన్ని ధాతువులు చేర్చి ప్రయోగిస్తే అవి వేరే అర్థాన్ని ఇస్తాయి. అవి కొత్త ధాతువులుగా ఏర్పడుతాయి. వాటినే 'శబ్దపల్లవాలని' అంటారు.

ఉదా॥ 1. మేలు + కొను = మేలుకొను.

2. పండు + కొను = పండుకొను

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

**8. ద్రుతం:** 'న' కారాన్ని ద్రుతం అని అంటారు. ద్రుతం అంటె అవసరం లేనిచో కరిగిపోయేది అని అర్థం. ఇది పొల్లు నకారంగా (న్) కూడా ఉండవచ్చును.

ఉదా॥ 1. కొఱకున్ – కొఱకు

2. వచ్చినను – వచ్చిన

**9. ద్రుతప్రకృతికం:–** ద్రుతం అంతమందు గల పదాలను దృతప్రకృతికమని అంటారు.

ఉదా॥ పలికెన్, అతనిని

**10. ధాతువు:** ఎటువంటి ప్రత్యయాలు చేరని క్రియల మూలరూపాన్ని 'ధాతువు' అంటారు.

ఉదా॥ చదువు, వచ్చు, తిను

**11. ఆగమం:** సంధి జరిగేటప్పుడు ఉన్న అక్షరానికి తోడుగా మరొక అక్షరం లేక వర్ణం కొత్తగా (మిత్రుని వలె) వచ్చి పక్కన చేరడాన్ని 'ఆగమం' అని అంటారు.

ఉదా॥ 1. మా + అమ్మ – 'య్' అనేది ఆగమంగా రాగా మా+య్+అ = మాయమ్మ.

**12. ఆదేశం:** ఉన్న అక్షరాన్ని తోసివేసి, దాని స్థానంలో వేరొక అక్షరం లేక వర్ణం వచ్చి చేరడాన్ని 'ఆదేశం' అని అంటారు.

ఉదా॥ కూర + కాయ = కూరగాయ

**13. గ్రామ్యం:** వ్యాకరణ విరుద్ధమైన భాష

ఉదా॥ వస్తాడు, ఇస్తాడు

**14. ఆత్మనేపదం:** క్రియాఫలం కర్తకు చెందునట్లు తెలుపు క్రియ

ఉదా॥ కమల వండుకొనెను

**15. పరస్మైపదం:** క్రియాఫలం ఇతరులకు చెందునట్లు తెలుపు క్రియ

ఉదా॥ కమల వండెను.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

పద్యభాగం

విభాగం 10

# 10.1. రంతి దేవుని చరిత్రం

– బమ్మెర పోతన

## అభ్యసన లక్ష్యాలు


- **"దానం"** గొప్పతనాన్ని తెలుసుకోవడం.
- పోతన పద్యాల మాధుర్యాన్ని తెలుసుకోవడం.

## కవి పరిచయం



శ్రీనాథుని సమకాలికులలో అగ్రగణ్యుడు పోతన. ఈయన పూర్తి పేరు బమ్మెర పోతన. పోతన తల్లి లక్కమాంబ, తండ్రి కేతనామాత్యుడు. పోతన 15వ శతాబ్దానికి చెందినవారు వీరి నివాసం ఓరుగల్లు సమీపంలో గల "బమ్మెర" అని, కడప మండలంలో గల "ఒంటి మిట్ట" అని వివిధ వాదాలు ఉన్నాయి.

సంస్కృతంలో వేదవ్యాస మహర్షి రచించిన శ్రీమద్భాగవతాన్ని, శ్రీమదాంధ్ర మహాభాగవతంగా పోతన ఆంధ్రీకరించారు. భాగవతంలోని భాగాలను స్కంధాలు అని అంటారు. భాగవతంలో 12 స్కంధాలు ఉన్నాయి. భాగవతం కల్పవృక్షంతో పోల్చబడింది. పోతన ఇతర రచనలు వీరభద్ర విజయం, భోగినీ దండకం, నారాయణ శతకం మొదలైనవి. ఈయన బిరుదు "సహజ పండితుడు". ఈయన రచనాశైలి మృదుమధురంగా ఉంటుంది.




శ్రీకృష్ణుని చరిత్రయే భాగవతంలోని ప్రధాన వస్తువు. దీనిలో శ్రీకృష్ణుని లీలలతో పాటు యయాతి చరిత్ర, భరతుని చరిత్ర, శ్రీరామ చరిత్ర, పరశురాముని చరిత్ర, రంతిదేవుని చరిత్ర మొదలైన కథలు ఉన్నాయి. ప్రస్తుత పాఠ్యభాగం "రంతిదేవుని చరిత్రం" భాగవతంలోని నవస్కంధం నుండి గ్రహించబడింది. రంతిదేవుడు తన దగ్గర ఉన్న వాటినన్నింటిని దానం చేసిన రాజు. రంతిదేవుని దాన గుణాన్ని, తన దగ్గరవున్న వాటిని ఇతరులకు దానం చేసే విధానాన్ని పోతన తన పద్యాలతో మృదుమధురమైన శైలితో తెలిపారు. ఈ కథను శుకమహర్షి పరీక్షిత్తు మహారాజుకు చెప్పు సందర్భంలోనిది

www.Padasalai.Net

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com



1. సీ. రాజవంశోత్తమ! రంతిదేవుని కీర్తియేల? చెప్పఁగ విను మిందు నందు
నా రాజు దన సంచితార్థంబు లన్నియు నెడపక దీనుల కిచ్చి యిచ్చి
సకుటుంబుడై ధైర్యసంయుతుండై పేదయై కూడు నీరులే కధమవృత్తి
నెందేని నలువది యెనిమిది దివసముల్ చరియింప నొకదివసంబు రేపు

ఆ. నెయ్యిపాయసంబు నీళ్ళును గలిగిన,
బహుకుటుంబ భారభయముతోడ
నలసి నీరువట్టు నాఁకలియును మిక్కి,
లొదవఁ జూచి కుడువ నుత్సహించె.

2. వ. అయ్యవసరంబున

3. సీ. అతిథిభూసురుఁ డొక్కఁడాహార మడిగిన గడపక ప్రియముతో గారవించి
హరిసమర్పణ మంచు నన్నంబులో సగ మిచ్చిన భుజియించి యేగె నాతఁ;
డంతలో నొకశూద్రుఁ డశనార్థియై వచ్చి పొడసూపులే దనఁబోక తనకు
నున్న యన్నములోన నొకభాగ మిచ్చిన సంతుష్టుఁడై వాఁడు సనిన వెనుక

### ఆలోచించండి - చెప్పండి

- రంతిదేవుడు ఏ దానం చేసినందుకై స్వర్గాన్ని పొందాడు?
- రామాయణ, భారత, భాగవతాల్లో మీకు తెలిసిన దానకర్తలను గూర్చి ఆలోచించి చెప్పండి.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

ఆ. కుక్క గమియుఁ దాను నొక్కఁడేతేర నా,
యన్న శేషమిచ్చి సన్నయమున
వాని మ్రొక్కి పంప వరుసతోఁ జండాలుఁ
డొక్కఁ డరుగుదెంచి చక్క నిలిచి.

4.క. ★ హీనుఁడఁ, జండాలుండను,
మానవకులనాథ! దప్పి మానదు, నవలం
బోనేర, నీకుఁ జిక్కిన,
పానీయము నాకుఁ బోసి బ్రతికింపఁగదే!

5.వ. అనిన వాని దీనాలాపంబులకు గరుణించి, రాజిట్లనియె.

6.ఉ. ★ అన్నము లేదు, కొన్ని మధురాంబువు లున్నవి, ద్రావుమన్న, రా
వన్న, శరీరధారులకు నాపద వచ్చిన వారి యాపదల్
గ్రన్నన మాన్చి వారికి సుఖంబులు సేయుటకంటె నొండు మే
లున్నదె? నాకు దిక్కు పురుషోత్తముఁ డొక్కఁడ సుమ్ము పుల్కసా!

7.వ. అని పలికి

8.మ. బలవంతంబగు నీరువట్టున నిజప్రాణాంతమై యున్నచో
నలయం డేమియు, వీని హృజ్జ్వరము నాయాసంబు ఖేదంబు నా
జలదానంబున నేఁడు మాను ననుచున్ సర్వేశ్వరాధీనుఁడై
జలముల్ వోసెను రంతిదేవుఁడు దయం జండాలపాత్రంబునన్.

9.వ. తదనంతరంబ, బ్రహ్మాదిదేవతలు సంతోషించి, రంతిదేవునికి మేలు సేయం దలంచి, నిజాకారంబులతో ముందట నిలువంబడి యా రాజు ధైర్య పరీక్షార్థంబు దమ చేసిన వృషలాదిరూపంబు లగు విష్ణుమాయ నెఱింగించిన, నా నరేంద్రుం డందఱికి నమస్కరించి

10.క. వారల నేమియు నడుగక,
నారాయణభక్తి తన మనంబున వెలుఁగన్
ధీరుం డాతఁడు మాయా,
పారజ్ఞుం డగుచుఁ బరమపదముం బొందెన్

11.క. ఆ రాజర్షిని గొలిచిన,
వారెల్లఁ దదీయయోగవైభవమున శ్రీ
నారాయణ చింతనులై,
చేరిరి యోగీశు లగుచు సిద్ధపదంబున్.



**మీకు తెలుసా?**

- భాగవతంలోని యయాతి చరిత్ర, భరతుని చరిత్రను గూర్చి తెలుసుకోండి.

12.వ. ఇట్లు రంతిదేవుండు విజ్ఞాన గర్భిణియగు భక్తివలనఁ బరమ పదంబునకుం జనియె.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

భావాలు

1. ఓ పరీక్షిన్మహారాజా! రంతిదేవుని కీర్తి గురించి చెప్పవలసిన అవసరం లేదు. అయినా విను. ఆ రాజు దీనులందరికి తాను సంపాదించిన ధనాన్ని దానం చేశాడు. చాలా పేదవాడైనప్పటికీ ధైర్యం మాత్రం వదలకుండా కుటుంబంతో సహా నలభై ఎనిమిది రోజులు ఆహారం, నీళ్ళు లేక సంచారం చేశాడు. ఒకరోజు ఉదయం ఆ రంతిదేవునికి నెయ్యి, పాయసం, నీళ్ళు లభించాయి. అవి తనకున్న పెద్దకుటుంబానికి సరిపోతాయో, లేదో అనే భయం కలిగింది. ఆకలి, దాహం అధికం కాగా ఆ పదార్థాలను చూచి తినడానికి ఉత్సాహపడ్డాడు.

2. ఆ సమయంలో

3. ఒక బ్రాహ్మణుడు అతిథిగా వచ్చి ఆహారం అడిగాడు. రంతిదేవుడు అతనిని గౌరవించి "హరి సమర్పణం" అంటూ అన్నంలో సగ భాగమిచ్చాడు. అతడు భుజించి వెళ్ళేలోపు ఒక శూద్రుడు భోజనం కోరి వచ్చాడు. అతనికి మిగిలిన అన్నంలో ఒక భాగం ఇవ్వగా సంతోషంగా వెళ్ళాడు. అతను వెళ్ళిన వెంటనే కుక్కల గుంపుతో మరొకడొచ్చాడు. మిగిలిన అన్నాన్ని రంతిదేవుడు అతనికి ఇచ్చేశాడు. వెంటనే చండాలుడు ఒకడు వచ్చి సమీపంలో నిలబడ్డాడు.

4. ఓ రాజా! నేను హీనుడను, చండాలుడను, నాకు ఎక్కువ దాహంగా ఉంది. ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేకున్నాను. నీ దగ్గర ఉన్న ఆ నీళ్ళను నాకు ఇచ్చి నన్ను బతికించు అన్నాడు.

5. చండాలుడు పలికిన దైన్యమైన మాటలకు జాలిపడి రంతిదేవుడు ఇలా అన్నాడు.

6. ఓ పులస్కా! నా వద్ద అన్నం లేదు. కొన్ని మధురజలాలు ఉన్నాయి. రా! తాగు. జీవులకు కష్టం వచ్చినప్పుడు వారి ఆపదలను తొలగించి, వారికి సుఖం కలిగించడం కంటె మేలు ఏముంది. "నాకు పురుషోత్తముడే దిక్కు".

7. ఈ విధంగా మాట్లాడి

8. అమితమైన దాహంతో ప్రాణం పోయే స్థితిలో ఉన్న అతనికి ఎలాంటి బాధ కలుగుకూడదు. నేను ఇచ్చే ఈ జలంతో హృదయతాపం, ఆయాసం, బాధ తీరిపోవాలని అనుకుంటూ పరమేశ్వరునిపై అపార నమ్మకం కలిగిన రంతిదేవుడు దయతో ఆ చండాలుని పాత్రలో మధురమైన నీటిని పోశాడు.

9. ఆ తరువాత, బ్రహ్మాది దేవతలు సంతోషించి, రంతిదేవునికి మేలు చేద్దామని, మారువేషాలు విడిచి తమ తమ ఆకారాలతో రాజు ముందు నిలబడ్డారు. రాజు ధైర్యాన్ని పరిక్షించాలనే ఉద్దేశంతో తాము ధరించిన శూద్ర బ్రాహ్మణాది రూపాలతో కూడిన విష్ణుమాయను తెలిపారు. ఆ రంతిదేవుడు వచ్చిన దేవతలందరికి చేతులు జోడించి నమస్కరించెను.

10. రంతిదేవుడు ధీరుడు, మాయా జ్ఞానాన్ని ఎరిగినవాడు. అందుకే ప్రత్యక్షమై వచ్చిన దేవతలను భూలోక సౌఖ్యాలను కోరలేదు. నారాయణునిపై అచంచలమైన భక్తి హృదయంలో ఉప్పొంగగా రంతిదేవుడు మోక్షాన్ని పొందెను.

11. రాజర్షి అయిన రంతిదేవుని సేవించిన వారందరు, అతని యోగ మహిమవల్ల హరిచింతన కలవారై, యోగీశ్వరులై, మహాయోగులు, సిద్ధులు ఉండే గొప్ప పదవిని పొందారు.

12. రంతిదేవుడు విజ్ఞానయుతమైన భక్తివల్ల మోక్షాన్ని పొందాడు.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| అధమవృత్తిన్ | = | తక్కువ స్థితిలో |
| అతిథి భూసురుడు | = | అతిథిగా బ్రాహ్మణుడు |
| పొడసూపన్ | = | కన్పించగా |
| దప్పి | = | దాహం |
| పానీయం | = | నీరు |
| కరుణించి | = | దయదలచి |
| పులస్కా | = | చండాలా |
| శరీరధారులు | = | శరీరాన్ని ధరించిన జీవులు |
| హృత్‌జ్వరం | = | ఎదలోని బాధ |
| ఖేదంబు | = | కష్టం |

### పర్యాయ పదాలు

1. దేవతలు – అమరులు, నిర్జరులు, సురులు
2. దానం – త్యాగం, విసర్జనం, వితరణం
3. మోక్షం – ముక్తి, కైవల్యం, అమృతం
4. అన్నం – ఓగిరం, బువ్వ, బోనం
5. ధైర్యం – ధీరత్వం, నిబ్బరం, నిచ్చలం

### నానార్థాలు

1. దానం – ఆధారం, పోషణం
2. బ్రహ్మ – పరమాత్ముడు, బ్రాహ్మణుడు, ఋత్విజుడు
3. జలం – నీళ్ళు, జడం, ఎఱ్ఱతామర
4. హరి – విష్ణువు, సూర్యుడు, కుంకుమపువ్వు

### ప్రకృతి – వికృతి

1. రాజు – ఱేడు
2. ధర్మం – దమ్మం
3. కీర్తి – కీరితి

www.Padasalai.Net

## సంధులు

1. రాజవంశోత్తమ = రాజవంశ + ఉత్తమ – గుణ సంధి
2. మధురాంబువులు = మధుర + అంబువులు – సవర్ణదీర్ఘ సంధి
3. మేలున్నది = మేలు + ఉన్నది – ఉకార సంధి
4. ప్రాణాంతం = ప్రాణ + అంతం – సవర్ణదీర్ఘ సంధి
5. రాజర్షి = రాజ + ఋషి – గుణ సంధి

## సమాసాలు

1. సంచితార్థంబులు – సంచితమైన అర్థంబులు – విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
2. నలువది యెనిమిది దినములు – నలభై ఎనిమిది అను సంఖ్య గల రోజులు – ద్విగు సమాసం
3. దీనాలాపంబులు – దీనమైన ఆలాపంబులు – విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
4. సుఖదుఃఖములు – సుఖమును, దుఃఖమును – ద్వంద్వ సమాసం

## ప్రశ్నలు

1. రంతిదేవుని దేవతలు ఏ విధంగా పరీక్షించారు?
2. రంతిదేవుడు బ్రాహ్మణునికి ఏమి దానం చేశాడు?
3. చండాలుని గురించి రాయండి.
4. రంతిదేవుడు మోక్షం పొందిన విధానాన్ని రాయండి.

## విద్యార్థులకు సూచన

1. దాన గుణాన్ని అలవరచుకోండి.
2. ఇలాంటి మరికొన్ని కథలను సేకరించండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. విద్యాదానం యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేయండి.
2. కర్ణుని దానగుణాన్ని విద్యార్థులకు పరిచయం చేయండి.

## ప్రణాళికా పని

రంతిదేవుని లాంటి దానశీలుర కథలను గ్రంథాలయాల ద్వారా సేకరించండి.

**సూక్తి** తన ఆకలిని సహించుకునే తపోధనుడి శక్తి కన్నా,
ఇతరుల ఆకలి తీర్చే దానశీలి శక్తి మిన్న.


kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

విభాగం 10

# 10.2. నేనైతే

## అభ్యసన లక్ష్యాలు

- ప్రతి ఒక్కరిలోను శక్తి సామర్థ్యాలు ఉన్నాయని తెలుసుకోవడం.
- కష్టపడితే ఎటువంటి పనినైనా సాధించవచ్చని గ్రహించడం.

"బంగారూ, నీలో చాలా శక్తి ఉందమ్మా" అని తాతయ్య అన్నాడు. ఆ మాట వింటుంటే నాకు ఎంతో సంతోషమైంది. ఎందుకో చెప్పుకోండి? సరే మీరు చెప్పే దాకా నేనాగను గాని నేనే చెప్పేస్తా. ఎప్పటి నుంచో నాకు ఎన్నెన్నో ఊహలు ఏమేమో కావాలనీ, ఎన్నెన్నో కోరికలు ఏవేవో చేయాలని కానీ ఏం చేస్తా? నేను అమ్మాయిని, అంత శక్తి నాకు లేదు కదా! అనుకునేదాన్ని. కానీ ఇవాళ తాతయ్య మాటలు విన్నాక కొత్త ఆలోచన వచ్చింది. నాలో చాలా శక్తి ఉంది. నేను ఏం కావాలనుకుంటే అది చెయ్యగలను. నా మాటలు వింటూంటే మీకు నవ్వు వస్తుందా? మీ ఇష్టం! నవ్వితే నవ్వండి! నా ఆలోచనలు నాకున్నాయి. మీరేమనుకుంటే నాకేమిటి? నా ఇష్టం నాది. ఇష్టమంటే గుర్తొచ్చింది ..... నాకేమి ఇష్టాలున్నాయో మీకు తెలుసా? తేనెటీగగా మారిపోవాలని ఉంది నాకు. హాయిగా గాలిలో తేలిపోవచ్చు ఎప్పుడూ.



నేలమీద నడవడమంటే నాకు మహా చిరాకు. అందుకే తేనెటీగపై రెక్కలూపుకొంటూ అందమైన తోటలోకి వెళతా. అబ్బా! అక్కడ ఎన్నెన్ని రంగుల పూలు? అవి గాలికి కదలుతూంటే రమ్మని నన్నే పిలుస్తున్నట్లుంటుంది. తోటంతా కలయదిరుగుతూ ఒక్కొక్క పువ్వు దగ్గరికి వెళ్ళి అందులోని తేనెను తీసుకుంటూ, నా తెట్టె దగ్గరికి వెళ్ళి అందులో జాగ్రత్తగా దాచిపెడతా. ఇదంతా చాలా శ్రమతో కూడిన పనే. కాదంటే తేనె ఎలా దొరుకుతుంది? నాకు బాగా కోపం వచ్చేదిక్కడే. నేనెంతో కష్టపడి పువ్వు పువ్వు తిరిగి తెచ్చి దాచుకున్న 'తేనె'ను ఈ మనుషులు అమాంతంగా తీసుకొని తాగేస్తున్నారు, ఎంత దుర్మార్గం? ఇలా దోచుకోవడం తప్పుగదా? ఒక్కక్షణం ఆలోచించాను, నాకు కోపం పోయి సంతృప్తి కలిగింది. ఎందుకో తెలుసా? నాకు బాగా కష్టమైతే ఉండవచ్చుగాని నా శ్రమ వల్ల కొందరికన్నా లాభం కలుగుతుంది గదా! అదే నాకు తృప్తి. మన జీవితం ఇతరులకు ఉపయోగపడటం కన్నా మించిందేముంటుంది?

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

అప్పుడప్పుడు నాకు నదినై పరుగెత్తాలనిపిస్తుంది. కేరింతలు కొడుతూ ఉరకడమంటే నాకెంతో ఇష్టం. ఆ ఆనందమే వేరు. మీరూ ఒకప్పుడు అలా పరుగెత్తినవాళ్ళే కదా? కాని ఇప్పుడు మాత్రం నన్ను పరుగెత్తవద్దంటారు, కూర్చోమంటారు. అందుకే నదినైతే నన్నాపలేరు. గలగలమంటూ సొంపుగా వంపులు తిరుగుతూ దూసుకుపోతా. ఆకాశానికి అద్దాన్ని నేను. కదలని ఆకాశం తాను కదిలితే ఎలా ఉంటుందో నాలో చూసుకుంటుంది. చెట్లు, గుట్టలు తమ అందాన్ని నాలో చూసుకొని మురిసిపోతాయి. జంతువులు, పక్షులు, మనుషులు నా దగ్గరికే వచ్చి దప్పిక తీర్చుకుంటారు. వీళ్ళంతా రావడం చూసి గర్వంతో ఉప్పొంగుతా. ఆ క్షణానికలా అనిపిస్తుంది, కానీ నేను అహంకారిని కాదు, ఉపకారిని. నా నీళ్ళవల్ల వాళ్ళ అవసరాలు తీరుతున్నాయన్న సంతృప్తి కూడా కలుగుతుంది నాకు. చూశారా, నేను నదిగా మారినా నా పరుగును ఆపాలని చూస్తున్నారు. అందుకే నాకు అడ్డంగా పెద్ద ఆనకట్ట కట్టారు. నాకు చాలా కోపం వస్తుంది. అమాంతంగా కట్టను తెంచుకొని ముందుకు పోవాలనిపిస్తుంది. కాని కొద్దిగా ఓపిక పట్టి ఆలోచించా. ఇది తప్పనిపించింది. అలా వెళితే నా కోపానికి ఎందరో బలౌతారు. ఎంతో నష్టం జరుగుతుంది. నా వల్ల ఇతరులకు నష్టం జరగడం, కష్టం కలగడం నేనస్సలు ఒప్పుకోను. చేయగలిగితే ఇతరులకు మేలు చేయాలి, కానీ కీడు చేయగూడదు. ఇంకొద్దిగా ఆలోచించాను.

ఆనకట్ట కూడా మంచిదేనేమో అనిపించింది. అతివేగం ప్రమాదకరం కదా? జీవితంలో కాస్త నెమ్మదితనం కూడా మంచిది. ఇలా ఆలోచిస్తుంటే ఇంకో మంచి విషయం తట్టింది. నాకు అడ్డంగా ఆనకట్టు కడితే కట్టారుగాని దీని వల్ల ఎన్ని వేలమందికి పని దొరికింది? నా వల్ల పంటలు ఎక్కువగా పండుతాయి. ఎంతో మందికి అన్నం పెట్టిన పుణ్యం నాక్కూడా దక్కుతుందిగా! వాళ్ళంతా ఆడుతూ పాడుతూ పనిచేస్తుంటే నాకెంత సంతోషమో! నిజంగా శ్రమలోనే ఆనందమున్నదని అనిపించింది. కష్టపడుతున్నారు ఇదే నిజమైన జీవితం.

ఆనకట్ట కట్టి నన్ను ఇబ్బంది పెట్టడం వాళ్ళ ఉద్దేశం కాదని తెలిసింది. కాలువల ద్వారా నీటిని పంట పొలాలకు మళ్ళించుకుంటారు. పొలాల్లో రైతులు అరకగట్టి దున్నుతారు. ఆ మడికట్లలో తిరగడం ఎంత బాగుంటుంది! శరీరం మీద బురద పడుతూంటే దాని కమ్మటి వాసన పీలుస్తూ తిరగడం భలేగా ఉంటుంది. కాళ్ళు దిగబడుతూంటాయి. ఒక్కోసారి నడవడమే కష్టంగా ఉంటుంది. కాని ఇష్టమైతే కష్టమనిపించదు కదా! అమ్మలక్కలు నాట్లువేస్తూ మంచి మంచి పాటలు పాడతారు. పనీపాట కలిసిపోతాయి. వరి మొక్కలను ఒక పద్ధతిగా నాటుతున్న వాళ్ళను చూస్తే నాకు ఆశ్చర్యం వేస్తుంది. ఇంత చక్కగా ఎలా వేయగలుగుతున్నారో? ఇంత



నైపుణ్యం వీళ్ళకు ఎలా వచ్చిందో? ఒకరు పాట పాడుతుంటే మిగతా వాళ్ళంతా అందుకొని కలసి పాడతారు. ఎక్కడా భేదం ఉండదు. ఇలా అందరం ఒకే మాటగా, పాటగా ఉంటే ఎంత బాగుంటుందో! ఎర్రటి ఎండలో కూడా నడుం వంచి కష్టపడతారు. సోమరితనం వాళ్ళ దగ్గరకు రావాలంటేనే భయపడుతుంది.

శిల్పిని కావాలని నాకు బలమైన కోరిక ఉంది. మూలన పడి ఉన్న రాళ్ళతో ముచ్చటైన శిల్పాలను చెక్కవచ్చు. రాయి నా మాట వింటుంది. ఏది కమ్మంటే అది అవుతుంది. నా శిల్పాలు చరిత్ర సాక్షిగా నిలిచిపోతాయి. ఎందరికో కనువిందు చేస్తాయి. వాటిని చూసినవారు మెచ్చుకుంటూంటే నా శ్రమ ఫలించినందుకు మనసు నిండిపోతుంది. అవ్వ చెప్పేది బ్రహ్మదేవుడు ఎలా అనుకుంటే అలా పుట్టిస్తాడని. నేను కూడా ఏదనుకుంటే అది తయారు చేస్తాను. మరి నేనూ బ్రహ్మనేగా! దానికేంగాని బండను చూస్తే బాధ కలుగుతుంది. పాపం నా సుత్తిదెబ్బలకు తట్టుకోలేక అరుస్తుంది. కాని ఎదురుతిరగదు. ఆ ఓర్పువల్ల దానికి లాభమే కలిగింది. బండగా ఉన్నప్పుడు అందరూ దాన్ని తొక్కిపోయేవారు. ఇప్పుడు దేవతామూర్తిగా మారేసరికి మొక్కిపోతున్నారు. ఇదంతా చూస్తుంటే మీకేమనిపిస్తుంది? ఓర్పుతో కూడిన మంచితనం వల్ల గౌరవం కలుగుతుందని శ్రమించకపోతే ఫలితం రాదనిపిస్తుంది. రోజుల తరబడి చెక్కితేనే కదా శిల శిల్పంగా మారేది! శిలగా చిరకాలం బతకడం కన్నా శిల్పంగా కొద్దికాలం జీవించినా చాలు!

నాకు ఎన్నో ఆలోచనలున్నాయి. వాటిలో కొన్నింటిని అప్పుడప్పుడు అమలుచేస్తాను. అందుబాటులో ఉన్నవాటితో అద్భుతాలు చేస్తా. జోరుగా వానకురుస్తూంటే అందులో తడవాలన్న తహతహ నాకు. వర్షపు నీళ్ళు పారుతుంటే కాగితంతో కత్తిపడవో, ఉత్తిపడవో చేసి అందులో వదలాలంటే మరీ మరీ ఇష్టం. అది నీళ్ళలో పోతూంటే దాన్ని చూస్తూ పక్కగా పోతుంటే చాలా సరదాగా ఉంటుంది. ఎవరూ లేని ఆ పడవ ఎంత వేగంగా పోతుందో? పారే నీళ్ళకు ఆనకట్ట కడతా. అది తెగుతుంటే సరిచేస్తా. అప్పటికీ నిలవకుంటే కాలు అడ్డం పెడతా.

నీ శ్రమ వృథా కాగూడదుగా! తడి ఇసుకతో పిట్టగూళ్ళు కడతా. మా ఇంటి ముందర బండిని చూసి నాకు బండి చేయాలనిపించింది. చొప్పబెండ్లతోనే బండిచేశా. చూడముచ్చటగా ఉంటుంది. మట్టితో ఎద్దులను కూడా చేశా. మట్టి అంటే జ్ఞాపకం వచ్చింది. మొన్న వినాయకచవితికి వినాయక విగ్రహాన్ని మట్టితో నేనే చేశా. దానికే మా ఇంట్లో పూజలు చేశారు. నా కెంత సంతోషమో! పక్కింటివాళ్ళు కూడా చూసి మెచ్చుకున్నారు చాలా బాగా చేశానని. శ్రద్ధతో చేసే శ్రమ మంచి ఫలితాన్నిస్తుందని తెలిసింది.

నాకు బొమ్మలు వేయడమంటే మహా సరదా. తెల్ల కాగితం కనిపిస్తే చాలు, ఏదో గీయాలనిపిస్తుంది. నేను చూసిన సీతాకోక చిలుకలను పట్టి కాగితం మీద పెట్టగలను. మా ఊరి పక్కన గుట్టమీదున్న గుడిని కాగితంలోకి రప్పించి కదలకుండా చేయగలను. పత్రికల్లో వచ్చే బొమ్మలను నా కాగితాల్లోకి పిలిచి మురిసిపోతా. మనుషులను చూసి అచ్చంగా అలాగే వేయగలను. ఇదంతా తలచుకుంటే నేనేమైనా చేయగలననిపిస్తుంది.

ఒకసారి ఏమయిందంటే నా మిత్రుడు ఆంజనేయస్వామి బొమ్మ వేశాడు. తలమాత్రం వేయాల్సి ఉంది. ఇంతలో ఇంటర్వెల్ గంట కొట్టారు. బయటికి వచ్చేసరికి ఎదురుగా వేపచెట్టు మీద కోతి కనిపించింది. వెంటనే నాకు కొంటె ఆలోచన వచ్చింది. సగం వేసిన బొమ్మకు కోతి ముఖాన్ని, తోకను పెట్టేశా. కింద పేరు రాసి నా మిత్రునికి చూపించా, ఇంకేముంది! వాడు చెంగున నా మీదకు దూకాడు. నేను ఒక్కటే పరుగు.

మా పాఠశాలలో చిత్రలేఖనం పోటీ పెట్టారు. చాలా కష్టపడి మా ఊరి బొమ్మవేశా. ఎంత బాగా వచ్చిందనుకున్నారు! నా చిత్రానికే మొదటి బహుమతి. నా తోటి విద్యార్థులు చప్పట్లు కొడుతూ ఉండగా నేను బహుమతి తీసుకోడానికి వెళుతూంటే మహారాణినయినట్టు మురిసిపోయాను. మా ప్రధానోపాధ్యాయులు

www.Padasalai.Net www.Trb Tnpsc.com

బహుమతినిచ్చారు. నా చిత్రాన్ని మెచ్చుకుంటూ 'ఉన్న ఊరు కన్నతల్లి మీద గౌరవం ఉండాల్సిందేనని' భుజం తట్టారు. అమ్మ అక్కడే ఉంది. దగ్గరికి వెళ్ళి బహుమతి చూపించా. ఆమె కళ్ళలో నీళ్ళు, కాళ్ళకు దండం పెట్టాను. అమ్మ కన్నీళ్ళు ఆశీస్సులుగా నా తలపైబడ్డాయి. ఇన్నాళ్ళుగా నేను చేస్తున్న సాధన ఫలించింది. శ్రమ ఎప్పుడూ వృథా కాదన్న మా ఉపాధ్యాయుల మాట అనుభవంలోకి వచ్చింది. మరుసటి రోజున నేను గీసిన చిత్రాన్ని పాఠశాల గోడపత్రిక మీద పెట్టారు. అది చూసుకుంటున్నప్పుడు నా మనస్సు గాలిలో తేలిపోయింది. బాగా శ్రమిస్తే చిత్రలేఖనంలోనే కాదు, చదువులో కూడా మొదటి స్థానంలో నిలవవచ్చని తెలిసిపోయింది.

## అభ్యాస వేదిక

### అర్థాలు

సౌందర్యం = అందం
సమాజం = ప్రజల సమూహం
పరవశించడం = ఆనందించడం
ఆకాశం = గగనం
శరీరం = తనువు
నైపుణ్యం = ప్రతిభ
ఓర్పు = సహనం
తెట్టు = తేనెతుట్టి

### పర్యాయపదాలు

1. ఆకాశం – అంబరం, అంతరిక్షం, గగనం
2. కోరిక – అభిలాష, కాంక్ష, ఇచ్ఛ
3. సంతోషం – ప్రీతి, హర్షం, ఆమోదం
4. అందం – ఒప్పు, అలరు, కొమరు
5. శిల – రాయి, గ్రావం, పాషాణం

### నానార్థాలు

1. వినాయకుడు – గరుత్మంతుడు, బుద్ధుడు, గురువు
2. చిత్రం – బొమ్మ, మనోహరం, ఆశ్చర్యం
3. వర్షం – సంవత్సరం, వాన, మబ్బు
4. శ్రద్ధ – ఆసక్తి, నమ్మకం, ఆదరం,

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

### ప్రకృతి - వికృతి

1. పుణ్యం - పున్నెం
2. సంతోషం - సంతసం
3. ఆకాశం - ఆకసం
4. అడవి - అటవి
5. పక్షి - పక్కి
6. ఆశ్చర్యం - అచ్చెరువు

### సంధులు

1. ఇష్టమైతే = ఇష్టము + ఐతే - ఉకారసంధి
2. ముచ్చటైన = ముచ్చట + ఐన - అకారసంధి
3. ప్రధానోపాధ్యాయులు = ప్రధాన + ఉపాధ్యాయులు - గుణసంధి

### సమాసాలు

1. కమ్మటి వాసన - కమ్మనైన వాసన - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
2. దేవతామూర్తి - దేవత యొక్క మూర్తి - షష్ఠీ తత్పురుష సమాసం
3. బ్రహ్మదేవుడు - బ్రహ్మ అను పేరు గల దేవుడు - సంభావనా పూర్వపద కర్మధారయ సమాసం

### ప్రశ్నలు

1. తేనెటీగగా మారిపోవాలని అమ్మాయి ఎందుకు అనుకుంది?
2. శిల్పి నేర్పరితనం ఏమిటి?
3. నదిపై నిర్మించే ఆనకట్ట వలన ప్రయోజనాలేవి?
4. 'శ్రమ వృథా కాదు' అని అమ్మాయి ఎందుకు చెప్పింది?

### విద్యార్థులకు సూచన

1. విద్యార్థులు స్వతహాగా ఏమేమి చేయగలరో చెప్పండి. (లేదా) తమ జీవిత లక్ష్యాలను వ్యాసరూపంలో రాయండి.

### ఉపాధ్యాయులకు సూచన

1. విద్యార్థుల శక్తి సామర్థ్యాలను ప్రోత్సాహంతో బయటకు తేవాలి.

### ప్రణాళికా పని

**"నేనే సముద్రమయితే...."** ఊహించి ఒక వ్యాసాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

సూక్తి: నది పాదం మోపిన ప్రతిచోట నేలను పచ్చ బంగారంగా మారుస్తుంది. అలాగే మనిషి అడుగు పెట్టిన ప్రతిచోట మానవత్వం చెట్టై నీడనివ్వాలి.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

ఉపవాచకం

విభాగం 10

# 10.3. అబ్రహం లింకన్ – లేఖ



( మానవతా వాది, మాజీ అమెరికా అధ్యక్షుడు అబ్రహం లింకన్ తన కుమారుడు చదువుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి రాసిన లేఖ సారాంశమిది. ఒక విద్యార్థి నేర్చుకోవలసిన అంశాలను తెలియజేశారు. ఆనాడు ఆయన కోరుకున్న సిద్ధాంతాలు, విలువలూ ఈనాటికీ ఆదర్శప్రాయమే.)

మా కుమారుడు మీ పాఠశాలలో చదువుతున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ముఖ్యంగా మీరు పాఠశాల పాఠాలతో పాటుగా, జీవిత పాఠాలను కూడా నేర్పించగలరని ఆశిస్తున్నాను. ఇంకా ఈ కింది విషయాలను అతనికి నేర్పించండి.

"మానవులందరూ న్యాయవంతులూ, సచ్చీలురూ కాదని అతను నేర్చుకోవాలి. అయితే స్వార్థపర రాజకీయ నాయకులతో పాటు అంకితభావం గల నాయకులు ఉన్నారనీ, దగాకోరులతో పాటు ధీరోదాత్తులైన

వారు కూడా ఉన్నారని అతనికి నేర్పించండి. శత్రువులున్నట్లే మిత్రులు కూడా ఉంటారని చెప్పండి. కొంత సమయం పట్టినా సరే, దొరికిన 5 డాలర్ల కంటే కష్టపడి సంపాదించిన ఒక్క డాలరే విలువైనదనీ అతనికి తెలియజెప్పండి. పోగొట్టుకోవడాన్ని భరించగలగాలనీ, గెలుపునకు సంతోషించాలనీ అతనికి నేర్పించండి. అసూయకు దూరంగా ఉండడం, నిశబ్దంగా సంతోషించడం నేర్పించండి. సోమరిపోతులు ఆశపోతులనే విషయాన్ని అతనికి తొందరగా తెలియజెప్పండి. వీలుంటే పుస్తకాలలోని అద్భుతాలను అతనికి వివరించండి. అదే సమయంలో ఆకాశంలో పక్షులు ఎగరగలగడం, మండుటెండలో తేనెటీగలు సంచరించడం, పచ్చటి కొండచరియల్లో పువ్వులు వికసించడం తాలూకూ రహస్యాలను ఛేదించడానికి అతనికి తగిన సమయాన్నివ్వండి.

మోసం చేయడం కంటే విఫలమవ్వడంలోనే గౌరవముందని మీ బడిలో నేర్పించండి. ప్రతి ఒక్కరూ తప్పు అని చెప్పినా సరే తన సొంత నిర్ణయం మీద విశ్వాసముంచాలని అతనికి తెలియజేయండి. ఉన్నతమైన వ్యక్తులతో ఉన్నతంగా మెలగాలని, దుండగులతో కఠినంగా వ్యవహరించాలని నేర్పించండి. అందరూ గుంపుగా చేరినప్పుడు అతను కూడా వాళ్ళలో కలిసిపోకుండా ఉండగలిగే శక్తిని సంపాదించుకోమనండి. ఎవరు చెప్పినా వినాలని, అయితే వాస్తవ దృక్పథంతో పరిశీలించిన తరువాత మాత్రమే అంగీకరించాలని నేర్పించండి. మీకు వీలైతే విచారంలో ఉన్నప్పుడు కూడా నవ్వుతూ ఉండగలగడాన్ని నేర్పించండి. అయితే కన్నీళ్ళు పెట్టుకోవడానికి సిగ్గుపడనక్కరలేదని చెప్పండి. తప్పులెన్నే వారిని లెక్క చేయగూడదనీ, తియ్యటి మాటలు చెప్పేవారితో జాగ్రత్తగా ఉండాలని తెలియజెప్పండి. శరీర దారుఢ్యాన్నీ, మేధాశక్తిని ఎక్కువ వెల ఇవ్వగలిగిన వారికి అమ్ముకోవాలని అయితే హృదయానికీ, ఆత్మకు మాత్రం ఎన్నటికీ వెల కట్టగూడదని అతనికి తెలియజేయండి. అల్లరి మూకల కేకలు చెవిని పెట్టకుండా, తన ఆలోచన సరైనదైతే దాని సహకారానికి ఎన్ని అడ్డంకులు ఎదురైనా పోరాడమని నేర్పించండి. సున్నితంగా బోధించండి గానీ, గారాబం గానీ చేయకండి. కాల్చినప్పుడే కదా ఉక్కు గట్టి పడేది. సహనంగా ఉండడంలో గల సాహసాన్ని గుర్తించమనండి. ధైర్యశాలికి కావలసిన సహనాన్ని అలవరచుకోమనండి. తన మీద తనకు అచంచలమైన విశ్వాసం కలిగి ఉండాలని బోధించండి. అప్పుడే అతడు మానవత్వంపై ఎన్నటికీ సడలిపోని విశ్వాసాన్ని నిలుపుకోగలడు".

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. అబ్రహం లింకన్ తన కుమారునికి ఏమేమి నేర్పించాలని పాఠశాలకు లేఖ రాశాడు?
2. అబ్రహం లింకన్ ఏది విలువైనది అని చెప్పాడు?
3. ఎన్నటికీ వెలకట్ట కూడనిది ఏది?

**సూక్తి** ఎంతకాలం జీవించామన్నది కాదు, ఏమి సాధించామన్నది, ఎందరి హృదయాలలో చోటు సంపాదించుకున్నామన్నది ముఖ్యం.

– భగత్‌సింగ్.

విభాగం 10

# 10.4. ఆంగ్ల సూక్తులు – అనువాదాలు

1. The Child is the father of the man
   మొక్కై వంగనిదే మానై వంగునా!

2. Little strokes fell great oaks
   సాధనమున పనులు సమకూరు ధరలోన

3. Make hay while the sunshines
   దీపముండగనే ఇల్లు చక్కబెట్టు కొనాలి

4. A friend in need is friend indeed
   ఆపదలందు ఆదుకొనువాడు నిజమైన మిత్రుడు

5. Count not your chickens
   గొంతెమ్మ కోరికలు కోరవద్దు

6. Wake not a sleeping tiger
   నిద్రపోవు పులిని తట్టి లేపవద్దు

7. Fair words butter no parsnips
   తియ్యని మాటలు కడుపు నిండవు

8. Everyman is a pilot on a calm sea
   చెట్టు లేనిచోట ఆముదపు చెట్టే మహావృక్షం

9. To err is human, to forgive is divine
   తప్పుచేయుట మానవస్వభావం మన్నించుట దైవసహజం

10. Familiarity breeds contempt
    కొత్త ఒక వింత, పాత ఒక రోత

11. As is the king so are the subjects
    యథారాజ తథాప్రజ

12. Too much of anything is good for nothing
    కడుపు నిండితే గారెలు చేదగును

13. No smoke without somefire
    నిప్పు లేనిదే పొగరాదు

14. Knowledge is power
    బుద్ధియే బలం

15. No rains, no grains
    వర్షాలు లేకపోతే పంటలుండవు

16. Union is Strength
    ఐక్యమత్యమే మహాబలం

17. Honour the old, teach the young
    పెద్దల్ని గౌరవించు, పిల్లలకి బోధించు

18. Slow and steady wins the race
    నిదానమే ప్రధానం

19. Bad times make a good man
    కష్టకాలం మనిషిని మనిషిలా తీర్చిదిద్దుతుంది

20. Lightning is not the mother of the God
    తల్లిని మించిన దైవం లేదు



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

# వ్యాసాలు

## 1. జాతీయ సమైక్యత

పవిత్ర పుణ్యభూమిగా ప్రసిద్ధిచెందిన మన భారతదేశం విభిన్న మతాలకు నిలయం. ప్రాచీన కాలం నుండి మన భారతదేశం కళలకు కాణాచిగా, సంస్కృతికి పుట్టినిల్లుగా అలరారుతుంది. భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధిస్తున్న మన దేశంలో ఐకమత్యం లోపిస్తే దేశ సమగ్రతకు నష్టం వాటిల్లుతుంది. భారతీయ సమైక్యతను కాపాడుకోవడం భారతీయులమైన మన అందరి కర్తవ్యం.

భారతీయ సమైక్యత విద్యావిధానం ద్వారా పెంపొందించవచ్చు. సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా సమైక్యతను సాధించవచ్చు. వివిధ ఉపాధి కల్పనలు, వర్ణాంతర, మతాంతర వివాహాల ద్వారా దేశసమైక్యతను సాధించవచ్చు.

నేడు మన దేశంలో త్రిభాషా సూత్రం అమలులో వుంది. దీంతో ప్రతి రాష్ట్రంలోను మాతృభాషతోపాటు మరో భాషను కూడా అభ్యసిస్తున్నారు. దీని వలన కూడా సమైక్యత సంభవిస్తుంది. కులమత భేదం పాటించకుండా కేవలం గుణవంతులను, బుద్ధిమంతులను ప్రోత్సహించినట్లయితే అది సమైక్యతకు ప్రథమ సోపానం కాగలదు. మంచి, చెడులను కులమతాలకు అనుసంధించరాదు. ఇది జాతి భవిష్యత్తుకు పెనుప్రమాదం అవుతుంది. ఉద్యోగ కల్పన ద్వారా అనైకత్యను దూరం చేయవచ్చు. అఖిల భారత స్థాయిలో కొన్ని ఉద్యోగాలున్నాయి. ఈ ఉద్యోగాల్లో అన్ని రాష్ట్రాలవారికి సమ ప్రాధాన్యాన్ని కల్పిస్తే ప్రాంతీయ విభేదాలు సమసిపోతాయి.

భారతదేశంలోని ఒక రాష్ట్రపు సాహిత్య గ్రంథాలను అనువదించి ఇరుగుపొరుగు రాష్ట్రాలవారికి అందించినట్లయితే ఒకరి సంస్కృతిని మరొకరు అర్థం చేసుకునే అవకాశం ఉంటుంది. తద్వారా కూడా జాతీయ సమైక్యత ఏర్పడుతుంది. నేడు మన భారతదేశంలో జాతీయ పుస్తక సంస్థలు లాంటివి ఇలాంటి ఉద్యమాలు నడుపుతున్నాయి.

భారతీయ కళలన్నీ జాతీయ సమైక్యతను సాధించగలవు. ఒక రాష్ట్రంలోని నృత్యం మరొక రాష్ట్రంలో ప్రదర్శిస్తే కళతోపాటు జాతీయ సమైక్యత కూడా అభివృద్ధి చెందుతుంది. మన ఆకాశవాణి భారతీయ భాషలన్నింటికీ వేదికగా నిలుస్తూ సమైక్యతా భావాన్ని సాధించడానికి సహకరిస్తున్నది.

నేడు మన దేశ ప్రజలను ఒకటి చేయగల ప్రధాన సాధనం చలనచిత్రం. ఒక రాష్ట్ర భాషలో నిర్మించిన చిత్రం మరొక రాష్ట్రంలో ప్రదర్శించినప్పుడు భిన్న ప్రాంతీయులైన భారతీయులు మానసిక సాన్నిహిత్యాన్ని పొందుతున్నారు. ఈ చలనచిత్రాలు ప్రాంతీయ భావాన్ని తొలగించి జాతీయ భావాన్ని పెంపొందించగలవు. జాత్యాహంకారాన్ని నిర్మూలించగలవు. మత వైషమ్యాలను రూపుమాపగలవు. జాతీయ భావాలు గల చలనచిత్రాలను ప్రదర్శించినట్లయితే ప్రజలలో జాతీయ సమైక్యత పెంపొందుతుంది.

కానీ నేడు కొన్ని మతత్వ శక్తులు కూడా దేశ సమైక్యతను విచ్ఛిన్నం చేస్తున్నాయి. ప్రభుత్వం దీనిని నిరంకుశంగా అణచివేయాలి. జాతీయ సంపదను అనుభవించడానికి అన్ని రాష్ట్రాల వారికి సమ ప్రాధాన్యాన్ని కల్పించాలి. విద్యుచ్ఛక్తి, నదీజలాల పంపిణీ విషయాలలో ప్రభుత్వం నిష్పాక్షిక వైఖరిని అవలంభించాలి. అలా కాకుండా సంకుచిత దృష్టిని ప్రదర్శిస్తే అది దేశ సమైక్యతకు విఘాతం కాగలదు. భిన్నత్వంలో ఏకత్వాన్ని దర్శించుట, సాధించుట భారతీయుల ఆచారం. ఈ ఆచారాన్ని కొనసాగించి, దేశ సమైక్యతను కాపాడటం భారతీయులమైన మనందరి కర్తవ్యం. ఈ భావాన్ని పునరుద్ధరించి సమైక్యతను కాపాడటానికి నేటి తరం కృషి చేయాలి.

# 2. అవయవ దానం

## పరిచయం

మానవునికి ఉన్న సుగుణాలలో ఒకటి దానగుణం. గోదానం, భూదానం, వస్త్రదానం, అన్నదానం మొదలైనవన్నీ పూర్వం నుంచి వస్తున్న దానాలే. కష్టంలో ఉన్న తోటి మనిషిని ఆదుకోవాలనే అంతస్సూత్రంతో పుట్టుకొచ్చిన సంప్రదాయ సంస్కృతులివి. కాని ప్రస్తుతం ఈ దానాలన్నిటి కన్నా మిన్న అయిన మహాదానం అవయవదానం. జీవన్మృతులకు గొప్పవరం లాంటిది.

## అవగాహన

మనిషి మరణించాక తనతోపాటే శరీరంలోని అన్ని అవయవాలు మట్టిలో కలిసిపోతున్నాయి. లేదా చితిలో భస్మమై బూడిదవుతున్నాయి. మరణించాక వాళ్ళు మళ్ళీ పుడతారా? పునర్జన్మ నిజంగా ఉందా లాంటి సందేహాలున్నాయి. పునర్జన్మ ఉందో లేదో మనకు తెలియదు. కానీ అవయవదానం చేస్తే మన మరణం తర్వాత మరొకరికి తప్పకుండా పునర్జన్మ లభిస్తుంది. అవయవాలన్నీ వేరొకరి శరీరంలో ఉండడం వల్ల మరణించినా జీవించినట్టే లెక్క. కన్నతల్లిదండ్రులను జన్మనిచ్చిన వాళ్ళు అంటాం. మరి పునర్జన్మ ఇచ్చిన వారిని ఏమనాలి? సాక్షాత్తు దేవుళ్ళు అనాలి. ఆయువు పోయాక అవయవాలు మట్టిలో కలిసి వృథా అయిపోవడం కంటే, మరణానంతరం మరొకరికి పునర్జన్మ ప్రసాదించి వెళితే మన జీవితానికి అంతకంటే సార్థకత మరేముంటుంది.

## మూఢనమ్మకాలు

ఈ అవయవదానంపై సరైన అవగాహన లేకపోవడంతో పాటు అనేక మూఢ విశ్వాసాలు, నమ్మకాలు సమాజంలో ప్రబలంగా ఉన్నాయి. అవయవదానం చేస్తే తిరిగి మామూలు జీవనం సాగించలేమనే అపోహ, సాధారణ జీవితానికి ఆటంకం కలుగుతుంది లాంటి మూఢవిశ్వాసాలు చాలా ఉన్నాయి. దీంతో అవయవ మార్పిడీలు అనుకున్న స్థాయిలో ఉండడం లేదు. దీంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి వస్తే, మరో వైపు అవయవదానం ఇవ్వగలిగే పరిస్థితి ఉండి కూడా అవయవదానం చేయకపోవడం కారణంగా చాలా మంది ప్రాణాలు నిలుపుకోలేక పోతున్నారు. ఒక వ్యక్తి అవయవదానంతో కనీసం పదుల సంఖ్యలో ప్రాణాలను కాపాడవచ్చు.

## ఆవశ్యకత

ప్రతి సంవత్సరం వందలాదిమంది అవయవాల మార్పిడి కోసం ప్రయత్నించి విఫలం చెంది మరణిస్తున్నారు. కారణం అవయవాలు కావాల్సిన వారికన్నా .... అవయవాలు దానం చేసే వారి సంఖ్య చాలా తక్కువ ఉండటమే. అయితే ఏ అవయవాలు దానం చేయవచ్చు, ఎవరు చేయవచ్చు అనే సమస్యలున్నాయి. ఎవరైనా తాము చనిపోయిన తర్వాత కూడా అవయవదానం చేసే వీలున్న అవయవాలు కూడా ఉంటాయి. అలాంటి వారు తమ రక్తసంబంధీకులు, బంధువుల అనుమతి అంగీకారంతో అవయవదానం పత్రంపై సంతకాలు చేసి సంబంధిత అధికారులకు సమర్పించవచ్చు. మనిషి మరణానంతరం కూడా శరీరంలోని 200 అవయవాలు, టిష్యూలను దానం చేయవచ్చు. చనిపోయాక అవయవాల మార్పిడి కొన్ని గంటల్లో జరిగిపోవాలి. అలాగే .. బ్రైన్‌డెడ్‌కు గురైన వారి విషయంలో చాలా అవయవాలు అవయవ మార్పిడికి అనువుగా ఉంటాయి.

మానవ శరీరంలో ముఖ్యమైన అవయవాలుగా చెప్పుకొనే గుండె, లివర్, ఊపిరితిత్తులు, కిడ్నీలు, పేంక్రియాస్, చిన్న పేగు, పెద్ద పేగు, గుండె కవాటాలు, చర్మం, ఎముకలు, నరాలు తదితర అవయవాలన్నీ అవయవ మార్పిడీకి ఉపయోగించవచ్చు.

### ఎప్పుడు సేకరిస్తారు?

మనిషి మరణానంతరం కొన్ని గంటల్లో అవయవాల మార్పిడి జరగాలి. గుండె ఆగి చనిపోతే కళ్ళు, గుండె కవాటాలు వంటివాటిని 6 నుండి 24 గంటల్లోపు సేకరించవచ్చు. రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన వారిలో ఎక్కువగా బ్రెయిన్‌డెడ్‌గా ప్రకటిస్తారు. వీరిని వెంటిలేటర్ నుంచి బయటకు తీసుకొచ్చేలోపు అవయవాలు సేకరించవచ్చు. బయటకు తీసుకొచ్చాక గుండె అయితే నాలుగైదు గంటలు, కాలేయం 10 – 12 గంటలు, మూత్రపిండాలు 24 గంటల్లోపు సేకరించాల్సి ఉంటుంది.

### ఎవరు ఇవ్వొచ్చు?

బ్రతికి ఉండగానే అవయవాలు రక్త సంబంధీకులకు దానం చేయవచ్చు. రక్త సంబంధీకులు అంటే అమ్మానాన్న, సోదరులు, సంతానం, భార్య. ఇందుకు ప్రభుత్వ అనుమతి అక్కర్లేదు. బతికి ఉండగానే బంధుమిత్రులకు అవయవదానం చేసేటప్పుడు మాత్రం ప్రభుత్వం నుంచి అనుమతి పొందాలి. ఆరోగ్యవంతులైన అన్ని వయసులవారు అవయవదానానికి అర్హులే. తమ మరణానంతరం శరీరంలోని భాగాలు ఉపయోగించుకొనేలా అంగీకారం తెలపవచ్చు. బంధుమిత్రుల ఆమోదంతో వీరి శరీరంలోని అవయవాలను మార్పిడి కోసం సేకరిస్తారు.

### ఎలా నమోదు చేసుకోవాలి.

అవయవదానం చేయాలనుకునేవారు ముందస్తుగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు అని తనకు తెలిసిన వారందరికీ విషయాన్ని తెలియజేయాలి. దీనివల్ల అతను చనిపోయాక అవయవదానం చేసేందుకు వీలు కలుగుతుంది. ప్రభుత్వం "జీవన్‌ధాన్" అనే పథకాన్ని 2014లో ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా బ్రెయిన్‌డెడ్ అయినవారి నుంచి అవయవాలు సేకరిస్తారు. వెబ్‌సైట్‌లో అవయవదానం చేసే దాతలు తమ పేర్లు నమోదు చేసుకోవాలి. వారికి ప్రభుత్వం ఆర్గాన్ డోనర్ కార్డును అందజేస్తుంది.

### అవయవాలు కావలసి వస్తే .....

అవయవాలు కావల్సిన రోగులు కూడా ప్రభుత్వ "జీవన్‌ధాన్" వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేయించుకోవాలి. అలా నమోదు చేసుకునే వారికి వరుసక్రమ సంఖ్య ఇస్తారు. అవయవదానం అవసరమైనప్పుడు ఆ వరుస క్రమ సంఖ్య ప్రకారం అవకాశం కల్పిస్తారు.

### ముగింపు

ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు లాంటివి అవయవదానంపై మరింత అవగాహన తీసుకురావడానికి చర్యలు చేపట్టాలి. అప్పుడే ప్రజలు అవయవదానంపై చైతన్యం కలిగి అవయవదానం చేయడానికి ముందుకువస్తారు. దీని ద్వారా కొన్ని వందల ప్రాణాలను రక్షించే వీలు ఉంటుంది. అన్ని దానాలలో అవయవదానం శ్రేష్ఠమైనదని చాటి చెబుదాం. మన అవయవాలను దానం చేయడానికి పూనుకుందాం.

## 3. వర్షపు నీటి సేకరణ

ఉపోద్ఘాతం:

నేడు మన దేశం ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలలో ముఖ్యమైనది నీటి సమస్య. దీనికి కారణం రోజురోజుకూ జీవనదులు ఎండిపోవడం, ఒకేసారి వర్షాలు కురిసి మొత్తం నీరు సముద్రంపాలు కావడం. దీనికున్న ఏకైక పరిష్కారం వర్షపు నీటిని సేకరించడం. మనకు వర్షాల వలన మాత్రమే నీరు లభిస్తుంది. కాబట్టి ప్రతి వర్షపు చుక్కను జాగ్రత్తగా కాపాడుకోవడం మన కర్తవ్యం.

విషయం:

మన భూమిపై ఉన్న నీటి వనరుల్లో సుమారు 97 శాతం సముద్రాల్లోనే ఉంది. సముద్రాలలోని నీరు ఉప్పగా ఉండడం వలన ఆ నీరు పంటపొలాలకు గాని, మన నిత్యావసరాలకు గాని ఉపయోగపడదు. ఇంక మిగిలిన, మనకు పనికొచ్చే నీరు కేవలం 3 శాతమే. ఆ మూడు శాతం నీరు కూడా చాలావరకు కలుషితమైపోతోంది. చాలా అరుదుగా మాత్రమే స్వచ్ఛమైన నీరు లభిస్తుంది. కాబట్టి "నేడు మనం తీసుకోవలసిన అత్యవసర నిర్ణయాలలో వర్షపు నీటి సేకరణ చాలా ముఖ్యమైంది." వర్షపు నీటి సేకరణలో నిర్లక్ష్యం చేస్తే మనం పశ్చాత్తాపం చెందాల్సి వస్తుంది.

వర్షపు నీటి సేకరణకు అనుసరించవలసిన పద్ధతులు:

మన పూర్వీకులు తవ్వించిన చెరువులను చాలా వరకు నేడు ఆక్రమించి నివాస స్థలాలుగా ఏర్పరచుకున్నాం. మిగిలిన కొద్దిపాటి చెరువులు, వర్షాభావంతో దీన స్థితిలో ఉన్నాయి. వాటికి పూడికలు తీయించి వర్షపు నీటిని నిల్వ చేయాలి. ఇంకా కొత్త చెరువులను తవ్వించి నీళ్ళను సేకరించాలి.

ప్రాచీన సింధు, హరప్పా నాగరికతలు కూడా నదీ పరివాహక ప్రాంతంలో వెలసినవే. "నీరు లేకుంటే మహా నగరాలు సైతం ఎండిపోయిన అడవులుగా తయారవుతాయి". కాబట్టి అడవులలో పడే వర్షపు నీరు వృథా కాకుండా అక్కడక్కడ చెక్ డ్యామ్‌లను నిర్మించి భూగర్భజలాల పెరుగుదలకు తోడ్పడాలి.

మన దేశంలో ఉన్న నదుల నీరు చాలా వరకు సముద్రాలలో కలవడం ద్వారా నీరు వృథా అవుతుంది. ఈ నది నీళ్ళను వీలైనంత వరకు ప్రాజెక్టులను నిర్మించడం ద్వారా నీరు సముద్రాలలో కలవకుండా తగ్గించవచ్చు. మిగిలిన నీళ్ళను ఎత్తిపోతల ద్వారా, నదుల అనుసంధానం ద్వారా నీళ్ళు లేని కరువు ప్రాంతాలకు మరలిస్తే బహుళ ప్రయోజనాలు పొందవచ్చును.

ఎక్కువ భాగం నీటిని వ్యవసాయదారులు తమ పంట పొలాలకు ఉపయోగిస్తున్నారు. అలా కాకుండా పంటలకు ఎంత నీరు అవసరమో అంతవరకు వాడుకొనె కొత్త పద్ధతులైన 'బిందుసేద్య విధానాన్ని' చేపడితే నీటిని ఆదా చేయవచ్చును.

వ్యవసాయదారులు వర్షాకాలంలో వర్షపునీటిని తమ పంట పొలాలలో ఉన్న పాత బావిలోకి నీరు వెళ్ళేటట్లు నీటి ప్రవాహాన్ని మార్చవచ్చును. పంట పొలాలలో నీటి కోసం వేసిన బోర్లలో నీరు రానట్లయితే వాటి పైకప్పు మూత వేసి పక్కన చిన్న రంధ్రం (దారి) ఏర్పాటు చేసినట్లయితే వర్షపు నీరు ఆ దారిలో ప్రయాణించి బోర్లలోకి వెళ్లి భూగర్భంలో కలిస్తే భూగర్భ జల మట్టం పెరుగుతుంది. "ఆకుపచ్చని అందాలతో చేను తల్లి మురిసేలా ఇంటింటా ధాన్యరాశి ఇంతింతై పెరిగేలా కదం తొక్కి సాగుదాం, జల వనరులను రక్షిద్దాం!"

ప్రతి వ్యక్తి ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి వర్షపు నీటిని సేకరించవచ్చును. బావులు ఉన్నవారు తమ ఇంటి పైకప్పు నుండి వర్షపు నీరు వృథా కాకుండా బావులలోకి పంపించవచ్చు. అలాగే ఇంటి ముందు పెరట్లో చెట్లను పెంచడం వలన వర్షపు నీరు భూమిలోకి ప్రవేశించి భూ తేమను కలిగి ఉంటుంది.

ముగింపు:

"నీళ్ళు మానవ నాగరికతకు పునాదిరాళ్ళు." నీరు లేకపోతే రాబోయే కాలంలో మన ఆదాయంలో సగభాగం నీటికోసం వెచ్చించాల్సిన అవసరం ఏర్పడుతుంది. కాబట్టి వర్షపు నీటి సేకరణ కోసం ప్రభుత్వాలే కాకుండా ప్రజలు కూడా ఒక యజ్ఞంగా భావించి ప్రతి ఒక్కరూ నిమగ్నమైతే మన భవిష్యత్తు తరాలకి నీటి కొరత లేకుండా చూడవచ్చు. "వర్షపు నీటి సేకరణ ప్రతి వ్యక్తి యొక్క సామాజిక బాధ్యత."

## 4. ప్లాస్టిక్ వాడకం - నష్టాలు

ఉపోద్ఘాతం:

ఈ ప్రకృతి అనేక జీవరాశులు జీవించడం కోసం ఎన్నో రకాలైన ముడి సరుకులను ప్రసాదించింది. ఆ ముడిసరుకులను తనకు ఉపయోగపడేలా చేసుకొనే శక్తి మనిషికి మాత్రమే ఉంది. అలాంటి ముడి పదార్థాలతో ఆధునికులు ఉపయోగించే వాటిలో ముఖ్యమైనది "ప్లాస్టిక్". నేటి హైటెక్ యుగంలో మనిషి ఉదయం లేచినప్పటి నుండి రాత్రి పడుకునే వరకు ప్లాస్టిక్‌నే వాడుతున్నారు. పూర్వం ప్రజలు సంతలకు, పట్టణాలకు చేతి సంచులతో వెళ్ళే ఆనవాయితి ఉండేది. నేడు అన్ని చోట్లా ప్లాస్టిక్ వస్తువులు, సంచులు దర్శనమిస్తున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే 20వ శతాబ్దం ప్లాస్టిక్ యుగంగా మారింది. మానవుడు వీటికి బానిస అయ్యాడు అనడంలో అతిశయోక్తి లేదు.

విషయం:

ప్లాస్టిక్ వినియోగం వలన ప్రకృతి సమతుల్యత దెబ్బతినే ప్రమాదం ఉందని పర్యావరణ శాస్త్రవేత్తలు చెపుతున్నారు. ప్లాస్టిక్ ఎలా తయారుచేస్తారో తెలుసుకుంటే ఆశ్చర్యం కలుగుతుంది. 'ప్లాస్టిక్' పాలిమర్లు, మోనోమర్లు అనే పునరుక్తమయ్యే యూనిట్లను కలిగి ఉన్న పెద్ద అణువులు. ఈ ప్లాస్టిక్ పెట్రోలియం నుండి తయారు చేస్తారు. వీటి తయారీలో ఎన్నో హానికరమైన సేంద్రీయ మరియు రసాయనపు రంగులను ఉపయోగిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 100 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతోంది. దీనికోసం రోజుకి 7 మిలియన్ బ్యారెల్స్ పెట్రోలియం ఖర్చువుతోంది.

ప్లాస్టిక్ వస్తువులను వాడి పారేస్తే అవి తిరిగి నేలలో కలిసిపోవడానికి కొన్ని వేల సంవత్సరాల కాలం పడుతుంది. వర్షం వస్తే చెరువులు, నదులలో చేరి జల కాలుష్యానికి దారి తీస్తుంది. కాలిస్తే విషవాయువులు వెలువడి వాయు కాలుష్యాన్ని సృష్టిస్తాయి. ఇది మానవుని మనుగడకే ప్రమాదం. ప్లాస్టిక్ వాడకం వలన జరిగే అనర్థాలు భవిష్యత్తు తరాల వారి జీవనానికి ఆటంకంగా మారే అవకాశం ఉంది.

నష్టాలు:

ప్లాస్టిక్ సంచుల వినియోగం పర్యావరణానికి పెనుముప్పుగా మారింది. వీటి తయారీలో ప్రొప్‌లైన్, పెనాల్, ఎథిలిన్, పాలిస్ట్రీన్, బెంజిన్ మొదలైన రసాయనాలు వాడుతారు. ఇంకా ప్లాస్టిక్ సంచులకు ఉపయోగించే రంగుల్లో పిగ్మెంట్లు, పారిశ్రామిక ఏజోడైలు ఉంటాయి. ప్లాస్టిక్ బ్యాగులు, కప్పులు, గ్లాసుల్లో వేడి ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది.

నేడు ఎక్కడ చూసినా ప్లాస్టిక్ సీసాలు వాడకం ఎక్కువయింది. ఇందులోని నీళ్ళు తాగడం వలన పురుషులలో సంతానోత్పత్తి శక్తిని దెబ్బ తీయడంతో పాటు క్యాన్సరు ఏర్పడే ప్రమాదం కూడా ఉంది. ప్లాస్టిక్ సీసాలలోని నీరు సేవించడం వలన స్త్రీలకు రొమ్ము క్యాన్సర్ రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

మన దేశంలో 80 శాతం మంది వినియోగదారులు ప్లాస్టిక్ పెన్నులను వాడుతున్నారు. ప్రతి 100 పెన్నుల్లో 70 శాతం పెన్నులు వ్యర్థాలుగా మారుతున్నాయి.

చివరికి పశుగ్రాసం లేక పశువులు కూడా పారేసిన ప్లాస్టిక్ సంచులు తింటున్నాయి. అందువల్ల పశువుల అనారోగ్యంతో చనిపోతున్నాయి.

నివారణ చర్యలు:

1. ప్లాస్టిక్ సంచులను బయోడిగ్రేడబుల్‌గా 20 మైక్రానుల కంటే మందం తక్కువ కాకుండా 12 అంగుళాలు పొడవు ఎనిమిది అంగుళాల వెడల్పుతో మాత్రమే తయారు చేయాలి.
2. వీలైనంత వరకు వీటి వాడకాన్ని తగ్గించుకోవాలి. ప్రతి ఒక్కరు దీనిని తమ బాధ్యతగా గుర్తించాలి.
3. కవర్లు, కప్పులు, కవర్ బాటిల్స్‌ను బహిరంగ ప్రదేశాలలో పడేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలి.
4. 1986లో ప్రభుత్వం తెచ్చిన పర్యావరణ పరిరక్షణ చట్టాన్ని కఠినంగా అమలు పరచాలి.

ముగింపు:

పాలిథిన్ కవర్లు, ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలను గుర్తించి ప్రజలను చైతన్యవంతం చేయాలి. వీటి తయారీని కట్టడి చేసే దిశగా కాలుష్య నియంత్రణ మండలి, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు శ్రద్ధ చూపాలి.

## 5. సామాజిక మాధ్యమాలు

ప్రపంచంలో ఏ మూల జరిగిన విషయాన్నైనా క్షణాల్లో అందరికి తెలియబరచగల బలమైన సాధనం సామాజిక మాధ్యమం. అరచేతిలో ప్రపంచం అన్నట్టుగా ఉన్నచోట నుండే అన్ని విషయాలను పంచుకోవచ్చు. ఆధునిక సమాచార సాంకేతిక విప్లవాల ప్రభావంతో సామాజిక మాధ్యమాలలో ఊహించని మార్పు సంభవించింది.

ప్రాథమిక అంతర్జాల ఫోన్ సాంకేతిక ఆధారాలను అనువర్తింపజేసుకొని అసంఖ్యాక వినియోగదారుల మధ్య సమాచారాన్ని పంచుకోవడానికి అభివృద్ధి చేసుకున్న సాధనాలను సామాజిక మాధ్యమాలు అంటారు. ఇవి అనేక రకాల సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకొని పలుతరగతులుగా ఉంటాయి. ఫేస్‌బుక్, ట్విట్టర్, యూట్యూబ్, వికీపీడియా, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ మొదలగునవి.

ఒకప్పుడు ఒక విషయాన్ని ఇతరులకు తెలియజేయాలంటే నేరుగా వెళ్ళడమో, లేఖలు రాయడమో చేసేవారు. ఇందులో కష్టం, ఆలస్యం రెండూ ఉండేవి. కాని నేడు ఏ విషయాన్నైనా, ఎక్కడికైనా క్షణంలో చేరవేయవచ్చు. నిత్యావసరాలైన వస్తువులు కొనడం, బ్యాంకు సేవలు, టి.వి., ఫోన్, కరెంట్ మొదలైన బిల్లులు కూడా ఎలాంటి శ్రమలేకుండా చెల్లించవచ్చు. "సులభం, వేగం, సౌకర్యవంతం" అనే ప్రత్యేక లక్షణాలతో సామాజిక మాధ్యమాలు ప్రజల చేతిలో 'వజ్రాయుధంగా' మారాయి.

ఈ సామాజిక మాధ్యమాలు సమాజాన్ని నాశనం చేస్తున్నాయి. యువత చెడిపోతున్నారు అనే వాళ్ళూ ఉన్నారు. సామాజిక మాధ్యమాలు వచ్చిన తరువాత ఎంతో బావుంది. దూరాలు తగ్గి, ఒకచోటే ఉన్నంత ఆనందంగా ఉంటున్నాం, అసలు సామాజిక మాధ్యమాలు లేకుండా జీవించగలమా? అని అనేవాళ్ళూ ఉన్నారు. నాణానికి బొమ్మ బొరుసులాగా ఇందులోనూ లాభనష్టాలున్నాయి. వీటిని ఒకసారి పరిశీలిద్దాం.

లాభాలు

1. ఒక్క క్లిక్‌తో అన్ని విషయాలను తెలుసుకొనే సౌలభ్యం ఇందులో ఉంది.
2. విద్యారంగంలో దీని ప్రాధాన్యం ఎనలేనిదిగా చెప్పవచ్చు.

3. జ్ఞానాన్వేషణకు ఇది ఉత్తమ సాధనంగా చెప్పొచ్చు.
4. సామాజిక సమస్యలపైన ప్రజలను సులభంగా చైతన్యపరచవచ్చు.
5. ప్రభుత్వాలు ఏ విషయాన్నైనా ఉదాహరణకు తుఫాను హెచ్చరికలు, పరీక్షల వివరాలు, ఆరోగ్య సూచనలు వంటి విషయాలను చాలా వేగంగా అందించగలుగుతాయి.
6. దూరప్రాంతాల్లో ఉన్న ఆత్మీయులతో నేరుగా మాట్లాడే సౌలభ్యం ఇందులో ఉండడం ఒక వరంగా చెప్పొచ్చు.
7. ప్రపంచంలో ఏమూల జరిగిన విషయాన్నైన క్షణాల్లో అందరికి అందుతుంది.
8. దీని ద్వారా ఎక్కువ మంది ఉపాధి పొందే అవకాశం కలుగుతుంది.
9. వేగం, సులభం అనే లక్షణాలు గల ఈ సామాజిక మాధ్యమాలు అందరికి ఉపయోగకరం.
10. బంధువులు, మిత్రులు, ఆత్మీయులతో సంబంధాలు కొనసాగించడానికి ఉపయోగపడుతుంది.
11. సరైన మార్గంలో ఉపయోగించుకొనే వారికి ఇది ఒక వరప్రసాదం.

నష్టాలు

1. యువకులు ఎక్కువ సమయం ఇందులో నిమగ్నమవుతూ విలువైన కాలాన్ని వృథా చేస్తున్నారు.
2. పరిచయంలేని వ్యక్తులతో స్నేహం చేసి అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.
3. ఎక్కువ సమయం సామాజిక మాధ్యమాలలో గడపడం మూలంగా ఇదొక వ్యసనంగా మారి మానసిక రోగాలకు కూడా దారితీస్తుంది.
4. ఒకే ఇంట్లో ఉన్న వ్యక్తులు కూడా ఒకరితో ఒకరు మాట్లాడుకునే తీరికలేనంతగా ఈ మాధ్యమాలు మానవ సంబంధాలను దెబ్బతీస్తున్నాయి.
5. నకిలీవార్తల ప్రచారంతో జనం అయోమయానికి గురవుతున్నారు. ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోలేని స్థితిలో సామాజిక మాధ్యమాలపై విశ్వాసాన్ని కోల్పోతున్నారు.
6. ఇందులో ఉన్న మితిమీరిన స్వేచ్ఛ ప్రమాదకరంగా పరిణమిస్తున్నది.
7. సైబర్ నేరాలకు, హ్యాకర్లకు ఇందులో అవకాశం ఎక్కువ.
8. విద్యార్థులు పరీక్షలలో దుర్వినియోగం చేసే అవకాశం ఉంది.
9. మోసాలకు ఎక్కువ ఆస్కారం ఉంది.
10. ఎక్కువ సమయం మాధ్యమాలలో లీనమవుతూ కుటుంబ సంబంధాలు, సాంఘిక సంబంధాలు కోల్పోతున్నారు.
11. సరైన మార్గంలో ఇది వాడుకోకపోతే ఒక శాపంగా మారుతుంది.

పరిష్కారం

నేటి ఆధునిక కాలంలో సామాజిక మాధ్యమాల అవసరం తప్పనిసరి అయినప్పటికి, సరైన మార్గంలో వినియోగించడం అవసరం. సామాజిక మాధ్యమాల అక్రమాలు అరికట్టడానికి ఉన్న ఏకైక మార్గం ప్రజాచైతన్యమే.

తప్పుడు మార్గం తొక్కేవారిని కాకుండా సన్మార్గంలో ఉన్నవారిని మాత్రమే ఆదర్శంగా తీసుకోవాలి అని గాంధీ 'హరిజన్' పత్రిక సంపాదకీయాలలో రాశారు. నేటి యువత దీన్ని ఆదర్శంగా తీసుకోవాలి. మంచి కార్యక్రమాలను చూసి వాటిని ప్రోత్సహించాలి. ప్రజాసమస్యలను సమర్థవంతంగా వివరించి, విశ్లేషించి పరిష్కరించడానికి ప్రయత్నించే మాధ్యమాలను ఆదరించాలి. అప్పుడే సామాజిక మాధ్యమాల లక్ష్యం నెరవేరుతుంది.

# లేఖలు

## లేఖ రాసేటప్పుడు విద్యార్థిని విద్యార్థులు గమనించదగినవి.

1. లేఖలో కుడివైపున పై భాగంలో ఎక్కడి నుండి రాస్తున్నారో ఆ స్థలాన్ని రాసి దాని కింద తారీఖు వెయ్యాలి.
2. ఎడమ వైపున సంబోధన ఉండాలి. ప్రియమైన మిత్రమా! పూజ్యులైన తండ్రిగారు! ఇలా ఉండాలి.
3. రాయాలనుకున్న అంశాలను సులభశైలిలో క్లుప్తంగా రాయాలి.
4. కింది కుడివైపున "ఇట్లు" - అని రాసి దాని కింద నీ మిత్రుడు లేదా మీ పుత్రిక, మీ విధేయుడు అని రాసి దాని కింది నీ పేరు రాయాలి.
5. కింద ఎడమ వైపున ఎవరికి రాస్తున్నావో వారి విలాసాన్ని స్పష్టంగా రాయాలి.

### 1. నీవు చేసిన విహారయాత్రను గూర్చి తండ్రికి లేఖ.

స్థలం :- చెన్నై
తేది :-.....

గౌరవనీయులైన తండ్రిగారికి నమస్కారాలు,

నేను క్షేమంగా ఉన్నాను. బాగా చదువుతున్నాను. మీరు క్షేమమని తలుస్తాను. గతవారం మా పాఠశాలలో మా విద్యార్థులందరిని ఉపాధ్యాయినులు/ఉపాధ్యాయులు నాలుగు రోజులు పాటు విహారయాత్రకు తీసుకు వెళ్ళారు. మొదటి రోజు మహాబలిపురానికి వెళ్ళాం అక్కడ శిల్పాలు అత్యద్భుతంగా ఉన్నాయి. ఏక శిలారథం, పంచపాండవుల శిలలు, ఏనుగులు మొదలైనవన్నీ పల్లవ రాజుల శిల్పకళా నైపుణ్యానికి నిదర్శనాలుగా ఉన్నాయి. తర్వాత రెండు రోజులు కన్యాకుమారి, శుచీంద్రం మొదలైన పుణ్య స్థలాలను సందర్శించాం; ఇక్కడ దేవాలయాలు ప్రాచీన తమిళ రాజుల దేవాలయ నిర్మాణ కౌశల్యాన్ని చాటుతున్నాయి.

చివరి రోజున తిరువణ్ణామలై చేరుకున్నాం. ఆ దేవాలయం చాలా పెద్దది. నాలుగు వైపుల పెద్ద గాలి గోపురాలు, ముఖ ద్వారాలు ఉన్నాయి. అక్కడ ఈశ్వరున్ని తనివి తీర దర్శించుకున్నాం. ఈ విధంగా మా విహారయాత్ర ఆనందంగా ముగిసినది. ఇంట్లో అందరిని అడినట్లు చెప్పగలరు.

ఇంతే సంగతులు.

ఇట్లు,
మీకుమారుడు/ కుమార్తె
XXXX

**చిరునామ**
ఎం. కృష్ణయ్య,
నెం. 23, రామనాధన్ వీధి,
పద్మావతీ నగర్,
సైదాపేట,
చెన్నై- 600005



www.Padasalai.Net

## 2. నీకు నచ్చిన కవి గురించి మిత్రుడు / మిత్రురాలికి లేఖ

స్థలం :- చెన్నై
తేది :-.....

ప్రియమైన మిత్రుడు/మిత్రురాలికి,

నేను క్షేమంగా ఉన్నాను. బాగా చదువుతున్నాను. నీవు ఎలా చదువుతున్నావు? మీ తల్లిదండ్రులకు నా నమస్కారాలు తెలియజేయి. ముఖ్యంగా నేను రాస్తున్నది ఏమనగా నాకు నచ్చిన కవి ఎఱ్ఱన గురించి కొన్ని ముఖ్యాంశాలను నీతో పంచుకోవాలనుకుంటున్నాను. కవిత్రయంలో మూడవ వాడు ఎఱ్ఱన. 14వ శతాబ్దపు ప్రథమార్థంలో జీవించిన ఎఱ్ఱన తల్లిదండ్రులు పోతమాంబిక, సూరనార్యులు. ఈయన గురువు శంకరస్వామి. అద్దంకిని రాజధానిగా చేసుకొని పాలించిన ప్రోలయ వేమారెడ్డి ఆస్థానకవి. ఆంధ్ర మహాభారతంలోని అరణ్యపర్వశేషం, నృసింహపురాణం, రామాయణం, హరివంశం మొదలైన గ్రంథాలను ఎఱ్ఱన రచించారు. వీటిలో రామాయణం అలభ్యం. తన రామాయణం, హరివంశాలను వేమారెడ్డికి అంకితం చేసిన ఎఱ్ఱన, భారతాన్ని రాజరాజనరేంద్రునికి, నృసింహపురాణాన్ని అహోబల నృసింహస్వామికి అంకితమిచ్చారు.

ఎఱ్ఱన రచనలో వర్ణనలు అధికంగా ఉంటాయి. తదనంతర కాలంలోని కవుల వర్ణనకు ఎఱ్ఱన వర్ణనలే ప్రేరణనిచ్చాయి. ప్రబంధ లక్షణమైన అష్టాదశ వర్ణనల్లో ఇంచుమించుగా అన్ని వర్ణనలూ నృసింహపురాణంలో కనిపిస్తాయి. ఎఱ్ఱనను "ప్రబంధ పరమేశ్వరు" డంటారు. ఇతడు గొప్ప శివభక్తుడు కాబట్టి ఇతనికి శంభుదాసుడని బిరుదు. ఎఱ్ఱన రచనా ప్రభావం పోతన మీద ఉన్నదని విమర్శకులు భావిస్తున్నారు.

నీకు నచ్చిన కవి గురించి ఉత్తరం రాయవలసింది. మా అమ్మ, నాన్న, అక్క అందరూ నిన్ను చూడాలని ఆశపడుతున్నారు.

ఇంతే సంగతులు.

ఇట్లు
నీ మిత్రుడు/మిత్రురాలు,
XXXX

**చిరునామ**
yyyy
నెం:82, రామనాధన్ వీధి,
పద్మావతీ నగర్,
తండయార్ పేట,
చెన్నై - 82.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

## 3. పుస్తక విక్రేతకు ధరఖాస్తు రాయండి

పంపువారు,

.......
10వ తరగతి,
ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల,
చెన్నై - 600 002.

పొందువారు,

ప్రచురణ కర్త,
బాల సరస్వతి బుక్ డిపో,
చెన్నై -600 005.

అయ్యా!

మీరు ప్రచురించిన 10 వ తరగతి విజ్ఞాన శాస్త్రం, సాంఘిక విజ్ఞాన శాస్త్రం, తెలుగు, సులభ వ్యాకరణం వంటి కింద పేర్కొన్న కొన్ని పుస్తకాలు కావాలి. మీరు వి.పి.పి. ద్వారా పంపండి. నేను వాటి ధరను చెల్లించి పుస్తకాలను తీసుకుంటాను.

కావలసిన పుస్తకాలు

1. 10 వ తరగతి విజ్ఞానశాస్త్రం - 5 ప్రతులు
2. 10 వ తరగతి సాంఘిక విజ్ఞానశాస్త్రం - 5 ప్రతులు
3. 10 వ తరగతి తెలుగు - 5 ప్రతులు
4. నూరు వ్యాసాలు (కె. రాధాకృష్ణ) - 2 ప్రతులు
5. లేఖల పుస్తకం - 2 ప్రతులు
6. సులభ వ్యాకరణం (చిన్నయసూరి) - 2 ప్రతులు

ఇట్లు
మీ పాఠకుడు
XXXX

స్థలం:- చెన్నై
తేది:-.....

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

## 4. దొంగలించబడ్డ సైకిల్ కోసం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయుట

పంపువారు

10 వ తరగతి విద్యార్థి,
ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల,
రామాపురం గ్రామం,
కృష్ణగిరి జిల్లా,
తమిళనాడు.

పొందువారు

సబ్-ఇన్‌స్పెక్టర్‌గారు,
పోలీస్ స్టేషన్
రామాపురం గ్రామం,
కృష్ణగిరి జిల్లా,
తమిళనాడు.

అయ్యా

విషయం :- దొంగలించ బడ్డ సైకిలు ఫిర్యాదు గురించి.

నమస్కారం, నేను రామాపురం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాను. నేను బజారులో నా సైకిల్‌ను నిలిపి పుస్తకాలు కొనడానికి అంగడికి వెళ్ళిన సమయంలో నా సైకిల్ దొంగలించబడింది. నా సైకిల్ 'హీరో' కంపెనీకి చెందింది. దాని మీద 'కెకెటి' అనే గుర్తు గల స్టిక్కర్ అతికించబడి ఉంటుంది. అంతేకాకుండా పచ్చరంగులో ఉంటుంది. ఈ సంఘటన ఈ రోజు ఉదయం 11 గంటల సమయంలో జరిగింది. దయచేసి నా సైకిల్‌ని వెతికి నాకు ఇప్పించాలని ప్రార్థిస్తున్నాను.

ధన్యవాదాలు.

ఇట్లు
మీ విధేయుడు
XXXX

స్థలం:- రామాపురం
తేది:-.....

www.Padasalai.Net

## 5.రహదారుల దుస్థితిని విన్నవిస్తూ జిల్లాధికారికి లేఖ

విన్నవించువారు

చంద్రశేఖర్,

ఇంటి నెం. 4/8

గణపతి నగర్,

తిరువళ్ళూరు.

పొందువారు

జిల్లాధికారి,

తిరువళ్ళూరు జిల్లాదికారి కార్యాలయం,

తిరువళ్ళూరు .

అయ్యా!

గౌరవనీయులైన జిల్లాధికారి గారికి వందనాలు. మేము తిరువళ్ళూరు నగరం, గణపతి నగర్‌లో నివసిస్తున్నాం. మా ప్రాంతంలో రహదారులు సక్రమంగా లేవు. గుంతలు పడి చాలా ఇబ్బందికరంగా ఉన్నాయి. వర్షాకాలం వచ్చిందంటే రహదారులంతా జలమయమవుతున్నాయి. దీని వలన ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున మీరు చొరవ తీసుకొని కావలసిన నిధులు మంజూరు చేసి త్వరగా రోడ్లు వేయించగలరని కోరుకుంటున్నాం.

ఇట్లు

తమ విధేయులు,

XXXX

స్థలం:- తిరువళ్ళూరు

తేది:-.....

www.Padasalai.Net

www.Padasalai.Net www.Trb Tnpsc.com

# అనువాదాలు

We have rich forests in our country. These forests give us many useful materials. They give us timber for building our houses, ships and boats. They give us fruits and honey. They give shelter to many animals and birds. All these are our wealth.

మనం మన దేశంలో గొప్ప అటవీ సంపదను కలిగి ఉన్నాం. ఈ అడవులు మనకు ఎన్నో ఉపయోగకరాలైన వస్తువులనిస్తున్నాయి. ఇల్లు కట్టుకోవడానికి, ఓడలు, పడవులు తయారుచేయడానికి కావలసిన 'కలపను' అవి మనకు ఇస్తున్నాయి. అడవులు జంతువులకు, పక్షులకు నివాసాన్ని కల్పిస్తున్నాయి. ఇవన్నీ మన సంపదలు.

Unemployment is no reason for the discouragement of higher education. The importance of higher education lies in the fact that knowledge must be pursued for its own sake. It is the proper development of mind and body. It is the purpose of education to teach people how to solve intelligently the cultural, social, economic and political problems of the country.

ఉన్నత విద్యాభ్యాసానికి నిరుద్యోగం ఒక అవరోధం కాదు. విద్య విజ్ఞానం కోసమన్న విషయాన్ని తెలుసుకొని ఉన్నత విద్య అభ్యసించాలి. (విద్య విజ్ఞాన సముపార్జన కొరకేనని దానిని సక్రమంగా వాడుకోవాలన్న విషయం తెలుసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలి.) విద్య మానవుడి శారీరక, మానసిక అభివృద్ధికి, ఎంతగానో ఉపయోగపడుతుంది. దేశంలో గల సాంస్కృతిక, సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమస్యలను ఎలా పరిష్కరించాలో విద్య నేర్పిస్తుంది.

Agriculture is the back bone of our country and so it has to be developed intensively. Since land cannot be expanded. The available land has to be put to maximum use. We have to grow twocrops now where we were growing only one. Modern methods of cultivation should be adopted. Pest control cannot be forgotten. Marketing helps the development of agriculture.

వ్యవసాయం మన దేశానికి వెన్నెముక వంటిది. అందువలన దానిని బాగా అభివృద్ధి చేయాలి. భూమిని విస్తరించలేం కాబట్టి లభించిన భూమిని ఎక్కువగా (అధికంగా) ఉపయోగించుకోవాలి. మనం ఇప్పుడు ఒక్క పంట పండిస్తున్న భూమిలోనే రెండు పంటలను పండించాలి. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంభించాలి. చీడ పురుగు నివారణను మరచిపోకూడదు. వాణిజ్యం వ్యవసాయాభివృద్ధికి తోడ్పడుతుంది.

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

# X Standard

## Telugu Reader


### Academic Advisor

**Dr. P. Kumar,**
Joint Director (Syllabus)
SCERT, Chennai-6

### Reviewer

**Dr. T. Rajeswari,**
H.O.D. of Telugu,
Bharathi Women's College
Chennai - 108

### Art and Design Team

**Layout**
Shankar Graphics, Arakkonam

**QC**
Kamatchi Balan A
Yesu Rathinam M
Rajesh Thangappan

**Wrapper Design**
Kathir Arumugam

**Co-ordination**
Ramesh Munisamy

### Authors

**M. Vijayakumari,** P.G.Asst.(Telugu)
R.V.Boys' Higher Secondary School,
Hosur, Krishnagiri (District).

**Dr. P.S.Harishanthi,** P.G.Asst.(Telugu)
Chennai Girls' Higher Secondary School,
M.H.Road, Perambur, Chennai.

**V.Revathibala,** B.T.Asst. (Telugu)
K.T.C.T Girls' Higher Secondary School,
Chennai.

**P. Babu,** B.T.Asst. (Telugu)
S.K.D.T. Higher Secondary School,
Villivakkam, Chennai.

**G.Poornima,** B.T.Asst. (Telugu)
K.T.C.T Girls' Higher Secondary School,
Chennai.

**V.Gomathi,** B.T.Asst. (Telugu)
S.K.P.D. Higher Secondary School,
Chennai.

**A.Renuka,** B.T.Asst. (Telugu)
Lady Willingdon Higher Secondary School,
Triplicane, Chennai.

**N.V. SaravanaKumar,** B.T.Asst. (Telugu)
Govt. High School, Kakkadasam,
Krishnagiri (District).

**S. Anandraj,** B.T.Asst. (Telugu)
Govt. Higher Secondary School,
Madhagondapalli, Krishnagiri (District).

**C.Sivappa,** B.T.Asst. (Telugu)
R.M.G.H School,
Perandapalli, Krishnagiri (District).


www.Padasalai.Net

This book has been printed on 80 GSM Elegant Maplitho paper.
Printed by offset at

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

NOTES

www.Padasalai.Net

NOTES

www.Padasalai.Net

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com